A,00037

Issued on 23—2—1957



THE ANDHRA LEGISLATIVE ASSEMBLY

DEBATES

Issued on 23— 2—1957



THE ANDHRA LEGISLATIVE ASSEMBLY

DEBATES

OFFICIAL REPORT

MONDAY, the 2nd APRIL, 1956.

VOLUME VII — No. I.

CONTENTS

		Pages.
I.	Questions and Answers	1 — 15
I.	Motion re : Calling attention to matters of urgent public information ...	16
I.	Government Motion re : States Reorganisation Bill, 1956	17 — 87
V.	Message from the Governor ...	88 — 89
V.	Government Bill : The Andhra General Purchase Tax Bill, 1956	90 — 134
	Appendices	135 — 137

PRINTED BY DALTON & COMPANY, KURNOOL
FOR THE SUPERINTENDENT, GOVERNMENT PRESS,
ANDHRA STATE, KURNOOL.

1957

Price 6 annas.

ANDHRA LEGISLATIVE ASSEMBLY

Monday, the 2nd April 1956.

The House met in the Assembly Hall, Kurnool, at nine of the clock, Mr Speaker (The Hon. Sri R. Lakshmınarasimham Dora) in the Chair.

I. QUESTIONS AND ANSWERS.

Starred Questions.

MR. SPEAKER :—Under the new Rules short notice questions will be called last.

Hydro Electric Power from 'Patalaganga' at Srısailam.

678—

* 729 Q.—Sri E. AYYAPU REDDI .—Will the Hon. the Minister for Electricity and Social Welfare be pleased to state :

(a) whether any investigation has been made regarding the possibility of obtaining Hydro-Electrıc Power from the 'Patalaganga' at Srısailam ; and

(b) if so, the result thereof ?

The Hon. Sri G. LATCHANNA .—

(a) The answer is in the negative.

(b) Does not arise in view of the answer to clause (a) above.

రెండు సంవత్సరాలనుండి పరిశీలనలు జరుగుతూ ఉన్నవి కాని దానికి ప్రస్తుతానికి అవకాశము లేదు.

SRI E. AYYAPU REDDI :—ఇంతకుముందు electricity Chief Engineer గారు మాచ్‌ఖండులో ఒకానొక సందర్భములో శ్రీశైలం స్కీమును గురించి చెప్పినట్లు పత్రికలలో పడ్డది. అంతేకాకుండా ఇటీవలనే నేను ఇద్దరు చీఫ్ ఇంజనీర్లను అడిగితే అది మంచిస్కీమని, feasible అని చెప్పారు. త్వరగా ప్రభుత్వానికి submit చెయ్యడానికి ప్రయత్నం చేస్తారా?

[2nd April 1956

The Hon. Sri G. LATCHANNA :—మన ప్రభుత్వం తనంత తానుగా ఇటువంటి స్కీములుచేసే అవకాశములేదు, అని గౌరవ సభ్యులకు తెలుసును. మన ప్రభుత్వం 4 స్కీములు వేసినది నాగార్జున సాగరు. సీలేరు, శ్రీశైలం మొదలైనవి పంచవర్ష ప్లానులో : సూత్రప్రాయముగా ఆమోదము పొందినవి. శీలేరు స్కీముమాత్రము కేంద్ర ప్రభుత్వ ఆమోదము పొందినది. మరికొన్నింటికి final stages పూర్తి కావలసి ఉన్నది, అందుచేత శ్రీశైలం స్కీమును పరిశీలించే అవకాశము ప్రస్తుతము లేదు.

Sri E. AYYAPU REDDI :—పరిశీలన చెయ్యడానికి ఏమీ అభ్యంతరములేని విషయము.

The Hon. Sri G. LATCHANNA :—కేంద్ర ప్రభుత్వం ఆమోదించిన పిమ్మట మనము చెయ్యవలసిన కార్యక్రమము అది.

Sri E. AYYAPU REDDI :—State level లో చెయ్యడానికి కేంద్ర ప్రభుత్వ అనుమతి అవసరంలేదు కదా ?

The Hon. Sri G LATCHANNA :—ఇవన్నీ స్టేటు level లో జరిగేవికావు. ప్రాథమిక దశలో కేంద్ర ప్రభుత్వ ఆమోదం పొందిన తరువాత మిగతా కార్యక్రమము జరపాలి.

Post of Highways Maistries.

679—

* 1175 Q.—Sri Y. CHENNAYYA :—Will the Hon. the Deputy Chief Minister be pleased to state :

Whether the Government propose to make the post of Highways Maistries permanent ?

The Hon. Sri N. SANJEEVA REDDI :—

The question of provincialisation of the Road Maistries in the Highways Department is under consideration.

Sri S. VEMAYYA :—ఈ మేస్త్రీలను పెర్మనెంటుచెయ్యమని చాలా కాలముగా ప్రభుత్వదృష్టికి తీసుకునివస్తున్నారు. ఎంతకాలములో పరిష్కారముచేసి ఈ cadre ను పెర్మనెంటుచెయ్యడానికి ప్రభుత్వం పూనుకొంటుంది ?

The Hon. Sri N. SANJEEVA REDDI:—ఈరెండుసంవత్సరంలో.

Sri PILLALAMARRI VENKATESWARLU :—మేస్త్రీలతో పాటు మజ్దూర్ల విషయముకూడా ప్రభుత్వం ఆలోచిస్తారా?

2nd April 1956]

THE HON. SRI N. SANJEEVA REDDI :—Majdoors అంటే ఏవిధమైన majdoors? Work అన్నప్పుడు temporary road works కు టెంపరరీగా employ చేస్తారు. అందరిని permanent చెయ్యడము కష్టము.

SRI PILLALAMARRI VENKATESWARLU :— హైవేసు మజూదూరులు కొంత సర్వీసుగల వారిని పెర్మనెంటుచేస్తారా ?

THE HON. SRI N. SANJEEVA REDDI :—అది ఆలోచిస్తున్నాము.

SRI V VISWESWARA RAO :—మజ్దూర్లు టెంపరరీగా కొందరు ఉన్నారు. 10,16 సంవత్సరాలనుంచి ఉండేవారిని పెర్మనెంటు చేస్తారా?

THE HON. SRI N. SANJEEVA REDDI:—ఆ విషయము నా జవాబులో నే ఉన్నది.

SRI VAVILALA GOPALAKRISHNAYYA :—మిల్లు కార్మికుల సర్వీసును regularise చేసి పెర్మనెంటుచేస్తారా ?

THE HON. SRI N. SANJEEVA REDDI :—ఈ ప్రశ్న మేస్త్రీల గురించి, వారిని గురించి పరిశీలన జరిగింది. అది Secretariat level లో ఉంది. We have not taken it up yet.

Deputy Chief Accountants in Electricity Department.

680—

* 1158 Q.—Sri S. VEMAYYA :—Will the Hon. the Minister for Electricity and Social Welfare be pleased to state :

(a) whether 24 candidates, selected in July, 1955, for the Deputy Chief Accountants in Electricity Department have been called for training ; and

(b) if not, the reasons for the delay ?

The Hon. Sri G. LATCHANNA :

(a) Out of the 24 candidates, selected in July, 1955, the Government approved and appointed the first 12 candidates for training. These 12 candidates will be given training.

(b) Under the existing rules, training can be given to direct recruits for one year in the Accounts Branch of the Electricity Department only. The Chief Engineer (Electricity) has proposed that the direct

recruits may be given training for 6 months in the Electricity Department and for the remaining 6 months in the Public Works Department, Forest Department, Treasuries, and the office of the Accountant General. Pending approval of this proposal of the Chief Engineer (Electricity), he has since been directed to arrange for the training of the 12 candidates in the Electricity Department, without further delay. As regards the other 12 candidates, the Government are examining the question of revising the rules of recruitment so that posts may be reserved for members of the Backward Classes, Harijans and Schedule Tribes. After the rule is revised, fresh selection will be made.

24 గురిలో మొదటి 12 మందికి శిక్షణ ఇవ్వడానికి ఆర్డర్సు జారీ చెయ్యబడ్డాయి. ఆ శిక్షణ పూర్తి అయినతరువాత వారికి appointment జరుగుతుంది. ఈ శిక్షణ ఆరుమాసాలు విద్యుచ్ఛక్తిశాఖలోను, మరొక ఆరునెలలు P.W.D లోను శిక్షణ ఇవ్వబడుతుంది. మిగతా పన్నెండుమందికి direct recruitment ఇవ్వడంలేదు. వెనుకబడిన జాతులకు, హరిజనులకు, reservation విధానము అవలంబించకపోయి నందువల్ల ఇప్పుడు reservation పూర్తిచేసి మిగతా 12 మందికికూడా appointment ఇవ్వడం జరుగుతుంది.

SRI S. VEMAYYA:—వారి సెలక్షను అయి అర్ధ సంవత్సరం పైబడింది. 12 మందిని training కోసం call for చేశారు. తక్కినవారిని ఎంతకాలంలో call for చెయ్యడానికి ప్రభుత్వం పూనుకొంటుంది?

THE HON. SRI G. LATCHANNA:—Recruitment జరిగిన వ్యవహారము గౌరవసభ్యులకు తెలుసును. జరిగిన దానిలో లోపము ఉంటే అది తొలగించవలెను అంటే దానికి సంబంధించిన rules amend కావలెను, notify కావలెను. దానికి ఆలస్యం అయినది. ఇటీవలనే rules ammendment జరిగింది. Notification కూడా జరిగింది. 24 లో Harijan లకు వెనుకబడిన జాతుల వాళ్ళకి ఉండవలసిన రిజర్వేషను విధానము ప్రకారము recruit చేసినతరువాత మిగతా 12 మంది appointment పూర్తి అవుతుంది.

SRI E. AYYAPU REDDI:—దీనిని అనుసరించటంవల్ల మిగతా 12 మందిలో కొంతమందిని తీసి వెయ్యడానికి ప్రభుత్వం ఆలోచిస్తున్నదా?

THE HON. SRI G. LATCHANNA:—అటువంటి ఆలోచన ఏమీలేదు.

2nd April 1956]

SRI G. YELLAMANDA REDDI :—మొదట Select చేసినపుడు ఈ విధానము ఎందుకు దృష్టిలో పెట్టుకోలేదు ? ఆ ఇబ్బందులను ప్రభుత్వం గుర్తిస్తుందా ?

THE HON. SRI G. LATCHANNA :—ఇబ్బందులను గుర్తించే సవరణ చేసింది. మొదట జరుగలేదు కాబట్టే ఇప్పుడు విచారణ జరిగింది.

MR. SPEAKER :—They have now rectified the mistake.

Sri G. YELLAMANDA REDDI :—Why have they made such a mistake ?

THE HON. SRI G. LATCHANNA :—ఈ ఆర్డర్లు issue అయినపుడు reservation అనుసరించవలెను అనేది ఆ ఆర్డరులో చూపబడలేదు. A. P. S. C. వారు ప్రకటించారు. Reservation దానికి కూడా వర్తిస్తుందని తిరిగి recruitment జరిపించాలని ప్రభుత్వం వారికి ఆర్డర్లు పంపబోతున్నది.

SRI E. AYYAPU REDDI :—ఈ మిగతా 12 మందిలో ఎవరిని తీసి వెయ్యడానికి ప్రభుత్వము ఆలోచిస్తుంది ? అటువంటిది లేనపుడు అదనముగా చేర్చడానికి అవకాశము ఉండవచ్చునేమో అందువల్ల ఈ 12 మందికి శిక్షణ ఇచ్చేదానికి ఎలాంటి ఆక్షేపణైనా ఉంటుంది ?

THE HON. SRI G. LATCHANNA :—ఇదంతా ఒక వ్యవహారము. సెలక్టను అయినవారు 24, ప్రభుత్వానికి కావలసినది 24, అని ప్రభుత్వం ఆర్డర్లు జారీ చేసినారు. అది పూర్తి కాకముందే దానిని మళ్ళి పరిశీలన చెయ్యడము అవసరమైనది.

SRI S. VEMAYYA :—ఈ 12 మందిని training కు పంపించాము అన్నారు. ఎప్పుడు పంపించారు ? ఎంతకాలము పడుతుంది ? వారు ఎక్కడ వున్నారు ?

THE HON. SRI G. LATCHANNA :—ఎప్పుడు అన్నది చెప్పలేను గాని ఎంతకాలము అన్నది చెప్పాను. సభ్యులు గమనించవలెనేమో 26-11-1955 న మొదట 12 మందికి ట్రెయినింగుకు ఆర్డర్లు జారీచేయబడినవి.

Number of Reading Rooms in the State.

681

785 Q.—Sri P. VENKATASUBBAIAH :—Will the Hon. the Chief Minister be pleased to state the number of reading rooms maintained by the Government in the State and the amount spent on them upto the end of December 1955 ?

[illegible]

[2nd April 1956

The Hon. Dr. B. GOPALA REDDI :—

There are no reading rooms maintained by Government in the State and therefore the amount spent on them is nil.

SRI PILLALAMARRI VENKATESWARLU.—ఇప్పుడు State maintain చేస్తున్న రీడింగురూమ్సు లేవన్నారు. Reading rooms privateగా maintain చేస్తూ State subsidy ఇచ్చే reading rooms వున్నాయా? ఉంటే ఎంత amount spend చేస్తున్నారు ?

The Hon. Dr. B. GOPALA REDDI :—Notice.

Punganoor breed of cattle in the State.

682—

*1130 Q.—Sri S. VEMAYYA :—Will the Hon. the Minister for Agriculture be pleased to state :

(a) whether there are proposals with the Government to revive Punganoor breed of cattle in the State now ; and

(b) if so, the manner in which it will be revived?

The Hon. Sri K. OBULA REDDI :—

(a) Yes, Sir. The Government have already sanctioned a scheme for the revival of the Punganoor breed of cattle in this State.

(b) A Government Livestock Farm was started at Palamaner in Chittoor District for the revival of this breed by securing cows and bulls of the breed from available places and by carrying out breeding experiments.

SRI S. VEMAYYA :—దీనిని రాష్ట్రి వ్యాప్తంగా చేయడానికి ఏదైనా proposals ప్రభుత్వం దగ్గర ఉన్నయా?

THE HON SRI K. OBULA REDDI :—రాష్ట్రి వ్యాప్తం చేసి దానికీ ఈ బ్రీడింగు స్టేషన్ ఏర్పాటు చేసినారు. పుంగనూరు ఆవు చాలా ప్రశస్తమైనది. పాలకు మంచిది. చౌకగా దానిని బీదవాండ్లుకూడా మేపుకో వచ్చు. అందుకనే దీనిని poorman's cow అంటారు అయితే ఈ జాతి [illegible] అదృశ్యమైపోయిందే. అందుకని ఈ జాతి ఆవులు రాష్ట్రం కొంత్తను [illegible] ఎక్కడెక్కడ ఉన్నవో వాటిని అన్నిటినీ తీసుకువచ్చారు. అలా తీసుకొని

వచ్చినప్పటికి కొన్ని ఆవులను మూడు ఎద్దులను 12 కోడెదూడలను, 8 ఆవు దూడలను మాత్రమే సేకరించ గలిగారు. వీటిని ఇప్పుడు పెంచుతున్నారు. తయారయ్యేకొద్ది ఈ జాతిని రాష్ట్రవ్యాప్తం చేయడం జరుగుతుంది.

SRI H. RAMALINGA REDDI ·— ఈ live stock farms ను ప్రభుత్వమే పెట్టేదానికంటే privato గా ఎవరైనా పెట్టేందుకు ముందుకువస్తే వాళ్ళకు ఇచ్చి ఈ live stock farms ను maintain చేయడానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా ?

THE HON. SRI K. OBULA REDDI —ఇది ఆలోచించ దగిన విషయమే.

Number of seats in the Engineering Colleges in the state.

683—

* 691 Q.—Sri M. RAJESWARA RAO :—Will the Hon. the Chief Minister be pleased to state :

(a) the number of seats given to each of the Districts for the various Engineering Colleges in the Composite and the Andhra State during the years 1952–53; 1953–54 and 1954–55; and

(b) the number of (1) Harijans, (2) Christians, and (3) other Backward Classes among them ?

The Hon. Dr. B. GOPALA REDDI :—

(a) and (b) The information is available only in respect of Government Engineering Colleges at Kakinada and Anantapur. Two statements giving the particulars asked for are placed on the Table of the House.

Sri G. YELLAMANDA REDDI :—అధ్యక్షా, ఇక్కడ ఇచ్చిన statement లో ముఖ్యముగా ఈ 3 సంవత్సరాలలోను రెండుమూడు జిల్లాలకుమాత్రం అత్యధికంగా seat లు కేటాయించబడినవి. అధికంగా జనాభా ఉండే జిల్లాలకు చాలా తక్కువ సీట్లు కేటాయించబడినవి. ఇంజనీరింగ్ సీట్లు కేటాయింపులో జిల్లాల జనాభా ప్రాతిపదికగా తీసుకొని చేయుటలేదు. అందువల్ల కొన్ని జిల్లాలకు కలిగిన నష్టమును ప్రభుత్వం గుర్తిస్తుందా ? [illegible]

THE HON. Dr. B. GOPALA REDDI :— [illegible] ఆంధ్రదేశము రెండు రీజియన్సుగా ఉండెను [illegible]

---

* Vide Appendix [illegible] page 135 infra.

అంతా ఒకటి తర్వాత 1955 July నాటికి college లో admission చేసేముందు శ్రీకాకుళం, వైజాగునుకూడా వేరే రీజయనుచేసి ఈమూడు రీజియన్ల ప్రకారంగా రెక్రూటుచేయమని మేము కోరినాము. ఇప్పుడు సీట్ల కేటాయింపు జిల్లా వారిగా కావడంలేదు. Regionalwise గా జరుగుతూ ఉంది. వైజాగ్. శ్రీకాకుళం ఒక. region నెల్లూరు రాయలసీమ కలిసి ఒక region. తక్కిన జిల్లాలు మూడవ region

SRI L. LAKSHMANA DAS :—అధ్యక్షా, మూడు regions లో విశాఖపట్టణం శ్రీకాకుళం జిల్లా ఒక region అన్నారు. శ్రీకాకుళం వెనుకబడి ఉండడంచేత, సీట్ల కేటాయింపు జరిగేటప్పుడు విశాఖపట్టణమునకే హెచ్చు సీట్లు పోతవి కాబట్టి జిల్లావారిగా తీసుకుంటే శ్రీకాకుళం వారికి ఏమైనా రావడానికి అవకాశం ఉంటుంది. జిల్లా ప్రాతిపదికగా తీసుకుంటారా అని ప్రశ్నిస్తున్నాను.

THE HON. DR. B. GOPALA REDDI :—ఈ సూత్రం అంత న్యాయంకాదేమో అనుకుంటాను. విశాఖపట్నం వాళ్లకంటే శ్రీకాకుళంవాళ్లు ఏ విషయములోను వెనుకబడిన వారుకారు. వాళ్లు చాలాశూరులు, ధీరులు. అందువల్ల ప్రత్యేకంగా region అక్కరలేదేమో అనుకొంటాను.

SRI L. LAKSHMANA DAS :—అధ్యక్షా, ఏ రంగంలోనైనా శ్రీకాకుళం వాళ్లు వీరులు, ధీరులై ఉండవచ్చు. విద్యారంగంలో మాత్రము అందరికన్న వెనుకబడి ఉన్న సంగతి ప్రధానమంత్రిగారికి తెలుసును. ఇంతవరకును ఆ జిల్లాలో ఉన్నది ఒక్కటే college. అక్కడ చదువుకొన్నవాళ్లుకూడా చాలా తక్కువమంది. అందుచేత ఆ జిల్లాకు ప్రత్యేకమైన ప్రాతినిధ్యమిస్తారా?

THE HON. DR. B. GOPALA REDDI :—దీంట్లో ఎన్ని కాలేజీలున్నవి, ఎంత మంది చదువుతున్నారనేటటువంటి విషయం కాదు. జనాభా ప్రకారంగా వచ్చినటువంటి వాళ్లలో మంచి మార్కులు వచ్చినటువంటి వారిని ఏ 10 మందినో 12 మందినో select చేస్తారు. దాంట్లో నాలుగువందల మంది pass అయినా 200 మంది pass అయినా వ్యత్యాసంరాదు. ఆ వచ్చినటువంటి వాళ్లలో 10-12 మందికి మంచి మార్కులు వచ్చినవా లేవా అని చూస్తారు. అందువల్ల అంతకన్నా క్రిందికిపోతే అది న్యాయంగాకూడా ఉండదేమోనని అనుకుంటున్నాను.

SRI A. C. SUBBA REDDI :—Statement చూచినప్పుడు వెనుకబడిన ప్రాంతాలు మూడుగా కనబడుతున్నాయి—కడప, నెల్లూరు, శ్రీకాకుళం. సాధారణంగా ఇటువంటి వెనుకబడిన ప్రాంతాలకు ప్రభుత్వం సహాయం చేయవలెనన్న ఉద్దేశ్యం కాబట్టి ఈ 3 ప్రాంతాలకు వచ్చే పర్యాయమైనా కొంత ప్రాతినిధ్యమిస్తారా ?

THE HON. DR. B. GOPALA REDDI :—ప్రత్యేకమైన ప్రాతినిధ్యమేమీ లేదు. ఆ విద్యార్థుల నందరినీ బాగా చదవమని మన సుబ్బారెడ్డిగారు ఉద్బోధన చేస్తే బాగుంటుంది.

SRI PILLALAMARRI VENKATESWARLU:—ఇప్పుడీ రీజియన్సుకు ఏ బేసిస్ మీద seats allot చేశారు ?

THE HON. DR. B. GOPALA REDDI :—సరిగా population basis మీద. No weitage for any region.

SRI G. NARASIMHAMURTHI :—అధ్యక్షా ! Engineering విద్య అంటే ఒక సాంకేతిక విషయమునకు సంబంధించింది గనుక జిల్లాల వారిగాను ప్రాంతాల వారిగాను, కులాల వారిగాను కట్టిపెట్టక సమర్థులైనవారు, అధికమైనటువంటి అర్హతలుగలవారికే ప్రాధాన్య మిచ్చి అటువంటి వారినే హెచ్చు మందిని select చేయడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందా ?

THE HON. DR. B. GOPALA REDDI :—ఎక్కువ ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లాలు ఈమాదిరిగానే చెప్పుతుంటారు. తక్కువ ప్రాతినిధ్యంగల వాళ్లు యింకొక మాదిరిగా చెప్పుతుంటారు. ఈ రెండింటిని సమన్వయం చేసుకొంటూ కొంత merit ను చూచుకొంటూ వుండాలి. కొంత వెనుకబడిన తరగతుల వారికి కూడా మనం ప్రాతినిధ్యం ఇస్తూవుండవలె. తూర్పు గోదావరి జిల్లా వాళ్లు ఏమీ లేక ఆంధ్రదేశం అంతా ఒకటే అయితే 42 కు బదులు 92 వస్తుంది.

SRI A. KALESWARA RAO:—Engineering తరగతులలో చేర్చుకొనేటటువంటి విద్యార్థులలో స్త్రీలేమైనా ఉన్నారా ? తరువాత ఈ వెనుకబడిన జాతులకు, హరిజనులకు qualifications లో తక్కువమార్కులు వస్తే ఒప్పుకొంటున్నారా ?

THE HON. DR. B. GOPALA REDDI :—స్త్రీలు, ఇటీవల ఎవరూ లేరు. Composite Madras state లో electrical engineering లో ఎవరో ఇద్దరు ముగ్గురు స్త్రీలు ఉండినారు. ఇటీవల ఎవరూ లేరు. హరిజనులు వెనుకబడిన తరగతుల్లో వాళ్లలో వాళ్లకు competition అన్నమాట. Minimum marks వచ్చి ఉండి application పెట్టినతర్వాత హరిజనులలో ఆ region లో ఎక్కువ వచ్చినవారిని select చేస్తున్నారు. అట్లనే backward class లో కూడాను అంతేకాని ప్రత్యేకమైనటువంటి మార్కుల సేమాట ఏమీ లేదు.

SRI G. NARASIMHAMURTHI :—అధ్యక్షా, మంత్రిగారు [illegible] ప్రశ్నించేటప్పటికి తూర్పుగోదావరిజిల్లాలో హెచ్చున్నది ఉన్నారు [illegible]

చేత ప్రశ్నించాను అని అభిప్రాయపడ్డారు అని నేను అనుకొంటాను. నా అభిప్రాయం అదికాదు. ఇప్పుడు దేశాన్ని సాంకేతికముగా చాలా అభివృద్ధి తీసికొనివెళ్ళవలసిన ఈ సందర్భంలో ప్రత్యేకించి engineering విషయంలో హెచ్చుఅర్హతగలవారిని తీసుకొంటారా అని అడుగుతున్నాను ?

THE HON. DR. B. GOPALA REDDI:— సాంకేతికవిద్యను ప్రవీణులయినవారిని select చేయాలని మీరు చెప్పినదానితో నేను ఏకీభవిస్తున్నాను. కానీ ఇప్పుడున్నటువంటి సంఘంలోని వ్యవహారాలు వెనుకబడినటువంటి జిల్లాలు, తరగతులకుకూడా కొంతవరకు సహాయంచేసి ముందుకు తీసుకొనిరావలసిన బాధ్యత ప్రభుత్వంమీద ఉన్నది. కాబట్టి ఈ సిద్ధాంతాన్ని, ఆ సిద్ధాంతాన్ని రెంటిని సమన్వయంచేసుకొని కాలక్షేపంచేయవలసి ఉంటుంది.

SRI VAVILALA GOPALAKRISHNAYYA :—అధ్యక్షా, స్త్రీలకు ఇవ్వటానికి నిషేధం ఏమైనా ఉందా ? రెండవ విషయం జనాభా ప్రకారం ఇచ్చామంటారు గుంటూరుజిల్లాలో చాలా తక్కువ యిచ్చినట్లు అగుపడుతుంది. కారణమేమో చెప్పగలరా ?

THE HON. DR. B. GOPALA REDDI :—స్త్రీలకు నిషేధం ఏమీ లేదు. వారు కావాలంటే apply చేసుకోవచ్చు. గుంటూరుజిల్లాలో తక్కువగా నుండటానికి కారణం విద్యార్థిసోదరులు ఎక్కువమార్కులతో pass కాలేదన్నమాట

SRI S. BRAHMAYYA:—అధ్యక్షా, ఇంజనీరింగు కాలేజీలలో స్త్రీలు ఎవరూ లేరన్నారు. ఆసేతుహిమాచలపర్యంతం అందరూ స్త్రీలకు ప్రాధాన్యము ఇవ్వాలంటున్నారు. అయినప్పటికి ఇది ఆచారణలోపెట్టకపోవడము విచారకరమైన విషయం. ఇప్పుడు అయినా వారిని ప్రోత్సహించడానికి ప్రభుత్వమువారు ప్రయత్నము చేస్తారా ?

THE HON. DR. B. GOPALA REDDI:—అప్లికేషనులు పెట్టుకోమని బలవంతముచేయడము ప్రభుత్వముయొక్క ఉద్దేశ్యముకాదు. ఇటువంటివిషయాలలో అట్లా బలాత్కారము పెట్టడానికి వీలులేదు. వారు అప్లికేషను పెట్టినప్పుడు గవర్నమెంటువారు తప్పకుండా ఆలోచిస్తారు

SRI N. K. LINGAM:—East Godavari Districtలో 17, 27, 42 ఉన్నది. జనాభా ప్రకారం అంత ఎక్కువకాకూడదు. అవిధంగా ఎందుకు జరిగిందో కారణము చెబుతారా ?

THE HON. DR. B. GOPALA REDDI:—రాజమండ్రి ఆర్ట్సు కాలేజీలోను ?. R. కాలేజీలోను, అమలాపురం కాలేజీలోను వారు బాగా మార్కులు సంపాదించుకున్నారు. కాబట్టి ఆ రీజియన్‌లో వాళ్లకు ఎక్కువస్థానాలు వచ్చినాయి.

SRI S. VEMAYYA:—అధ్యక్షా, backward classes కుగాని, హరిజనులకుగాని, వాళ్లలో వాళ్లకు competition పెడుతారుఅని ముఖ్యమంత్రి గారు అన్నారు. వాళ్ళ మెరిట్ మీద వాళ్ళకు కేటాయించిన సీట్లు వాళ్ళ కేపోతాయని భ్రమవున్నది. మెరిట్ మీద పోయేవాళ్లను పోనిచ్చి, మిగతా వాళ్లకుమాత్రమే ఈ competition పెట్టే విధానంఏమైనా ప్రభుత్వ ఆలోచనలో ఉన్నదా ?

THE HON. DR. B. GOPALA REDDI:—ఈ విషయం మేము విపులంగా చర్చించినాము. అన్నిసీట్లు సమానంగా పంచుకోవాలి, కులాలకు, దీంట్లో disadvantage లేకుండా చేయవలసిన బాధ్యతఉన్నది. అక్కడ merit మీద సంపాదించుకుంటాము. ఇక్కడ వాటిలోకూడా భాగము ఇవ్వండి అంటే అందులో చిక్కులువస్తాయేమో అని నా ఉద్దేశ్యం ఇది న్యాయమైన విషయము అని గవర్నమెంటువారు అనుసరించారనుకొంటున్నాను.

Bulls under premium scheme in the State.

684—

* 1133 Q.—Sri S. VEMAYYA :—Will the Hon. the Minister for Agriculture be pleased to state :

(a) the number of bulls under premium scheme now in the State, District-wise; and

(b) whether there is any check on the custodians?

The Hon. Sri K. OBULA REDDI :

a) The particulars are as follows :

Visakhapatnam	...	10
East Godavari	...	182
West Godavari	...	74
Krishna		[illegible]
Guntur		[illegible]
Nellore		[illegible]
Cuddapah		6
Kurnool		[illegible]

Anantapur	...	47
Chittoor	...	54
Agency Development Kakinada	...	15
Srikakulam	...	2
		524

(b) Yes, Sir.

SRI VAVILALA GOPALAKRISHNAYYA:—అధ్యక్షా, bullsను ఇచ్చే విషయములో హరిజనులకు ప్రత్యేకంగా rebate ఇస్తున్నారా? అట్లా ఇచ్చినవి ఏమైనా ఉన్నాయా?

THE HON. SRI K. OBULA REDDI:—హరిజనులదగ్గర మంచి ఆబోతు ఎద్దులు ఉంటే, అలాంటివారివిషయంలో పక్షపాతం, లేడా ఏమీ చూపించరు.

SRI S. VEMAYYA:—అధ్యక్షా, వాటిమీద ఎలాంటి అజ్మాయిషీ చేస్తున్నారు?

THE HON. SRI K. OBULA REDDI:—సర్వీసు రిజిస్టర్లు పెడుతున్నారు. సరిగా పోషిస్తున్నారా లేదా అని చూస్తారు.

SRI A. C. SUBBA REDDI:—అధ్యక్షా, ఈ premium bulls కొనుగోలు విషయములో చాలా కుంభకోణం జరుగుతున్నది. అది మంత్రిగారు విచారించారా?

THE. HON. SRI K. OBULA REDDI:—తప్పకుండా విచారిస్తాను.

SRI P. VENKATASUBBAYYA:—అధ్యక్షా, ఈ premium schemeలో వచ్చిన bulls ఎన్నాళ్లు పనిచేస్తాయి?

THE HON. SRI K. OBULA REDDI:—Notice please.

THE HON. DR. B. GOPALA REDDI.—అసెంబ్లీలో కుంభకోణములనేమాట ఉపయోగించకుండాయుంటే బాగుంటుంది. కుంభకోణమువారు. కేవ్ల దీనిని protest చేయవచ్చును.

MR. SPEAKER:—So we don't use Kumbhakonan hereafter

2nd April 1956]

SRI P. SUNDARAYYA :—అధ్యక్షా, ఇక్కడ మనం ఉపయోగించే పదాలు ప్రభుత్వంవారు ప్రకటించవలసిఉంటేదు. ఒక సంవత్సరం, రెండు సంవత్సరములు తరువాత వయితే రావు. తరువాత ఎవరూ protest చేసేదానికి అవకాశముఉండదు. అందుచేత మంత్రిగారు బాధపడాల్సిన అవసరములేదు.

THE HON. DR. B. GOPALA REDDI :—ఇంతవరకు ఒక పర్యాయము C. R. Reddi గారు ఈపదం ఉపయోగిస్తే, కొంతకాలం మునిసిపల్ కౌన్సిలర్లు ప్రోత్సహించారు.

SRI P. SUNDARAYYA:—మనం చెప్పుకునే పదాలు వాళ్లకు ఎట్లా తెలుస్తాయి.

THE HON. DR. B. GOPALA REDDI :—'Hindu' paper లేదా, ఇంకా ఇంగ్లీషుపేపర్లు లేవా? అందువల్ల అది ఉపయోగించకుండా ఉంటే బాగుంటుంది.

SRI V. VISWESWARA RAO :—అధ్యక్షా, Check ఉన్నదని అన్నారు. ఎటువంటి check ఉన్నది? Maintenance సక్రమంగా జరగడం లేదని కొన్ని రిపోర్టులు వస్తున్నాయి. వాటి విషయంలో ప్రభుత్వానికేమైనా రిపోర్టులు వచ్చినాయా?

THE HON. SRI K. OBULA REDDI :—ఏమైనా నా నోటీసుకు తీసుకువస్తే, తప్పకుండా విచారిస్తాను.

SHORT NOTICE STARRED QUESTIONS.

Construction of flood bank on the Krishna River.

677-A.

S.N.Q. No. 1307-A. Q.—Sri P. SREERAMULU :—Will the Hon. the Deputy Chief Minister be pleased to state :

(a) whether there are any proposals for constructing flood bank on the right side of Krishna River between Vaikuntapuram and Sitanagaram in Guntur District under Flood Control Scheme ; and

(b) if so, at what stage the matter now stands ?

The Hon. Sri N. SANJEEVA REDDI :—

(a) The answer is in the affirmative.

(b) The details, plans and estimates are awaited from the Additional Chief Engineer [illegible]

SRI VAVILALA GOPALAKRISHNAYYA :—ఈ రిపోర్టు ఎన్నాళ్లలో గావస్తుంది ? ఎప్పుడు ప్రారంభిస్తారు ?

THE HON. SRI N. SANJEEVA REDDI :—వచ్చిన తరువాత పరిశీలనచేసి ప్రారంభిస్తాము.

SRI V. VISWESWARA RAO :—Left side bank విషయము కూడా ఆలోచిస్తారా ?

THE HON. SRI N. SANJEEVA REDDI:—దానిని గురించికూడా మరొక ప్రశ్న వేయండి. సమాధానం చెబుతాను.

General elections for the Municipalities in the State.

677-B.

S N.Q. No. 1308-C. Q.—Sri S. BRAHMAYYA —Will the Hon. the Minister for Local Administration and Prohibition be pleased to state .

(a) whether the Government are prepared to hold the General Elections for the Municipalities in the State before the extended time expires ; and

(b) if so, what is the time table ?

The Hon. Sri A. B. NAGESWARA RAO :—

(a) The answer is in the affirmative.

(b) The programme for conduct of elections has not yet been fixed by the election authority, namely the Inspector General of Local Administration.

SRI S. BRAHMAYYA :—అధ్యక్షా, అన్ని మునిసిపాలిటీలలో వార్డుల పునర్విభజన జరిగినట్లు వర్తమానము వచ్చినదా ? ఇంకా కొన్ని మునిసిపాలిటీల నుంచి రాలేదని ఉద్దేశ్యముతోనే దీనిని పరిశీలనలో ఉంచుతారా ?

THE HON. SRI A. B. NAGESWARA RAO:—ఇప్పుడు 18 మునిసిపాలిటీలనుంచి వచ్చింది. కడప, చిత్తూరు, మునిసిపాలిటీలకు ఆర్డర్లు పంపించాము. తిరుపతి విషయములో నిన్ననో, మొన్ననో ఆర్డర్సు పంపించి ఉంటారు. తక్కిన పదునైదింటికి అర్జంటుగా ఆర్డర్సుపంపించవలసినదిగా ఉత్తర్వులు పంపించాము.

SRI V. VISWESWARA RAO :—అధ్యక్షా, ఈ అర్జంటు ఆర్డర్సుకు మునిసిపాలిటీల్లో [illegible] మునిసిపల్ కౌన్సిల్సు [illegible]

వాయిదాలువేస్తూ, అసలు వార్డుల పునర్విభజనే చేయకుండా కాలయాపం చేస్తున్న వాళ్లమీద ఏమైనా చర్యతీసుకుంటున్నారా ? ప్రభుత్వమే వార్డుల పునర్విభజన చేస్తున్నారా ?

THE HON. SRI A. B. NAGESWARA RAO:—బెజవాడలో వార్డుల విభజన వ్యవహారము అయిపోయింది అవి లోకలుబోర్డుస ఇనస్పెక్టరు గారి వద్ద ఉన్నాయి.

SRI VAVILLALA GOPALAKRISHNAYYA :—కొన్ని మునిసిపాలిటీలకు ఎన్నికలు జరగాలి. ఖాళీలువచ్చినాయి. వెంటనే వాటికి ఎన్నికలు జరుపుతారా ? సాధారణ ఎన్నికలు అయ్యేవరకు ఆపుతురా ?

THE HON. SRI. A. B. NAGESWARA RAO:—Notice please

SRI V. VISWESWARA RAO:—అధ్యక్షా, ఎన్నికల తేదీలు fix చేసే అధికారం Local Boards Inspecter కు ఇచ్చినారా ? వాయిదాలు వేయుటకుగాని, మార్చుటకుగాని అధికారముకూడా వారికి ఇచ్చినారా ? అది ప్రభుత్వం అట్టి పెట్టుకున్నారా.

THE HON. SRI A, B. NAGESWARA RAO:—ఒక పర్యాయం తేదీలు నిర్ణయించినతరువాత మార్చడానికి వారికి అధికారములు లేవు, ప్రభుత్వానికి కొన్ని పరిస్థితులలో మార్చడానికి అధికారం ఉన్నది.

[NOTE :—An asterisk * at the commencement of a speech denotes revision by the Member].

II. MOTION UNDER RULE 74 OF THE ASSEMBLY RULES

Re : Surving of notices for the removal of nearly 400 elementary school teachers in Nellore District.

MR. SPEAKER :—Sri Yellamanda Reddi wants to call the attention of the Hon. Chief Minister to a matter of urgent public importance.

Sri G. YELLAMANDA REDDY :—Mr. Speaker, Sir:
"I give notice of the following motion for calling the attention of the Chief Minister on the following urgent public matter, namely, the notices served by the District Educational Officer, Nellore for [illegible], nearly 400 elementary school teachers in the same district."

MR. SPEAKER :—It does not require any [illegible] from the hon. Member. The Chief Minister [illegible] statement or he will ask for time.

THE. HON. DR. B. GOPALA REDDI :—బహుశా ఇది aided schools కు సంబంధించిన విషయమై ఉంటుంది. ఇప్పుడు average attendence 15 ఉంటే చాలునని ఉన్నది. దానిని 20 కో, 25 కో పెంచాలనే ఉద్దేశ్యం ఉన్నది. ఆమాదిరిగా చేసినట్లయితే ఇప్పుడున్నంతమంది teachers అక్కరలేదని, schools ను ఇంకా తక్కువచేసుకొనుటకు వీలుగావుంటుందనే ఉద్దేశ్యం ఉన్నది. ఇది కొంతకాలంక్రిందట శ్రీకాకుళం జిల్లాలో ఉన్నది. ఇప్పుడు నెల్లూరులో కూడా ఉన్నదని యల్లమందారెడ్డిగారు చెబుతున్నారు. కాని దానినిగురించి నాకు ఎవరూ చెప్పలేదు. ఆ సంగతి నాకు తెలియదు, ఏమైనప్పటికిన్ని ఆ విషయాన్నిగురించి విపులంగా, కావాలంటే, వివరములు తెప్పించి 5 వ తేదీన ఈ సమావేశంలో చెప్పగలను.

Mr. SPEAKER :—So we will hear from the Chief Minister on this on the 5th instant. There is another motion given by the same Member. I shall consult the Chief Minister.

III. GOVERNMENT MOTION.

Re : Introduction of the States Reorganisation Bill, 1956, in Parliament.

The Hon. Dr. B. GOPALA REDDI :—Mr. Speaker, Sir, I beg to move :

'This House recommends that the States Reorganisation Bill be introduced in Parliament.'

I also beg to move :

'That the proposed States Reorganisation Bill be taken into consideration.'

నేను ఈ రెండింటినీ కలిపి ఒకటిగా జతపరచి ప్రతిపాదిస్తున్నాను. మీరు ఓటింగు వేరువేరుగా తీసుకొనవచ్చును. రెండు మూడురోజులు చర్చ అయిన తరువాత clause by clause చర్చ చేసుకోడానికి ముందు ఏమైనా సవరణలు ఎల్లుండి ఉదయం యిచ్చినట్లయితే వాటిని చర్చించుకొనుటకు వీలుగా ఉంటుంది. ప్రస్తుతం ఈ రెండు ప్రతిపాదనలమీదనే చర్చ సాగించాలని నేను కోరుతున్నాను. ఈ మాదిరిగా రేపు సాయంకాలంవరకు చర్చించుకుందాము. కావాలంటే ఇంకా ఎక్కువ మంది సభ్యులు ఎల్లుండి వరకూ general discussion సాగించవలెనని నేను కోరుతున్నాను. నవంబరు 25, 26 తేదీలలో States Re-organisation

Committee వారియొక్క report ను గురించి చర్చించినాము. ఆనాటి పరిస్థితి ఈనాటి పరిస్థితి వేరుగా ఉన్నది. ఆనాడు మనం చర్చించినపుడు బళ్ళారిలోని 3 తాలూకాలు మనకు వస్తాయని ఆశించినాము.

States Re-organisation Commission వారి report ప్రకారంగా హైదరాబాద్‌లోనున్నటువంటి తెలంగాణా ప్రాంతము ఇంకా 5 సంవత్సరములవరకు ప్రత్యేక తెలంగాణా రాష్ట్రంగానే వుంటుందనే శిఫార్సును గురించి మనము చర్చించుకున్నాము. జనవరి 16 వ తేదీన కేంద్ర ప్రభుత్వంవారు రాష్ట్రాల విభజన గురించి తమ నిర్ణయమును తెలిపినారు. ఆంధ్ర, పంజాబు విషయంలోకూడ వారి నిర్ణయమును తెలిపినారు. వారి నిర్ణయములన్నీ కూడ ఈ బిల్లులో నమోదుపరచ బడినాయి. ఈనాడు బళ్లారి జిల్లాలోని మూడు తాలూకాలు మనకు రావడం లేదు. "దానియొక్క నిర్ణయం ఇంతకు ముందే చేసినాము. అది మైసూరులోనే ఉండవచ్చును. తుంగభద్ర, ఎగువ కాల్వల విషయంలో మీకు కావలసిన సదుపాయములు కలుగజేసికొన వచ్చును, కాని ఈ ప్రాంతం మాత్రం ఇంతకు ముందు ఎట్లా ఉన్నదో అట్లా ఉంటేనే బాగుంటుందని" ఈ బిల్లులో ప్రతిపాదించారు. తెలంగాణా విషయంలో మాత్రం తెలంగాణా నాయకులకు, ఆంధ్ర నాయకులకు ఒక రాజీ జరిగింది. కాబట్టి ఆ 9 జిల్లాలు, 6 తాలూకాలు ఆంధ్రలో చేర్చవలసినదనీ, అది అక్టోబరు 1 తేదీ నుంచి అమలులోనికి రావలసినదని వారు ఈ బిల్లులో నమోదుపరచినారు. కాబట్టి S. R. C. Report ఈ రెండింటిలోకూడ అనుసరించలేదు. ఇంతకుముందు S. R. C. వారు చేసిన నిర్ణయాలు నిర్ణయాలుగానే ఉంటాయి, re-open చేయబడవు అని మనం అనుకున్నాము. తరువాత ఏదైనా న్యాయంగాఉంటే Re-open చేస్తారనికూడ అనుకొన్నాము. మనకు సంబంధించినవి రెండూకూడ Re-open అయినాయి. ఒకటి వ్యతిరేకమయినది. రెండవది అనుకూలమయినది. ఈ శాసనసభలో చర్చలు జరిగిన తరువాత ప్రజాభిప్రాయప్రకారం హైదరాబాద్‌లో ఉన్నటువంటి తెలంగాణా, ఆంధ్రరాష్ట్రంలో చేరడం అనేవిషయంలో జరిగింది. ఇప్పుడు బళ్ళారి విషయంలో మనకు ఆశాభంగం అయినది. ఈ విషయాన్ని గురించి మనం ఇంకా ఎక్కువ విపులంగా చర్చించుకోవచ్చును. ఇప్పుడు ఈ బిల్లు ప్రథమంలోనే, ఆంధ్రదేశం సంగతి Section 3 లో చెప్పినారు. ఇది చాలా చారిత్రాత్మకమయిన నిర్ణయమని మనం అనుకోవలసిఉన్నది. ఇండియా ప్రభుత్వంవారు ఒక నిర్ణయానికివచ్చి తెలంగాణా 9 జిల్లాలు 6 తాలూకాలు ఆంధ్రరాష్ట్రంలో కలపాలనివారు చెప్పడం [illegible] చారిత్రాత్మకమయిన నిర్ణయం. ఎన్నో శతాబ్దములతరువాత వేరుగానున్న [illegible] ప్రజల్లో ఒక శాసనసభ ఏర్పడడానికి [illegible]

Dr. B. Gopala Reddi] [2nd April 1956

ఎప్పటికైనా చిరస్మరణీయంగా ఉండే విషయం. ఈ బిల్లుయొక్క Section 3 లో మన తెలుగు ప్రాంతంయొక్క విషయమును వారు ఉల్లేఖించినారు. ఇది మన అదృష్ట మనే చెప్పవచ్చును.

Section 3 of the Bill; says :—

(1) As from the appointed day, there shall be added to the State of Andhra the territories comprised in—

(a) the districts of Hyderabad, Medak, Nizamabad, Adilabad, Karimnagar, Warangal, Khammam, Nalgonda and Mahbubnagar;

(b) Alampur and Gadwal taluks of Raichur district;

(c) Kodangal and Tandur taluks of Gulbarga district; and

(d) Narayankhed and Zahirabad taluks of Bidar district;"

ఈ నిర్ణయం జరగడం శుభసూచకము. దీంట్లో కొంతవ్యతిరేకభావం వున్నప్పటికికూడ ఇండియా గవర్నమెంటువారి ఉద్దేశానుసారంగా ఇక్కడి నాయకులు అక్కడినాయకులు కొన్నికొన్ని విషయాలలో కొన్నికొన్ని నిర్ణయములుచేసుకొని ఎవరికి ఎలాంటి అనుమానములు, సందేహములు ఉండవలసిన అవసరంలేదనే భావంతోనే ఢిల్లీలో 20వ తేదీన సంప్రదింపులు జరిగినాయి. దాని ననుసరించి ఇప్పుడు యీ నిర్ణయంచేసినారు. వారునిర్ణయంచేసినతరువాత దానికి వ్యతిరేకభావమున్నట్లు కనబడుటలేదు. అంతకుముందు బొంబాయిలోమాదిరిగా ఎక్కడైనా అల్లరులు, గందరగోళములు జరుగుతాయేమోనని భయంగాఉండేది. Prime Minister గారు హైద్రాబాద్‌లో వారియొక్క నిర్ణయమును తెలిపిన తరువాత దానికి వ్యతిరేకమైన ఆందోళనగాని, వాతావరణంగాని ఉన్నట్లుగా సూచనలులేవు. ఆ భయముంతాకూడ సమసిపోయినది. ఇది రానున్నటువంటి ఆంధ్రరాష్ట్రంయొక్క భావికి ఒకశుభసూచకమని నేను అనుకొంటున్నాను. ఏదైనా ఒక పెద్ద ఆందోళనగాని, వ్యతిరేకతగాని ఉన్నప్పుడు వారిని ఒక రాష్ట్రంలో చేర్చడమువల్ల కొన్ని ఇబ్బందులు ఉంటాయి. అటువంటి ఇబ్బందులు ఉండవని మనం ఈనాడు ధైర్యంగా చెప్పకొనవచ్చును. ఈ విషయంలో ప్రత్యేకరాష్ట్రం కావాలని ఆందోళనచేసినటువంటి నాయకులుకూడ ఒక ఉన్నతమైన సుహృద్భావమును చూపి వారియొక్క అనుమానములను తొలగించుకొని "మనము ఏమీ భయపడనక్కరలేదు, రేపు రానున్నటువంటి ఆంధ్రరాష్ట్రంలో

మన ప్రజానీకానికి ఎలాంటి అన్యాయములు జరుగవు" అని వారంతా ధైర్యంతో పూనుకొని ప్రచారం చేస్తున్నందుకు చాలా సంతోషం. దానికి సంబంధించిన కొన్ని కొన్ని విషయములలో చర్చలు ఫలితములు ఇంకా తేలలేదు. అవికూడ వెంటనే తేల్చుకొనుటకు వారంతాకూడా ఇక్కడకు వస్తున్నారు. రేపు 3 వ తేదీన బూర్గుల రామకృష్ణారావుగారు, రంగారెడ్డిగారు, చెన్నారెడ్డిగారు, నర్సింగరావుగారు వస్తున్నారు 4 వ తేదీనాడు అక్కడ ఏమిజరిగిందో తేల్చుకొని ఇక్కడ చెప్పడానికి కూడ అవకాశముంటుంది.

దానిప్రకారం వారు చేసేటటువంటి amendments, మనం చేసేటటువంటి amendments ఏకగ్రీవంగా చేసినట్లయితే ఇండియా ప్రభుత్వంవారు ఏమీ సందేహంలేకుండా ఆమోదించుటకు వీలవుతుంది. హైదరాబాద్ నాయకులు, మనం సంప్రదించుకోకుండా వారు ఒకరకమైన సిఫార్సులు మనం ఇంకొకరకమయిన సిఫార్సులు చేసినట్లయితే ఈ రెండింటిలో వేటిని ఆమోదించాలి ? అని ఇండియా ప్రభుత్వంవారికి అనుమానం కలుగవచ్చును. అటువంటి పరిస్థితులు ఏర్పడకుండా ముందుగానే వారు, మనము సంప్రదించుకొని ఏకగ్రీవంగా amendments చేసుకుంటే మంచిదనే ఉద్దేశ్యంతో ఈ ఉభయవర్గాల సమావేశం రేపు కర్నూలులోనే జరుగుతుంది ఇప్పుడు యీ 9 జిల్లాల, 6 తాలూకాలు ఆంధ్రరాష్ట్రంలో కలుస్తాయి. వారు ఏదో ఒక విభజనచేసినారు. ఆ విభజనయొక్క వివరాలు నాకు సరిగా తెలియలేదు. దీనినిగురించి ఇండియా ప్రభుత్వంవారు ఆలోచిస్తున్నారేమో తెలియదు. ఇప్పుడు క్రొత్తగా ఏర్పడబోయే కేరళ, మైసూరు, రాజస్థాన్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాతు రాష్ట్రాలను new states అన్నారు. అయితే ఆంధ్ర, మద్రాసుల విషయంలో కొంత వ్యత్యాసమును చూపించినారు. దాని యొక్క ఉద్దేశ్య మేమిటో నాకు అర్థంకావడం లేదు.

"The territorial changes proposed in this part fall into three groups. First, there are the transfers of territory under clauses 3 and 4 from Hyderabad to Andhra and from Travancore-Cochin to Madras. It is also proposed to alter the name of the Andhra State to Andhra-Telangana," అని బిల్లులో ఉన్నది.

దీనిననుసరించి [illegible] కొన్ని portions వచ్చి ఆంధ్రలో కలుస్తున్నాయి. [illegible] Travancore-Cochin [illegible] కొన్ని portions వచ్చి Madras లో కలుస్తున్నాయి. [illegible] states [illegible] territories [illegible] adjoining states [illegible] Secondly, [illegible]

Dr. B. Gopala Reddi] [2nd April 1956

Mahaiashtra, Gujerat, Madhya Pradesh, Rajastan and Punjab వీటినిమాత్రం new states అంటారు. మద్రాసుకు, ఆంధ్రకు కొన్నిభాగాలు వచ్చి కలుస్తున్నాయి. Hyderabad నుంచి ఆంధ్రలోకి, Travancore-Cochin నుంచి Madras లోకి కలుస్తాయి. మహారాష్ట్రంలో వున్నటువంటి భాగాలుకొన్ని బీహారులో కొన్నిభాగాలు, మధ్యప్రదేశ్‌లో కొన్నిభాగాలు, Hyderabad లోని కొన్నిభాగాలు ఇవన్నీకలసి నూతన రాష్ట్రంగా ఏర్పడుతున్నవని చెప్పారు.

ఈనాడు మైసూరులో ఉన్నటువంటి ప్రాంతం, కూర్గు, South Kanaraలో ఒక కాసరగోడాం తాలూకాతప్ప తక్కినప్రాంతం హైదరాబాద్‌లో వున్నటువంటి 3 జిల్లాలలో 2 తాలూకాలుతప్ప మిగిలినభాగం, ధార్వార్, కార్వార్ జిల్లాలు ఇవన్నీకూడా కలిసి మైసూరు రాష్ట్రముగా నిర్మిస్తారని చెప్పారు. వాళ్లయొక్క ఉద్దేశ్యము ప్రకారము నూతనరాష్ట్రాలన్నిటినికూడా మూడుగావిభజించినారు మద్రాసు, ఆంధ్ర మాత్రము continuing states అన్నారు. తక్కిన ఏడింటిని new states అన్నారు. అండమాన్సు, అమీన్‌దీవులు లక్షదీవులు Bombay, Delhi ఇవన్నీకూడా Central administrated states అని అన్నారు. ఈ విధంగా మూడురకాలుగా వాళ్లు విభజించినారు. మన రాష్ట్రానికి ఏపేరు పెట్టాలనే విషయంలో ఇద్దరికే సంతృప్తిగా ఉండేందుకుగాను ఆంధ్రతెలంగాణా అంటే బాగుంటుందనే ఉద్దేశ్యముతో ఆంధ్రతెలంగాణా అనే పేరును ఈబిల్లులో నమోదుపరచినారు. ఇంతకుముందు ట్రావన్కూరు-కొచ్చిన్ విషయంలో కొచ్చిన్ వేరే state గా ఉండేది. ట్రావన్కూరురాష్ట్రం వేరుగా ఉండేది. ఈరెండుకలిపి దానికి వేరేపేరు అక్కరలేదనేభావంతో ట్రావన్కూరు—కొచ్చిన్ అని అన్నారు. దానిని ఉదాహరణంగా తీసుకొని ఆంధ్ర—తెలంగాణా అని అంటున్నారు. కాని దానికి దీనికి చాలా వ్యత్యాసం ఉన్నది. ఆంధ్ర అంటే ఆంధ్రులు. తెలంగాణా అంటే తెలుగువారు. రెండుకూడా ఒకేఅర్థం వచ్చేటటువంటి మాటలుగా ఉన్నాయి. కొచ్చిన్ వేరు, ట్రావన్కూరు వేరు కనుక రెండురాజ్యాలు కలిసినప్పుడు ట్రావన్కూరు—కొచ్చిన్ అంటే ఫరవాలేదు. అలాగే Patiala, Eastern Punjab States Union ను pepsu అని అనడంలో, పాటియాలా, ఇతర Punjab States వాళ్లు కలిసి ఒక రాష్ట్రాన్ని ఏర్పరచుకొన్నారని చెప్పడంలో ఫరవాలేదు. ఆంధ్ర, తెలంగాణా అని అనడంలో ఆంధ్రులువేరు తెలుగువారు వేరు అనేభావం కన్పిస్తున్నది. కాబట్టి మొత్తంమీద Hydrabad లోగాని ఆంధ్రలోగాని ఆంధ్ర-తెలంగాణా అనే పేరుకు సుముఖత్వం కనబడడంలేదు. ఏ పేరు పెట్టుకోవాలి అనే విషయంలో భేదాభిప్రాయాలు ఉండవచ్చు. ఆంధ్ర-తెలంగాణా అనే [illegible] లేదనేభావం ఇద్దరిలోను ఉన్నదని అనుకొంటాను. ఏ పేరు పెడితే బాగుంటుందనే

విషయం బహుశా రేపు చర్చలోకి రావచ్చు Hyderabad కు వెళ్ళినతరువాత, ఏ పేరు పెడితే బాగుంటుందని కాకుండా ముందుగానే కొందరు పెద్దలను, ప్రతిపక్ష నాయకులనుకూడా సంప్రదించడము జరిగింది. ఆంధ్రప్రదేశ్ అని వుంటే బాగుంటుందనికూడా మనమందరము అనుకొన్నాము. కాని రేపు తెలంగాణా నాయకులు దీనికేమి చెప్తారో తెలియదు. ఆంధ్రప్రదేశ్ అనేదానికి వారు అనుకూలముగా ఉంటారో ప్రతికూలంగా ఉంటారో తెలియదు. ఏమైనప్పటికి ఆంధ్ర ప్రదేశ్ అనేపేరు ఉత్తమంగా ఉంటుందనే భావం మనకందరికికూడా ఉన్నది. ఆంధ్రలో ఉండేటటువంటి 11 జిల్లాలు, తెలంగాణాలో ఉండేటటువంటి 9 జిల్లాలు, ఆంధ్ర ప్రదేశ్ అనేటప్పటికి 21 జిల్లాలతో కలసిన క్రొత్త రాష్ట్రం అవుతుంది. ఆంధ్ర ప్రదేశ్ అనే పేరు ఉత్తమంగా ఉంటుందని దానికి తెలంగాణా నాయకులుకూడా వ్యతిరేకత చూపవలసిన అవసరం లేదనికూడా నేను అనుకొంటున్నాను. ఎన్ని చెప్పినప్పటికీ మనకందరికి శిరోభూషణమైనటువంటి "శ్రీమదాంధ్ర మహా భాగవతం" అనే గ్రంథం ఒకటి ఉన్నది. ఈ భాగవతం వరంగలు ప్రాంతంలోని ఏకశిలానగరంలో జన్మించినది. దీనిని రచించిన పోతన మహాకవి అందరికికూడా గౌరవనీయుడు. ఎన్నో శతాబ్దాలైనప్పటికి ఈనాడుకూడా భాగవతం చదివినంతగా ఆంధ్రులు ఇంకో గ్రంథాన్ని చదవడంలేదు. వరంగలుకూడా తెలంగాణాలోనిదే. అటువంటి ప్రాంతమునకు చెందినటువంటి పోతనగారు తమ గ్రంథమునకు "శ్రీమదాంధ్ర మహా భాగవత" మని పేరుపెట్టారు. అటువంటి గ్రంథానికే ఆంధ్ర అనే శబ్దము ఉన్నది. ఆంధ్ర, తెలుగు అనే రెండుపదములు ఒకదానికొకటి పర్యాయ పదములు. తెలుగు అనేది తెలుగు పదం కావచ్చు. ఆంధ్ర అనేది సంస్కృత పదము కావచ్చు. తెలంగాణా ప్రజలకు, ముఖ్యంగా బమ్మెర పోతరాజుగారి ఈ ఆంధ్ర శబ్దమునకు వ్యతిరేకత లేదు. Uttar Pradosh, Madhya Pradesh అన్నట్లుగానే Andhra Pradesh అని చెప్పుకోవడం ఉచితంగా ఉంటుందేమోనని మనం అందరియొక్క ఉద్దేశ్యము. తెలంగాణావారుకూడా అనుకూలంగా ఉంటే చాలసంతోషము.

ఇక్కడ ఒక chapter లో క్రొత్తగా zonal councils విషయం చెప్పారు. ఇద్ది ఇంతకుముందు లేదు. సరిహద్దు ప్రాంతాలలోని ప్రజలు అనేక విషయాలను ఒక్కరినొకరు తెలుసుకోవడానికిగాని, ఒకరినొకరు అర్థంచేసుకోవడానికిగాని ఇది చాల అవసరమై ఉన్నది. అభివృద్ధి పథకాలు అమలుజరపడానికి వీలుగా ఉంటుందనే ఉద్దేశ్యంతో హిందూదేశమునంతా 5 zones గా విభజించి zonal councils ను వ్యవహారింప చేయుటకు సూచన ఉన్నది. Government ను గాని cabinet ను గాని, [illegible] consultation [illegible] Parliament [illegible]

2nd April 1956] [Dr. B. Gopala Reddi

అనుకోనక్కరలేదు. Andhra Pradesh, Mysore, Madras, and Kerla ఈ 4 ద్రావిడ భాషలు మాట్లాడేటటువంటి భాషా ప్రాంతీయులు అందరుకూడ zonal councils లో అప్పుడప్పుడు సమావేశం కావలసినదని, దీనికి కేంద్ర ప్రభుత్వంనుంచి ఒక మినిస్టరువచ్చి హాజరవుతూ ఉంటారని చెప్పారు. ఈ సమావేశంలో educational matters గాని, లేక ఇతర విషయాలు అంటే సరిహద్దు ప్రాంతాలలో irrigation, electricity మొదలైన విషయాలు అక్కడే మాట్లాడుకొని అక్కడక్కడే పరిష్కరించుకోవచ్చునని కూడా వారు చెప్పారు ఈనాడు మన ఆంధ్ర దేశంలోకి మెట్టూరునుంచి electricity వస్తున్నది. అలాగే Mysore నుంచికూడా electricity వస్తున్నది. Mysore విద్యుచ్ఛక్తే కర్నూలు, అనంతపురం మొదలైన చోటులకు సరఫరా అవుతున్నది. మాచ్‌ఖండ్‌నుంచికూడా విద్యుచ్ఛక్తి సరఫరా అవుతున్నది మాచ్‌ఖండ్ ఒరిస్సా ప్రాంతంలో ఉన్నది. వాళ్లు మనం రాజీచేసుకొని ఈ విద్యుచ్ఛక్తిని తెచ్చుకొంటున్నాము. విద్యుచ్ఛక్తి విషయంలో 3 రాష్ట్రాలతో సంబంధం ఉన్నది. Mysore, Madras, Orissa లతో మనకు సంబంధంఉన్నది. ఆవిధంగానే వంశధారా ప్రాజక్టు కావాలనుకుంటే ఒరిస్సాప్రభుత్వంతో మనం మాట్లాడుకొని వారియొక్క అంగీకారంలేనిదే వంశధారను అమర్చుకోవడానికి వీలు ఉండదు. ఆవిధంగానే తుంగభద్ర ఎగువ కాలువ విషయంలో Mysore ప్రభుత్వముయొక్క సంపూర్ణమైన అంగీకారం ఉంటేనేగాని అది జరగదు అట్లాగే మద్రాసుకు సంబంధించినంతవరకు ఆరణియార్ ప్రాజెక్టు విషయంలోగాని సరిహద్దు ప్రాంతంలో ఉన్నటువంటి ప్రజలయొక్క చదువు సంధ్యలగురించిగాని మంచి చెడ్డల విషయంలో గాని zonal councils లో అప్పుడప్పుడు విచారించడానికి అవకాశం ఉంటుంది. ఈ zonal councils ఒకరియొక్క అధికారాన్ని తీసివేసేవి కావు. ఇవి కేవలం advisory bodies అని మాత్రమే చెప్పినారు. సరిహద్దు ప్రాంతంలోని ప్రజలకు మనస్తాపాలు ఏమైనా ఉంటే zonal councils లో తెలుసుకొని అక్కడి ప్రజలకు ఎలాటి అన్యాయం జరగకుండా ఉంటుందనే ఉద్దేశ్యంతోనే మన Prime-Minister గారు మొదట Parliament లో దీనిని సూచించినారు. దీనిని అందరూ హర్షించిన తరువాత bill లో చేర్చడంకూడా జరిగింది Zonal councils ఏర్పడి సక్రమంగా పనిచేస్తే సరిహద్దు ప్రాంతాలలో ఉన్నటువంటి వారికి, నీటిపారుదల, electricity మొదలైన విషయాలలో ఎలాటి తగాదాలు లేకుండా చేసుకోవడానికి వీలుంటుందనే ఆశ ఉన్నది. ఈ zonal councils సక్రమంగా పని చేయాలనే నేను వాంఛిస్తున్నాను.

తరువాత మనకు, పంజాబుకు సంబంధించి regional committees ఉండవలెనన్నే ఒక provision పెట్టినారు. ఈ committees మధ్యప్రదేశ్ వగైరా

ఇతరప్రాంతాలలో ఉండవు. మనకున్ను, పంజాబుకుమాత్రమే ఈ regional committees పెట్టడానికి ప్రసిడెంటుకు అధికారము ఇస్తూ ఇక్కడ 82 వ పేజీలో 371 సెక్షనుకు ఒక amendment పెడుతున్నారు. దానిలో

"Notwithstanding anything in this Constitution, the President, may, by order made with respect to the State of Andhra-Telangana or Punjab, provide for the constitution and functions of regional committee of the Legislative Assembly of the State, for the modifications to be made in the rules of business of the Government and in the rules of procedure of the Legislative Assembly of the State and for any special responsibility of the Governor".

Mark the words Mr. Sundarayya, 'for any special responsibility of the Governor'

'and for any special responsibility of the Governor in order to secure the proper functioning of the regional committees. అని వున్నది

ఒక్క పంజాబుకున్ను ఆంధ్ర-తెలంగాణా or Andhra Pradesh కు మాత్రమే అటువంటి అధికారాలు వాళ్లు తీసుకొంటూ ఉన్నారు.

SRI P. SUNDARAYYA :—గవర్నరుకు ఒక special responsibility వుండేదాన్నిగురించి అన్నిపక్షాల నాయకులు సమావేశమైనప్పుడు వారు ఒక అభిప్రాయానికి వచ్చారు. అదికూడ శాసనసభకు తెలియజేస్తే మంచిది.

THE HON. DR. B. GOPALA REDDI :—ఇప్పుడు యీ బిల్లులో ఉన్నటువంటి మాట చెప్పుతాను. తరువాత పంజాబుకు సంబంధించినంతవరకు అక్కడ పాటియాల, Eastern Punjab States చాలావున్నాయి. అవన్నికూడా ఈనాడు పంజాబులో చేరుతున్నాయి. అది కేవలప్రాంతీయ విషయమే కాకుండా, కొంత వరకు మత విషయంగాకూడ పరిణమించింది. అది మనవారియొక్క దురదృష్టమనుకోవచ్చును. అక్కడ సిక్కులు, తరువాత హిందువులు Hindi-speaking people or Punjabi speaking people ఉన్నారు. కనుక అక్కడ గురుముఖిలిపి ఉండవలెనా, హిందిలిపి ఉండవలెనా అని కొన్ని కొన్ని తగాదాలు అక్కడ ఉండినప్పుడు, ఎవరికికూడ అన్యాయం జరుగకుండా అక్కడ Regional Committees పెడితే బాగుంటుందని, పెప్సుకు సంబంధించినంతవరకు ఒక Regional Committee, పంజాబుకు సంబంధించినంతవరకు ఒక Regional Committee ను ఏర్పాటుచేసినట్లయితే ఎవరికి ఏలాటి అన్యాయాలు జరుగకుండా, వాళ్ల development విషయంలోగాని, విద్యావిషయంలోగాని, Employment [illegible]

Dr. B. Gopala Reddi] [2nd April 1956

గాని, ఈ committee ద్వారా ఎవరికి ఏమి అన్యాయాలు జరుగకుండా వాళ్ళ వాళ్ళ సంశయాలన్నీ తీర్చుకోడానికి వీలుగా ఉంటుందిఅనే ఉద్దేశంతో Regional Committee ఒకటి ఏర్పాటుచేసి, వారందరికీ రాజీచేయుటకు ప్రయత్నించింది. సిక్కులకు, హిందువులకు ఎలాంటి తగాదాలు లేకుండా చేయడానికి వారు ప్రయత్నంచేశారు. అందుచేతనే మొన్న పంజాబ్ అసెంబ్లీలోకూడ వాళ్లు create చేసినటువంటి new state కు ఏలాటి భేదాభిప్రాయాలు లేకుండా తీర్మానం pass అయింది. అట్లాగనే Pepsu అసెంబ్లీలోకూడ pass అయిందనుకొంటాను. మన ఆంధ్రకు సంబంధించినంతవరకు, తెలంగాణా ప్రత్యేకం కావాలని ఒక ఉద్యమం ఉన్నదని, వారియొక్క సంశయాలన్నీ దూరము చేయడానికోసం, వారికి సరియైనటువంటి సంతృప్తి కలుగజేయడానికోసం, కేవలం మెజారిటీతోనే మీ విషయాలు నిర్ణయంకావు కాబట్టి మీ విషయాలన్నీ ఈ విధంగా మీరు చూచుకోవచ్చును. మీకు ఏలాటి అనుమానాలు ఉండనక్కరలేదు అనేమాదిరిగా ఈ Regional Committee ఒకటి ఆంధ్ర ప్రదేశ్ కుకూడ అవసరమైందని అనుకొంటాను. మొన్న ఢిల్లీలో ఫిబ్రవరి 20 వ తేదీన మేము మాట్లాడుకొన్నప్పుడు ఈ Regional committee అనేది ఎంతకాలము ఉండవలెను అనేమాట వచ్చింది. అది అయిదు సంవత్సరాలు ఉండవలెనా, పది సంవత్సరములుండవలెనా, అనే విషయము వచ్చింది వారికి ఏలాటి అన్యాయంచేయాలని మనకులేదు. కనుక ఇప్పటికి ఇది 5 సంవత్సరములవరకుపెట్టి మనము వారిని ఉదారంగా చూచినట్లయితే, అయిదు సంవత్సరములయినతరువాత, ఇది అనవసరమనివాళ్లుకూడ అనుకోవచ్చును. కనుక ఈ విషయంలో ఇప్పుడు ఇదమిద్ధమని చెప్పడానికి వీలులేదు. ఇప్పుడు ఈ Regional Committee అనేది ఒక అయిదు సంవత్సరములు పెట్టి, అయిదు సంవత్సరములు తరువాత, దీన్ని సమీక్ష చేసుకొని అవసరమైతే ఇంకొక అయిదు సంవత్సరములు పొడిగించవచ్చును. లేకపోతే, మొదటనే పది సంవత్సరములవరకు దీనిని ఉంచి తరువాత లేకుండా చేసుకోవచ్చును. ఏమైనప్పటికిని, మొదట మేము ఢిల్లీలో దీనిని గురించి అనుకొన్నప్పుడు ఒకరకంగా అనుకొన్నాము, తరువాత వ్యవహారాలు పత్రికలలోచూస్తే ఇంకొకమార్పుకూడ చెందినట్లుగా కన్పించింది. ఏమైనప్పటికినీ ఆ విషయముగూడ రేపు చర్చించుకోవచ్చునని అనుకొంటాను. ఈ Regional Committees వల్ల మనకువచ్చే నష్టమేమీలేదు. మనకు ఏలాటి [illegible] లేవు. క్రమేపివారి హృదయాలు [illegible] వారి సంశయాలన్నీ దూరమైపోయినప్పుడు, వీటియొక్క అవసరం లేకుండా పోవచ్చును. వారియొక్క అభివృద్ధి మనము చూడవలసియున్నది. మనయొక్క అభివృద్ధి వారు చూడవలసియున్నది. ఇప్పుడు వేరువేరుగా ఉన్న [illegible]

కలిసి ఆంధ్రప్రదేశ్‌లోని మూడుకోట్ల చిల్లర ప్రజలయొక్క క్షేమాన్ని ప్రభుత్వంలో గాని అసెంబ్లీలో గాని, అందరుసరిగా, న్యాయంగా చూచినప్పుడు, ఈ Regional committees యొక్క అవసరముండదు. కాని ఈ Regional committees యొక్క విపులమైనటువంటి చరిత్ర ఈ బిల్లులో సమాదుపరచలేదు. ఆ విషయంలో ప్రసిడెంటుకు అధికారము ఇచ్చుకొన్నారు.

"Notwithstanding anything in the constitution, the President shall have power to appoint Regional committees".

ఆ సేవిధంగా వారుచేసినారు. కాని దాంట్లో కొన్ని కొన్ని విషయాలు కొంచెము విపులంగా చూడండి.

"provide for the constitution and functions of the Regional Council of the Assembly of the State, for the modifications to be made in the Rules of business of the Government and inthe Rules of Procedure of the Legislative Assembly of the State, and for any special responsibility of the Governor in order to secure proper function of the Regional Committees"

అని ఉన్నది. ఇది సరిగా పనిచేస్తున్నారా లేదా, Majority ప్రకారం నిర్ణయాలు జరుగుతున్నాయా లేక ఈ Regional Committee ద్వారా తీర్మానాలు జరుగుతున్నాయా అనిచూసే బాధ్యత గవర్నరుగారికి ఇవ్వబడింది. ఇదంతా గవర్నరుగారు చూచుకొనవలెనని వారు చెప్పారు. మొన్ననే ఇక్కడ కర్నూలులో, జరిగిన సమావేశములో ప్రతిపక్షాల పెద్దలు, ఈ విషయంలో Governor కు ఇటువంటి అధికారము ఇవ్వడం సరికాదు. Chief Minister ఒకప్రక్క గవర్నరు ఒకప్రక్క ఈ విధంగా ఉంటే సక్రమంగా పనిజరుగదు. ఏమైనా భేదాభిప్రాయాలున్నప్పుడు Central Government కు తెలుపవలసియుంటుంది లేకుంటే దీనికి వేరే ఒక commission ఏర్పాటుచేస్తే బాగుంటుంది. లేక ప్రసిడెంటే దీనిని నిర్ణయిస్తే బాగుంటుంది. ఇక్కడ గవర్నరుగారికి ప్రత్యేకబాధ్యత ఇస్తే బాగుండదని విమర్శించారు. ఆ విషయంకూడ కొంతవరకు constitutional point గా ఉన్నది. గవర్నరుగారికి ఎటువంటివాటిలో అధికారాలు ఉండాలి, వేటిలో ఉండకూడదు, వారియొక్క Functions ఏమిటి, వారు కేవలం నామకార్థి Figure-head గా ఉన్నారా, లేక constitutional గా [illegible] [illegible] advi[illegible]

వీలుంటుంది. ఇవన్నీ కొంతవరకు క్లిష్టమైన విషయాలు. అక్కడ ఇంగ్లాండులో చేస్తున్నటువంటిది, ఇక్కడ మన constitution లో కూడ ఆ సాంప్రదాయాన్ని పూర్తిగా అనుసరించవలెనా లేదా అనేదాంట్లో భేదాభిప్రాయాలు ఉండినప్పటికిని, కొంతవరకు కొన్ని conventions, traditions మీద అసెంబ్లీమీద! ఆ cabinet వ్యక్తిత్వముమీద ఆధారపడుతుంది. కాని కేవలం constitutionలో చెప్పినటువంటి మాటకాదు. తరువాత వ్యక్తులకు ఉన్నటువంటి పరస్పర సంబంధము, పరస్పర స్నేహము వీటిమీదకూడ ఆధారపడుతుంది. కాని కేవలం rules మీదకాదు. ఈ విషయం తరువాత మనము విపులంగా చర్చించుకోవచ్చు. దీంట్లో Regional Committees యొక్క వ్యవహారం విపులంగా చెప్పలేదు. కాని ప్రసిడెంటుకు మాత్రము ఆ అధికారాన్ని ఇచ్చినారు.

తరువాత High Court విషయంలో హైదరాబాదు High Court రద్దు అయిపోతుందని చెప్పారు. దాంట్లోఉండే జడ్జీలు, కొంతమందిని బొంబాయి High Court లోకి, కొంతమంది మైసూరు High Court లోకి మిగిలినవారు మన High Court లోకి చేర్చుకోవచ్చు అని చెప్పినారు. అదేవిధంగా అక్కడఉండే Government servants కూడ కావాలంటే వారిని అక్కడక్కడ చేర్చుకోవచ్చు అనేమాటగూడవారు చెప్పారు. హైదరాబాదు High Court రద్దు అయిపోతుందని చెప్పారు గాని, ఈ నూతన రాష్ట్రములో High Court ఎక్కడ ఉండాలిఅనే మాట చెప్పలేదు. అట్లాగే రాజధాని విషయంకూడ చెప్పలేదు. ఈ రాజధాని కర్నూలులోనే ఉండవలెనా లేక హైదరాబాదులోనే ఉండవలెనా అనేది ఈ Bill లో చెప్పలేదు. కాని ఇంతకు ముందే, నవంబర్ Session లో విశాలాంధ్ర గురించి మనం ఏకగ్రీవంగా తీర్మానంచేసిన సందర్భంలో, the seat of the Government and the seat of the High Court Shall be at Hyderabad అని వారితో చెప్పినాము. కనుక వాళ్లకు ఈ విషయంలో ఎట్లాంటి అనుమానాలు ఉండనక్కరలేదు. దానిని తెలంగాణా [illegible] ఒప్పుకొన్నారు. కనుక మరల ఇప్పుడు రాజధానిగాని High Court గాని ఆంధ్ర రాష్ట్రములో పెట్టుకొంటారేమో అనే అనుమానము వారికి ఉండనక్కరలేదు.

హైకోర్టు విషయములో, మాకు అవసరమని తోస్తే దాని బ్రాంచిని ఒకటి గుంటూరులోగాని [illegible] పెట్టుకోవచ్చు, అని తెలంగాణా వారు [illegible] అంటున్నారు. న్యాయము [illegible] చెప్పవలసిన మాట వారే [illegible] చెబుతున్నారు. [illegible] ప్రాంతాలకు [illegible] 20 జిల్లాలకు [illegible] హైకోర్టు [illegible] ఉండాలి, అది అయినా హైదరాబాదు [illegible] గనుక అది అక్కడ ఉంటేనే మంచిది. [illegible]

గూడ అక్కడనుంచే వ్యవహరించడము మంచిదని చెప్పారు. అందుకు, అట్లా కాదు, కొంత కాలము పాటు అది గుంటూరులోనే ఉంచండి. ఇంకను మీకు అవసరమని తోస్తే, మీ రాయలసీమ జిల్లాలు అన్నీ మా హైదరాబాదు హైకోర్టుకు యివ్వండి. మిగతా తెలుగు జిల్లాలు కృష్ణా, గుంటూరు, పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి, విశాఖపట్టణం, శ్రీకాకుళం జిల్లాలు అన్నీగూడ మీ గుంటూరు బ్రాంచి క్రింద ఉంచుకొనండి అని వారు అన్నారు. కాని, దానియొక్క పూర్తి విషయము మనకు యింకా బాగా అర్థముకావడంలేదు. మొన్న గోవింద వల్లభ పంత్ గారు కూడ యీ సంగతి విని, ఏమండీ, వారు చెప్పవలసిన మాట మీరు చెబుతున్నారేమి అని అన్నారు. అయ్యా మేము గుంటూరులో యీ హైకోర్టు విషయములో కొంత built up చేశాము. అక్కడనే లాయర్లు, జడ్జీలు అందరు ఉన్నారు. ఏదో కొంత మందికి యిళ్లుకూడ లభించినవి. కాబట్టి మేము గుంటూరు నుంచి కదిలేది లేదు. హైకోర్టును గుంటూరు నుంచి హైదరాబాదుకు తీసుకొని పోనవసరములేదు. మేము అక్కడ గుంటూరులోనే ఉంటాము అని ఆంధ్రలో ఉండే వారు అనవలసిన మాట కదా. అలాంటిది లేకుండా తెలంగాణా వారే యీ విధంగా ఎందుకు చెబుతున్నారు అని వారు ప్రశ్నించారు ఏమైనప్పటికినీ, యీ విషయము మనము తెలంగాణా వారితో చర్చించవలసి ఉంటుంది. నా అభిప్రాయములోగూడ నాకు తెలిసినంత వరకు చూస్తే గుంటూరులోగాని, విజయవాడలోగాని, అక్కడ ఉండే పెద్దలు, ప్రతి పక్షమువారు, ఇతరులు, అందరూకూడ రాజధాని నగరము ఎక్కడ ఉంటే అక్కడే హైకోర్టుగూడ ఉంటే మంచిది కాబట్టి హైకోర్టు హైదరాబాదులోనే ఉండడము మంచిది, అనే భావము చూపించారు. ఇదిగాక, మాకు యిక్కడ బ్రాంచి అక్కర లేదు. తెలంగాణావారికి అవసరమని తోస్తే, వారు హైదరాబాదులో ఒక బ్రాంచి పెట్టుకోవచ్చును కాని, మనకు మాత్రము గుంటూరులోగాని, ఎక్కడాగాని, బ్రాంచి అవసరము లేదు, అనిగూడ చెబుతున్నారు. మరొక ముఖ్యమైన విషయముకూడ ఉన్నది. రాజధాని నగరము వున్న చోటులోనే హైకోర్టుగూడ ఉంటే, అది అందరికీగూడ శ్రేష్ఠమే. రాజధాని నగరము అభివృద్ధి కావటానికిగాని, cultural life improve కావటానికిగాని, అనువుగా ఉంటుంది. కాబట్టి రెండుగూడ ఒకే చోటులో ఉండడము మంచిదని నా అభిప్రాయము. అందరి అభిప్రాయముకూడ అయిదే. హైకోర్టు [illegible] లాయర్లు ఉంటారు. అందులో top [illegible] lawyers [illegible] అర్హత [illegible] Sports, Drama [illegible] బాగా [illegible]

Dr. B. Gopala Reddi] [2nd April 1956

అవకాశములు ఉంటాయి. మద్రాసు, బొంబాయి, కలకత్తా వగైరా నగరాలు చూడండి ఏ విధముగా వృద్ధి చెందినవో. ఆ నగరములలోనే హైకోర్టుకూడ ఉన్నది. అందువల్లనే ఆ నగరాలు విస్తీర్ణములోగూడ పెరిగి, ఎంతో అభివృద్ధికి వచ్చినవి. ఆవిధముగా వృద్ధికిరాకుండా ఉన్న నగరాలు కొన్ని ఉన్నవి. ఇప్పుడు లక్నో, అలహాబాదు నగరాల విషయము చూడండి. ఈ నగరాలలో హైకోర్టు ఒకచోట, రాజధాని ఒకచోట వున్నవి. అలహాబాదు పెరగడములేదు. లక్నో ఒక రకముగా పెరుగుతున్నది. Cultural life Allahabad కు వచ్చినట్లు Lucknow కు రాలేదు, అని కొందరు చెబుతూవుంటారు. Allahabad ఒక ప్రత్యేకత సంపాదించుకుంది అక్కడ గవర్నమెంటు లేకుండానే, కేవలం ఒక్క హైకోర్టునుమాత్రమే పెట్టుకుని కొంత ప్రత్యేకత సంపాదించుకుంది. దానికి యితర కారణములు ఉండవచ్చు. కాని మన తెలుగుదేశమునకు సంబంధించినంత వరకు రాజధానినగరం హైదరాబాదులోనూ, హైకోర్టు వేరే యింకొకచోట లేకుండా, రెండూకూడ ఒకేచోటులో వుండడమే ఉత్తమమైనభావము అని మనకు వున్నది. కాబట్టి యీ విషయముగూడ తెలంగాణావారు అంగీకరిస్తే బాగావుంటుంది. ఈ విషయములో వారు ఎందువల్ల అనుమానముపడి ఒక బ్రాంచీ గుంటూరులోనే పెట్టుకోండి అని అన్నారోగాని అది నాకు అర్థముకావడములేదు. కాని వారు, అది ఛలోక్తిగా చెప్పారో, నిజముగానే చెప్పారో నాకుమాత్రము తెలియదుగాని, వారు చెప్పిందిమాత్రము నేను చెబుతున్నాను. హైకోర్టు హైదరాబాదుకువస్తే, మీ లాయర్లు అందరూ యిక్కడికి వచ్చినతరువాత, మేము ఎక్కడనైనను ఇరవై రూపాయలు brief క్రింద అడిగితే, మేము 15 రూపాయలకే వస్తాము, 10 రూపాయలకే వస్తాము అని profession ను under-sell చేసి, మాకు యిక్కడ పనిలేకుండా చేస్తే, అప్పుడు మాసంగతి ఎట్లా? అప్పుడు మమ్ములను అన్యాయముచేసినట్లు కాదా అని అన్నారు మనమీద వున్న అనుమానాలలో యిదిగూడ ఒక అనుమానముగా కనబరచారు. నిజముగా మాట్లాడితే, ఈ విషయములో అనుమానాలకు అవకాశము ఏమాత్రములేదు. అక్కడ లాయర్లు, యిక్కడ లాయర్లు అందరూ స్వార్థపరులే. లాయర్లు ఎవరైనా, వారివారి లాభముకొరకే, వారియొక్క clients కొరకే పని చేస్తారు. అక్కడ వుండేవారు ఎక్కువ లాగుతారు. ఇక్కడివారు తక్కువ లాగుతారు, యిక్కడవుండేవారు యింకా చాలా చేస్తారని, [illegible] వారు [illegible] అవసరములేదు. ఏమైనప్పటికినీ ఒక పెద్దవిషయము మనము వర్ణించుకున్నా [illegible] అక్కడవుండే కొంతమంది వ్యక్తులకు [illegible] అనుమానముపడడము న్యాయసమ్మతము కాదు. ఈ ప్రధానసూత్రమును అంగీకరించి, హైకోర్టును రాజధానినగరము అయిన హైదరాబాదులో వుండటానికి తెలంగాణా వారు [illegible] చూపుతారని, అంగీకరిస్తారని ఆశిస్తున్నాను. [illegible]

తరువాత ఎన్నికలవిషయములో యీ బిల్లులో ఆంధ్రకు సంబంధించినంతవరకు ఎన్నికలు 1960 దాకా లేవని, తెలంగాణాకు సంబంధించినంతవరకు, రెండు రాష్ట్రాలు merge అయినతరువాత, అంటే 1956 వ సంవత్సరము అక్టోబరు నెల అయినతరువాత 1957 వ జనవరి నెల ఆ ప్రాంతములో ఎన్నికలు జరిగి, తరువాత ఆంధ్రయొక్క కాలపరిమితి 1960 వ సంవత్సరము ఏప్రియల్ నెలవరకు ఉన్నది కాబట్టి, 1960 ఏప్రియల్ వచ్చేసరికి తెలంగాణావారికి మూడు సంవత్సరములు term జరిగినట్లు అవుతుంది. తెలంగాణావారికి term of office మూడు సంవత్సరములవరకే పరిమితముచేసి, విశాలాంధ్రలో అందరికీ ఒకేసారి 1960 ఏప్రియల్ నెలలో ఎన్నికలుజరగాలి అని యిందులో ఉన్నది. ఈ విషయములోగూడా వారు సుముఖులుగా ఉన్నారా అనేది మనము మాట్లాడుకోవలసి ఉన్నది. అంటే 1957 వ సంవత్సరములో తెలంగాణా వారికి ఎన్నికలు జరిగి, తరువాత మనతోబాటు 1960 ఏప్రియల్ నాటికి మూడు సంవత్సరములు పూర్తి అవుతాయి కాబట్టి, యీ మూడు సంవత్సరములు అయిన తరువాత మనతోబాటు అందరికి ఒకే సారి ఎన్నికలు జరిగేటట్లు అయితే, అందరికి term of office ఒకేసారి ఆరంభము కావటానికి సులువుగా వుంటుంది. కాబట్టి యీ విధముగా జరపుకోవటానికి తెలంగాణా వారు సిద్ధముగా ఉన్నారా అనేది ఆలోచించవలసియున్నది. లేకపోతే యింకొక సూచనఉన్నది. ఏమిటంటే, వారికి ఎన్నికలకు కాలపరిమితి పెట్టుకోవచ్చు. కాలపరిమితి అయిదు సంవత్సరములు ఉండాలి అని వారు అనేటట్లయితే, వారికి 1962 వ సంవత్సరము వరకు కాలపరిమితి ఉంటుంది కాబట్టి, మనకు 1960 వ సంవత్సరము ఏప్రియల్ వరకు కాలపరిమితి ఉన్నది కాబట్టి, 1960 ఏప్రియల్ నుండి వారికి అయిపోయే నాటికి అనగా 1962 వ సంవత్సరము వరకు, మనము ఆగవలెననుకుంటే, ఆ రెండు సంవత్సరముల కాలము మనకు కాలపరిమితి పొడిగించేటట్లు అయినా చేసుకోవలసి ఉంటుంది. ఇదిగాక, సుందరయ్యగారు, శ్రీ. వి. జి. రాజుగారు మరొక అభిప్రాయము వెల్లడించారు. అదేమిటంటే, తెలంగాణా వారితోబాటు 1957 వ సంవత్సరములో ఆంధ్రలోగూడ ఎన్నికలు జరిపించడమనేది ఏర్పాటు చేసుకుంటే, అప్పుడు పార్లమెంటుకుగూడ ఎన్నికలు జరుగుతాయి. కాబట్టి యీ [illegible] అనేది లేకుండా సరిపోతుంది గదా ? అందువల్ల, భారత దేశములో అందరికీ ఒకే సారి ఎన్నికలు జరగటానికి [illegible] [illegible]

అవసరము లేదు. నిన్న కాకుండా మొన్న నే, అంటే 1954 ఏప్రియల్‌లో నే గదా ఎలెక్షన్సు జరిగినవి, యింతలోకే ఎలెక్షన్సు పెట్టుకోనడము అనవసరము. ఆ ఎలెక్షన్సు గూడా ఎంతో వ్యయ ప్రయాసలతో జరుపుకున్నాము. కాబట్టి 1957 లో అక్కర లేదని అంటున్నారు అంతేగాకుండా 1960 వ సంవత్సరము ఏప్రియల్ నాటికి మనకు ఎలాగైనా కాలపరిమితి తీరిపోతుంది అప్పుడు 1962 వ సంవత్సరము నాటికి General Elections ఎట్లాగూ జరుగుతాయి. We will also fall in line with others. గనుక ఆపైన ఉండే రెండు సంవత్సరముల కాలపరిమితిని పొడిగించుకోవచ్చు అని అభిప్రాయము వెల్లడించారు. కాబట్టి యీ విషయములో సభ్యులందరూ ఇదమిద్ధమైన ఒక నిర్ణయమునకు రావలసిఉంటుంది. ఏమైనప్పటికిని ఇది కేంద్ర ప్రభుత్వము వారే అంగీకరించవలసిన విషయము. అయితే కేంద్ర ప్రభుత్వమువారు తెలంగాణావారి కాలపరిమితి నే పొడిగిస్తాము అనికూడ చెప్పవచ్చు. కాని యీ బిల్లులో ఉన్న ప్రకారము మనకు మాత్రము అయిదు సంవత్సరములు యిచ్చి, తెలంగాణా వారికి 1957 లో ఎన్నికలు జరిపి, 1960 లో వారికి కాలపరిమితి ముగిసేటట్లుచేసి, 1960 లో మనతోబాటు తెలంగాణా వారికిగూడ ఎన్నికలు జరిగేటట్లుగా యీ బిల్లులో ఉన్నది. దీని విషయములో మనము ఏదైనా ఒక సూచన చేయడమా, లేదా అనేది ఒకటి ఉన్నది. మరల మనము యీ విషయము అంతయు సమగ్రంగా ఆలోచించి, లేపోఎల్లుండో ఒక నిర్ణయము చేసుకోవచ్చు. దానికిగాను ఒక సవరణతెచ్చి, అది యిక్కడే ప్యాసు చేసుకోవచ్చు.

ఇక Legislative Council విషయము ఒకటిఉన్నది. నాకు తెలిసినంత వరకు యీ council అనేది ఒకటి మనకు ఉండడము అవసరమేనూనని కొందరు అనుకుంటున్నారు. కాని ప్రతిపక్షమువారు, వి. వి. జి. రాజుగారు చెప్పడములో సాధారణముగా యీ Second Chamber అనేది అక్కరలేదనే ప్రకటించారు. కాని యీ బిల్లులో మధ్యప్రదేశ్‌కు Legislative Council పెట్టబోతున్నారు. ఇదేమాదిరి యింకొన్ని States కు ఉన్నవి. బెంగాల్‌లో ఉన్నది బీహార్‌లో ఉన్నది. U. P. లోను, పంజాబ్‌లోను ఉన్నవి. ఇటీవలవరకు బొంబాయిలో ఉన్నది కాని వారు మాకు అక్కరలేదని Resolution ప్యాసుచేసి పంపారు. అందువల్ల యిప్పుడు మహారాష్ట్రకుగాని గుజరాత్‌కుగాని ఉండవు. మద్రాసు లోను, మైసూరులోను యిప్పటివరకూ ఉన్నవి. Legislative Council లేని ప్రదేశాలలోనే, మధ్యప్రదేశ్‌లో పెట్టి కారణములుకూడ చెప్పారు. అందులో నాలుగు చిన్న రాష్ట్రాలువచ్చి చేరుతున్నవి. వింధ్యప్రదేశ్, మధ్యభారత్, భోపాల్, మహాకోసల్, అనే యీ నాలుగున్నూ మధ్యప్రదేశ్‌లో కలుస్తున్నవి కాబట్టి, అది పెద్ద విస్తీర్ణమైన రాష్ట్రము కాబోతున్నది కాబట్టి, దానికి పెట్టబోతున్నాము అని

చెప్పారు. నిజానికి మధ్యప్రదేశ్ భోపాల్ మొదలుకొని మన గోదావరిజిల్లాను అనుకున్నంతవరకు విస్తరించుచున్నది; బస్తరుకూడ మధ్యప్రదేశ్‌లోనే ఉంటుంది. కాబట్టి యింత పెద్దదిగా విస్తరించిన రాష్ట్రము యీ మధ్యప్రదేశ్ అవుతున్నది, కనుక అక్కడ Legıslatıve Council పెట్టుతామని అంటున్నారు. అదేమాదిరిగా మనదికూడ 20 జిల్లాలతోచేరిన పెద్దరాష్ట్రము కాబట్టి, యిక్కడకూడ Legıslatıve council ఉంటే బాగుంటుందని బిల్లులో సూచించారు. ఆంధ్రదేశములో Legıslative Council ఉంటే మంచిదని తెలంగాణావారు ప్రకటించారు. ఇక్కడకూడ దీనికి కొంతమంది సుముఖంగా ఉన్నారేమోనని అనుకుంటున్నాను. ఈ విషయమును గురించికూడ మనము ఒకనిర్ణయమునకు రావలసిఉంటుంది. ఏమైనప్పటికిని 1957 వ సంవత్సరములో ఎన్నికలుఅయినతరువాత మధ్యప్రదేశ్‌లో Legıslative Council వారు కావాలంటే పెట్టుకోవచ్చునని చెప్పారు. మధ్యప్రదేశ్‌కు సంబంధించినంతవరకూ యీ బిల్లులోఉన్నది చదువుతున్నాను.

"Provision is made ın clause 31 for the establishment of a Legislatıve Council ın this State with effect from such date as the President may appoınt. This will be shortly after the general election to the Legıslative Assembly of the State has been completed and the members of that Assembly have in their turn elected the requisite number of persons to be members of the Legislative Council."

అంటేరేపు అక్టోబరులో merge అవుతుంది. జనవరిలో Electıons రాబోతాయి, ఈ లోపల Legislatıve Councıl అవసరములేదు. ఒకేసారిగా General elections అయినతరువాత ఏప్రియల్‌లో, బహుశ పెట్టుకోవచ్చు. దీనిని ఆ ఉద్దేశ్యముతోనే వ్రాసిఉండవచ్చు.

ఆరునెలలు అయినతరువాత కౌన్సిలు కావాలి అని అనుకుంటే, ఏప్రియల్ ఆ ప్రాంతములో మధ్యప్రదేశ్‌లో Legislative Council పెట్టుకోవచ్చును, అని వారు చెప్పారు. అదేమాదిరిగా మనముగూడ Legislative Council అవసరమా, లేదా అనేదానికిగూడ ఒక నిర్ణయము తీసుకొనిచెప్పవచ్చును. ఈ Second Chamber విషయములో కొన్నివందల సంవత్సరాలనుండి చర్చజరుగుతున్నది. [illegible] యీ second Chamber ఉండవలెనా, లేదా, అనేది ఒక ప్రశ్న ఉన్నది. భారతదేశములో ప్రతిరాష్ట్రములోనూ ఈ Legislative Council ఉండవలెనా [illegible] లేదా అనే విషయములో చర్చలు జరుగుతున్నవి. కొన్ని కొన్ని States [illegible] అక్కరలేదని అన్నారు. [illegible]

అక్కడక్కడ యేమి చెబుతున్నారంటే, సాంప్రదాయాల కనుగుణముగా, దేశము యొక్క శ్రేయస్సునుబట్టి, అవసరాన్నిబట్టి, కౌన్సిలు అవసరమా, కాగా ఆ కేది నిర్ణయించాలేగాని, దీనిని సిద్ధాంతీకరించటానికి వీలులేదని అంటున్నారు. కాని నాకు తెలిసినంతవరకు యీనాడు మన రాష్ట్రములో కమ్యూనిస్టుపార్టీవారు, సోషలిస్టు పార్టీవారు Second chamber మనకు అక్కరలేదు అని అన్నారు. కొన్ని రాష్ట్రాలలోఉన్నది. కొన్నింటిలోలేదు. ఉన్నరాష్ట్రములలో బొంబాయి రాష్ట్రము వారు, Second chamber మాకు అక్కరలేదనిచెప్పి, ఒక Resolution మురార్జిదేశాయి, వారందరూ, అన్నిపార్టీలవారు, అందులో ఒక్కరుకూడ వ్యతిరేకించకుండా, అందరూ ఏకగ్రీవంగా ప్యాసుచేశారు. దాని ఫలితముగా మహారాష్ట్రలోగాని గుజరాత్‌లోగాని Legislative Council లేకుండా పోతున్నది.

తరువాత ఇంకా ఈ బిల్లులో క్రొత్తగా ఒక సూచనచేశారు. ఒకటికన్న మించిన రాష్ట్రాలకు ఒకే గవర్నరునుకూడా పెట్టుకోడానికి అధికారం వారు తీసుకుంటున్నారు. ఇప్పుడు ప్రతిరాష్ట్రానికీ ఒక గవర్నరు ఉండాలని ఉన్నది. అవసరమైతే ఇకముందు 2, 3 రాష్ట్రాలకు ఒక గవర్నరును పెట్టడానికికూడా వాళ్లు అధికారంతీసుకుంటున్నారు. ఈ క్రొత్తవిషయం ఈ బిల్లులో మనం చూస్తున్నాం. అట్లనే ఒకటికన్న ఎక్కువప్రాంతాలకు ఒకటే High Court ఉండవచ్చని దీనిలో ప్రతిపాదించారు. చుట్టుప్రక్కల ఉంటేటటువంటి ప్రదేశాల కన్నిటికీ కలసి ఒకే High Court ఉండవచ్చని బిల్లులో వున్నది. ఇప్పుడు Assam, Manipur, Tripura ప్రక్కప్రక్కనే వున్నవి. ఈ మూడింటికీ కలసి ఒకటే High Court కావాలంటే పెట్టుకోవచ్చును. అటులనే బొంబాయికీ, గుజరాతుకు, మహారాష్ట్రానికి ఇప్పుడు బొంబాయిలోవున్న హైకోర్టు common గా వారు పెట్టుకోవచ్చును. పంజాబుకు, ఢిల్లీకి కలిపి ఎప్పుడూకూడా ఒకే High Court ఉన్నది. హిమాచల్ ప్రదేశ్ కూడా కలిసినప్పుడు, క్రొత్తగావచ్చే [illegible], Centrally administered Delhi కి, హిమాచల్ ప్రదేశ్ [illegible] ఒకటే High Court ఉండవచ్చును. [illegible] more than one State [illegible] High Court పెట్టే అధికారం కేంద్రప్రభుత్వంవారు తీసుకుంటున్నారు. [illegible] High Court జడ్జీలను ఒకరాష్ట్రంనుంచి ఇంకొకరాష్ట్రానికి transfer చేయడానికి వీలుకలుగుతుంది. ఎక్కడ appoint చేసారో అక్కడనే వాళ్లుండాలి. ఒక [illegible] transfer చేసినప్పటికీ ఏదో ఒక section క్రింద President గారు [illegible] transfer చేయవచ్చును. కాని ఆ transfer చేసినప్పుడు వాళ్లకు అదనంగా జీతం ఇవ్వవలసియుంటుంది. ఇప్పుడు వాళ్లకు రు॥ 4000లు, రు॥ 3500లు జీతం [illegible]. ఒకరాష్ట్రంనుంచి transfer చేస్తే వాళ్లకి అక్కడో establishment [illegible]

establishment ను maintain చెయ్యాలి కాబట్టి వాళ్లకి 10% లేక 15% జీతం ఎక్కువ ఇవ్వాలని ఇప్పుడు మన constitution లో ఉంది ఈ బిల్లు ప్రకారం వాళ్లకు అదనంగా జీతం ఇవ్వకుండానే ఒకరాష్ట్రంనుంచి ఇంకోరాష్ట్రానికి మార్చ వచ్చును Home Ministry లేక President గారు High Court Judges ను transfer చేయవచ్చుననే సూత్రాన్ని బిల్లులో పెట్టినారు. దీనిలోకూడా కొంత భేదాభిప్రాయంవుంది. అది మంచిదని కొందరంటున్నారు కొందరు మంచిది కాదంటున్నారు. గోవిందవల్లభ పంతుగారింట్లో రాష్ట్రాల ముఖ్యమంత్రుల నందరినీ సమావేశపరచి ఈ విషయంలో వారివారి అభిప్రాయములు అడిగారు. అందరు Chief Ministers ఏకాభిప్రాయంతో ఈ High Court Judges ను transfer చెయ్యవచ్చు, వాళ్లకు అదనంగా జీతం ఇవ్వవలసిన అవసరంలేదు అనే అభిప్రాయం వెలిబుచ్చారు. అదికూడా ఈ బిల్లులో చేర్చారు. ఇకముందు High Court Judges ఎక్కడ recruit ఐనప్పటికీ అవసరమైతే ఇంకొకరాష్ట్రానికి transfer చేయడానికి Home Ministry కి President గారికి అధికారం ఇస్తున్నారు. దీనిలో ఒక ఉత్తమమైనటువంటి గుణంకూడా వున్నదేమో అనిపిస్తోంది. అక్కడనే practice చేస్తూ, అక్కడనే అనేకమంది clients ఉన్నచోటనే ఒక్కసారి Judge ఐనప్పుడు, వారెంత న్యాయంగావున్నప్పటికీ, ఆయన client గా వున్నాడు కాబట్టి ఏదో చేశారనేభావం ఓడిపోయినపార్టీలవారికి అప్పుడప్పుడు కల్గుతూ వుంటుంది. ఆయన అక్కడ 20 ఏళ్ళనుంచో, 30 ఏళ్లనుంచో practice చేస్తూ అనేకమందితో స్నేహాలుపెట్టుకుని, ఒక్కసారి Bench కి పోయేటప్పటికి వారెంత న్యాయంగాచేసినప్పటికీ వారు అన్యాయంచేస్తారని నేనుచెప్పడంలేదు కాని, ఇతరులకు మాత్రం కొంత అనుమానంకల్గడానికి వీలుంటుంది. అదీగాక ఇప్పుడు I.A.Sకీ, I.P.Sకీ కూడా ఇదేసూత్రం అన్వయింపచేస్తున్నారు. ఈ సంవత్సరం 5 గురు తెలుగువాళ్లు pass ఐనారనుకోండి. ఆ 5 మందినీ ఆంధ్రరాష్ట్రానికే వెయ్యాలనిలేదు. ఇప్పుడు మదరాసు రాష్ట్రానికి చెందినవారు I.A.S. పరీక్ష Pass ఐతే వారిని మదరాసుకే పంపాలనిలేదు. దానిలో కొంత percentage ఇతరులను పెట్టాలనే సూత్రాన్ని అనుసరించి ఇతరరాష్ట్రాలవారినికూడా అక్కడకు పంపుతున్నారు. మదరాసు వాళ్ళను బొంబాయికీ, బొంబాయివాళ్ళను బెంగాలుకీ, బెంగాలువాళ్ళను U. P. కీ ఈ I. P. S, I. A. S officers గా పంపిస్తే కొంతవరకూ ఒకరినొకరు అర్థం చేసుకోవడానికీ, పక్షపాతంగా చేస్తున్నారనేభావం కొంత తగ్గడానికీ వీలుగా ఉంటుందేమో అన్న ఉద్దేశ్యంతో, ఈ superior post లన్నింటికీ అమలు[illegible] చేస్తున్నారు. ఈ విధంగా మదరాసునుంచి High Court Judge [illegible] Bengal కు పోయినారనుకోండి. లేదా, Bengal నుంచి మదరాసు [illegible] కోండి, అలాగే పంజాబునుంచి ఆంధ్రకూ, ఆంధ్రనుంచి [illegible]

[illegible]

judges transfer అవుతూంటే ఒకరిని ఒకరు కొంచెమైనా అర్థం చేసుకోడానికి వీలవుతుంది. అనుమానాలు లేకుండా ఉండడానికికూడా వీలవుతుంది. ఇప్పటికే Chief Justice post ఖాళీ ఐనప్పుడు, ఏరాష్ట్రంనుంచి ఐనా తీసుకువచ్చివేస్తున్నారు. ఆ principle ఇంకా కొంచెం extend చేశారు. ఇవి ప్రస్తుతంగా బిల్లులో పొందుపరచిన విషయాలు. ఇక జరిపించవలసిన కార్యక్రమాలు చాలా ఉన్నాయనుకోండి. ఈచర్చ పూర్తి ఐనతరువాత October 1 తేదీ లోపల జరిగించవలసిన కార్యకలాపాలు చాలా ఉంటాయి. వెంటనే కొందరు ఆఫీసర్లు హైదరాబాదు ఆఫీసర్లతో సంప్రతించడానికి పోవలసివుంటుంది. హైదరాబాదులో ఉన్న officer లు ఈ విభజనలో కొందరు మహారాష్ట్రంలోకి, కొందరు మైసూరులోకి పోవలసియుంటుంది. మిగతావారు హైదరాబాదులో ఉంటారు. ఈ విభజన ఏ మాదిరిగా జరగవలసి ఉంటుందో ఆ విషయంకూడా చూచుకోవాలి. హైదరాబాదులోయున్న ఉద్యోగస్థులూ, మన ఆంధ్రలో వున్న వుద్యోగస్థులూ వీరి integration విషయం అంతాకూడా సమన్వయం చేసుకోవలసియుంటుంది. అక్కడ officers కి accommodation ఎట్లా ఉన్నదో అదంతా చూచుకోవాలి. Assets and liabilities విషయంకూడా మనం చూచుకోవలసియుంటుంది. బహుశః వచ్చేమాసంలో Government of India వారు అక్కడనుంచి ఒకరిద్దరు ఉద్యోగస్థులను పంపుతారు. వారూ ఇక్కడున్న officer లూ కలిసి ఇదంతాకూడా నిర్ణయించడానికి పూనుకొంటారు. ఈ నాలుగయిదుమాసాలలో కొంతపని జరగాలి. ఒక్కసారి October 1 వ తేదీనాటికి అంతా పూర్తి అవుతుందని భావించడానికి వీలులేదు. కాని October 1 వ తేదీవరకూ ఏమీ జరపకుండా మనం కూర్చోడానికీ వీలులేదు. ఈ రెంటినీ సమన్వయం చేసుకుంటూ పోవలెనేగాని ఒక్కసారిగా హైదరాబాదు మనదైపోయిందని ఈనాటే మన office లన్నీ అక్కడకు తరలించుకుపోతామని, లేకపోతే మన Chief Secretary పోయి అక్కడే కూర్చుంటారని, మన I. G. of Police పోయి అక్కడే కూర్చోవాలని మనం అనుకోడానికి వీలులేదు. కొన్నికొన్ని October 1 వ తేదీనుంచి జరుగుతాయి ఈ లోపలనే కొన్ని prelimanaries మనం చేసుకోవాలి. చేసుకోకుండా ఉండడానికి వీలులేదు. Government of India వారి ఉత్తరువుల ప్రకారం ఇవన్నీ మనం చేసుకోవలసియుంటుంది. దానిలో కొంత కష్టమైనభాగం కూడాయున్నది, హైదరాబాదులో వుద్యోగస్థులజీతాలు హెచ్చుగావున్నాయి. మన ఉద్యోగస్థుల జీతాలు తక్కువగా ఉన్నాయి. అక్కడ కొన్నికొన్ని department లలో staff అదనంగా ఉందని వింటున్నాం. మనకు ఇక్కడ తక్కువగా ఉన్నది. అక్కడ confirmations ఇక్కడ confirmations ఇవన్నీ సమన్వయం చేసుకోవలసియుంటుంది. చిక్కుప్రశ్నలు కొన్ని [illegible]

టినీకూడా Government of India వారిసహాయంతో పరిష్కారం చేసుకోవలసియుంటుంది. ఇవన్నీ ఇప్పుడు ఇంతకన్న విపులంగా చెప్పవలసిన అవసరంలేదు. నిన్నటినుంచీ ఈ ద్వితీయపంచవర్ష ప్రణాళికను గురించి దేశం అంతా దీక్షవహించియున్నాము. అది జయప్రదం చేసుకోవాలని అనుకుంటున్నాం. ఈ రెండవ తేదీనుంచి ఒక సప్తాహంమాదిరిగా ఏడుదినములు కలెక్టర్లందరకూకూడా అన్ని గ్రామాలలోనూ ప్రచారం చేసేటట్లుగా చూడమని Planning Commission వారు ఉత్తరువులు జారీచేశారు. ఆప్రకారం ఈ ద్వితీయపంచవర్ష ప్రణాళికను గురించి పెద్ద ప్రచారం జరగబోతోంది. ఈ 5 సంవత్సరాలలోనూ ప్రజలకష్టాలు తొలగించడానికి ఇంతకుముందు ఎన్నడూ సాహసించనివిధంగా బ్రహ్మాండమైన ప్రయత్నానికి పూనుకుంటున్నాం. ఈనాడు తొలి working day కాబట్టి, ఈనాడు మనం చర్చప్రారంభించడం, ఇది రానున్న ఆంధ్రప్రదేశ్ యొక్క భవిష్యత్తుకు శంకుస్థాపనవంటిది. ఈ ద్వితీయపంచవర్ష ప్రణాళికా నిర్వహణకు రాష్ట్రాలవిభజన వల్ల ఏ ఆటంకం కలుగకూడదని మనం భావిస్తున్నాం. ఈ ప్రణాళికా నిర్వహణకు మన శక్తినంతా కేంద్రీకరింపవలసిన తరుణంలో ఈ రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ వాయిదా వేస్తేకూడా బాగుంటుందేమో అనే అభిప్రాయం అక్కడక్కడ వెల్లడించడంకూడా మనం వింటున్నాం. ఈ report భాషాప్రయుక్తరాష్ట్ర సిద్ధాంతాన్ని ఒప్పుకుంటున్నది. II Five Year Plan జనసామాన్యానికి సంబంధించినది. కనుక దానికి ఈ రాష్ట్రములలో ఏలాంటి ఆటంకంరాకుండునుగాక అనికోరుకోవలసియున్నది. హిందూదేశంలో ఉన్న రాష్ట్రాలన్నిటిలో ఉత్తరప్రదేశ్, బీహార్ తరువాత మనఆంధ్రప్రదేశ్ కే ఎక్కువజనాభా ఉండబోతోంది. దాదాపు 32Million people అంటే 3 కోట్ల 20 లక్షలు జనాభాఉటుంది. 301 మంది శాసనసభ్యులుంటారు. 43 గ్గురు పార్లమెంటు సభ్యులుంటారు. 18 మంది Council of States లో Member లుగా ఉంటారు. ఇప్పుడు దేశం 15 రాష్ట్రాలక్రింద 7 Centrally administered areas క్రింద విభజింపబడుతోంది. అందులో ఆంధ్రదేశం మూడవ స్థానాన్ని ఆక్రమించుటకు అర్హతపొందుతోంది. మన సరిహద్దులు విస్తరించబడుతున్నాయి. ఇది శుభసూచకం. కాని మన బాధ్యతలు కూడా ఎక్కువ అవుతూయున్నవి. తెలంగాణా ప్రజలలో హిందువులే కాదు, మహమ్మదీయులు కొన్ని ప్రత్యేకమైనటువంటి హక్కులు పొందియున్నారు. అక్కడ తెలుగురాకుండా ఉర్దూవచ్చిన ఉద్యోగస్థులున్నారు. వారి మంచి చెడ్డలన్నీ మనంచూచి, ఉదారబుద్ధితో వాళ్ళకి ఏలాంటి అనుమానంలేకుండా చేయవలసిన బాధ్యత మన అందరిమీదా యున్నది. ద్వితీయ పంచవర్ష ప్రణాళిక [illegible] రాకుండా సహాయంగా ఉండగలదని, గోదావరి, కృష్ణా [illegible] గానికి ఈ merger మంచిదే [illegible]

పొంది భారతదేశానికి ఆంధ్రప్రదేశ్ కీర్తి ప్రతిష్ఠలను సంపాదించాలని ఆశిస్తూ ఈ ప్రతిపాదనను చేస్తున్నాను.

SRI. L. LAKSHMANA DAS :— ఈ ఘట్టంలో సరిహద్దుల విషయం ముఖ్య మంత్రిగారు కొంతవరకు సెలవిస్తే బాగుంటుందని ఆశిస్తున్నాను.

THE HON. DR. B. GOPALA REDDI:— చెప్పాలనుకొని మరచి పోయాను. మరచిపోవడం మంచిదే అనుకుంటున్నాను. అది చాలా గడ్డు అయిన ప్రశ్న ముందు వెనుకలు చూచి కేంద్రప్రభుత్వంవారు ఒక నిర్ణయానికి వచ్చినారు S. R. C. Commission నిర్ణయాలపై వారొక నిర్ణయానికి వచ్చారు. బళ్లారి విషయంలో S. R. C. కమిషన్ వారి తీర్మానం మనకు అనుకూలంగా ఉన్నది కాని Government of India వారి తీర్మానం ప్రకారం మనకు వ్యతిరేకమయినది. పర్లాకిమిడి విషయంలో వారు, వీరుకూడా వ్యతిరేకించారు. Status quo ఉండాలి అన్నారు. కోలారు విషయంలో కూడా states quo ఉండాలి అన్నారు. మద్రాసురాష్ట్రంతో సంబంధించిన తిరుత్తని, చెంగల్పట్టు మొదలయిన వాటినిగురించి మీరు మద్రాసుతో రాజీచేసుకోండి; ఒరిస్సాకు సంబంధించినవాటివిషయమై ఒరిస్సావారితో మాట్లాడుకోండి అని చెప్పారు. ఇదమిద్ధం అని యేమీ చెప్పలేదు. ఉన్నది ఉన్నట్లుగావుంటే బాగుంటుంది అని చెప్పారు. Change చేయదలుచుకుంటే 70% జనాభా ఒక భాషకు చెంది వున్నప్పుడు change చేసుకోవలసిందనే భావం చెబుతున్నారు. ఈ విషయంలో విపులంగా amendments పెట్టి లేనిపోనివిధంగా వాతావరణం కలుషితంచేసే బదులు Boundary Commission వేసి అన్ని సరిహద్దులు పరిష్కారం చేయవలసిందిగా చెబితే బాగుంటుందేమో కాని ఈ తాలూకా రావాలి ఆ తాలూకా రావాలి అని విపులంగాచెబితే అక్కడివారు పోకూడదని తిరిగి చెబుతుంటే ఉద్రిక్తమైన వాతావరణం ఏర్పడుతుంది. అటువంటి వాతావరణం రాకుండా చేయడం మన అందరికి మేలు. రేపు అక్టోబరు 1వ తారీఖున ప్రశాంతమయిన వాతావరణంలో రాష్ట్రవిభజన జరిగితే అందరికీ క్షేమంగా వుంటుంది. పర్లాకిమిడి విషయంలో లక్ష్మణదాసుగారు ఎంత ఉద్రేకంతోవున్నారో నాకు తెలుసు. కాని పర్లాకిమిడి మనకు రావాలని అంటుంటే ఒరిస్సావాళ్లు కూడదని చెప్పడం, ఇచ్ఛాపురం, టెక్కలికూడావాళ్లకు రావాలని తీర్మానాలు pass చేయడం—ఈ విధంగా జరుగుతుంటే వాతావరణం ఉద్రిక్తం [illegible] Boundary [illegible] కోరవచ్చును. [illegible] చెబుతారు. [illegible] చెప్పవచ్చును. [illegible]

ప్రాంతం అది; రాలేదని వారు చెబుతున్నారు. ఈనాటి పరిస్థితులను గమనిస్తే, అక్కడ నాయకులు కోలారును ఆంధ్రప్రదేశ్‌లో చేర్చడానికి సుముఖంగా లేరు S.R.C వారు Government of India వారుకూడా status quo ఉంచాలని చెప్పారు. ఇపకొనకుండా ... స్గరు, చాందా మున్నగు ప్రాంతాలు మనకు కొన్ని న్యాయంగా రావలసివున్నవని చెబుతున్నాము. ఇవన్నీ మార్చడం ఎందుకు, అల్ప సంఖ్యాకులు వుంటేనే రాజకీయజీవితం మధురమయం అవుతుందనే భావం ఒకటి వున్నది. ఆంధ్రలో కొంతమంది ఓఢ్రులు, ఓఢ్రదేశంలో కొంతమంది ఆంధ్రులు, ఆంధ్రదేశంలో కొంతమంది అరవులు లేకపోతే కన్నడిగులు వుంటేనే ఒకరినొకరు అర్థంచేసుకోడానికి ఒకరివిషయాలు ఒకరు తెలుసుకోడానికి వీలువుంటుందనే భావం ఢిల్లీలో మన నాయకులలో ఉన్నది. ఈ చిన్నవ్యవహారాలన్నింటినిగురించి ఎక్కువ ఆందోళన పడనక్కరలేదు; పెద్దవిషయాలు మనం చూచుకొంటున్నాము. పర్లాకిమిడి వారు ఒరిస్సాలో 18 సంవత్సరాలుగా వున్నారుకదా, ఇప్పుడు ఎందుకు మళ్ళీ మార్చడం అంటున్నారు. కోలారుప్రజలు ఇన్నాళ్లనుంచి మైసూరులో నేవున్నారు. బెంగుళూరుకు దగ్గరలో వున్నారు. ఎక్కడో హైదరాబాద్‌కు రమ్మంటే వారికి ఇష్టంగాలేదు. కోలారును ఎందుకు మైసూరునుంచి విభజిస్తారు అంటున్నారు. బళ్లారివిషయంలో పెద్ద ఆందోళన జరిగింది. 2½ సంవత్సరాలనుంచి పోరాటం సాగించారు. ఈ issue మీదనే కోలారు M.L.A గంగప్పగారు తమ రాజీనామాను స్పీకరుగారికి పంపించారు, ఆంధ్రులకు న్యాయంజరిగిందికాదని ఈ issue మీదనే By-election మళ్ళి జరుగుతుందేమో తెలియదు. అక్కడ వారు పోరాటాన్ని సాగిస్తున్నారు. ఈ సందర్భంలో మనం ఏమిచేయాలనే విషయం ఆలోచించ వలసినదే. బళ్లారి మనకు రావాలని మనం చెప్పి, బళ్లారి మైసూరునుంచి ఇవ్వకూడదని వారు చెపితే—ఈవిధంగా దేశంలో ప్రశాంతతను భగ్నంచేసినవారం అవుతామేమోనని భయంగావుంది. ఏమైనా ఈ విషయంలో శాంతంగా మాట్లాడితే మంచిదేమో. పరుషమైన మాటలు మాట్లాడి ఇతరరాష్ట్రీలకు నొప్పికలిగించడం వారు తిరిగి పరుషంగా మాట్లాడ్డంకంటే వాటివల్ల ఏమీ లాభంలేదు. ఈ విషయమై గౌరవసభ్యులు శాంతంగా మాట్లాడాలి అని ఏదైనా చెప్పదలచుకొన్నా మెత్తగా చెప్పాలని కోరుతూ ఈ ప్రతిపాదనను చేస్తున్నాను.

SRI P. SUNDARAYYA :—అధ్యక్షా, ఈరోజు రాష్ట్రపునర్నిర్మాణ బిల్లును మనం చర్చిస్తున్నాము. మనమంతరమూ హర్షించే విషయం ఏమిటంటే— ఎంత అలక్ష్యమైనా ఎంత ఆలస్యంతో ఎదురుచూస్తూ కొంతకాలం గడచిపోయినా వచ్చినా, ఆంధ్ర-తెలంగాణా ఆశేషులతో ఏర్పడుతున్నది [illegible] ఏర్పడుతున్నందుకు ప్రతి ఆంధ్రుడు తప్పకుండా గర్విస్తాడు [illegible] విశాలాంధ్ర ఏర్పడుసందర్భంలో సరిహద్దుల విషయంలో [illegible]

యంలో కాని కొంత అసంతృప్తి. ఉన్నప్పటికి వీటినన్నింటిని కొంతకాలం మరచిపోవడం సాధ్యంకాదు కాని కొంతకాలం ఆగడం అవసరమయితే ఆగవలసి వస్తుంది. కాని విశాలాంధ్రవచ్చింది అనే సంతోషంలో మనకర్తవ్యాలను ఈ బిల్లులోవున్న కొన్ని ప్రమాదకరమైన సూచనలను స్పష్టంగా తెలియజేయకపోతే మనకర్తవ్యాలను నెరవేర్చినవారము కాము. ఏ విశాలాంధ్రకోసం మనం ఇన్నాళ్లు కృషిచేశామో ఆ విశాలాంధ్రను మాయంచేసే వివిధభాషారాష్ట్రాలతో కూడిన multilingual States —Zonal Councils ను ఏర్పాటుచేయడానికి కావలసిన ప్రాతిపదికలు యీ బిల్లులోనే ఏర్పడివున్నాయి. విశాలాంధ్ర వచ్చినదన్న సంతోషం అట్లా వుండగా కావలసిన సరిహద్దులు, జనాభా, భాషారీత్యానేకాకుండా ఆర్థికరీత్యా మనకు రావలసినభాగాలు రాకుండాచేయడం, త్వరలోనే విశాలాంధ్రకు ముప్పువచ్చే రీతిగా వివిధ భాషలకు సంబంధించిన Zonal State కు ప్రాతిపదికలువేయడం—వీటిని గురించి కేంద్రప్రభుత్వానికి చాలా గట్టిగా హెచ్చరిక చేయవలసి వుంటుంది.

విశాలాంధ్రయొక్క పరిహద్దుల గురించి యీ సందర్భంలో కొన్ని విషయాలు మనవిచేస్తాను. నా సూచనలను చాలా నిదానంగా, చాలా విశదముగా, చాలా మృదువుగా తెలియచేస్తాను. అయితే అంతకుముందుగానే, అసలు విశాలాంధ్ర సమస్యకే ప్రమాదకరముగా ఉన్న కొన్ని నిబంధనలగురించి స్పష్టముగా సభవారికి తెలియచేయదలచినాను. అందులో హైకోర్టుసంగతి ముందుగా చెప్పవలసియున్నది. గుంటూరులో హైకోర్టు బెంచి వుండవలెనని తెలంగాణా నాయకులు కొంతమంది పట్టుబడుతున్నారని, దానినిగురించి యింతవరకు ఒక ఒడంబడికకు రాలేదని ముఖ్య మంత్రిగారు చెప్పారు. ఆ సమస్యగురించి రేపు ఉభయప్రాంతాల నాయకులమధ్య సమాలోచనలు జరుగుతాయి. ఈ విషయమై వుభయపక్షాలవారు ఒక ఒడంబడికకు రాగలరని ఆశిస్తున్నాము. అయితే యీనాడు అధికారంలో ఉన్న పక్షంవారు మా పార్టీ అభిప్రాయాలకు ఎక్కువ విలువ యిస్తారని నేను అనుకోవడము లేదు. అయినప్పటికీ మాపార్టీ దృక్పథాన్ని, సభవారికి తెలియజేస్తాను. ఆంధ్రలో ఏ ఒక పట్టణమయినా కేంద్ర నగరముగా అభివృద్ధికావాలంటే అక్కడనే రాష్ట్ర ప్రధాన కార్యాలయాలు, హైకోర్టు మొదలైన కొన్ని ముఖ్యమైన విజ్ఞానసంస్థలు వుండవలసిన అవసరము ఎంతైనా వున్నది. ఈనాడు గుంటూరుప్రాంత ప్రజలు హైదరాబాదులో హైకోర్టు ఏర్పాటు చేసినట్లయితే మాకు యిబ్బందిగా వుంటుంది, హైకోర్టులో [illegible] చూసుకోవాలంటే కష్టనష్టాలకు లోనుకావలసి వస్తుంది, అందువల్ల గుంటూరులోనే హైకోర్టుబెంచిని ఏర్పాటుచేయవలసినదని [illegible] చేస్తూ వుండివున్నట్లయితే ఆ విషయముగురించి [illegible] ఆలోచించవలసిన అవసరం ఏర్పడి వుండేది. అటువంటిది [illegible] లేకపోయినా ఆ ప్రాంత ప్రజల[illegible]

హైదరాబాదులోనే హైకోర్టు పెట్టినట్లయితే బాగుంటుందని అనుకొన్నప్పుడు గుంటూరులో వేరే హైకోర్టు బెంచి ఏర్పాటుచేయవలసిన అగత్యము ఎంతమాత్రము లేదు. అయితే తెలంగాణా నాయకులలో ఏవో అనుమానాలున్నాయనే కారణము చేత గుంటూరులో వేరే హైకోర్టుబెంచి ఉండాలనడం న్యాయంకాదు. అందువల్ల ప్రత్యేకంగా గుంటూరులో ఒక బెంచి ఉండవలసిన అవసరము ఎంతమాత్రంలేదు.

రాష్ట్రపునర్వ్యవస్థీకరణకు సంబంధించిన యీ బిల్లులో ఆంధ్ర తెలంగాణా రాష్ట్రానికి ఒకే హైకోర్టు ఉండాలని వున్నది. అయితే రాజ్యాంగచట్టానికి ఒక సవరణకూడా చేయబడుతున్నది. ఆ సవరణప్రకారం ఒక రాష్ట్రానికి, లేదా అంతకన్న ఎక్కువ రాష్ట్రాలకు ఒకే హైకోర్టును ఏర్పాటుచేసే అధికారము కేంద్రప్రభుత్వానికి సంక్రమిస్తుంది. ఈ విషయమై ముఖ్యమంత్రిగారు మాటలాడుతూ ఇప్పటికి రాజ్యాంగ చట్టముప్రకారంకూడా కేంద్రప్రభుత్వంవారికి అటువంటి అధికారం ఉన్నదని చెప్పారు. అయితే ఎందుకయినా మంచిదని abundant caution తో కేంద్రప్రభుత్వమువారు యీ సవరణను చేస్తున్నట్లుకూడా ముఖ్యమంత్రిగారు సూచించారు. ముఖ్యమంత్రిగారు తెలిపిన యీ అభిప్రాయంతో ఏకీభవింప జాలనందుకు నేను విచారిస్తున్నాను. మన ముఖ్యమంత్రిగారికి యీవిషయమై ఎవరు సలహా యిచ్చారో తెలియదుగాని — అడ్వకేటులుగాని, అడ్వకేటు జనరలుగారుకాని సలహా ఇచ్చారేమో నాకు తెలియదుగాని — ఆ సలహా సరిఅయినది కాదని నా అభిప్రాయము. భారత రాజ్యాంగ చట్టములోని రెండువందల పదునాలుగవ ఆర్టికలులో ఏమని వ్రాసియున్నదో గమనించవలసినదని కోరుతున్నాను. ఆ ఆర్టికలులో "There shall be a High Court for each State" అనివున్నది. అయితే రెండవ సబ్ క్లాజులో యిప్పటి రాజ్యాంగ చట్టము రావడానికి ముందు ఒకటిగాని, అంతకు మించిగాని రాష్ట్రాలకు లేదా కేంద్ర పాలిత ప్రాంతాలకు సమిష్టిగా ఒక హైకోర్టు ఉన్నట్లయితే దానిని [illegible]గానే కొనసాగించాలని ఉన్నది. ఈ నిబంధన యెందువలన వచ్చినదో గమనించ కోరుతున్నాను. కేవలం ఢిల్లీలో ఉన్న హైకోర్టుయొక్క జూరిస్‌డిక్షన్ తగ్గకుండా ఉండడానికే యిటువంటి నిబంధన చేయబడి ఉండవచ్చు. ఒకటి, లేక అంతకన్న యెక్కువ రాష్ట్రాలకు ఒకే హైకోర్టును యేర్పాటు చేసే హక్కును యీ నాడు కేంద్ర ప్రభుత్వము ఎందువల్ల దఖలు పరచుకొనుచున్నది అనే విషయాన్ని [illegible] శ్రద్ధతో ఆలోచించవలసి ఉంది. ఇప్పటి రాజ్యాంగ చట్టంలో యేమిటున్నది, [illegible] సలహాదార్ల [illegible] సలహాలు ఏమిటి, [illegible] కేంద్ర ప్రభుత్వము [illegible]
[illegible]

Sri P. Sundarayya] [2nd April 1956

ఏది ఏమయినప్పటికీ ఈ విషయంలో రాజ్యాంగ చట్టానికి సవరణ చేయడానికి మేము పూర్తిగా వ్యతిరేకులము. ఈ సవరణ చాలా ప్రమాద భరితమయినటువంటిది. ఈ నాడు రెండు మూడు రాష్ట్రాలకు ఒకే హైకోర్టు ఉండాలనే సూత్రమును మనము అంగీకరించినట్లయితే కేంద్ర ప్రభుత్వము వారు ఉత్తరోత్తరా - యిప్పుడు జోనల్ కౌన్సిలు ఏర్పాటు చేసినట్లుగానే ఒక జోనులో ఉన్న నాలుగయిదు రాష్ట్రాలకు ఒకే హైకోర్టు ఉండాలని శాసనము చేయవచ్చు. ఈ హక్కువారికి రాజ్యాంగ చట్టమును సవరించడమువల్ల దఖలు పడుతుంది. ఇటువంటి హక్కును మనము కేంద్ర ప్రభుత్వానికి యివ్వడమువల్ల మనము విశాలాంధ్ర కోసము పడిన శ్రమ అంతా వృధా అవుతుంది. అయితే ప్రభుత్వమువారు ఒక వాదన తేవచ్చును. నాలుగు రాష్ట్రాలకు కలిపి ఒకే హైకోర్టును యేర్పాటు చేసినందువల్ల మునిగిపోయేదేమీ లేదని ఖర్చు తక్కువవుతుందని వారు చెప్పవచ్చు. కాని యే రీతిగా డబ్బు తక్కువవుతుందో నాకు అర్థం కావడములేదు. నాలుగు ప్రాంతాలకు కలిపి ఒకే హైకోర్టు పెట్టినట్లయితే కేసుల సంఖ్య ఎక్కువవుతుంది. వాటినన్నిటిని విచారించి తీర్పులు చెప్పడానికి ఎక్కువ మంది జడ్జీలనుకూడా నియమించవలసి ఉంటుంది. ఇప్పుడు ఒక రాష్ట్రములో యెనమండుగురు జడ్జీలు ఉంటే రేపు నాలుగు రాష్ట్రాలకు కలిపి 32 మంది జడ్జీలను నియమించవలసిన పరిస్థితి యేర్పడుతుంది. ఏ రకంగా చూచినాకూడా డబ్బు యేరీతిగా తక్కువ అవుతుందో నాకు అర్థం కావడము లేదు. అంతే కాకుండా ఏ భాషలో న్యాయ పరిపాలన జరుగుతుంది అనే విషయమైకూడా ఆలోచించవలసి ఉంది. ఒక భాషా ప్రాంతానికి ఒక హైకోర్టు ఏర్పాటు చేసినట్లయితే ఆ ప్రాంతీయ భాషలో న్యాయపరిపాలన జరుపవచ్చును. కాని నాలుగు ప్రాంతాలకు కలిపి ఒకే హైకోర్టును ఏర్పాటు చేసినట్లయితే, ఉత్తరోత్తరా హిందీలోనే న్యాయ పరిపాలన సాగించవలసి వస్తుంది. అంటే యీ నాడు ఇంగ్లీషు భాషలో న్యాయ పరిపాలన సాగిస్తున్నట్లు యికముందు హిందీ భాషలో న్యాయ పరిపాలన కొనసాగించక తప్పని పరిస్థితి ఏర్పడుతుందన్నమాట. అటువంటి సందర్భంలో ప్రజల భాషలో న్యాయ పరిపాలన సాగించడము కష్టమయిపోతుంది. ఏది ఏమయినప్పటికీ, యిప్పటి రాజ్యాంగ చట్టం రీత్యా కొన్ని రాష్ట్రాలకు ఒకే హైకోర్టును ఏర్పాటుచేసే అధికారము కేంద్ర ప్రభుత్వానికి ఉన్నదా లేదా అనే విషయమై కాకుండా అటువంటి అధికారం కేంద్ర ప్రభుత్వానికి ఉండరాదని, ఒకే రాష్ట్రానికి ఒకే హైకోర్టు ఉండాలని మా అభిప్రాయము. ఇందు విషయమై రాజ్యాంగ చట్టానికి సవరణ చేయుటకు గాని లేదా కేంద్ర ప్రభుత్వానికి అటువంటి అధికారాన్ని సంక్రమింప చేయడానికిగాని మేము పూర్తిగా వ్యతిరేకులము. ప్రజల మాతృ భాషలోనే న్యాయపరిపాలన జరుగవలెననే విషయమును గమనించక [illegible]

రాష్ట్రాలకు ఒకే హైకోర్టును ఏర్పాటు చేయుటకు ప్రయత్నము చేసినట్లయితే అది దేశ ఐక్యతకు భంగకరమవుతుంది. అంతేకాక అటువంటి విధానము నిజమైన న్యాయ పరిపాలనకు దోహదమీయదు. ప్రాంతీయ భాషలకు బదులు హిందీలోనే న్యాయపరిపాలన జరగాలంటే అది ఒక విధమైన నిరంకుశత్వానికి దారి తీయవచ్చు. ఇది వరకు ఇంగ్లీషు వారు ఇంగ్లీషు భాషను మన నెత్తిమీద రుద్ది అదిమి పెట్టుటకు ఏ విధముగా కృషిచేశారో అదే విధంగా యిప్పుడు హిందీని మన నెత్తిన రుద్ది హైకోర్టులలో న్యాయపాలన హిందీ భాషలోనే జరపాలని నిర్బంధించడము సక్రమ విధానము కాదు. ఒక భాషను ప్రజలకు నెట్టడానికి జరిగే ప్రయత్నము ఆందోళనకు దారి తీస్తుంది. మాతృ భాషలో న్యాయపాలన జరుగుటకు ఆటంకపరచే విధానము దేశ ఐక్యతకు గోహదమీయదు. దేశ అనైకత్యకు అనవసర ఆందోళనకు దారి తీస్తుంది. ఈ విషయములన్నిటిని గమనించి దేశ ఐక్యతను పెంపొందించడానికి, దేశ సౌభాగ్యానికి గోహదమీయడానికి అనువయిన విధానాన్ని అనుసరించవలెనని విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రజల భాషలో న్యాయపరిపాలన జరిపినప్పుడే యిది సాధ్యమవుతుందని ప్రభుత్వము వారికి తెలియజేస్తున్నాను.

THE HON. DR. B. GOPALA REDDI :— త్రిపుర, మణిపూరు, మొదలయిన వాటికి వేరు వేరు హైకోర్టులు ఉండాలని మీ అభిప్రాయమా ?

SRI P. SUNDARAYYA :— త్రిపుర, మణిపూరు మొదలైనవి కేంద్ర పాలిత ప్రాంతాలు. అటువంటి ప్రాంతాలు తాత్కాలికంగా కొన్ని సంవత్సరాల పాటో, లేదా కొన్ని నెలల పాటో మాత్రమే ప్రత్యేకంగా ఉంచుతారని నా అభిప్రాయము. ఆ ప్రాంతాలలో నివసించే ప్రజలను సంతృప్తిపరచే పద్ధతిని కేంద్రప్రభుత్వం వెనువెంటనే ఆలోచించజాలకపోయినందువల్ల తాత్కాలికంగా కొన్ని నెలల పాటో, లేక 1, 2 సంవత్సరాల పాటో వాటిని కేంద్రపాలిత ప్రాంతాలుగా ఉంచుటకు అంగీకరించగలమేమో కాని ఎల్లకాలం శాశ్వతంగా, మన భారతదేశం ఏరకంగా ఆచంద్రతారార్కంగా ఉండవలెనని కోరుచున్నామో అదేరీతిగా త్రిపుర, మణిపూర్ మొదలైన ప్రాంతాలు ఛీఫ్ కమీషనర్ పాలిత ప్రాంతాలుగా ఉండడానికి మేము సుతరాము అంగీకరించము. ఈ ప్రాంతాలలో ఉన్న ప్రజలను ఎదుర్కొనుచున్న సమస్యలను ప్రజాతంత్ర పద్ధతిలో పరిష్కరించుటకు మార్గాలు ఉన్నప్పుడు స్థానిక పరిస్థితులకు అనుగుణముగా స్థానిక స్వపరిపాలనాధికారం వారికి కలుగ జేసినట్లయితే చుట్టు ప్రక్కల ఉన్న ప్రజలలో కలిసి ఒక Sub-federation ఏర్పాటు చేసుకొనుటకు వారు అంగీంచరని నేను అనుకోవడంలేదు. [illegible] వారికి [illegible] అనుమానాలు ఉన్నాయి. వారి హక్కులకు భంగము కలుగుతుందని [illegible] చేరినట్లయితే వారిని నాశనము చేస్తారనే [illegible]

Sri P. Sundarayya] [2nd April 1956

ప్రజలు అటువంటి ఏర్పాటులను నిరాకరిస్తున్నారు గాని, స్థానిక స్వపరిపాలనాధికారం వారికి ఇవ్వడానికి కేంద్ర ప్రభుత్వం అంగీకరించినట్లయితే ఆ ప్రాంతాల సమైక్యతకు ఎట్టి అభ్యంతరం ఉండదు. ఆ ప్రాంత ప్రజలకు కావలసిన Guarantees ను safeguards ను కలుగచేసినట్లయితే ఆ ప్రాంతాలు విడిగా ఉండవలసిన అవసరంలేదు. అందుచేత వాటికి ప్రత్యేకంగా హైకోర్టు ఉండ నవసరంలేదు

అంతేకాక మన దేశంలో 15 రాష్ట్రాలు ఉంటవని ఈ బిల్లులో ఉన్నది వాటిని గురించే నేను మాట్లాడుతున్నాను. కేంద్ర పాలిత ప్రాంతాలు ఎంత త్వరలో రద్దుచేయబడితే అంత మంచిదని మా అభిప్రాయం. పంజాబులో ఐక్యత చేకూర్పుటకుగాను కొంతకాలం హిమాచల ప్రదేశ్ కు వేరుగా ఉంచవచ్చును. అయితే బొంబాయికి సంబంధించినంతవరకు దానిని వెంటనే మహారాష్ట్రంలో చేర్చవలెనని మా అభిప్రాయం. ఈ అక్టోబర్ ఒకటవ తేదీలోపల అటువంటి నిర్ణయం తీసుకొనవలెనని నేను కోరుచున్నాను. ప్రతిష్ఠకు ప్రాకులాడక మేము ముందుగా ఒక మాట చెప్పాము. కనుక వెనుకకు పోవడము ఎలా అని పట్టుబట్టకపోయినట్లయితే వెంటనే బొంబాయిని మహారాష్ట్రంలో చేర్చడం సమంజసమైన విషయము ఏ సూత్రాన్ని బట్టి చూచినా బొంబాయిని వెంటనే మహారాష్ట్రంలో కలుపవచ్చు. అయితే ఈ రోజున బొంబాయిలో ప్రత్యేకంగా హైకోర్టును ఎందుకు పెడుతున్నారో గమనించవలసిఉంది. బొంబాయిలో ఉండేటటువంటి న్యాయవాదులందరూ, మహారాష్ట్రన్ని గుజరాతును విడదీసినట్లయితే బొంబాయి హైకోర్టు యొక్క ప్రాముఖ్యత పోతుందని అనడంవల్ల బొంబాయి, మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాలకు బొంబాయిలోనే హైకోర్టు ఉంటుందని చెప్పడం జరిగింది. ఈ కారణంచేతనే రాష్ట్రాలను విడదీస్తాము గాని వాటికి ఒకే హైకోర్టు బొంబాయిలో ఉంటుందని చెప్పడం జరిగింది. బొంబాయి విషయమై సక్రమంగా పరిష్కరించ ప్రయత్నించినట్లయితే ఈ డొంక తిరుగుడు పద్ధతి అవలంబించవలసిన దుర్గతి పట్టేది కాదు.

ఈ హైకోర్టు రెండు మూడు రాష్ట్రాలకు ఒక్కొక్కటి Zonal States కు ప్రాతిపదిక కాని మరేమీ కాదు. అందుచేత దానిని పూర్తిగా వ్యతిరేకిస్తున్నాను. మంత్రిగారు ఇంకొక విషయము చెప్పారు. మన హైకోర్టు జడ్జీలు పై రాష్ట్రాలనుండి [illegible] సరిగా చేస్తారని, నష్టపడినవారు, ఓడినవారు కూడా న్యాయమూర్తి ఇతర రాష్ట్రాలనుండి వచ్చినారు అంటే సంతృప్తిపడతారు అని చెప్పారు. దానిని [illegible] అంగీకరించలేకపోతున్నాను. ముఖ్యమంత్రిగారికి కోపము రాకూడదు [illegible] వారు చెప్పిన పద్ధతి రెండు పిల్లులు దెబ్బలాడుతూ [illegible]

THE HON. DR. B. GOPALA REDDI :—మనకోతి అక్కడకు పోయి అల్లరిచేస్తుంద నేదిలేదు.

SRI P. SUNDARAYYA :—న్యాయమూర్తిఅయినాసరే వకీలు అయినా సరే మనకు సరిగా న్యాయము చేయకపోతే అటువంటి ఉద్యోగులను తీసిపారవేయ వలసినదేతప్ప మరొకమార్గములేదు. మనదేశము వారు ప్రజలకు న్యాయముచెయ్య లేరు. కనుక పరాయిరాష్ట్రానికిపంపి నేర్చుకొనమని చెప్పడం న్యాయముకాదు. భారతదేశములో విద్యాభ్యాసము చేయకల్గినవారు ప్రతి ఒకరు మాతృభాషతో పాటు హిందీని నేర్చుకొనగల్గాలి అంటే ఏమి చెయ్యవలెనో అనే దానిని గురించి మనము ఈ రోజున చర్చించడము లేదు. హిందీని Zonal States ద్వారా, హైకోర్టుద్వారా కృషిచేస్తే ముందుకుపోవచ్చును హిందీని ప్రతి రాష్ట్రములోను నిర్బంధం చెయ్యడానికి పూనుకుంటే హిందీ వ్యతిరేక ప్రచారము తమిళనాడులోనే గాక ప్రతిరాష్ట్రంలోను ఏర్పడవచ్చును. రాష్ట్రప్రభుత్వములు కేంద్రప్రభుత్వానికి అనుబంధ ప్రభుత్వములేకదా! కేంద్రప్రభుత్వ అనుమతితో రాష్ట్రప్రభుత్వములు ఏమైనా చేస్తవి. ఈ హైకోర్టులద్వారా Zonal ప్రభుత్వములను స్థాపించే ప్రయత్నం మంచిదికాదు. ఏ రాష్ట్రములోనూ రెండు హైకోర్టులు ఉండరాదు. డబ్బు తగ్గుతుందిఅంటే Rajasthan కు సరిపోతుందేమో. Kerala High Court Chief Justice కు 8000, Judges కు 2000/ గాని మిగిలిన రాష్ట్రాలకు Chief Justice కు 4,000/- జడ్జీలకు 3,500/ కావలెను అన్నారు. కేరళ, రాజస్థాను, గుజరాతు, అస్సాము, ఒరిస్సాల జనాభా కోటి 50 లక్షలు. పంజాబు, పెప్సూలకు కోటి 60 లక్షలుకన్న ఎక్కువ లేదు. ఈ రాష్ట్రాలలో జనాభా చూచి అక్కడి హైకోర్టుజడ్జీలకు ఎందుకు ఎక్కువ ఇవ్వవలెను అని కారణముచెప్పి, కేరళ, రాజస్థానులలో కేసులు ఎక్కువరావని, పనిఉండదు కాబట్టి తక్కువ ఇచ్చినా ఫరవాలేదు అనడం న్యాయంకాదు కేసులు ఎక్కువఅయితే జడ్జీలనెంబరు ఎక్కువచేస్తారుగాని జీతాలు ఎక్కువ ఇవ్వడం ఎక్కడాలేదు. జడ్జీలు Firka rate ప్రకారము పని చెయ్యవలెనని ప్రభుత్వం ఎక్కడా చెప్పలేదు. వేరే రెండు హైకోర్టులు పెట్టడం రెండు రాష్ట్రాలకు ఒక హైకోర్టు పెట్టడం డబ్బు తగ్గించడానికి అని చెప్పడం, తప్పుచేసి దానిని సమర్థించడానికి చెప్పే వాదనతప్ప ఇంకేమీకాదు. ఒక రాష్ట్రానికి ఒక హైకోర్టు ఉండవలెను.

గవర్నమెంటు ప్రతిపాదనలు [illegible] అభిప్రాయము [illegible] దలచుకుంటే [illegible] 8000/ ఇవ్వవచ్చును [illegible]

Chief Justice కు 3,000 [illegible] 2,500 [illegible]

[illegible]

గవర్నర్ల సంగతి మన ముఖ్యమంత్రిగారు ప్రస్తావించారు. ఇంతవరకు Constitution లో ఒక రాష్ట్రానికి ఒక గవర్నరు అని ఉన్నది. Article 350 లో ఒక provision చేసి రెండు రాష్ట్రాలకుగాని అంతకన్న ఎక్కువ రాష్ట్రాలకు గాని ఒక గవర్నరును నిలపెట్టడానికి ఒక constitutional మార్పు తీసుకొనిరాబోతున్నారు. 2,3 రాష్ట్రాలకు ఒక హైకోర్టు 2, 3 రాష్ట్రాలకు ఒక గవర్నరు అంటే Zonal రాష్ట్రాలకు ఇది ప్రాతిపదికగా వేస్తున్నారన్నమాట. ముఖ్యమంత్రి గారు ఎందుకు ఒక గవర్నరు ఉండడము, డబ్బు ఖర్చు, రెండు మూడు రాష్ట్రాలనిమాద ఒకరువుంటే డబ్బు ఖర్చు తక్కువ అవుతుందని చెప్పారు. నేను ఒక సలహా చెప్తాను అది ముఖ్యమంత్రిగారు కేంద్రప్రభుత్వానికి పంపి, గట్టిగా చెప్పవలసినదని నేను కోరుచున్నాను. డబ్బు మిగలాలంటే 15 రాష్ట్రాలకు 15 గవర్నర్లు ఎందుకు? ఒక్కొక్కరికి 15 లక్షల ఖర్చు ఎందుకు? ఒక్కొక్క గవర్నరుకు కొత్త రాజభవనములు కట్టవలెను కదా! రాజప్రముఖులు పోతారు కాబట్టి కొత్తభవనములు కట్టవలసి వస్తుంది. మన ఆంధ్రలో రెండు సంవత్సరాలకు రెండు లక్షలు ఖర్చు పెట్టారు. రేపు విశాలాంధ్ర వస్తే King kothi మనకురాదు ఫలక్ నామా మీద పేచీ ఉండనే వున్నది. హైదరాబాదులో కొత్త రాజభవనము కట్టదలచుకుంటే రాజదర్పం, రాజఠీవికి, శాతవాహనుల నాటినుండి వున్నదికదా! ఒక కోటి యాభై లక్షలకు తక్కువలేకుండా రాజభవనమునకు plan వేస్తే ఆశ్చర్యపడనవసరము లేదు. అది చాలా బాగావుంటుంది. అటువంటి దుర్వ్యయము చెయ్యడానికి అవకాశం వుంటుంది ప్రతిసంవత్సరమూ ఈ విధముగా ఖర్చులుపెట్టకుండా గవర్నర్లను రద్దుచేసి అంతా ఇండియా అధ్యక్షులుచేస్తే సరిపోతుంది. గవర్నరు రోజూరోజూ కార్యక్రమములో ముఖ్యమంత్రి Cabinet చెప్పినట్లుతప్ప అన్నివిషయాలలో జోక్యము కల్గించుకొనరాదని Constitution లోనే వున్నది. సలహాలు చెబుతూవుంటారని ఎంతోమంది చెపుతున్నారు. ప్రజలచేత ఎన్నుకొనబడిన మంత్రివర్గము బాధ్యతతో నడువవలెనుకదా! Guide, philosopher and friend అనేది మేము అంగీకరించడములేదు. పాతబ్రిటిషు తత్వం ఇది. దానినుండి బైటపడలేక గవర్నర్లను తెచ్చి పెట్టారు. మొదటి రోజులలో కాంగ్రెసువారు గవర్నర్లను వద్దన్నారు. తరువాత ఈ గవర్నరు పదవులను పెట్టారు. Constitution ఏర్పాటు చేసినపుడుకూడా Governor ను nominate చెయ్యడము న్యాయముకాదు. ఎన్నుకొనవలెనని draft constitution లో పెట్టారు. దానిమీద తర్జనభర్జనలు జరిగినవి. గవర్నర్లు ప్రజలచేత ఎన్నుకొనబడితే వారికి కొన్ని హక్కులు ఇవ్వవలసివస్తుంది. ప్రజలచేత ఎన్నుకొనబడిన శాసనసభకు, మంత్రివర్గానికి కొన్ని హక్కులు వుండవు. ఈ విధముగావుంటే అమెరికను Constitution లో మాదిరిగా చిక్కులు వస్తవి గనుక అది పనికిరాదని ఎన్నికలులేనిపద్ధతి తీసివేసి మనము ఎన్నుకొన్న

రాష్ట్రపతికే ఈ రాజ్యాంగవిషయములో చర్చలుతీసుకోనవలసిన ఈ హక్కు యిస్తే సరిపోతుంది. డబ్బు మిగులుతుంది. అనవసరముగా Consututinal చర్చలలో గవర్నరు జోక్యము కల్గించుకున్నాడు, కల్గించుకొనలేదు, friend. Philosopher guide, కాకుండా అనవసరముగా రోజు వారి చర్చలను కలుగజేసుకొన్నాడు అనేది ఏమీలేకుండాపోతుంది. అయితే ఒక రాష్ట్రపతి ఏవిధముగా అన్నిరాష్ట్రాలపని సాగించగలరని అనవచ్చును. గవర్నర్లపని ఏమిటి. శాసనసభ రద్దుఅయినపుడు తిరిగి ఎన్నికలు జరిగి లాంఛనముగా మంత్రివర్గము రాజీనామా చేసినప్పుడు, కొత్త మంత్రి వర్గం ఏర్పాటుచేసినపుడు, మంత్రివర్గంమీద విశ్వాసరాహిత్య తీర్మానం వచ్చినపుడు మళ్లీ కొత్త మంత్రివర్గం ఏర్పాటుచెయ్యడానికి సంప్రతింపులు చేసేదానికి గవర్నరు పదవి అవసరం. ఇది 2, 3 సంవత్సరాలకు ఒకసారి అవసరం కావచ్చును. అటువంటి పరిస్థితి ఆంధ్రలో ఒకసారి ఏర్పడింది కేరళలోకూడా 5 సంవత్సరాలకు రెండు సార్లు వచ్చింది అంటే సగటున ఒకపర్యాయమునకు వచ్చిందన్నమాట. అటువంటి చిక్కుపరిస్థితులువస్తే రాష్ట్రపతి తన ప్రతినిధిని విమానంలోపంపి, ఈ వ్యవహారం ముగించుకోవచ్చును. దీనికి అయేఖర్చు కొన్నివేలలో వుంటుంది. సంవత్సరానికి కొన్నిలక్షలు ఖర్చుపెట్టవలసినదని లేదు. అందుచేత గవర్నరు ఏరీతిగాకూడా వుండవవసరంలేదు రెండుమూడు రాష్ట్రాలకు ఒక గవర్నరు అనడము పూర్తిగా తప్పు. ఇది Zonal States కు ప్రాతిపదికతప్ప ఇంకొకటికాదు. రెండుమూడు రాష్ట్రాలకు ఒక గవర్నరు అంటే గవర్నరు ఒకసలహా మంత్రివర్గం మరొకసలహా యిచ్చి వుంటే పరిపాలనలో చాలా చిక్కులు ఏర్పడడానికి వీలువుంటుంది.

Zonal Committee ఆంధ్రరాష్ట్రానికీ పంజాబుకు రీజనల్ కమిటీ ఏర్పాటుచేసేదానికోసం ఒక సూచనచేశారు. తెలంగాణా నాయకుల్లో కొంత మందికి విశాలాంధ్రవస్తే అక్కడివాండ్లను వెనుకవేస్తారనే భయం వెల్లడించడంచేత, ఆలాంటిభయానికి ఆస్కారంలేకుండా చేసేదానికొరకు రీజనలు కమిటిని పెట్టుకోవడానికి ఏ మాత్రం అభ్యంతరములేదని ఆమోదించాము. అయితే ఈ రీజనలు కమిటీ ఏరూపంలో ఏర్పడుతుంది? తెలంగాణా శాసనసభ్యులందరితోకలసి ఏర్పడుతుందా? లేకుంటే మొట్టమొదట సంప్రదింపులు జరుగుతున్నప్పుడు జిల్లాకు ఒక్కరుచొప్పున 21 మందితో ఒక చిన్నకమిటీ ఏర్పడుతుందా? ఈ విషయాలు అటుపెట్టి ఈ రీజనలు కమిటికి, ప్రదేశ్ శాసనసభకు భేదాభిప్రాయాలు వచ్చినప్పుడు ఎవరు జోక్యం కల్గజేసుకోవాలి. అనే విషయం గమనించాలి. గవర్నరు జోక్యం కలుగజేసుకోవాలని [illegible] " Governors should take responsibility for proper functioning of the committees." [illegible]

Sri P. Sundarayya] [2nd April 1956

చేస్తున్నదా లేదా అని తనిఖీచేసేహక్కు, దానినిగురించి కేంద్రప్రభుత్వానికి తెలియచేసేహక్కు ఈ గవర్నర్లకే మాత్రమూ ఇవ్వకూడదు ఇది యివ్వటంజరిగితే రాజ్యాంగ చట్టాన్నిఅంతా తల్లక్రిందులు మార్చివేసి రోజురోజు అనేకసమస్యల మీద ఈ రీజినల్ కమిటీలకు ప్రదేశశాసనసభలకు భేదాభిప్రాయం వచ్చిందని జోక్యం కలుగచేసుకోనేదానికి ఆస్కారంకల్గుతుంది. అందులో గవర్నరు ప్రసక్తి ఏమీలేకుండా రీజనల్ కమిటీకి శాసనసభకూ గానీ, రీజనల్ కమిటీకి మంత్రివర్గానికిగానీ భేదాభిప్రాయం వచ్చినట్లయితే రీజనల్ కమిటి సరాసరి కేంద్రప్రభుత్వానికి చెప్పుకోవటానికి వీలుకలుగజేయాలి. అందుచేత ఈ రీజినల్ కమిటీకి సంబంధించినటువంటి క్లాజులో For securing proper functions of the regional committees అని చెప్పవలెను. ప్రెసిడెంటుకు మిగిలిన Rules of procedure ను నిర్ణయించే అధికారం ఇచ్చారు. అదేరీతిగా ఈ రీజనల్ కమిటి క్రమంగా పనిచేస్తున్నదా? లేదా? అనేవిషయమై చర్యలు తీసుకొనే దానికోసం కేంద్రప్రభుత్వానికి అధికారం ఇవ్వడం సరైందికాని ఈ గవర్నర్ల జోక్యముమాత్రం ఏ పరిస్థితులలోగూడా తీసుకురావటానికి మేము పూర్తిగా వ్యతిరేకులము. ఈ రీతిగా చేసినట్లయితే రీజినల్ కమిటీలద్వారా ఏ లాభాలయితే తెలంగాణాలోని ప్రజలకు రావాలనుకుంటారో అవి ఇవ్వకపోయినట్లయితే దానిమీద పూర్తిగ ఘర్షణలు జరిగి కలహాసంఘాలుకూడా నిరుపయోగం అయ్యేపరిస్థితి ఏర్పడుతుంది. గవర్నరుకు వ్యతిరేకంగా ఈ రీతిగా ఒక బ్రహ్మాండమైన ఆందోళనకు మాత్రము దారి తీస్తుంది. గవర్నరు ఈ రకంగా రోజురోజుకు వ్యవహారాల్లో జోక్యము కలుగజేసుకోనేదానికి అధికారము యిచ్చినట్లయితే మంత్రివర్గము అన్నది కేవలము అర్థములేనటువంటి ద్వంద్వ పరిపాలనక్రిందకు దిగుతుందేకాని మరేమికాదు. అందుచేత రీజనల్ కమిటి సరిగా పనిచేస్తున్నదాలేదా అని చూడటానికి గవర్నరుకు ఏ పరిస్థితుల్లోకూడా అధికారము ఇవ్వకూడదు. మన ఆంధ్రరాష్ట్రంలో అన్నిపార్టీల ముఖ్యులు సమావేశమైనప్పుడు తాత్కాలికంగా తెలంగాణా ప్రజల్లోఉండేటటువంటి అనుమానాలను పోగొట్టడానికి రీజనల్ కమిటీకి ఎన్ని అధికారాలు ఇచ్చినప్పటికి దానికి అభ్యంతరంపెట్టలేదు. రీజనల్ కమిటి సలహాల ననుసరించికూడా పని చేసేదానికి సాధ్యమైనంతవరకు ప్రయత్నిస్తాము. పూర్తిగాకూడా ప్రయత్నిస్తాము. కాని దీంట్లో ఏ పరిస్థితుల్లోకూడా గవర్నరు జోక్యము కలుగనివ్వకూడదు. రీజనల్ కమిటికి ప్రభుత్వానికి భేదాభిప్రాయాలువస్తే కేంద్రమంత్రివర్గానికి తెలియజేయవలసిందే తప్పితే గవర్నరుకు ఇందులో జోక్యము చేసుకొనే హక్కు ఏ మాత్రము ఉండగూడదని అందరు ఏకగ్రీవంగా అంగీకరించారు. ముఖ్యమంత్రిగారు, మిగిలిన పార్టీనాయకులు అందరూకూడా ఈ విషయంలో గవర్నరు జోక్యము కలుగకుండా చేసేదానికి తగిన శ్రద్ధతీసుకుంటారని ఆశిస్తున్నాను.

ఈ రీజనల్ కమిటీ అనేది చేయబోయేదేమిటి, అధికారాల agreement మనకింతవరకు రాలేదు. President order కూడా మన కింతవరకు రాలేదు. కాని ఏ అధికారాలు ఉన్నా ఇది పరకు పత్రికల్లో వచ్చినట్లుగా తెలంగాణాలోవచ్చిన డబ్బును ప్రభుత్వ కర్మకాండకు మినహాయింపు చేసి మిగిలిందంతా ఖచ్చితంగా ఆ తెలంగాణాలోనే ఖర్చుపెట్టాలనేది ముఖ్యమైనదట. ఆ డబ్బును ఏ రీతిగా ఖర్చుపెట్టాలి. అన్నవిషయమై వారుచెప్పిన ప్రకారంగా నడవాలన్నది కొంతవరకు ప్రధానంగా కనబడుతున్నది. ఇదేమిటంటే తెలంగాణా ప్రజలయొక్క లాభాలేమిటో ఆలోచించకుండా మాట్లాడినట్లే కన బడుతుందేగాని మరేమికాదు. ఎందుకంటే కేవలము తెలంగాణాలోనుంచి వచ్చిన డబ్బులో పరిపాలనలో వారి దామాషాను తీసేసి మిగిలినడబ్బునంతా అక్కడ ఖర్చుపెట్టినప్పటికీకూడాను తెలంగాణాలో వెనుకబడిన ప్రాంతాన్ని అభివృద్ధిచేసే దానికి సరిపోతుందా అంటే సరిపోదు. దాన్ని అభివృద్ధిచేయాలంటే అక్కడ డబ్బునే కాకుండా కొద్దిగా అభివృద్ధిచెందిన ప్రాంతాల్లో వసూలుచేసిన డబ్బును కొంత ఎక్కువగా కొన్ని సంవత్సరాలపాటు అధికంగా ఖర్చుపెట్టితేగాని తెలంగాణాలోని వెనుకబడిన ప్రాంతప్రజలు అభివృద్ధిచెందిన ప్రాంత ప్రజలతో ముందుకు రావడమనేది సాధ్యముకానేకాదు. అందుచేత సంకుచిత దృష్టితో మా రాష్ట్రములో వసూలుచేసింది మాకే ఖర్చు పెట్టాలి. అని కొద్ది మంది ఎదో గొప్ప ఘన కార్యము చేశాము అనుకుంటూ సంతృప్తిపడుతే దాన్ని అక్షరాల అమలు జరుపమని మీరు పట్టు పట్టితే మీకు ఎక్కువ నష్టము మీరేచేసుకున్న వాళ్లవుతారు. అందుచేత రీజనల్ కమిటీ పనిచేసేటప్పుడు కొంత జాగ్రత్తగా ఆలోచించి మాడబ్బు మాకేకాక మాకు ఎక్కువ డబ్బు ఖర్చు పెట్టమని అడగటం మీకు యుక్తంగా ఉంటుంది. మన విశాలాంధ్రకుకూడా ఉపయోగకరంగా ఉంటుంది, అనే సంగతి నేను గుర్తుకు తెస్తున్నాను. హైకోర్టు, గవర్నర్లు ఎందుకుగాను పనికి రాకో చెప్పారు. అంటే రెండు మూడు రాష్ట్రాలకు ఒకే హైకోర్టు ఒకే గవర్నరు ఎందుకుండకూడదో చెప్పారు. దానికి సంబంధించినదే ఈ జోనల్ కౌన్సిల్. ఈ జోనల్ కౌన్సిల్సు [illegible] పూర్తిగా [illegible] పనికిమాలినటువంటివి, [illegible] తప్పితే [illegible] మనకు ఆ నేత [illegible] [illegible] ప్రాంతీయ [illegible] [illegible]

[illegible]

మన నదులు వాళ్లకు ప్రవహించడము లేదు. విద్యుచ్ఛక్తి కూడా అక్కడ నుంచి తెచ్చుకునే దానికికూడాలేదు. అక్కడ చాలా అల్ప సంఖ్యాకులు కాబట్టి మైనారిటీ సమస్యకూడా లేదు. కేరళ ఈ దక్షిణ ప్రదేశ్‌లో ఉంటే మాకొచ్చిం దేమి ? ఆ రకంగా ఇండియాలో వున్న పదున్నైదు రాష్ట్రాలతో కూడా మనకు సంబంధంఉంది. కేరళ ప్రజలకంటే కాశ్మీరుతో మరింత దగ్గర సంబంధముండాలి. కాశ్మీరుమీద పాకిస్తాను ఎప్పుడు దాడి వేస్తుందోనని గోలా గోలా భయంగానే వుంది. అందుచేత కాశ్మీరును రక్షించేదానికి మన మందరికన్న ఆయుధాలతో ముందుకు పోవలసి వస్తుందేమో అందుచేత కేరళ ప్రజలతో మన కేలాంటి సంబంధము ఉండాలో ఇండియాలోని ప్రతి మూలలోని ప్రజలతోకూడా మనకు అంత గట్టైన సంబంధముండాలి. అందుచేత భారత దేశముయొక్క ఐక్యదృష్టితో చూచి, జోనల్ కవున్సిల్సు అనేది చాలా సంకుచిత భావముతో సంకుచిత ప్రాంతీయ భావాన్ని రెచ్చగొట్టడానికి ఉపయోగపడటం తప్పితే వేరు కాదు. ద్రవిడస్థాన్ వాదులు దాన్ని కోరిఉంటే నాకు అర్థమవుతుందే కాని అఖండ భారత దేశము ఐక్య భారత దేశపు ఐక్యతను కాపాడాలని తెల్పేటటువంటి కాంగ్రెసు నాయకులు జోనలు కవున్సిల్సును ఈ రూపంలో పెట్టారని, కనీసము ఈ కారణాలు చేస్తారనికూడాను ఆశించడం చాలా ఆశ్చర్యంగానే ఉంది.

ఆంధ్రప్రజలకు ఇది ఏరకంగా ఉపయోగపడుతుందో చూదాము. మద్రాసు, మైసూరు రాష్ట్రాలతో మనకు సంబంధమున్నంతవరకు జోనలు కౌన్సిల్సులో చర్చించుకొనవచ్చును. మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఒరిస్సా, రాష్ట్రాలు కూడా మనచుట్టూ వున్నాయి. మహారాష్ట్రనుంచి, మధ్యప్రదేశ్‌నుంచి మన రాష్ట్రములోకి కొన్ని నదులు ప్రవహిస్తున్నాయి. ఒరిస్సారాష్ట్రములో ప్రాజక్టుల దగ్గరనుంచి ఇంకా అనేక మైనారిటీసమస్యలతో మనకు సంబంధము వున్నది. వాటినిగురించి ఎక్కడ చర్చిస్తాము. ఇంకొక జోనలు కౌన్సిలును ఏర్పాటుచేస్తారా ? అది ఏమీలేదు. ఒక్కొక్కరికి సంబంధించిన సమస్యలను పరిష్కరించుకొనేదానికే ఈ జోనలు కవున్సిల్సు అన్నారు. అది అర్థములేనివాదన. మనకు సంబంధించిన రాష్ట్రాలలో మన వ్యవహారాలను పరిష్కరించుకొనేదానికి జోనల్ కవున్సిల్సు కావాలా? మనకు ఏదైనా ప్రక్కరాష్ట్రముతో సంబంధించిన ఇబ్బందివస్తే దానిని ఆరాష్ట్రముతో కలిసి చర్చించుకొనవచ్చును. దానిని Constitutional లో గాని, bill లో గాని చేర్చవలసిన అవసరంలేదు. మనకు ప్రక్కరాష్ట్రములో ఏదైనా [illegible] ప్రతిరాష్ట్రముతో చర్చించుకొనవలసిన బాధ్యత మనమీద ఉన్నది. [illegible] కుదరకపోతే దానినిగురించి కేంద్రప్రభుత్వము చర్చించవచ్చు. [illegible] భారతదేశ ఐక్యతను దృష్టిలో పెట్టుకున్నా ఈ జోనల్ కవున్సిల్సు [illegible]

కను. 3, 4 రాష్ట్రములు కలసి వారి సమస్యలను పరిష్కారము చేసుకోవడము అయ్యేపనికాదు. ఇదివరకు మనకు 30 రాష్ట్రములు వున్నాయి. అప్పుడు అది చిన్న చిన్న రాష్ట్రములు కదా వాటిలో చర్చించి నిర్ణయంచేయడం భారతప్రభుత్వమునకు కష్టము అనుకొనవచ్చును. ఇప్పుడు 15 రాష్ట్రములమీద Co-ordinate చేయడము, వాళ్లలో ఏమైనా అభిప్రాయ భేదములున్నట్లైతే వాటిని పరిష్కరించడానికి కేంద్రప్రభుత్వమునకు సాధ్యముకాదు అంటె అర్థంలేనిమాట ఈసమస్య పరిష్కారచర్చలకు కేంద్రప్రభుత్వం, రాష్ట్రప్రభుత్వములు సరిపోతవి. అందువల్ల యీ జోనల్ కవున్సిల్సు అనేవి పూర్తిగా నిరర్థకము అని చెబుతున్నాను. భారతదేశ ఐక్యతను పెంపొందించేదానికోసము అని జోనలు కవున్సిల్సును ముందుకుతీసుకువచ్చి, వాటినుంచి జోనలుస్టేటులను తెచ్చేదానికోసము ప్రాతిపదికగా వీటిని తీసుకువస్తున్నారు. వాటిని మేము పూర్తిగా వ్యతిరేకిస్తున్నాము. ఇది డబ్బుదండుగ పని.

ప్రతిరాష్ట్ర ముఖ్యమంత్రులు, ప్రతిరాష్ట్ర మంత్రివర్గంనుంచి ఇద్దరుమంత్రులు ఆ కవున్సిల్సులో ఉంటారట. కేంద్రప్రభుత్వమంత్రి ఒకరు దానికి అధ్యక్షత వహిస్తారు. వారంతా కలిసి నిర్ణయములుచేస్తారు. అందులో మెజారిటీ సభ్యులు నిర్ణయాలు తీసుకుంటారు. ఉదా :—ఆంధ్రరాష్ట్రసమస్య ఏదైనా అక్కడవస్తే, వారు ఏమి చెబుతున్నారు అనేది ప్రధానంగా మిగిలిన రాష్ట్రమంత్రులు వినకుండా వారి ఇష్టమువచ్చినట్లు ఓటుచేస్తే అది మెజారిటీ అవుతుంది. అప్పుడు మనం చెప్పిన దానికి విలువవుండదు. ఆనిర్ణయం కేవలం సలహా అనే అంటారు. కాబట్టి అటువంటి నిర్ణయము చేయవలసిన అవసరము ఏమివున్నది ? ఒకరాష్ట్రమునకు మరొక రాష్ట్రమునకు భేదాభిప్రాయములువస్తే, ఆ మంత్రివర్గములు కూర్చొని తీర్చుకోలేనప్పుడు జోనలు కవున్సిల్సుకు చర్చకువస్తుంది. అటువంటిసమయములో ఏకాభిప్రాయము లేకుండా ఒకరాష్ట్రానికి సంబంధించిన సమస్యలను మిగిలిన 3 రాష్ట్రములు కలసి త్రోసివేయవచ్చును. ఆమూడురాష్ట్రముల చర్యలగురించి మనకు తనిఖీచేయుదానికి హక్కులేదు. కేంద్రప్రభుత్వం అయితే పార్లమెంటులో మనం ఎన్నుకున్న సభ్యులువున్నారు. వారిద్వారా మనం అడిగేదానికి హక్కువుంటుంది. జోనలు కవున్సిలుకు ఇటువంటి హక్కులు ఇవ్వడం అనేదాంట్లో అర్థములేదు.

Advisory Councils పెట్టారు. రాష్ట్ర సెక్రటరీలు, [illegible] సెక్రటరీలుగా ఉంటారు. [illegible] వాళ్లను రాష్ట్రప్రభుత్వాలకంటె [illegible] ఉద్యోగస్థులను తీసుకువచ్చి [illegible] సెక్రటరీలుగా [illegible] నాలుగు రాష్ట్రాలను [illegible]

పెడుతారు. ఆ విషయం ఇందులో స్పష్టముగాలేదు. వివిధభాషలలో వచ్చేటటువంటి భేదాభిప్రాయాలను తొలగించాలనే ఉద్దేశ్యముతో, ఈ నాలుగు భాషలకు సంబంధించని, 5 వ భాష తెలిసిన మనిషిని తీసుకొనివచ్చి వాళ్ళమీద పెడతారు. అతడు రోజురోజు ఈ వ్యవహారము అంతా నడుపుతాడు. ఈ విషయంలో అంత భయం ఎందుకు వచ్చింది? భాషాప్రయుక్తరాష్ట్రములు అంటే దేశం విచ్ఛిన్నం చేసేవి అని వాళ్లు అనుకొంటుండడము, ఒకప్రక్క ప్రజా ఆందోళనను గమనించి, వాటి అవసరాన్ని గురించి భాషారాష్ట్రాలు ఇస్తూ, రెండవప్రక్క ఈ రకంగా ఎక్కడెక్కడ అవసరమో చూచుకొని వరల సాధ్యమైనంతత్వరలో భాషాప్రయుక్తరాష్ట్రములన్నింటినీ రద్దుచేసే, మార్గాన్నిపోవడం చాలా ప్రమాదకరము. జోనలు council దానికి ప్రాతిపదిక తప్పితే ఇంకొకటిలేదు. జోనలు కవున్సిల్సువల్ల లాభముచేయడమే కాకుండా, ఈరోజు భాషాప్రయుక్తరాష్ట్రములు ఇచ్చిన మేరకు, వచ్చినటువంటి ఐకమత్యాన్ని మరల విచ్ఛిన్నంచేయుటకొఱకు, ఈ జోనలు కవున్సిల్సులో, common Governor, common High Court లకు దారి తీస్తున్నారు. ఇటువంటిపద్ధతులను విరమించుకోవలయునని కేంద్రప్రభుత్వమునకు సలహాయిస్తున్నాము. లేకపోయినట్లయితే తప్పకుండా ఆందోళన జరుగుతుంది. లేనిఏ మాకు మెజార్టీవున్నది కాబట్టి మా ఇష్టమువచ్చినట్లు మేము చేసుకుంటామంటారు. దానికి ప్రజలే తగినరీతిగా సమాధానము చెబుతారు

బెంగాలు, బీహారులను కలిపి ఏకరాష్ట్రంగా చేస్తాము అని ప్రతిపాదన వచ్చింది. ఈరోజు బెంగాలులోనూ, బీహారులోను ఆందోళనలు సాగుతున్నాయి. కమ్యూనిస్టులు, అతివాదపార్టీలు అనికాదు ; అందరూకూడా ఆందోళనచేస్తున్నారు. ఈ రెండురాష్ట్రాలు కలవడం దేశసౌభాగ్యానికి చాలా అవసరం అని చెప్పినటువంటి బి. సి. రాయ్ గారే ఈనాడు హిరణ్యాక్షవరములు కోరుతున్నారు. "రెండు శాసనసభలు కావలయునని, రెండు బడ్జటులు కావలయునని, డెవలప్మెంటు కవున్సిల్సు వేరువేరుగా కావలయునని, శాసనసభ్యులు చెప్పినట్లుగా డబ్బు ఖర్చుపెట్టాలని, ఇష్టమువచ్చినట్లు విడిపోవడానికి హక్కువుండాలని" వారు కోరుతున్నారు. అటువంటప్పుడు రెండింటినీ కలపడము ఎందుకు? ఈ గ్రుద్దులాటలు అన్నీ పెట్టుకోవడము ఎందుకు? ఈ merger సూచనలన్నీ తీసుకువచ్చి, ఈ జోనలు స్టేటులకు అవసరమైన ప్రతిపాదకలన్నీకూడా, ఈ దేశంయొక్క ఐక్యతకోసం అని తీసుకువచ్చి, ఈ అవసరమైన ఆందోళన తీసుకువస్తున్నారు. మొన్నను ప్రధానమంత్రి నెహ్రూగారు, ఒక మహారాష్ట్రనాయకుడికి జాబువ్రాస్తూ, బొంబాయి సమస్యను మేము సరిగా పరిష్కారముచేయలేకపోయినందుకు విచారిస్తున్నాము, మహారాష్ట్రులయొక్క హృదయరూపాన్ని మేము సరిగా అర్థంచేసుకోలేకపోయినందుకు

విచారిస్తున్నాను. కొంత శాంతిపరిస్థితులు ఏర్పడినతరువాత, మేముచేసిన నిర్ణయాలను, మరల పునరాలోచన చేసుకోవచ్చును, అనేస్థితి వారికి వచ్చింది. ఇదివరకు ఒక నిర్ణయముతీసుకున్న కాంగ్రెసునాయకులే, బొంబాయివిషయములో చేసిన నిర్ణయము సరియైనదికాదని, అది మహారాష్ట్రంలో భాగంగాచేసినట్లయితే బాగుంటుందని చెబుతున్నాను. అందువల్ల ఈ జోనలు స్టేట్సులను ఏర్పాటుచేయడం ఇంతటితో అయినా మానుకొని, భాషాప్రయుక్తరాష్ట్రములను విచ్ఛిన్నంచేయవద్దని కోరుతున్నాను స్పష్టమైన అభిప్రాయముతో ముందుకుపోవడం మనదేశంలో పంచవర్ష ప్రణాళిక జయప్రదంగా సాగాలంటే, ఇది చాలా అవసరమైనవిషయము అని నేను వారికి తెలియజేస్తున్నాను. అందుచేత బొంబాయినగరమును కేంద్రపాలిత రాష్ట్రంగా చేయక, మహారాష్ట్రంలో భాగంగా ఉంచాలని కోరుతూ ఒక సవరణకూడా ప్రతిపాదిస్తున్నాను.

ఈ సరిహద్దుల విషయంలో, మన ఆంధ్రరాష్ట్రమునకు మరికొంత ఎక్కువ భూభాగము రావాలని, 10, 15 లక్షల జనాభా అదనంగా రావాలని ప్రయత్నం చేస్తున్నాము. మనం విశాలాంధ్ర కావాలని కోరడం సామ్రాజ్యకాంక్ష అని పండిత నెహ్రూగారు చెప్పారు. వారు తమ అభిప్రాయాన్ని మార్చుకొని విశాలాంధ్రకు అంగీకరించినందుకు చాలా సంతోషము. మన తెలుగుప్రజలు ప్రక్కన వున్న ఇతరరాష్ట్రంలోవుంటే మనరాష్ట్రంలో చేర్చాలన్నారు. కాబట్టి ఇరుగు పొరుగు రాష్ట్రాలలో ఇరుగుపొరుగు ఇతరభాషల ప్రజానీకంతో దెబ్బలాడి ద్వేషములను రెచ్చగొట్టుకుంటూ ఎడతెగని తగాదాలతో మనం పోవాలని కోరడములేదు. కాని దేశంలో ప్రజలు అభివృద్ధిగా ముందుకుపోవాలన్నట్లయితే, దేశంలో ఇటువంటి వివిధభాష జాతుల మధ్యన అనవసరమైన ఘర్షణలు, తగాదాలు లేకుండా శాంతియుతంగా ముందుకుపోవాలన్నట్లయితే సాధ్యమైనంత తక్కువజనాభా మైనారిటీవారు ఇంకొక రాష్ట్రములోనైనా ఉంచేదానికి ప్రయత్నంచేయండి. రాష్ట్రంలో ఎప్పుడో ఏవోపనులకోసము వాళ్ల మొత్తము జనాభాలో 10, 15 మంది ఉన్నవారిని గురించి నేను చెప్పను. ఒకప్రక్క తెలుగుప్రదేశము అంటూ దానికి ఆనుకొని తెలుగుజనాభా అత్యధికంగా కలిగిన తాలూకాలుగాని, గ్రామాలుగాని ఇతరరాష్ట్రములలో ఉన్నట్లయితే వాళ్లవ్యవహారములలోగాని, పరిపాలనలోగాని ఉద్యోగముల కోసం అవస్థలు పడవలసి వస్తుంది. అటువంటివాటికి తావులేకుండా రెండుభాషలు కలిగిన ప్రజలమధ్యన సామరస్యం [illegible] విభజించాలని కోరుతున్నాను. [illegible]

ఈ దృష్టితో చూచినప్పుడు [illegible] జిల్లాలోని [illegible]

తాలూకాలన్నీ కూడ ఆంధ్రరాష్ట్రంలో చేరవలసియున్నది. ఆ మూండు తాలూకాలలోను 1931 వ census 1951 వ census చూచినప్పటికీ కూడ తెలుగు ప్రజలే అధికసంఖ్యాకులుగ నున్నట్లు కనబడలేదు. కర్ణాటకులు, తమిళులు, ఇతర ప్రజలు అధికంగా ఉన్నారు. అందుచేత కొన్నిఫిర్కాలు, మన రాష్ట్రంలో చేరవలసి యున్నది. వీటిని Boundary Commission ద్వారా సర్దుబాటుచేసుకోవలసి ఉంటుంది. తాలూకాలు ఏ ప్రాతిపదిక ననుసరించి చేసినారో ఆ ప్రాతిపదికను బట్టి చూచినప్పటికీ కూడ కొన్ని తాలూకాలు మనకు రావలసి ఉంటుంది. అదే విధంగా తుమకూర్ తాలూకా పావగడ తాలూకా మనకు రావలసిఉన్నవి. ఈ భాషా ప్రాతిపదిక మీదనే తాలూకాలను ఇవ్వడానికి అంగీకరించినట్లయితే కూడ అనంతపురం జిల్లాలోని మడకసిర మనకు వస్తుంది. మడకసిర తాలూకాలో 1951 వ సం॥ జనాభా లెక్కలు చూచినట్లయితే 27 వేలమంది తెలుగుప్రజలు వుంటారు. 83 వేలకుపైగా కర్ణాటకులు ఉంటారు. కాబట్టి గ్రామాలవారీగా చూచినపుడు మడకసిర పట్టణంతో కూడ ఆ ప్రక్కన ఉన్న ఊరు తెలుగుప్రదేశానికి అనుకొని ఉన్నాయి. మడకసిరలో కొంతమంది కన్నడ ప్రజలు ఉన్నప్పటికీ మొత్తంమీద ఈ ప్రాంతమంతా తెలుగు ప్రదేశమే అవుతుంది. అంతవరకు మన రాష్ట్రంలో చేరి, మిగిలినది వారికి పోవచ్చును. అదే విధంగా పావగడ తాలూకాలోను, ఇతర తాలూకాలలోను కొన్ని ఫిర్కాలు వారికి పోవచ్చును. తాలూకాల basis మీద చూచినపుడు కోలారులో 8 తాలూకాలు తప్ప మిగిలినవన్నీ మన రాష్ట్రంలో చేరవలసివున్నవి. పావగడ తాలూకా మైసూరునుండి ఖచ్చితంగా మనకు రావలసియున్నది. ఇది న్యాయం. అయితే ఎక్కడా ఆందోళనలు లేవు అని ప్రభుత్వంవారు అంటారు. రాజకీయ చైతన్యం పెరిగేకొద్దీ, వారికి నష్టాలు ఎక్కువైనపుడు, వారు అభివృద్ధిలోకి రాకుండా వెనుకబడిపోయేటప్పుడు ఆందోళనలు వస్తాయి. ఇటువంటి ఆందోళనలు రాకుండా ముందుగానే మనం ప్రయత్నంచేయవలసిన అవుసరంఉన్నది. అల్లరులు ప్రబలినప్పుడే మేము ఆలోచిస్తామనడం మంచిదికాదని నేను మనవిచేస్తున్నాను.

S. R. C. Report ప్రకారం ఒకేభాష మాట్లాడే వారందరూ ఇప్పుడు కాకపోయినా కొంత కాలానికైనా కలవాలని ఆందోళన చేయక తప్పదు. అందుచేత జనాభా లెక్కలనుబట్టి ఏ ప్రాంతంలో ఏ భాషను అధిక సంఖ్యాకులు మాట్లాడుతున్నారో వారు అందరూ ఆ భాషతోనే ఆరాష్ట్రంలో వుండడానికి ఒప్పుకున్నట్లుగా పరిగణించాలన్నారు. దాదాపు 20 సం॥లకు పూర్వం ఒరిస్సాను విభజించేటప్పుడు పర్లాకిమిడిని గురించి ఇట్లే [illegible]

ఓడల్ ఏమిచెప్పినాడు ? "ఈ నాడు పర్లాకిమిడి జమీందారులదని చెప్పి అక్కడ కలుపుతున్నారు. దీనిని తెలుగు ప్రజలు ఏ మాత్రము అంగీకరించరు. తెలుగు రాష్ట్రంలో కలవాలని బ్రహ్మాండమైన ఆందోళన జరుగుతుంద"ని హెచ్చరిక చేసినారు. అదేమాదిరిగా 20 సం॥ల నుంచి ఆందోళ జరుగుతూనే ఉన్నది. ఈనాటికి కాంగ్రెసు నాయకత్వంవచ్చి 18 ఏండ్లు అయినది. మరొక 20 సం ల పాటు యిట్లాగనే వాయిదా వేస్తే ఎక్కువగా ఆందోళన జరుగుతుంది. ఇప్పుడు జరుగుతున్న రభస మదరాసు, పర్లాకిమిడి ప్రాంతాలలో కూడా జరగడం న్యాయమా ? అవసరమా ? ఈ విషయాన్ని కాంగ్రెసు ప్రభుత్వం ఆలోచించాలని కోరుతున్నాను. మదరాసు రాష్ట్రం మనకు సరిహద్దుగాఉన్నప్పుడు గ్రామాలవారీగా తీసుకుందామనే ఒడంబడికకు వచ్చినాము. ఈ రాష్ట్రాలబిల్లు అయినతరువాతనైనాసరే, ముందైనాసరే ఈ ఒడంబడికను ఇచ్చుటకొరకు మంత్రివర్గం వారు తప్పకుండా కృషిచేయాలి. ఇతర రాష్ట్రప్రభుత్వాలు, కేంద్రప్రభుత్వం అంగీకరించినా, అంగీకరించకపోయినా మదరాసు ప్రభుత్వం గ్రామ ప్రాతిపదిక మీదనే సరిహద్దులను నిర్ణయించుటకు అంగీకరించినప్పుడు మనంకూడ ఆ ప్రాతిపదికను అనుసరించి మన సరిహద్దు సమస్యలను గ్రామాల వారీగా పరిష్కరించుకొనుటకు ఇది ఒక చక్కని ఉదాహరణగా పనికివస్తుంది. అందుచేత ఈ సమస్యలను గురించి మంత్రివర్గం వెంటనే తగిన చర్య తీసుకోవాలిగాని వాయిదా వేస్తూపోవడం సరియైన పద్ధతికాదని మనవి చేస్తున్నాను. ఈ వేళ మనం విశాలాంధ్ర దృష్ట్యా మాట్లాడుతున్నాము కాబట్టి అది తెలంగాణా వారికి సంబంధించిన విషయం, హైద్రాబాద్ వారికి సంబంధించిన విషయం మాకు సంబంధించిన సమస్యకాదు, అనుకోకూడదు. ఇప్పుడు ఉన్న తెలంగాణా శాసనసభ్యులు మనం ఒక రాష్ట్ర శాసనసభ్యులము అవుతాము. ఇక ముందు వారు మనము సంప్రదించుకొనకుండా ఏ పనీ చేయలేను. ఈ దృష్టితో చూచినపుడు మన సరిహద్దులలో ఉండే తెలుగు ప్రాంతాలన్నీ మనకు రావలసి ఉన్నవి. రాయచూరు తాలూకాలోని అలంపురం, గద్వాల మనకు వస్తున్నాయి. దాంట్లో రాయచూరును చేర్చలేదు. తాలూకా మొత్తంమీద చూచినట్లయితే అక్కడ తెలుగుప్రజలే ఎక్కువమంది ఉన్నారు. మొత్తం తాలూకా యొక్క జనాభా 1,050 వేలు. అందలి తెలుగు ప్రజలు 66 వేలు, కన్నడ జనాభా 54 వేలు, హిందుస్థానీ జనాభా 27 వేలు, మరాఠీ జనాభా 17 వందలు. తాలూకా మొత్తంమీద తెలుగు జనాభా ఎక్కువ. అందుచేత తాలూకా అంతా ఇవ్వమని నేను కోరడంలేదు. ఆ తాలూకాలో ఎక్కువ జనాభాలో 2 వ వారిగా వచ్చిన కన్నడులను మీరు ఏ విధంగా చూస్తున్నారు ? హైద్రాబాద్ ప్రభుత్వం ప్రకటించిన దాంట్లో కర్ణాటక మంత్రులు నిష్పక్షపాతమైన లెక్కల ప్రకారం రా[illegible] పట్టణాంవరకు ప్రతి గ్రామంలోనూ తెలుగు మాట్లాడే వార [illegible]

అంటున్నారు. రాయచూరు town లో ఎక్కువ మంది ముస్లిములు, తరువాత తెలుగు ప్రజలు, తరువాత కన్నడ ప్రజలు వస్తారు. రాయచూరు పట్నంవరకు ఉండే గ్రామాలన్నిటిలో నూటికి 80, 90 మంది తెలుగువారున్నారు. కాబట్టి ఆ గ్రామాలన్నింటినీ ఆంధ్ర ప్రదేశ్‌లో చేర్చకుండా, కన్నడ రాష్ట్రంలో చేర్చడం ఏమి న్యాయం? ఈ సమస్యను ఏ రీతిగా పరిష్కారం చేస్తారు? భాషా ప్రాతిపదికయని బళ్లారిలోని 3 ప్రాంతములను అక్కడ కలుపుచున్నారు. భావలను బట్టి అట్లు చేస్తున్నామంటున్నారు. తుంగభద్ర ఎగువ కాల్వకు మైసూరు ప్రభుత్వం అనేక ఆటంకాలు కల్గించింది. ఆ ఆటంకాలను మేము తొలగించి ఏదో విధంగా ఏర్పాటు చేస్తామన్నారు. ఆ భాషా ప్రాతిపదిక సూత్రాలను మైసూరులోనే అమలుపరచినారు. ఆ భాషా ప్రాతిపదిక సూత్రములు తెలుగు తాలూకాలకు ఎందుకు వర్తించవు? ఆర్థికంగా చూస్తే రాజోలిబండ అనే ఆనకట్ట తెలుగు ప్రాంతంలో ఉన్నది. ఇప్పుడు అది మైసూరు ప్రాంతంలోకి పోవుచున్నది. ఈ రాజోలిబండ నుంచి దాదాపు ఏ 70 వేల ఎకరములలో లక్ష ఎకరములో సాగుచేసు కొనుటకు నీరు రావలసిఉన్నది. అది తెలుగు ప్రాంతమే అయినప్పటికీ కూడ మైసూరు ప్రభుత్వానికి యిచ్చి మళ్ళా సంప్రదింపుల క్రింద మనకాలాన్ని వృథా చేసుకునే టటువంటి పద్ధతి ఏ విధంగా సబబుగా ఉందని నేను అడుగుతున్నాను. అదేమాదిరిగా యాదగిరి తాలూకాలో తెలుగు ప్రజలు ఎక్కువ మంది ఉన్నారు. శిరం తాలూకా లోని మొత్తం జనాభా 83 వేలు ఉంటే 36 వేల మంది మన తెలుగువారు ఉన్నారు. (Interruption).

ముఖ్యమంత్రిగారు త్వరగా అన్నిజిల్లాల, తాలూకాల పేర్లను విశాలాంధ్ర దృష్ట్యా చేర్చుకొంటున్నారనుకొంటాను. అందుచేత ఆ శిరం తాలూకాలో మనకు ఎంతవరకు రావలసియున్నదో ఆ ప్రాంతమునే ఇవ్వమని కోరుచున్నాను. అదిలా బాదు జిల్లాలో ముదుహోలు తాలూకాలో నూటికి 50 మంది తెలుగుప్రజలున్నారు. ఆ ప్రాంతమును మహారాష్ట్ర రాష్ట్రంలో చేర్చుతున్నారు. అది ఆ ప్రాంతంలో ఎందుకు చేర్చవలసివచ్చింది? (Interruption by sri A. Kaleswara Rao) కాళేశ్వర రావుగారికి ఉన్నటువంటి సాహిత్యం, ఉచ్చారణ నా దగ్గరలేదు. వారు కృష్ణాజిల్లానుంచి వచ్చారు. కాబట్టి వారు తెలుగు చక్కగా మాట్లాడుతున్నాను, అనుకొంటున్నారు కాబోలు. మేము కొన్ని సంవత్సరాలు తెలంగాణాలో ప్రజలతో వున్నాము. అక్కడ తోలడం, వస్తుంద్రు, ఇస్తుంద్రు అంటారు. అది [illegible] తెలుగు. కృష్ణాజిల్లావారు ఉపయోగించే తెలుగుభాష [illegible] [illegible] ఉంటుంది. కృష్ణా తెలుగు యాసగా ఉంటుందని అక్కడక్కడ [illegible] [illegible]న్నారు. రాయలసీమవారు, [illegible] [illegible] [illegible]

కాశేశ్వరరావుగారు ఈ యాసపదములను వేళాకోళంక్రింద పరిగణించి దానిని శాసన సభలోను, మరెక్కడాకూడా చెప్పకుండాఉంటే మనం సంస్కృత పడింత భాషగాగాని లేక వారు చెప్పబోయే మరోవిధంగాగాని మంచి ఉచ్ఛారణ చేసుకుంగాము. అందుచేత మళ్లీ ఇటువంటి యాసపదాలనుచెప్పి అనవసరమైన ఘర్షణకు దారితీయవద్దని కోరుతున్నాను. Police action తరువాత మన రాష్ట్రంనుంచి హైదరాబాద్‌లోని కొంతమంది తలతిక్క ఉద్యోగస్థులవల్ల ముల్కీ ఉద్యమానికి విశాలాంధ్ర వ్యతిరేకతకు కొంత దోహదం జరిగింది. హైదరాబాద్‌కువెళ్ళిన మన ఉద్యోగస్థులు అక్కడ వారు ఉపయోగించిన దౌర్భాగ్యపదాలు ఆ ప్రజలపట్లవారు చూపిన ప్రవర్తన ఈ వ్యతిరేకతకు కారణమనే విషయం మనం గుర్తుంచుకొని అచటి ప్రజల భాష యాసగా ఉంటుందని వేళాకోళము చేయడం సబబుకాదని తెలుస్తున్నది. (Interruption ఏదో హాస్యంకోసమై అని ఉండవచ్చు) నాతో హాస్యంకోసం ఆ విధంగా అన్నట్లయితే నాకేమి అభ్యంతరంలేదు. కాని అసలు విషయం అది కాదు. హాస్యానికికూడా ఒక కాలము, పరిమితి ఉంటుంది. ఇది సరైనకాలము కాదని నేను వారికి విన్నవించుకుంటున్నాను. నాందేడు జిల్లాలో Mudhol తాలూకా మనకురావాలి. తాలూకాలోని ఒకటి రెండు ఫిర్కాలలో మనవాళ్ల జనాభా ఎక్కువగా ఉండకపోవచ్చుగాని తాలూకా అంతటిని లెక్క చూసుకున్నట్లయితే ఉత్తరోత్తర గోదావరినదిపైన ప్రాజెక్టులు కట్టవలసివచ్చినపుడు వాటిని Mudhol తాలూకాలోనే నిర్మించవలసిఉన్నది. అటువంటి ముఖ్యమైన తాలూకాను మహారాష్ట్రులకు ఇవ్వడంవల్ల మనకు నష్టము కలుగుతుంది. ఆ తాలూకాను మహారాష్ట్రులకుఇచ్చి మనం ప్రాజెక్టు కట్టుకోవలసివచ్చినపుడు వారితో సంప్రతించడానికి ప్రయత్నించడం అది అంత లాభకరంగాదు. 5 ఏండ్లు తరువాతగాని, 10 ఏండ్లు తరువాతగాని గోదావరినదిమీద ఆనకట్టకట్టి, కరీంనగర్, నల్గొండ, వరంగలు, ఆదిలాబాద్ మొదలైన 4 జిల్లాలలో నీరు సరఫరా చేయుటకు ప్రాజెక్టు కట్టవలెనంటే మనం డాము కట్టుకొనేటటువంటి స్థలము మన రాష్ట్రంలో [illegible] మనకు చాలా [illegible]గా ఉంటుంది. గోదావరినది [illegible] ఇప్పుడే ఒక ప్రాజెక్టును ప్రారంభించి కొనసాగిస్తున్నారు. ఈ ప్రాజెక్టు [illegible] పూర్తి కావాలంటే డాము కట్టేటటువంటి చోటు మన రాష్ట్రంలోనే ఉండాలి. అది మహారాష్ట్రకు పోతే మనకు అనుకున్నంత ఉపయోగం కలుగదు. జనాభా లెక్క [illegible] ఆ తాలూకా ఇతర భాషా ప్రాంతం వారికి చెందాలన్నట్లయితే నేను అంగీకరిస్తాను. అయితే ఈ తాలూకాలో [illegible] వారికే చెందవలసినట్లయితే [illegible] Kinwat [illegible] Rajura [illegible] ఈ క్రింద [illegible]

సిరివంచ తాలూకా 94 వేల జనాభాలో 48 వేల మంది తెలుగుప్రజలు, 25 వేల మంది గోండ్లు, మరియగోండ్లు. Linguistic survey మొట్టమొదట తయారు చేసినప్పటినుంచి ఈ తాలూకాలోని అనేకసంఖ్యాకులు తెలుగు భాషమాట్లాడేవారేనని వ్రాయబడిఉంది. ఆర్థికంగా చూసుకొన్ననూ, భాషా విషయకంగా చూసుకొన్ననూ, ఆ తాలూకాలోని ప్రజలకు ఇతర ఆంధ్రులకు హెచ్చుసంబంధాలు ఉన్నాయి. అయితే మధ్యప్రదేశ్‌లో ఉన్న ఇతర గోండుల విషయం అట్లా ఉంచినప్పటికి సిరివంచ తాలూకాలో ఉన్న గోండులు, కోయలు మనకు, సన్నిహితులుగా ఉన్నారు. ఇటువంటి జనాభా కలిగిన సిరివంచ తాలూకాను మనరాష్ట్రంలో చేర్చుకోకపోవడం సమంజసంకాదు. సిరివంచ తాలూకా మనరాష్ట్రంలో లేనప్పుడు గోదావరినదిపై ఇచ్చంపల్లి దగ్గరగాని, ఇతర ప్రాంతాలలోగాని ప్రాజెక్టు కట్టుకోవాలన్నట్లయితే ఎన్నో ఇబ్బందులను ఎదుర్కోవలసి వస్తుంది. గోదావరి నదీ జలాలు హెచ్చుగా ఆంధ్ర రాష్ట్రానికే ఉపయోగిస్తాయి. ఇతర రాష్ట్రాలకు హెచ్చుగా ఉపయోగపడవు. ఒకవేళ మద్రాసు రాష్ట్రానికి నీరు కావలసివచ్చినను, గోదావరినుంచి సరఫరా చేయవలసిన పరిస్థితులు ఉండకపోవచ్చు. ఇటువంటి ముఖ్యమైన ప్రదేశాన్ని (సిరివంచ తాలూకా) ఆంధ్రలో చేర్చకుండా మహారాష్ట్రకు కలపడంవల్ల ఎన్నో సమస్యలు ఉత్పన్నమౌతాయి. అదేరకంగా బస్తర్ జిల్లాలలో Bijapur, Dondawara, Konta and Anantagiri తాలూకాలు ఉన్నాయి. ఈ తాలూకాలలో ప్రధానంగా గోండ్లు, మరియా గోండ్లు అధిక సంఖ్యాకులుగా నివసిస్తున్నారు. (Interruption) గోండ్లు, మరియా గోండ్లు తెలుగువారేనా ? ఎరుకలు, యానాదులు మొదలైనవారందరు ఏవిధంగా తెలుగువారో అదేవిధంగా ఆదిమ జాతుల వారైన గోండ్లు మరియాగోండ్లుకూడా తెలుగు ప్రజలనే నేను అనుకొంటున్నాను. గోండ్లు హిందీ ప్రజలుకారు. గోండ్లు మహారాష్ట్రులుకారు. ఒరియాలు అంతకు ముందేకారు. ఇండియా ప్రజలని మాత్రం నేను అనుకొంటున్నాను. గోండులు నివసించే ప్రదేశాన్ని కేంద్ర ప్రభుత్వంవారు ఏ కారణంచేతనో కేంద్రపాలిత ప్రాంతంగా నిర్ణయించలేదు. ఆవిధంగా చేయాలని కేంద్ర ప్రభుత్వంవారికి మన ప్రభుత్వమువారు సూచించరని నేను విశ్వసిస్తున్నాను. అటు గంగానదినుంచి ఇటు గోదావరినదివరకు గల మహా భూభాగాన్ని మధ్య ప్రదేశ్ క్రింద పెట్టారని, కేవలం ఆంధ్ర ప్రదేశ్‌తోనే సంబంధ బాంధవ్యాలు గల ఈ బస్తర్ ప్రాంతాన్ని ఆంధ్రకు [illegible] బస్తర్ ప్రాంతం [illegible] ఆంధ్రతో సన్నిహితమైనది. అదేరకంగా [illegible] ప్రాంతం [illegible] ఆంధ్ర [illegible] ఉన్నది. అయితే [illegible]

Boundary Commission నియమించి వారి తీర్పుకు అనుగుణంగా ఆంధ్రులు అధిక సంఖ్యాకులుగా నివసిస్తున్న ప్రాంతాలను ఆంధ్రలో చేర్చేటట్లు చూడవలసిందని మంత్రివర్గం వారిని కోరుతున్నాను. వివిధ సరిహద్దుల నిర్ణయానికి సరిహద్దు నిర్ణాయక సంఘాలను నియమించి వారి అంతిమ నిర్ణయాలను పాటించాలి. Boundary Commission వారి తుది తీర్పులను President గారి order లో ఉదహరించి తదనుగుణంగా సరిహద్దులను నిర్ణయించాలి. ఆ నిర్ణయాలనుకూడా రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ బిల్లులో చేర్చడం అవసరం. ఇక ఎప్పుడో సరిహద్దులు సరిదిద్దుతామని అనడం భావ్యంకాదు. ఎప్పుడో ముందు ముందు Boundary Commissions ఏర్పాటు చేస్తాము, ఇరు పక్షాలవారు అంగీకరిస్తే ఏర్పాటు చేస్తాము, అప్పుడప్పుడే పార్లమెంటులో చర్చిస్తాము అంటే, ప్రతిపర్యాయంకూడా ఈ రభస జరగకతప్పదు. కేంద్ర ప్రభుత్వంవారు ఈ విషయాలన్నీ పరిశీలించాలి. అల్ప సంఖ్యాకులు ఏ రాష్ట్రంలోనైనా ఉండడం సహజం. అందువల్ల ఈ విషయాన్ని పెద్ద సమస్యగా పరిగణించనక్కరలేదు అనే అలసత్ ఉండరాదు. అల్ప సంఖ్యాక వర్గాల వారికి కొన్ని guarantees ఇస్తున్నాము. మనకు వారు భయపడనక్కరలేదు అని చెప్పడంవల్ల ఈ సమస్య పరిష్కారంకాదు. అయితే Constitution లోని 350 A ఆర్టికల్ లో అల్పసంఖ్యాక వర్గాలవారికి రక్షణలు కల్గిస్తున్నామని అన్నారు. ఆ ఆర్టికల్ లో "It shall be the endeavour on every State or any local administration within a State to make adquate facilities to teach the linguistic minorities in their own mother tongue at the primary stage" అని ఉన్నది. దీని ప్రకారం అల్ప సంఖ్యాకులైన వారికికూడా 5 వ తరగతి వరకు వారి మాతృభాషలోనే విద్య గరపవలసి ఉంది. ఇదైనా ఒక ఖచ్చితమైన నిబంధనకాదు. కేవలం రాష్ట్ర ప్రభుత్వంగాని, స్థానిక పరిపాలనా సంస్థగాని ఇందుకు ప్రయత్నించవలెనని ఈ Article యొక్క ఉద్దేశ్యం. అయితే ఇందుకు ఆయా పాలక సంస్థలు ప్రయత్నించకపోతే భారతదేశ అధ్యక్షులు Constitution లోని Article యొక్క ఉద్దేశ్యాన్ని అమలుజరపవలసిందిగా వారికి ఉత్తర్వులు పంపించవచ్చు. అయితే ఆ విధంగా పంపకపోతే ఏమి జరగవలసి ఉన్నదో మనకు తెల్పలేదు. అంతేగాక ఒకవేళ రాష్ట్రపతి ఉత్తర్వులు పంపినా వాటిని రాష్ట్ర ప్రభుత్వాలు అమలుజరపక పోయినట్లయితే ఏమిచర్యలు తీసుకోవాలో కూడా స్పష్టంగా తెలుపబడలేదు. ఈ విషయాలన్నీ దృష్టిలో ఉంచుకొని మేము ఒక సవరణ ఇచ్చాము. మా సవరణ పాఠము ఇది. "Every State and every local authority within the State shall provide [illegible] facilities for instructions in mother tongue at the [illegible] [illegible]

and the secondary stage of education to children belonging to linguistic minority group." మేమిచ్చిన సవరణ రాజ్యాంగ చట్టాలను నిబంధనలకు అనుగుణంగా ఉన్నది. రాజ్యాంగ చట్టంలోని directive principles లో ఏమని వ్రాయబడి ఉన్నదో గమనించండి. Elementary Education బాలబాలికలకు ఉచితంగా కలుగచేయాలని రాజ్యాంగ చట్టం ఆదేశిస్తున్నది. దీని అభిప్రాయమేమో మనం గమనించవలసి ఉన్నది. 14 సంవత్సరాలు వచ్చేవరకు విద్యార్థులు తమ మాతృభాషలోనే చదువుకోవాలి. అంటే దాదాపు School Final వరకు విద్యాబోధన మాతృ భాషలోనే జరగాలి. ఈ నిబంధనను గురించి మేము సవరణ ఇచ్చాము. మా సవరణ రీత్యా అల్పసంఖ్యాక వర్గాలవారికి రక్షణ ఏర్పడింది. రాష్ట్ర ప్రభుత్వాలు గాని, స్థానికపరిపాలనాసంస్థలుగాని అల్పసంఖ్యాకవర్గాలవారికి వారివారి మాతృ భాషలలో విద్యాబోధన చేయించడానికి పూనుకొనకపోయినట్లయితే వారుకోర్టుకు వెళ్ళి తగిన రక్షణ పొందడానికి వీలు కలుగచేయడానికే మా సవరణ ఉద్దేశింపబడింది. అల్పసంఖ్యాకవర్గాలవారు కోర్టుకువెళ్లి Constitution ప్రకారం మా మాతృ భాషలో చదువుకోడానికి మాకు హక్కువున్నదని తీర్పు తెచ్చుకోవడానికి వీలుగా మా సవరణవున్నది. అయితే ఇటువంటి సుస్పష్టమైన నిబంధన లేనిచో భాషారీత్యా అల్పసంఖ్యాకులుగా వున్నవారి న్యాయమైన హక్కులకు భంగం వాటిల్లవచ్చు. ఈ విషయాలన్నిటిని రాష్ట్రప్రభుత్వాలు గమనిస్తాయని అల్పసంఖ్యాకుల హక్కులకు భద్రతవుంటుందని పూర్తిగా విశ్వసించడం అంతమంచిది కాదేమో. అయితే రాష్ట్ర ప్రభుత్వాలు యీ బాధ్యతను గుర్తించిన సందర్భాలుకూడా వుండవచ్చు. కాని కేంద్రప్రభుత్వం రాష్ట్రప్రభుత్వాలను ఈ విషయమై నిర్దేశిస్తోంది కదా అని సంతుష్టి చెంది ఊరుకోవడం మంచిదికాదు. కేంద్రప్రభుత్వము రాష్ట్రప్రభుత్వాలకు ఈ విషయమై ఆదేశమిచ్చినా రాష్ట్రప్రభుత్వాలు వాటిని పాటించకపోయినట్లయితే మనం చేయగలిగినదేమలేదు. అందువల్ల నేను fundamental rights అనేవి ఏవిధంగా justifiable rights అయినవో ఆవిధంగా "Education in mother tongue at elementary stage"...కనీసం elementary stage వరకైనా...అనేదికూడా justifiable right గా ఉన్నట్లయితే బాగుంటుంది. Secondary Education stage వరకైనా విద్యాబోధన మాతృభాషలో జరగాలనే మా ఆశయం.

తరువాత యూనివర్సిటీ stage లోకూడ regional languages పెట్టుకో వచ్చు. 14, 16 సంవత్సరాలు వచ్చేవరకు అన్నివిషయాలు మాతృభాషలోనే చెప్పినట్లైతే ముందుకు వెళ్ళడానికి అవకాశము వుంటుంది. ఈ education system వివిధ రాష్ట్రాలలో వివిధరకాలుగా వున్నది. మద్రాసు రాష్ట్రములో

education system మీద white paper ఇచ్చారు. దాంట్లో ఏడేళ్లు Elementary Education అన్నారు. 4 ఏళ్లు Higher Secondary Education అని అన్నారు. అయిదో పదినుంచి పాఠాలు మొదలుపెడుతున్నారు. అందుచేత 12 ఏళ్లకు Elementary Education పూర్తి అయిపోతుంది. ఇంకొక రెండేళ్లు యితే Secondary Education అవుతుంది. మద్రాసు గవర్నమెంటు వారి సూచనప్రకారము 14 ఏళ్లుచాలు School Final pass అయ్యేదానికి, revised Higher Secondary, Education కు 16 ఏళ్లు ఉంటె సరిపోతుంది అనే point వాళ్లు తీసుకొన్నారు. దానితో నేను ఏకీభవిస్తున్నాను. ఏదైనప్పటికీ 14 ఏళ్లుఅన్నప్పుడు secondary stage కి 4 ఏండ్లుఅన్నప్పుడు Higher Elementary కాకుండా secondary stage కి ఇంకొక రెండేళ్లు వస్తుంది. కాని Primary అంటే అందరి అభిప్రాయము, Educational Advisory Council యొక్క నిర్ణయంకూడ, 5 వ తరగతి అనే ఉన్నది. మామూలుగా Elementary అంటే 8 వ తరగతి అని ఉన్నది. ఆవిధంగా Primary 5 వ తరగతివరకు మాతృభాషలో చెప్పుతూ, మూడవతరగతినుంచి regional language నేర్చుకోవాలని Central Educational Advisory Council లో ఒక తీర్మానంవున్నది. అందుచేత primary అంటే వాళ్లదృష్టిలో 5 వ తరగతి తప్పితే 8 వ తరగతి అనిగాని, 14 వ సంవత్సరం అనిగాని లేదు. ఈ రోజు revised education system ప్రకారం Elementary Education తరువాత Secondary Education రెండేళ్ళలో పూర్తి అవుతుంది. కాబట్టి ఈ minorities యొక్క గొడవలేకుండా ఉండేదానికి అసు వాళ్లకు Secondary Education లోకూడా పూర్తిగా వాళ్ల మాతృభాషలోనే చెప్పడానికి ప్రయత్నంచేస్తే కొంతవరకు వాళ్లసమస్య లేకుండా పోతుంది. ఈ బిల్లుప్రకారం ఎప్పుడైతే దీనిని pass చేస్తామో అప్పుడు యీ రెండు భాషలలో Secondary Education ఎందుకు ఏర్పడదము, యీ కష్టమెందుకు? మీమీ ప్రజలను మీదగ్గరకు తీసుకుపొండి అని అంటారు. దానితోపాటు S. R. C. Commission ఒక సూచనచేసింది. ఏఏ పరిపాలనాయంత్రంలో [illegible] ఏఏ భాషలు ఉపయోగించవలసియుంటుంది అనేదాన్ని విచారించి ఒక నిర్ణయానికి రావలసియుంటుందని చెప్పింది. కేంద్రప్రభుత్వము దాన్ని గురించి ఏమీ శ్రద్ధ తీసుకోలేదు. అందుచేత ఈ minorities యొక్క హక్కులను రక్షించడము కోసం కేవలం వారి విద్యాభ్యాసంవిషయంలో కాకుండా వారి పరిపాలనవిషయంలో [illegible] unit [illegible]

Sri P. Sundarayya] [2nd April 1956

రణ Constitution కు ఇచ్చినపుడు ఈ minorities కు వాళ్లభాషలోనే విద్యాభ్యాసము, వాళ్లభాషలోనే స్థానిక పరిపాలన సాగించడానికి వీలు ఉంటుంది. అప్పుడే minority హక్కులు కాపాడడానికి వీలుంటుంది తప్పితే, మరోవిధంగా కాదు. ఇంకొక directive principle "It shall be endeavoured" అని పెడితేమాత్రం అది సాధ్యంకాదు.

ఇక Legislative Council గురించి. మనది 3 కోట్ల, 20 లక్షల జనాభా ఉన్నరాష్ట్రము కాబట్టి దీనికొక Legislative Council కూడా ఉండడం అవసరమని ఒక సూచన చేస్తున్నారు. దానికి మేము ఇదివరకే వ్యతిరేకించామని ముఖ్యమంత్రిగారు చెప్పారు. నిజమే. దానిని ఇదివరకే వ్యతిరేకించాము. ఇప్పుడు కూడ వ్యతిరేకిస్తున్నాము. రేపూ వ్యతిరేకిస్తాము. అది ఎందుకు వుండాలో, దానియొక్క అవసరమేమిటో అర్థంకావడంలేదు. ప్రజల సమస్యలు తీర్చేదానికోసం ఇప్పుడు వున్న మూడువందలమంది శాసనసభ్యులు చాలరు అనుకొంటే, లక్షమంది కొక ప్రతినిధి చాలడు అనుకొంటే, శాసనసభ్యుల సంఖ్య అయిదువందలు చేయండి. ప్రజలచేత సరాసరి ఎన్నుకోబడి వస్తారు. అంతేగాని ఈ డొంకతిరుగుడు పద్ధతిని తీసుకువచ్చేది సరియైనదికాదు. పంచాయితీ ఎన్నికలు జరపడంలేదు అంటే ఇప్పుడు బహిరంగపద్ధతిలో జరుపుతారు అనుకోండి. అందుచేత పంచాయితీ ఎన్నికలు దాదాపు రద్దు అయిపోయినాయి. అసలు బహిరంగంగాజరిగే ఎన్నికలు ఎన్నికలు కానేకావు. అంతకన్నా అన్యాయపు ఎన్నికలు ప్రపంచంలో వుండనే వుండవు. అది న్యాయమైన ఎన్నికలైతే Parliament కు, శాసనసభకు రహస్య ballot పద్ధతి పెట్టడం ఎందుకు? దీనిప్రకారమే చేస్తామని చెప్పడం ఎందుకు? అందుచేత దాన్ని రద్దుచేశారు. Legislative Councils కు పంచాయితీలలో లేక మునిసిపాలిటీలలో ఎన్నుకోబడినవారు తిరిగి కొంతమందిని ఎన్నుకొంటారట. కొంతమంది graduates చేత ఎన్నుకోబడతారు. మరికొంతమంది ఉపాధ్యాయులచేత ఎన్నుకోబడతారు. ఇంకా కొంతమంది ఎన్నుకోబడిన శాసనసభ్యులచేత ఎన్నుకోబడతారు. తరువాత ఈవిషయంలో గవర్నరుకు ప్రత్యేక అధికారాలు ఇవ్వడమనేది ఒక సాంప్రదాయంగా వస్తూవున్నది. గవర్నరు 12 మందిని nominate చేయవచ్చును. అందుచేత ఇటువంటి nominations తో కూడిన Council అవసరంలేదు. ప్రజలచేత direct గా ఎన్నుకోబడినటువంటి ఒక శాసనసభ [illegible] ఇప్పుడు మూడు నెలలతో మనపని సాగకపోతే, ఇంకొక రెండు నెలలు అదనంగా కూర్చొంటాము. మంత్రులను ఇంకా గట్టిగా విమర్శించడానికి ఎక్కువ కాలముకూడా తీసుకోవచ్చు. అంతేగాని రెండవసభ, కేవలం అనవసరం. [illegible] లోగాని ప్రజలచేత ఎన్నుకోబడిన ఈ శాసనసభతో Council [illegible]

పోతే, అదినిరర్థకమవుతుంది కాబట్టి అది అనవసరం. ఒకవేళశాసనసభతో అంగీకరిస్తే, అంతకుముందే అనవసరమవుతుంది. అందుచేత దీనికి ఎందుకు అనవసరంగా ఖర్చు పెడుతున్నారని అంటున్నాను. ఒకవేళ మన శాసనసభ చాలదు అంటారా, ఈ సభ్యుల సంఖ్య మూడువందలనుంచి అయిదువందలకు పెంచండి. ఇప్పుడున్నసంఖ్య ప్రజల సమస్యలు పరిష్కరించ లేవనుకొంటే, దీన్ని పెంచండి. ఇంకా ఎక్కువ ప్రజాతంత్రము కావాలి ఈ రోజు. అంతేగాని ఈ డొంకతిరుగుడుపద్ధతి మాత్రము వద్దు అని చెప్పుతున్నాను. కాని scholars పండితులు కావాలంటున్నారు. దానికికూడ అన్నిపార్టీలవారు, ప్రజలకు బాధ్యులైనటువంటి మనమందరము కలిసి చర్చించి అటువంటి scholars ను, పండితులను, 10 మందినో 12 మందినో ఎన్నుకొందాము. అంతేగాని మేము చెప్పినవాళ్లనే మీరుకూడ అంగీకరించాలి అంటే అది కుదరదు. మొత్తానికి మన రాష్ట్రములో మనకు రాజకీయభేదాలు ఎన్ని ఉన్నప్పటికీకూడా, ఈ కళలుగురించి, శాస్త్రజ్ఞానము గురించి, Scholars గురించి, ఇటువంటి విషయాలలో మనకు అట్టేభేదాభిప్రాయాలు ఉండవు. కాబట్టి నిజంగా పండితులను తీసుకురావడమే మీ అభిప్రాయమైనట్లయితే, మీరు కోరిన పండితులు, వ్యక్తులు కాకుండా, మొత్తము ఆంధ్రప్రజలందరుకూడ అంగీకరించి నటువంటివారిని, ఎవరిని గురించి అయితే ప్రజలందరికీ ఏకాభిప్రాయమున్నదో అటువంటివారిని తీసుకొంటాము. దానికి అభ్యంతరం ఉండనక్కరలేదు. ఈ రోజు గవర్నమెంటువారు ఒకతనిని ఆస్థానకవిగా పెట్టారుఅంటే, దాన్నిగురించి ఎవరైనా అభ్యంతరంపెట్టారా? ఆయన కవిత్వము గురించి చదివినా, చదువకపోయినా, ఆయనను గురించి కొన్ని భేదాభిప్రాయాలుండినా, అదికాదుఅని ఎవరైనా కుస్తీ పట్టారా దానికొరకు? అందుచేత ఇటువంటి విషయాలలో ఏకాభిప్రాయానికి రాలేము అని కాదు కనుక ఎవరో కొంతమంది Specialists ను, విజ్ఞానవేత్తలను తీసుకొని రావలెను కాబట్టి ఈ Second Chamber అవసరముఅనేది సమంజసమైనదికాదు. వారికొరకే Second Chamber ఉండాలనేది అనవసరం. వాళ్లను మన శాసనసభకే ఎన్నుకొందాము. ప్రజలకు నచ్చచెప్పి, ఇటువంటివారు శాసనసభలో ఉండడం మనకు అవసరంఅని వారిని ఒప్పించి, అటువంటివారిని ఎన్నుకొనేటట్లు చేస్తాము. ఆ విధంగా ప్రజలచేత ఎన్నుకొబడితే వారికికూడ మహాగౌరవంగా ఉంటుంది. అంతేగాని గవర్నరుచేత nominate చేయబడడమో లేక ఇంకో డొంక తిరుగుడుపద్ధతిలో రావడమో, అటువంటిది వారికికూడ గౌరవప్రదమైన పని కాదు. అందుచేత ఆ దృష్టిలో చూచినప్పుడు, [illegible] States [illegible] నిరర్థకము, అనవసరముఅని చెప్పవలసియుంటుంది. [illegible] అనవసరంగా [illegible] ఇటువంటి [illegible] మరల పెంచటం [illegible] Constitu[illegible]

Sri P. Sundarayya] [2nd April 1956

రోజులలోకూడ దీనినిగురించి కాంగ్రెస్‌పార్టీలోఉన్న పెద్ద పెద్ద వాళ్లలో చర్చలు జరిగినాయి. ఆఖరుకు తాత్కాలికంగా ఒక రాజీకివచ్చి, శాసనసభ కనుక ఇదివద్దు అంటే తీసి వేస్తాము, కావాలంటే పెడతాము అనిచెప్పారు. కాబట్టి నిరర్థకమైన దీనిని మరల ఈ రోజు, మనము 300 మంది శాసనసభ్యులు ఉన్నాము గనుక ఇది ఉండవలెనన్నే విధానాన్ని తీసుకురావడం సరియైనదికాదు. అందుచేత ఆంధ్ర రాష్ట్రానికి ఈ Legislative Council అనేదిపెట్టి, అనవసరమైన విమర్శనలకు, ఆందోళనకు పత్రికలకు అవకాశము ఇవ్వవద్దని కోరుతున్నాను.

ఈ రోజు మన రాజ్యాంగం చట్టంప్రకారం delay జరుగుతున్నది. ఎన్నో విషయాలలో ఆలస్యము జరుగుతున్నది. మంత్రులే delay చేస్తున్నారు. ఏదైనా చట్టము చేయవలసివస్తే మొదట కేంద్రప్రభుత్వంనుంచి అనుమతి రాలేదని కొంత delay జరుగుతుంది. ఆ తరువాత దానిని శాసనసభలో 300 మంది చర్చించి Select Committee కి పంపితే, అక్కడ కావలసినంత delay జరుగుతుంది. చివరకు అది pass అయిన తరువాతకూడా ప్రెసిడెంటుదగ్గరకు సంతకానికి పోవలసియుంటుంది. ఇదంతాజరిగి అది pass అయిన తరువాతగూడ, దానికి ఎప్పుడుపడితే అప్పుడు మంత్రుల సవరణలు తీసుకొనివస్తూ ఉంటారు. అందుచేత ఒకబిల్లు pass అయినంత మాత్రంచేత కొంపమునిగిందేమిలేదు; కష్టమైతే మరల దానిని మార్చుకో దానికి వీలుంటుంది. కనుక ఈ delaying chamber మనరాష్ట్రానికి ఉండనవసరంలేదు. ప్రజలచేత ఎన్నుకోబడిన శాసనసభ్యులు ఒకచట్టముచేస్తే, దానిని మరల ఇంకొకరు ఆలోచించవలసిన అధికారంగాని, delay చేయవలసిన అధికారంగాని ఎందుకు ఉండవలెనో నాకు అర్థంకాదు. అందుచేత Legislative Council అనేది ఏరీతిగాకూడ పనికిరాదు. కొన్ని ఉద్యోగాలుకోసం, అనవసరమైన నిందలు ఒకరిపైన ఒకరు వేసుకోవడంతప్పితే ఇంకొక దానికి ఉపయోగపడదు. అది ప్రజాతంత్రానికిగాని, ఏ పార్టీకిగాని ఉపయోగపడదు. ప్రజాతంత్రయుగములో Legislative Council పెట్టేటటువంటి పద్ధతి పనికిరాదు. కావలెనంటే, శాసనసభయొక్క సంఖ్యను పెంచండి. దానిలో అర్థముఉన్నదిగాని, Second Chamber పెట్టడంమాత్రం సబబుకాదు.

తరువాత Council of States వ్యవహారము ఒకటి ఉన్నది. ఇది [illegible] రాజ్యసభ అపేక్షతో నడుస్తున్నది. ఇందులో వివిధరాష్ట్రాల జనాభా [illegible] ఎన్నుకోబడిన ప్రతినిధులు ఉంటారు. ఈ ప్రతినిధులను [illegible] [illegible] [illegible] [illegible] ఒకరవి, తరువాత [illegible] [illegible], [illegible] మాదిరిగా, సభ్యత్వం ఏర్పాటుచేయబడ్డది. అక్కడ కేంద్రములో [illegible]

రెండవ సభయొక్క అవసరము ఏమిటి? ఇతర రాష్ట్రములమీద పెత్తనం చలాయించటానికి తప్ప మరేమికాదు. ఈ బిల్లుకు సంబంధించినంతవరకు నాల్గవ షెడ్యూలులో 22 నుంచి 25-వ సెక్షనువరకు Council of States లో సభ్యత్వం ఏ రకముగాఉండాలి అని సవరణలుగూడ వచ్చినవి. అందులో యీ బిల్లుకు సంబంధించినంతవరకు, States అన్నీ ఏ విధంగా ఉండాలో నిర్వచించబడ్డది. రాజ్య సభలో వాటినిగురించి సూచించేటప్పుడు, ఏ ఒక్క రాష్ట్రము పెద్దదిగా ఉన్నప్పటికినీ ఆ రాష్ట్రముయొక్క జనాభానుబట్టి, దామాషా ప్రకారము ఎన్నుకోబడిన ప్రతినిధులు అధికముగా ఉంటారు. రాజ్యసభ అవసరముఉంటే, యితర రాష్ట్రాలయొక్క క్షేమమును లక్ష్యము చేయకుండా ఉండటానికి అవకాశముంటుందేమోనని ఆ రాష్ట్రాలయొక్క క్షేమము, హక్కులు కాపాడుతూ రాష్ట్రప్రతినిధులు సరిగా వ్యవహరించటానికే యీ రాజ్యసభ ఏర్పడింది. రాష్ట్రప్రతినిధులు ఉండేటప్పుడు, దానిని రాష్ట్రాలసభఅని చెప్పాలిగాని; అది హిందీతర్జుమాక్రింద రాజ్యసభఅని పిలువబడుతున్నది. అయితే యీ సభ జనాభా నిష్పత్తి ప్రకారము ఏర్పాటు చేసేటప్పుడు, అది ఏ ఉద్దేశముతో అయితే ఏర్పాటుచేయబడిందో, ఆ ఉద్దేశ్యము మాత్రము నెరవేరనే నెరవేరదు, అందుచేతనే పణిక్కరుగారు చెప్పింది యేమిటంటే, మా U. P. పెద్దరాష్ట్రము. India Constitution క్రింద భారతదేశము ఒక Federation అనిచెప్పి, రాష్ట్రశౌలభ్యాన్ని అంగీకరించినప్పుడు, యింత పెద్ద రాష్ట్రమును విభజించరాదు. దీనిని విభజించి నట్లయితే, యీ రాష్ట్రము ముక్కలు ముక్కలు అయి, వివిధరాష్ట్రాలుగా ఏర్పడితే, ఈ రాష్ట్రాల మధ్య సమానదృష్టి ఉండదు. దానివల్ల వివిధరాష్ట్రాల మధ్యవిభేదాలు పెరుగుతాయి కాబట్టి, మా U. P. ని విభజించవద్దుఅని వారు చాలా గట్టిగా పట్టు పట్టారు. ఎంతసేపు చూచినా ఉత్తరభారత్ వారు వచ్చి, దక్షిణభారత్ మీద పెత్తనం చెలాయిస్తూన్నారు అనేది కొంతమంది అయినా గ్రహించి ఆందోళన చేస్తున్నారు. ఇటువంటి కారణములుండడమువల్లనే U. P. ని divide చేయటానికి పణిక్కరుగారు ఒప్పుకోవడములేదు. U. P. ని గురించి కేంద్రము ప్రభుత్వములో చర్చలు జరిగినప్పుడుకూడ, కేంద్ర ప్రభుత్వముతో U. P. మంత్రివర్గము U. P. కు అవసరమయితే పార్లమెంటరీ సభ్యత్వము తగ్గించటానికి మేము ఒప్పుకుంటాము కాని, దానిని విభజించటానికి మాత్రము మేము ఒప్పుకోము అని ఖచ్చితముగా చెప్పారు. పార్లమెంటరీ ప్రతినిధులను తగ్గించటానికి అవసరము లేదు. రాష్ట్ర సభ ఉన్నది. రాష్ట్రములు చిన్నవిగాని, పెద్దవిగాని [illegible] రాష్ట్ర సభలు ఏర్పాటు చేయబడ్డవి. వాటియొక్క [illegible] ఒక State నా [illegible] చూడబడుతున్నదో, [illegible] సమానమైన ప్రాతినిధ్యము ఉండాలి [illegible]

Sri P. Sundarayya] [2nd April 1956

అందువల్ల భారత దేశములో ఇప్పుడు ఏర్పాటు చేయబోయే 15 రాష్ట్రాలకుగూడ, రాష్ట్రానికి 20 మంది చొప్పున, అంతకు తక్కువకాకుండా, సమాన ప్రాతినిధ్యము జనాభానుబట్టి కాకుండాచేస్తే, అందరికి సమాన సభ్యత్వము ఉంటుంది. ఇప్పుడు Union Territories కు తాత్కాలికంగా ఉంటేవి కాబట్టి, ఒకటి యిస్తారా, రెండు యిస్తారా అనేది, అది చిన్న విషయము. కాబట్టి ఆ విధముగా రాజ్య సభ మార్పు చేయవలసిన అవసరము ఉన్నది. ఆ విధముగా చేస్తే వివిధరాష్ట్రాలలో ఉంటే అనుమానాలకు, అనైక్యతకు మరో కొంత పెంపొందటానికి దారి తీస్తుంది కాబట్టి దానికోసము మంత్రివర్గము —

THE HON. DR. B. GOPALA REDDI :—అయితే, వారు చెప్పేది, రాజ్య సభ ఉండాలనా ? వద్దనా ?

SRI P. SUNDARAYYA :—మీరు మా పద్ధతి అంగీకరించ దలిస్తే, దానిని వెంటనే తీసివేయండి. దానిని తీసివేయటానికి తయారు కాకపోయి, అది ఉండాలని చెప్పి, రాష్ట్రాలన్నింటినీ సమాన స్థాయిలో చూడటానికే, రాజ్య సభ పెట్టాము అని చెప్పినట్లయితే, రాష్ట్రాల కన్నింటికీ సమాన ప్రాతినిధ్యము యివ్వవలసినది తప్ప, వేరుకాదు కాని అట్లు చేయకపోతే, అది ఉండ నవసరములేదని అంటున్నాము. ఎందుకంటే, పార్లమెంటు ఒకటి చాలు. పార్లమెంటు రాష్ట్రాల యొక్క క్షేమమును, హక్కులను కాపాడకపోతే, మేము రాష్ట్రములనుంచే ఆందోళన చేయగలము. మాకు ఆ ధైర్యము ఉన్నది. లేదు, రాజ్య సభ అవసరమే నని చెప్పితే, మేము దానిని గురించి దెబ్బలాడేదిలేదు. అవసరమని మీరు చెప్పినట్లయితే, అందరికీ సమాన ప్రాతినిధ్యము ఉండేటట్లు చేయండి. అందరికి సమాన ప్రాతినిధ్యము యివ్వము, దానిని యింకొక రూపములో పెట్టాము అని అంటే, అది కేవలము నిరర్థకమైనదే అవుతుంది. కాని దానిని ఏ పరిస్థితులలోనూ ఉంచకూడదని మా అభిప్రాయము.

తరువాత ఎన్నికలను గురించి మాట్లాడేటప్పుడు, 1957 లోనే ఇక్కడ ఆంధ్రలోగూడ ఎన్నికలు జరగాలనే మేము అంటున్నాము. 1957 లో ఎన్నికలు జరుపకోటానికి ఇక్కడ కాంగ్రెసు నాయకులు వెనుకాడుతున్నారు. [illegible] కాంగ్రెసు నాయకులు చెప్పేది చూస్తే, మమ్మలను 1957 లో ఎన్నికలకు [illegible] 1960 వ సంవత్సరములో ఎన్నికలకు పోవాలి అని చెప్పుతున్నారు [illegible] కాంగ్రెసు నాయకులు [illegible] అంటున్నారు [illegible] వెంటనే ఎన్నికలు జరుపవలసిన [illegible] ఉండవలసిందే అని [illegible] ఎన్నికలు [illegible]

గూడ అయిదేండ్లు ఉండవలసిందే నని తెలంగాణా నాయకులు అంటున్నారు. ఇక్కడ మనము అయిదేండ్లు వుండాలని అంటూంటే, వారు మూడు సంవత్సరాలకు ఎందుకు ఒప్పుకుంటారు? అలాంటప్పుడు వారికిగూడ అయిదేండ్లు ఉండవలసినదే గదా! ఈ విధముగా వారికి ఒక పర్యాయము, మనకొక పర్యాయము అయిదేండ్ల కొకసారి, ఖచ్చితముగా ఉండేటట్లు చూచుకుంటూపోతే, యిక ఎల్లకాలము యీవిధముగా జరుపు కుంటూపోవడమే అవుతుంది. దీనికి అంతము ఉండదు. శాసనసభకు ఎన్నికలు జరిగిన తరువాత పార్లమెంటుకుగూడ అదేరకముగా జరుగుతూ ఉండవచ్చు. కాని యిది సరియైన పద్ధతి కాదు. దానికి పరిష్కార మార్గము గోపాలరెడ్డిగారు చెప్పింది ఒకటి ఉన్నది. 1961 దాకా ఆంధ్రరాష్ట్రమువారికి ఎన్నికలు పొడిగించినట్లయితే, సరిపోతుందని అన్నారు నేను మొన్న హైదరాబాదుకు వెళ్ళినప్పుడు, తెలంగాణా నాయకులు చెప్పింది యేమిటంటే, "ఇప్పుడు మరల యీ ఎన్నికలు ఎందుకు, మాకు మూడు సంవత్సరములదాకా కాలపరిమితి ఉన్నదిగదా, ఎలాగైనా ఆంధ్ర శాసన సభయొక్క కాలపరిమితి రెండేళ్లదాకా పొడిగించుటానికి తయారైతే మా శాసన సభకూడ 1960 దాకా పొడిగించినట్లయితే, సరిపోతుందిగదా, యిప్పుడు యీ ఎన్నికల గొడవ ఎందుకు" అని వారు అన్నా పొడిగించడమనేది వచ్చేటప్పటికి, మూడేండ్లవరకు పొడిగించమని వారు అడగవచ్చు. మనకు యిక్కడ రెండేళ్లు పొడిగించమని మనము అడగవచ్చు. ఈవిధంగా వారికి కావలసినంతమట్టుకు వారు, మనకు కావలసినంతమట్టుకు మనము పొడిగించమని అడగడము సరియైన పద్ధతేనా అని అడుగుతున్నాను. దీనిని ప్రజాతంత్రమని అంటారా?

THE HON. DR. B. GOPALA REDDI:—అయితే తగ్గించడము ప్రజాతంత్ర మవుతుందా?

SRI P. SUNDARAYYA:—మనము ప్రజల దగ్గరకు ఎన్నో పర్యాయ ములు వెళ్లవలసి ఉంటుంది. పొడిగించడము [illegible] [illegible] మనకు [illegible] ప్రజల దగ్గరకు పోతున్నాము. [illegible] శాసనసభను [illegible] [illegible] [illegible] 1956 [illegible] 1955 [illegible] ఉండదు [illegible] delimitation [illegible] Delimitation [illegible] అక్కరకాదు. [illegible]

Sri P. Sundarayya] [2nd April 1956

అన్నప్పటికినీ, మలబారు delimitation చేయకతప్పదు. మలబారు delimitation చేసేటప్పుడు కేరళ delimitation కు అనుకూలంగానే చేస్తారు తప్ప, మరల మలబారును తిరువాన్కూరు కొచ్చిన్‌ను కలిపి పూర్తిగా ఒక కొత్త delimitation చేయరు. ఈరోజు తిరువాన్కూరు కొచ్చిన్ స్టేటులో ఒక పార్లమెంటు సీటుకు తొమ్మిది ఎసెంబ్లీ నియోజక వర్గములు ఉంటే, మలబారులో ఒక పార్లమెంటు సీటుకు అయిదు ఉన్నవి. దానిని తొమ్మిదిగా చేస్తారుకాని, మొత్తం కేరళ అంతా కలిపి 6, 7, 8 చేసే పరిస్థితి యేమీలేదు. అట్లా చేయడము అంటే, కాలహరణము అవుతుంది కాబట్టి, అది సాధ్యమైనంత త్వరలో చేయవలసిన అవసరము ఉన్నది కాబట్టి రెండువంతులు యిదివరకే ఒక సీటుకు తొమ్మిది స్థానాలు చొప్పున delimitation అయి ఉన్నది. కాబట్టి మిగిలిన మూడు వంతులకుకూడ, ఆ basis మీదనే చేయడము జరుగుతుంది. ఎట్లాగైనా సరే, delimitation జరుగుతుంది. అది అనుకూలంగా ఉన్నా, లేకపోయినా, జరుగుతుంది. Delimitation జరిగి, ఆ తరువాత ఎన్నికలు వస్తున్నప్పుడు, తిరువాన్కూరు కొచ్చిన్ శాసనసభను రద్దుచేసి తిరువాన్కూరు కొచ్చిన్‌కు, మలబారుకు ఒకే పర్యాయము ఎన్నికలు పెట్టడము ఎందుకు, యిక్కడ మన ఆంధ్రకు పెట్టినట్లయితే తిరువాన్కూరు కొచ్చిన్‌కు అదే విధంగా పెట్టి, యిక్కడ సగము మందిని, మనము ఎట్లా కలుపుకొంటున్నామో, అట్లాగే సగము మందిని వాళ్లు కలుపుకోవాలి కాబట్టి, మలబారుకు [illegible] ఎందుకు పెట్టకూడదు? అట్లా కాకుండా, తిరువాన్కూరు కొచ్చిన్‌లో ఎన్నుకున్నది కూడ, రద్దుచేసి, వీరందరికి ఒకేరకంగా చేయాలని కాదా, ఒక పద్ధతి సూచించింది?

THE HON. DR. B. GOPALA REDDI:— ఇప్పుడు ఆ ప్రశ్న ఉత్పన్నంకాదు. తిరువాన్కూరు కొచ్చిన్ శాసనసభ dissolve [illegible] కాబట్టి అక్కడ మళ్లీ ఎన్నికలు జరగాలి, అసలది ఒక విషయము. [illegible] అక్కడ [illegible] శాసన చేస్తున్నారు, అందరూ కూడ [illegible] రద్దు [illegible] 1957 లో మరల ఎన్నికలు కావాలి, మాకు యిక్కడ [illegible] యింతవరకూ [illegible] యిక్కడ [illegible] ప్రతిబంధకము [illegible] ఉన్నది, [illegible] అందరూ కూడ [illegible] ఆ ప్రశ్న [illegible] అయిపోయింది, [illegible]

SRI P. SUNDARAYYA :—నాకు తెలిసినంతవరకు తిరువాన్కూరు కొచ్చిన్‌లో అటువంటి తీర్మానము ప్యాసుకాలేదు.

THE HON. DR B. GOPALA REDDI :—అందరి అభిప్రాయము అదే.

SRI P. SUNDARAYYA :—అందరి అభిప్రాయము అదికాదు. అంత వరకు నాకు తెలుసు. అక్కడకూడ కమ్యూనిస్టుపార్టీ వున్నది. అందులో 30 మంది కమ్యూనిస్టుపార్టీకిచెందిన సభ్యులు ఉన్నారు. కాని ఆపార్టీ అభిప్రాయము మాత్రము అదికాదు.

అయితే యిక్కడగూడ కమ్యూనిస్టుపార్టీ ఉన్నదిగదా! అక్కడ ఒక సూత్రము ఇక్కడ ఒకసూత్రము ఎందుకు ? అట్లా అయితే దేశమునకంతటికి ఒకే సూత్రము పెట్టండి. అక్కడ తిరువాన్కూరు కొచ్చిన్‌లో ఒకసూత్రము, కేరళకు ఒకసూత్రము పెట్టవద్దు. అక్కడ ఎన్నికలు 1957 లో పెట్టవద్దు అంటారా, అందరికీగూడ పెట్టకుండాచేయండి. ఒకసూత్రము ఒకచోట, యింకొకసూత్రము యింకొకచోట పెట్టకుండా ఎన్నికలు పెట్టుతామంటారా, అందరికీ పెట్టండి.

THE HON. DR. B. GOPALA REDDI :—లేదు. ఇంకొక తేడా గూడ వున్నది. అక్కడ Pepsu లోనూ, Travancore-Cochin లోనూ 1954 లో general elections జరిగినవి. ఇక్కడ మనకు 1955 లో జరిగినవి. They will serve at least three years term అంటే, 1954 లో జరిగినవి కాబట్టి, 1957 వరకూ అన్నమాట. అయితే ఆంధ్రలో 1955 ఏప్రిలులో జరిగినవి. 1957 నాటికి రెండు సంవత్సరాలుకూడ పూర్తికాదు. అలాంటప్పుడు మూడు సంవత్సరములయినా జరగకుండా యింతలోపుగానే ఎన్నికలు జరగాలంటే, యిది యేమిన్యాయము ? మూడు సంవత్సరములు జరిగినవారికి ఎన్నికలు పెట్టవద్దు, అనేదే సూత్రము.

SRI P. SUNDARAYYA :—ప్రభుత్వమునకు అనుకూలముగా [illegible] అయినా చెప్పవచ్చు. ఏ కారణము అయినా చెప్పవచ్చు. ఇదో [illegible] అని అడుగుతున్నాను. [illegible]

THE HON. DR. B. GOPALA REDDI :—25 years కు పైన [illegible]

SRI P. SUNDARAYYA [illegible]

అక్టోబరులో ఎలెక్షన్సు జరిపితే, అప్పటికి మనకు 2½ సంవత్సరాలు పూర్తి అవుతుంది. అప్పుడు 2½ సంవత్సరములకు మించినతరువాత ఒకరోజు అయినా సరిపోతుంది కాబట్టి ఆరునెలలు వాయిదావేస్తే అప్పుడు వారికి ఆరునెలలు extend చేస్తే అప్పుడు ఒప్పుకుంటారా? అందుచేత అదికాదు సరియైనవాదన. ఈ సందర్భములో నేను ఒక విషయము స్పష్టముచేయువలసియున్నది. విశాలాంధ్రను గురించి మనమందరముకలిసి కృషిచేస్తున్నప్పుడు, యీ సమస్య చర్చకు రాకపోలేదు. కొంతమంది కాంగ్రెసు నాయకులేకాదు. యింకొకరేకాదు. మరల వెంటనే ఆంధ్రులకోసము విశాలాంధ్రను ఏర్పాటుచేస్తే ఆంధ్రలో ఎన్నికలు జరపవలసివస్తే, ఇక్కడ ఏదో ఒక స్థిమితమైన ప్రభుత్వము ఏర్పడ్డదిగదా మరల యిక్కడకూడ ఎన్నికలు పెట్టితే వీటిఫలితము ఏవిధంగా మారబోతుందో? కాబట్టి, యిప్పుడు యీ ఎన్నికలగొడవ ఎందుకు, ఆంధ్రవద్దు, ఏమీవద్దు తెలంగాణా యిట్లాగే అయిదేండ్లదాకా వేరేపెట్టి అవతలసంగతి చూచుకుందాము, అనేవాదన వచ్చింది. ఆ వాదన వచ్చినప్పుడు మేము మా పార్టీతరఫున అక్కడి కాంగ్రెసునాయకులతోనూ, యిక్కడ నాయకులతోనూ, అక్కడ మంత్రులతోనూ, యిక్కడమంత్రులతోను, అందరిపార్టీలవారికిగూడా మా అభిప్రాయము చెప్పియున్నాము

మీరు 1957లో ఎన్నికలు పెట్టకపోయినాసరే, 1960లో పెట్టకపోయినాసరే. మీ ఇష్టంవచ్చినప్పుడు ఎన్నికలుపెట్టండి. మీకు majority ఉన్నదికదా, ఎన్నికలతో మేము తలక్రిందులుచేసేపరిస్థితి ఏమీలేదు. ఎన్నికలు మీరు ఎప్పుడైనా పెట్టుకోవచ్చును. కాని ఈ సమస్యమీద విశాలాంధ్ర వాయిదావేయుటానికి వీలులేదని మాత్రం స్పష్టంగా చెప్పడంజరిగింది. ఈ రోజుకికూడా మేము ఆ మాటమీదనే నిలబడుతున్నాము. ఎన్నికలు వాయిదావేసినా ఫరవాలేదుగాని విశాలాంధ్రను మాత్రం వాయిదావెయ్యవద్దు అనేది మాయొక్క stand. నూతనరాష్ట్రం వస్తున్నప్పుడు, కేరళరాష్ట్రంలో ఎన్నికలు జరుపుతూ వున్నప్పుడు, Pepsu లో జరుపుతూ వున్నప్పుడు ఇక్కడ జరపకుండా వాయిదా [illegible] అవసరం నాకేమీ కనపడ్డంలేదు. ప్రజాతంత్రసూత్రాలప్రకారం అది సమర్థనీయం కాదు. అందుచేత కాంగ్రెసునాయకులు దాన్నిగురించి తిరిగి ఒకపర్యాయం ఆలోచించాలనిమాత్రం నేను కోరుతున్నాను. ఈ Zonal Councils అనే ప్రమాదాన్నిగూర్చి మేము [illegible] హెచ్చరికచేస్తూ వున్నప్పటికి మీరు లెక్కపెట్టడంలేదు. భేదాభిప్రాయా[illegible] ఈ విషయమై శ్రద్ధవహించాలి. మనం విశాలాంధ్ర సాధించ[illegible] సంతోషకరమైన విషయం, గర్వించతగినవిషయం. దీనివల్ల మన తెలుగుజాతి [illegible] మరింత [illegible] ఈ [illegible]

భారతదేశ ఐక్యత, భారతదేశ సౌభాగ్యం, ఈ పంచవర్ష ప్రణాళిక అమలుజరుపుటకు ఉత్సాహం ప్రజలలో కల్గించడం ఇవన్నీ ఆధారపడివున్నవి. ఇంకో విషయం ఏమంటే బొంబాయినగరాన్ని మహారాష్ట్రలో కలిపి వెయ్యడానికి మాతో ముఖ్యమంత్రిగారు కూడా ఏకీభవించి కేంద్రప్రభుత్వానికి మన శాసనసభతరఫున తెలియజేయాలని కోరుతున్నాం. ఇది జరిగినట్లయితే ఒకరీతిగా ఈ భాషారాష్ట్ర సమస్యను దేశంలో అంతా పరిష్కరించినట్లవుతుంది. ఏదో సరిహద్దుసమస్యలవంటి చిన్న సమస్యలు మిగిలివుంటాయి. October 1 వ తేదీ గాంధీగారి జన్మదినం కాబట్టి ఆరోజే ఈ భాషారాష్ట్రాల పుట్టుకదినంక్రింద మన భారతదేశం అంతా పండుగ దినంగా ప్రజలందరూ సంతోషంగా చేసుకోడానికి అవకాశం కల్పింపబడుతుందని ఆశిస్తున్నాం ఆ రీతిగానే ఈ Bihar, Bengal, merger కూడా విరమించుకో వలసిందిగాచేస్తే యీ పండుగదినం చేసుకోడానికి దోహదంగా వుంటుందని మంత్రిగారిదృష్టికి తీసుకువస్తున్నాను. ఈ రెండు విషయాలూ శాసనసభలో ఏకగ్రీవంగా ఆమోదిస్తారని ఆశిస్తున్నాను. ఈ బిల్లు pass కాగానే కొంతమంది ఉద్యోగస్థులు అక్కడకుపోయి కొన్ని అవసరచర్యలు తీసుకోవలసియుంటుందని ముఖ్యమంత్రిగారు తెలిపిచ్చారు. ఇంకొక అవసరచర్యకూడా తీసుకోవాలని కోరుతున్నాను. Section 120, 121 ప్రకారం President కు constitutional అభ్యంతరాలు తొలగించడానికి అధికారంవున్నది కాబట్టి October 1 వ తేదీ తెలంగాణా శాసనసభ్యులూ, ఆంధ్ర శాసనసభ్యులూ సహావేశమై ఉత్సవంలో పాల్గొనడానికి ఆహ్వానాలు ఎవరు పంపించాలో, ఎల్లా పంపించాలో అనే constitutional గొడవలు రాకుండా అల్లా చేయడానికి కావలసిన చర్యలు అన్నీ తీసుకుని ఈ విశాలాంధ్ర అవతరణదినం ఒక ఉత్సవంగా జరుపుతారని ఆశిస్తున్నాను

SRI RAJA SAGI SURYANARAYANA RAJU — అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ భాషారాష్ట్రముల బిల్లువిషయమై నేను నా హర్షం తెలియజేస్తున్నాను. 1953 వ సంవత్సరంలో నేను [illegible] November లో ఈ విశాలాంధ్ర తప్పకుండా స్థాపింపబడుతుందని [illegible] చెప్పాను అప్పుడు. నన్ను చాలామంది హేళనచేశారు. [illegible] adjournment motion తీసుకువచ్చారు. నేను చెప్పిన [illegible] [illegible] time [illegible] విశాలాంధ్ర స్థాపింపబడుతుంది. 1957 సం॥లో ఆంధ్ర [illegible]

సమన్వయపఱచుకుని రాష్ట్రనిర్మాణానికి దారితీసినట్లే ఈనాడు తెలంగాణా వారికి ఏర్పడిన భయసందేహాలు తొలగించి మన నాయకులంతా ఉదారహృదయంతో విశాలాంధ్ర నిర్మాణానికి గొప్పకృషిచేశారు. ప్రకాశం పంతులుగారుకూడా రాష్ట్రనిర్మాణ సందర్భంలో మూడు సంవత్సరాలలో తప్పకుండా విశాలాంధ్ర ఏర్పడుతుందనే ఆశ వెలిబుచ్చారు. పూజ్యులు పొట్టి శ్రీరాములుగారు వారి ప్రాయోపవేశ ఫలితంగా ఆంధ్ర రాష్ట్రస్థాపనకు మూలపురుషులైనారు: అప్పుడు కొన్ని పత్రికలవారు, కొన్ని పార్టీలవారు అనేక విధాల కర్నూలు రాజధానిగా వుండడంవల్ల చాలా ఘోరం జరిగిందని, చాలా అన్యాయం చేశామనీ విమర్శించారు. ఏమైనా సుహృద్భావంతో కర్నూలు రాజధానిగా సర్కారు జిల్లాలవారూ, రాయలసీమవారూ ఏకాభిప్రాయంతో రాష్ట్రపురోగమనాన్నిగురించి ఒక్క త్రాటి మీద నడవగలిగినందులకు మనం గర్వించవలసి యున్నది.

ఈ మాదిరిగానే తెలంగాణావారు ఈ పత్రికలవారి అలజడులను చూసుకుని వారుకూడా అనేక పొరపాట్లుగా భయపడి ఉండవచ్చును. ఇలాంటి భేదాభిప్రాయాలు ఎప్పుడూ కలిగించుకోవద్దని వారికి మనవిచేస్తున్నాను. ఎప్పుడయితే రాయలసీమవారికి సర్కారు జిల్లాలవారికి భేదాభిప్రాయాలు సమసిపోయి ఏకాభిప్రాయంతో ప్రవర్తించుచున్నారో వారూ మేమూ కలసిన తరువాత ఇప్పటికంటే అనుకూలంగా వారిశ్రేయస్సుకోరి అభివృద్ధిలోనికి తీసుకురావడానికి అందరమూ సిద్ధంగా ఉన్నామని హామీఇస్తున్నాము. తెలంగాణావారితో భేదాభిప్రాయాలు ఉన్నప్పటికీ-ఆఖరుకు పేరు విషయంలోకూడా అభిప్రాయ భేదాలున్నప్పటికీ పేటినికూడా మార్చుకోవాలని మనవిచేస్తున్నాను. ఎందుచేతనంటే ఆంధ్రఅన్నా తెలుగు దేశం; తెలంగాణా అన్నా తెలుగు దేశం ఆంధ్ర తెలంగాణా అని [illegible] ఉంచడరకంటే ఒక పేరు ఉంచడం [illegible] నాయకులు [illegible] ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ అని ఉంచడం [illegible] ఆంధ్ర ప్రదేశ్ అంటే States Re-organisation List లో [illegible] వస్తుంది. ఆ అవకాశం మనకు ఉంటుంది. తెలుగువారమూ కలిసి [illegible] ఏవిధంగా అభివృద్ధి చెందుతామని సంతోషపడుతున్నామో ఆ విధంగా ఏక [illegible] ఏకాభిప్రాయంతో మనం కలిసినట్లయితే భేదాభిప్రాయాలు అతివేగంగా సమసిపోయి [illegible] ఏకాభిప్రాయంతో అందరి అభివృద్ధి కలుగచేయడానికి వీలు ఉంటుందని [illegible] Zonal Councils అనేవాటిని క్రొత్తగా ఏర్పాటుచేసి [illegible] Central Government వారన్నారు. ఆ విషయంలో [illegible] దానికి [illegible]. Opposition leader [illegible] భేదాభిప్రాయాలు ఇస్తున్నామని చెప్పలేదు కాని క్రమేణ ఒక [illegible]

భావ, అభిప్రాయం వారు తెలియచేశారు. త్వరగా భాషారాష్ట్రాలు ఎందుకు అవసరమో, భాషారాష్ట్రాలవల్ల ఏవిధంగా అభివృద్ధి చెందుతామో ఆంధ్రరాష్ట్రం నిదర్శనంగా చూపవచ్చును. భారతదేశం మొత్తంమీద భాషారాష్ట్రాలు విభజింపడంవల్ల భేదాభిప్రాయాలు కలుగుతాయని అనుకోడం సమంజసం కాదని అనుకుంటున్నాను. చెన్నరాష్ట్రంలో ఎన్నో సంవత్సరాలుగా ఉంటూ అనేకవిధాలుగా బాధపడుతూ అభివృద్ధి నిరోధకమైన స్థితిలో అనేకవిధాలుగా వెనుకబడిన సంగతి అందరూ అంగీకరించిన విషయమే. మూడు సంవత్సరాలై విడిపోయినతరువాత ఎన్నివిధాల అభివృద్ధి చెందామో నెహ్రూగారు తెలియచేశారు. క్రొత్తగా మనవి చేయవలసిన అవసరంలేదు. ఇప్పుడు అలా విభజించడంవల్ల మద్రాసువారికి మనకు ఏమైనా భేదాభిప్రాయాలు కలిగాయా? భారతదేశ ఐక్యతకు లోపంవచ్చిందా? అలాంటి లోపాలు ఎప్పుడూ రావు. ఎవరి శ్రేయస్సు వారు చూసుకుంటూ సమిష్టి శ్రేయస్సు చూసుకోడంవల్ల ఎక్కువ శ్రేయస్సు అని నేను మనవిచేస్తున్నాను. భాషారాష్ట్రాలుగా విభజించి Central Government అజమాయిషీలో ఉండడమే మంచిదని భావిస్తున్నాను. zonal councils విషయమై ఈ విధమైన ఆలోచనలు సమంజసము కావని చెప్పడానికి సాహసిస్తున్నాను. మొన్న కాంగ్రెసులో మాట్లాడుతూ ఆజాద్ గారు విశాలాంధ్రకు ఒప్పుకోకపోతే ఆంధ్రులలో కొందరు చచ్చిపోతాము అంటున్నారని చెప్పి తెలియచేశారు. నిజమే. వారు భారతదేశం మొత్తంమీద నాయకులు; వారు list లో పడిపోతారు. [illegible] అవకాశంలేదు. [illegible] ఆంధ్రప్రదేశంలో [illegible] అయినప్పుడు తెలుగుప్రజల శ్రేయస్సు [illegible] మనవిచేస్తున్నాను. [illegible] ఆంధ్రులందరు [illegible] papers ద్వారా [illegible] ఏ భావంతో [illegible] చెప్పలేను కాని నేనుమాత్రం తెలుగుప్రజలందరి శ్రేయస్సు [illegible] మనవిచేస్తున్నాను కాని [illegible] శ్రేయస్సుకు [illegible] కల్పించాలని [illegible] ప్రాయం ఎక్కువ [illegible] High Court [illegible] High Court [illegible] Centre [illegible] అంగీకరించారని [illegible] [illegible]

మంత్రిగారు సెలవిచ్చారు. ఆవిషయమై నేను ఏకీభవిస్తున్నాను. ఫజులాలీ కమిషన్ వారు సూచించిన ప్రకారం బళ్లారిని ఆంధ్రలో కలపడం న్యాయం. S.R.C. వారు జిల్లా మొత్తం అంతా కలపాలని సెలవిచ్చారు. బళ్ళారిజిల్లా అంతా కాకపోయినా మూడుతాలూకాలలో కలిపి తుంగభద్ర ఎగువకాలువ ప్రాంతమయినా ఆంధ్రలో కలపాలని మన నాయకులుకోరినారు. మనం resolution కూడా pass చేసినాము. High command వారు, నెహ్రూగారు అందరి అభిప్రాయం తెలుసుకోనిదే చేయము అంటారు ఒకవేళ మన నాయకులు ఒప్పుకొని వచ్చారా? బళ్ళారిని మైసూరులోనే ఉంచాలని మాకు అభ్యంతరంలేదని High Command వారికి సెలవిచ్చారా అని అడుగుతున్నాను.

THE HON. DR. B. GOPALA REDDI :—कभी नहीं ?

SRI RAJA SAGI SURYANARAYANA RAJU :—హింది పూర్తిగా రాదు. మీరు సెలవు ఇవ్వలేదంటే వారిమీద మన బాధ్యత ఇంకా ఎక్కువ ఉన్నదని మనవిచేస్తున్నాను, అందరి ఇష్టం చొప్పున రాష్ట్రాలను Reorganise చేస్తాము అంటున్నారు. బళ్ళారి విషయంలో బళ్ళారిలోని ఆంధ్రులు ఒప్పుకోలేదు. ఆంధ్రాస్టేటు ఒప్పుకోలేదు. తెలంగాణావారుకూడా బళ్ళారి మైసూరులో ఉండడానికి అంగీకరించరని భావిస్తున్నాను. మూడు భాగాలుగా ఉన్న ఆంధ్రప్రజలు అంగీకరించనప్పుడు ఈ decision తీసుకోవడంలో న్యాయంలేదని మనవిచేస్తున్నాను. దీనిని పునరాలోచించి S. R. C. చెప్పిన ప్రకారం కాకపోయినా మనం ఇదివరకు pass చేసిన Resolution ప్రకారం బళ్ళారిలోని ఆంధ్రులకోరిక ప్రకారం, తెలంగాణావారు ఏకీభవిస్తున్నారు కనుక బళ్ళారిజిల్లాలోని తాలూకాలను తుంగభద్ర ఎగువకాలువ ప్రాంతాన్ని అక్టోబరు 1 న మనకు ఇప్పించే ఏర్పాటు చేయించాలని కోరుతున్నాను.

సరిహద్దు నిర్ణాయక సంఘాలను ఏర్పాటుచేసి వాటి న్యాయమైన తీర్పులను అనుసరించి ఇతర రాష్ట్రాలలో తెలుగువారు అధికసంఖ్యాకులుగా నివసించే ప్రాంతాలన్నిటిని మన విశాలాంధ్రలో కలిపి మన తెలుగు ప్రజలనందరిని ఐక్యముచేసి భారతదేశం మొత్తంలో తెలుగు రాష్ట్రం చాలా ప్రాముఖ్యమయినదని అనిపించునట్లు చేయవలెనని ప్రభుత్వమును కోరుతున్నాను. అంతే కాకుండా కేంద్రప్రభుత్వంలో మన పలుకుబడి పెరిగేట్లు తత్ఫలితంగా మన రాష్ట్రం సర్వతోముఖంగా [illegible] మన నాయకులు తప్పక కృషి చేస్తారని నేను ఆశిస్తున్నాను.

[illegible] అన్ని విషయాలలోను [illegible] ఏకీభవిస్తున్నాను [illegible] అయితే బళ్ళారి [illegible]

వెనుకటి మోస్తరుగా ఎటువంటి సవరణలు పెట్టకుండా మనతో కలసి బళ్ళారితో సహా ఇతర రాష్ట్రములలో ఉన్న తెలుగు ప్రాంతములన్నీ మన రాష్ట్రములో కలుపుటకుగాను చేసే ఈ ప్రయత్నంలో హృదయపూర్వకంగా తోడ్పడుతారని ఆశిస్తున్నాను. అంతేకాకుండా కేంద్రప్రభుత్వంవారుకూడ బళ్ళారి విషయమై పునరాలోచించవలసి ఉన్నదని వారికి తెలియజేస్తూ నాకు ఈ అవకాశము ఇచ్చినందులకు అధ్యక్షులవారికి నా కృతజ్ఞత తెలియచేస్తూ నేను శలవుతీసుకుంటున్నాను.

THE HON. Dr. B. GOPALA REDDI:—బళ్ళారి విషయంలో రాజుగారు మైసూరుపోయి వారితో మాట్లాడితే బాగుంటుందేమో అనుకుంటున్నాను.

SRI RAJA SAGI SURYANARAYANA RAJU:—మీరు పంపితే వెడతాను.

THE HON. Dr. B GOPALA REDDI:—తప్పకుండా వెళ్లరండి.

SRI A. KALESWARA RAO:—అధ్యక్ష మహాశయా, ఆంధ్రజాతి యొక్క ఉజ్వల భావిచరిత్ర విశాలాంధ్ర స్థాపనతో ప్రారంభము కాబోవుచున్నది. ఇంతకాలం మనమందరం మన ప్రజలను కూడగట్టుకొని ఈ మహా ఉద్యమాన్ని సాగించి ఆంధ్రజాతినంతను ఒకఛత్రముక్రిందకు, ఒకే పరిపాలనక్రిందకు తెచ్చుటకుగాను ఒకే రాష్ట్రాన్ని నిర్మించగలిగినందులకు మన పూర్వీకులందరు స్వర్గధామము నుంచి మనలను ఆశీర్వదిస్తున్నారు. గౌతమీపుత్ర శాతకర్ణి ఏలిన ఈ విశాలాంధ్ర, ప్రపంచములో ప్రఖ్యాతిగన్న గురుపీఠమయిన అమరావతి విశ్వవిద్యాలయాన్ని స్థాపించి విజ్ఞానదీపికను ప్రజ్వరిల్ల జేసిన సిద్ధ నాగార్జునయోగి మెట్టిన విశాలాంధ్ర, రాణీరుద్రమదేవి పాలించిన విశాలాంధ్ర, సర్వసంపత్కరమయిన దేశంగా ఇటాలియన్ బాటసారి మార్కోపోలోయొక్క ప్రశంసలను పొందినటువంటి విశాలాంధ్ర, నవ్యఆంధ్రభాషకు ప్రోత్సాహమిచ్చిన జనరంజకంగా పరిపాలనను సాగించిన రాజరాజనరేంద్రుని ఏలుబడిక్రింద ఉన్న విశాలాంధ్ర, కృష్ణదేవరాయలు పాలించిన విశాలాంధ్ర ఈనాడు సమైక్యము చేయబడుచుండడము మనమందరము సంతోషించవలసిన విషయము. బ్రిటిష్ సామ్రాజ్యవాదులు విచ్ఛిన్నము చేసినటువంటి ఆంధ్రదేశాన్ని ఈనాడు మనము సమైక్యము చేసుకోగలగడం మనయొక్క మహాభాగ్యమని మనవి చేయుచున్నాను. మన ఆంధ్రప్రదేశ్ సువిశాలమైన ప్రాంతము. దాదాపు 330 లక్షలమంది నివసిస్తున్న ప్రాంతము. ఇప్పటి లెక్కల ప్రకారం 322 లక్షల జనాభా ఉన్నప్పటికి గద్వాల్, అలంపూర్, తాండూర్, కొడంగల్, నారాయణఖేడ్ మొదలైన తాలూకాలు ఆంధ్రలో చేరబోతున్నాయి. కనుక [illegible] జనాభా 330 లక్షలమంది ఉంటుంది. [illegible]

THE HON. DR. B. GOPALA REDDI :—బళ్ళారి ప్రాంతాన్ని మనం మినహాయించవలసి ఉన్నది.

SRI A. KALESWARA RAO :—నేను ముఖ్యమంత్రిగారితో ఏకీభవిస్తాను. మన జనాభా దాదాపు 325 లక్షలుంటుంది. ఇది ఆంధ్రజాతియొక్క చరిత్రలో మహత్తరమైనటువంటి విషయం.

రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ సంఘమువారు వ్రాసినటువంటి నివేదిక అనేక విషయాలలో చాలా గొప్పది ఆ నివేదికలో అత్యంత ప్రధానమైనటువంటి విషయం హైదరాబాదు సంస్థాన విభజనకు సంబంధించినటువంటిది. అయితే హైదరాబాదు సంస్థాన విచ్ఛిత్తి జరుగుతుందా లేదా అనే విషయమై నిన్న మొన్నటివరకు ఎన్నో భయ సందేహాలు మనకుఉంటూ ఉండేవి. 1951 వ సంవత్సరంలో పండిట్ నెహ్రూగారు ఎ. ఐ. సి. సి. సమావేశంలో హైదరాబాదు సంస్థాన విచ్ఛిత్తిను తీవ్రముగా ప్రతిఘటించారు. ఈ విషయంలో నా వాదన చాలా Preposterous గా ఉన్నదని అది చాలా dangerous అని, fantastic అని (అమ్మన్న రాజాగారికి ఈ విషయం బాగా జ్ఞాపకంఉండి ఉండవచ్చును) అన్నారు. అంతేకాకుండా ఆయన నన్ను ఉద్దేశించి "If he persists in this he won't get Andhra State" అనికూడా అన్నారు. అంతేకాకుండా ఆంధ్రరాష్ట్రం కొపటికోజుకు ఏర్పడుతుంది అనగా—30-9-53 వ తేదీన ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ సంఘమువారు హైదరాబాదు రాజధానిగా విశాలాంధ్రను ఏర్పరచవలెనని తీర్మానంచేయగా, దానిని పురస్కరించుకొని పత్రికా ప్రతినిధులు నెహ్రూగారి అభిప్రాయాన్ని కోరగా ఆయన "This smacks of imperialism—, This visal, that visal." అని కోపగించుకొన్నారు "ఆంధ్రులు ఆందోళనకారులు; ఆంధ్రులు ఎప్పుడు ఇటువంటి తీర్మానాలనే చేస్తూఉంటారనికూడా ఆయన అన్నారు. కాని ఇప్పుడు అటువంటి వ్యతిరేకత అంతా పోయింది. తత్ఫలితేమే హైదరాబాదు సంస్థాన విచ్ఛిత్తి ఇది గొప్పసంగతి. (ఏ) (బి) (సి) రాష్ట్రాలుఅనే భేదాలు పోయినవి. ఇదొక ముఖ్యమయిన అంశము. రాజప్రముఖులు ఎగిరిపోయినారు, రాజప్రముఖులపాలన అనేది చరిత్రగర్భంలో కలిసిపోతూ విషయమయింది. ప్రజాస్వామిక తంత్రము అంగీకరించిన విషయం. రాజప్రముఖుల వ్యవస్థ నైజాము నవాబు పోయినాడు. "నైజామును గద్దెదిరుపవలెను" అనే ప్రత్యేక [illegible] [illegible] ఉండినవి. నైజాముతోక్కి [illegible]—ముఖ్యంగా ఇల్లువాకిలి మసిలిన్ సత్యవార్త, కాశీం రజ్వి [illegible] వారు ఆ కాలములో జేరి స్వాతంత్ర్య ప్రయత్నముల్లో జరిగిన దౌర్జన్యాలు, హత్యలు, గృహదహనాలు, [illegible] [illegible] మనము మరువలేము [illegible] ప్రభుత్వ లేక ప్రజలపై [illegible]

జరిపినట్లు చరిత్ర రుజావు చేయలేదు. ఏమయినప్పటికిని ఈ నాడు రాజ ప్రముఖులు పోతున్నారు. అది ముదావహమయిన విషయం. గతంలో హైదరాబాదు నగరం విషయంలో మనము ఎన్నో వార్తలను వింటూ ఉండేవారము. హైదరాబాదు నగరం కేంద్ర పాలిత ప్రాంతంగా ఉంటుందని ఒక సూచనకూడా ఉండేది. అయితే అటువంటి పరిస్థితులు లేవు ఈనాడు. అయితే ఒకటే చిక్కు ఏర్పడింది. దానికి కారణం రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ సంఘంవారు ఆరేండ్లపాటు తెలంగాణా ప్రత్యేక రాష్ట్రంగా ఉండాలనటమే, రాష్ట్రాలు పునర్వ్యవస్థీకరణ సంఘంవారు వారి నివేదికలో విశాలాంధ్ర నిర్మాణం ఎంత ఆవశ్యకమో వివరంగా వ్రాశారు. ఆంధ్ర జాతి సర్వతోముఖాభివృద్ధికి విశాలాంధ్ర ఏర్పాటు అత్యవసరమన్నారు. అయితే తెలంగాణా వారికి గల అనుమానాలను పురస్కరించుకొని కొంత కాలం పాటు తెలంగాణా ప్రత్యేక రాష్ట్రంగా ఉంటే బాగుండేదేమోననే అభిప్రాయం వెలిబుచ్చారు. మన ముఖ్య మంత్రిగారు చెప్పినట్లు ఆర్గ్యుమెంటు విశాలాంధ్రకు సుముఖంగాను, జడ్జిమెంటు మాత్రం అందుకు వ్యతిరేకంగాను వ్రాశారు. అయితే ఈ విషయాలన్నింటిని భారత ప్రభుత్వం పరిశీలించినమీదట వెంటనే విశాలాంధ్ర నిర్మాణం కావాలని నిశ్చయించారు. ఇందుకు వారిని మనము అభినందించవలసి ఉన్నది. నెహ్రూగారు ఆయన వ్యక్తిగతాభిప్రాయాలను వదలుకొని ప్రజాభిప్రాయాన్ని గుర్తించి విశాలాంధ్ర నిర్మాణానికి సుముఖత చూపించడము హర్షింపతగ్గ విషయము. ప్రజాభిప్రాయాన్ని గుర్తించే కేంద్ర ప్రభుత్వమువారు ఒక చక్కని బిల్లును తయారు చేశారు. ఇందులో ఏమీ సందేహంలేదు. నిన్న మొన్నటివరకు నూతన రాష్ట్ర నిర్మాణ విషయంలో సందేహాలు ఉంటూనే వచ్చినవి. 25 సంవత్సరాలవరకూ యీ పథకం వాయిదా పడుతుందని శ్రీ యస్. కె. పాటిల్‌గారు నాతో అన్నారుకూడా ఇటువంటి అనుమానాలను తొలగించి తనయొక్క వ్యక్తిగతాభిప్రాయాలను వదలుకొని పండిట్ నెహ్రూగారు మనకు విశాలాంధ్రను యిచ్చారు. ఇందుకు మన ఆంధ్రజాతి వారికి, వారి ప్రభుత్వానికి కృతజ్ఞత తెలుపవలసిన సమయమిది.

అయితే, 1, 2 చిన్న విషయాల గురించి నా అభిప్రాయాలు మనవి చేస్తాను. కొంత శ్రమమీద ఈ బిల్లు బాగుగా చేస్తున్నదని నా ఉద్దేశము. వివిధ ప్రాంతాలలోని నాయకుల యొక్క ప్రజల యొక్క విశ్వాసంతో [illegible] రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ జరిపించుటకు కేంద్ర ప్రభుత్వమువారు [illegible] [illegible] వారిని [illegible]

అభిప్రాయంతో నేను ఏకీభవించ జాలను. ప్రాంతీయ సంఘాలు మంచివనే నా తలంపు. ఇరుగు పొరుగు రాష్ట్రాలలోని లింగ్విస్టిక్ మైనారిటీస్ విషయంలో తగిన శ్రద్ధ వహించడానికి యీ సంఘాలు అవసరం. అల్ప సంఖ్యాకులయొక్క హక్కులకు సంబంధించిన విషయాలు ఎన్నోవున్నాయి. సరిహద్దు తగాదాలకు సంబంధించిన విషయాలుకూడ వున్నాయి. నదీజలాలపై ఆయా రాష్ట్రాలకు గల హక్కుల విషయం వున్నది. వీటన్నిటిని గూర్చి శ్రద్ధ తీసుకోవడానికి, సక్రమమయిన నిర్ణయాలు చేయడానికి ప్రాంతీయ సంఘాలు అత్యవసరం. ఒక్కొక్క విషయానికి తాత్కాలికంగా ఒక అంతర్ రాష్ట్రీయ సంఘాన్ని ఏర్పాటు చేసుకోవడం కంటే నాలుగయిదు రాష్ట్రాలకు కలిపి ఒక ప్రాంతీయ సంఘాన్ని ఏర్పాటు చేయడం చాలా సమంజసమయిన విషయం. మన రాష్ట్రానికి యిరుగు పొరుగున వున్న మదరాసు మైసూరు రాష్ట్రాలకు సంబంధించిన బ్రహ్మాండమైన సమస్యలు వున్నాయి. వాటిని సక్రమంగా పరిష్కరించవలసి వుంది. ఇందుకుగాను ప్రాంతీయ సంఘాలు చాల అవసరం

Sri PILLALAMARRI VENKATESWARLU :—ఒరిస్సా రాష్ట్రానికి సంబంధించి మనము పరిష్కరించవలసిన సమస్యలు లేవా ?

SRI A. KALESWARA RAO :—ఉన్నాయి. అయితే ఒరిస్సా రాష్ట్రముకు బీహారు రాష్ట్రానికి మధ్య పరిష్కారం కావలసిన సమస్యలు చాలా వున్నాయి. ఆ కారణంచేతనే పూరీ రైల్వే స్టేషను తగులబెట్టడం జరిగింది. కోట్ల కొలది రూపాయలు నష్టమయినది. అదే విధంగా బొంబాయిలోకూడ అల్లరులు జరిగాయి. అపార నష్టం సంభవించింది. ఇటువంటి సంఘటనలు జరగకుండా చూడవలసిన బాధ్యత కేంద్ర ప్రభుత్వము వారిమీద వున్నది. దేశ ఐక్యతకు భంగం రానివిధంగా పరిపాలనా వ్యవస్థను వారు సరిదిద్దుకోవాలి. ఇందుకు దోహద మిచ్చేవే ప్రాంతీయ సంఘాలు, Linguistic fanaticism వృద్ధికాకుండా వుండడమునకు కొన్ని సదుపాయములు చెయ్యడము మంచిదే. దానికి మనము అభినందించవలెను.

రెండు హైకోర్టులు కలసివుండడం అన్నది ఇదివరకు వున్నది. Article 231 ప్రకారము ఒక హైకోర్టుకు ఇంకొక State యొక్క jurisdiction అప్పచెప్పవచ్చును. ఇంకొక State area కలుపవచ్చును. ఇప్పుడు ముఖ్యమంత్రిగారు రెండు రాష్ట్రాలకు ఒక హైకోర్టు ఉండవచ్చునని అన్నారు. గవర్నరు ఒకరు కావచ్చునన్నారు. దానికి మేము ఆందోళనచేస్తాము అని ఎవరైనా అంటే ఆ ఆందోళన వ్యర్థము అవుతుందని నాకు తెలుసును. ప్రజాభిప్రాయం కల్పించవలెనని [illegible]

ఏమీ భయములేదు. చక్కగా ప్రజలందరు దానికి వప్పుకుంటారని నిశ్చయముగా నాకు తెలుసును.

ఇక వచ్చినది పేరు. ఆంధ్రప్రదేశ్ అందాము. చాలా బాగా వుంది ఆంధ్ర అన్న విశాలాంధ్ర అన్న అనవచ్చును. మనము ఓడిపోయినాము వారు గెల్చినారని అంటారు. ఆంధ్రులువచ్చి తెలుగులతో కలవడం ఏమిటి అది వదలుకుందాం.

కాబట్టి ఆంధ్రప్రదేశ్ అందాము. మధ్యప్రదేశ్ ఉత్తరప్రదేశ్ అన్నట్లుగానే తెలుగుభాష వాల్మీకిరామాయణంలోను భారతభాగవతాలలో ఆంధ్ర ఉన్నది. అనేపేరు వున్నది. Magasthanese, శాలివాహన సిద్ధనాగార్జునుడు timeలోనుంచి మొట్టమొదటినుంచి వున్న ఆంధ్ర అనేపేరు పోగొట్టకోవడం బాగాలేదు. ఆంధ్ర, కర్నాటక, మహారాష్ట్ర అన్నవి పెద్ద పేర్లు. Dignified గా ఉన్నవి. కాబట్టి దానివిషయములో మనము అడుగుదాము. రేపు చెన్నారెడ్డిగారు వస్తున్నారు. వారు ఒప్పుకుంటారని ఆశిస్తున్నాను. చెన్నారెడ్డిగారితో మాట్లాడినాను. తెలుగు ప్రదేశ్ అంటే బాగావుంటుంది. తెలుగైతేనేమి? ఆంధ్రప్రదేశ్ అంటే ఏమి? మన ముఖ్యమంత్రిగారు రేపు వారిని ఒప్పించగలరని, వారిని అభినందించడానికి అవకాశం ఇస్తారని ఆశిస్తున్నాను.

Legislative Council ఉండకూడదంటున్నారు గాని అది మంచిదే. ఏదైనా legislation కొట్లకొలది ప్రజలకు సంబంధించింది కాబట్టి sober గా వుంటుంది. అసెంబ్లీగుంపులు గుంపులుగాచేసేది ఏమీ బ్రహ్మాండంకాదు. అసలు రాజ్యసభ తీసివేయవలెనని అన్నారు. రష్యా లోకూడా Council of Nations అనే Upper House ఉంది. ప్రతిచోటా Upper Houses ఉన్నాయి. Mysoreకు, మధ్యప్రదేశ్ కు కొత్తగా పెడుతూ 805 seats ఉన్న ఆంధ్రప్రదేశ్ కు కూడా వుండడమే మంచిది. తెలంగాణావాదులు దానిని కోరుతున్నారు. వారు ఎప్పుడైతే కోరుతున్నారో అది అంగీకరించవలసినవిషయము. వారితో ఇట్టివి అంగీకరించడము మంచిది. పేరు విషయములోమాత్రము చివరవరకు మనము పట్టుపట్టడము మంచిది. వారు Legislative Council కావాలని కోరుచున్నారు. నేను amendment ఇచ్చాను లీడరుగారికి గవర్నమెంటుతరఫున మూవ్ చేస్తే మంచిది. మధ్యప్రదేశ్ లో ఉన్నట్లుగానే 75 మంది సభ్యులతో [illegible] బాగుంటుంది.

[illegible] Regional Council [illegible] special powers [illegible] President [illegible] అభిప్రాయము [illegible] interfere [illegible]

కౌన్సిలు పెడతామన్నారు. దానికి పరిమితి 10 సంవత్సరాలు అనుకున్నాము. రామకృష్ణరావుగారు 5 సంవత్సరాలు అన్నారేమో. ఇదంతా శేషు Settle చేసి గవర్నరుగారి interference లేకుండాచేస్తే బాగావుంటుంది. అందుకు నేను ఏకీభవించుచున్నాను.

హైకోర్టు మొదటినుంచీ కోరుతున్నాము. ఇప్పుడుకూడా అదే అంటున్నాము. తరువాత Bench పెట్టుకోవడానికి హైకోర్టుకు అధికారంవున్నది. The Chief Justice with the concurrence of the Governor అంటే వారు ఆలోచించుకొని ఎక్కడైనా Bench పెట్టుకునే అధికారంవున్నది. So the proposed seat of the High Court shall be at Hyderabad as from the appointed date అనేదిచేదామని అనుకున్నాము. అయితే వకీళ్లందరు వచ్చిపడతారు అంటారు. హైకోర్టులో practice చెయ్యడానికి అధికారమువున్నది ఇంకో డబ్బులు ఎక్కువ తీసుకుపోతారు. మంచి వకీళ్లు వుంటే, నరసరాజుగారులాంటి వారు వుంటే, వారిదగ్గరకు వస్తారు. అందువల్ల వక్కీళ్లకు ఏమిటో బ్రహ్మాండము ఏర్పడుతుంది అనడంతప్పు. Capital విషయములో ఏమీ చెప్పనవసరంలేదు. ఇదివరకు అసెంబ్లి తీర్మానం ఉంది High Court ను గురించి తీర్మానము వేరేఉంది. Article 61 లో మనముఆఖరున కోరిన sentence చాలును అనుకుంటాను.

ముఖ్యమైన విషయములు నేను చెప్పదలచుకున్నవి ఏమిటంటే :—మన Leader గారు సెలవుఇచ్చినట్లు సరిహద్దుల విషయములో ప్రజలలో ఉద్రేకము కలుగుతుందేమో మనము ఉద్రేకము లేకుండానే శాంతముగా మనకు రావలసినది ఏమిటో వాటిమీద మన హక్కులను వదలుకోనకుండా ప్రయత్నించవలసి యుంటుంది. మనకు కావలసినవాటి list ఇదివరకే ఇచ్చాను అని నేను వ్రాశాను. సిరివంచాలో 51% తెలుగువారు ఉన్నారు. వారు కూడా వప్పుకున్నారు. మహారాష్ట్రీలు 6, 8% వారు, తక్కినవారు కొండజాతివారు ఉన్నారు. కాబట్టి అది మనకు రావలెను. దక్షిణబస్తరు, ఇంద్రావతికి దక్షిణముగాఉన్న 3 జిల్లాలు, జగదల పూరు తాలూకాలో కొన్ని గ్రామాలు మనకు రావలయును. యావత్తు కోరపుట్టు జిల్లా, గంజాం జిల్లాలో పర్లాఖిమిడి, బరంపురం, భద్రపురం O'Donel Commission Report లోనే ఉన్నది.ఇది అంతా మనకు రావలెను. మైసూరులో కోలారు విషయములో సందేహము లేదు. ఒక తాలూకాలో కన్నడులు మాత్రము ఎక్కువగా ఉన్నారు. 90, 70, 60% కాబట్టి కోలారు జిల్లా మనకు రావలయును. నాయకులు కోరడంలేదు అని అక్కడివారు అంటున్నారు. 5, 6 సంవత్సరములలోగానే మాతో కలసిపోతాము అంటున్నారు. బెంగుళూరు జిల్లా, టుంకూరు జిల్లా, చిత్తలదుర్గ

జిల్లాలో కొన్ని తాలూకాలు, పావగడా తాలూకా రావలెను. హోసూరుకు సమీపములో ఉన్న కొన్ని భాగములు మనకు రావలెను. పొన్నేరి, తిరువళ్లూరు తాలూకాలో కొన్ని భాగములు రావలెను Bellary విషయము చెపుతూనే ఉన్నాము. వచ్చేదాకా మనము ఆందోళన చేస్తూ ఉండవలెను. అంతకంటె మనము ఏమిచేస్తాము? కనుక వాటన్నింటినిగూర్చి కొన్ని తాలూకాలు, జిల్లాల విషయములో Boundary Commission అవసరంలేదు Parts of Taluks విషయములో Boundary Commission కావలెను. తాలూకా ప్రాతిపదికమీద, ఫిర్కా ప్రాతిపదికమీద వస్తుందని తమ అభిప్రాయం చెప్పారు. 70% అని చెప్పేది నిలచేదికాదు. వారు ఇచ్చినదానిలో కొన్ని గ్రామాలు ఇచ్చారు. clause (8) క్రింద కొన్నిచోట్ల గ్రామాలు, కొన్ని చోట్ల తాలూకాలు ఇచ్చారు. హైదరాబాదు విషయములో ఒక కమిటి వేసుకున్నారు. నాందేరు తాలూకా, అదిలాబాదు, బీదరు రాయచూరు తాలూకాలు firkabasis మీద రామకృష్ణారావుగారు ఒక కమిటీవేసినారు. వాటిని గురించి మనము బాధపడ నవసరంలేదు. తాలూకా విషయములో Boundary Commission అక్కరలేదు. తక్కిన వాటి విషయములో కమిషను వేసుకోవచ్చును.

Zonal Councils విషయము తేలేదికాదు. వేయమని అంటాము. వాటికి అధికారము ఉన్నదికదా, బౌండరీ కమీషను ఎందుకు అనే ప్రశ్న ఉంది. మైనారిటీలు ఉంటే మంచిదే. Linguistic Minorities తో స్నేహ సంబంధాలతో ఒకరిని ఒకరు అర్థం చేసుకోవచ్చును అంటే అదినవచ్చే విషయంకాదు. వారు మాతృభూమిలో ఉండి సెకండరీ, యూనివర్సిటీ విద్యలలో పైకిపోవచ్చును. వారిని మన యూనివర్సిటీలో చేర్చడము కష్టము. న్యాయముగా బౌండరీ కమిషను వేసి ఇవన్ని పరిష్కారము చెయ్యాలి. మాతృభూమిలోకి ఆంధ్రులను తెచ్చే ఏర్పాటు చేస్తేనే గాని న్యాయమైన హక్కులు కలుగవు కాబట్టి దానినిగురించి గట్టి ప్రయత్నము చెయ్యవలెను.

ఇంకొక్క సంగతి మాత్రము చెప్పి విరమిస్తాను. ఈ రీజినల్ కమిటీలకు ఏయే అధికారాలు ఏయే విషయములో ఇవ్వాలె అనునటువంటిది చాలా ముఖ్యమైనది. అన్ని విషయాలు రీజనల్ కమిటీలో వస్తే, మరి అది అపస్మారకంగా ఉంటుంది. భాగాలు, బీహారు యూనియన్ అన్నట్లుగా బడ్జెట్లు వేరు, లెజిస్లేటివ్ అసెంబ్లీలు వేరు ఎప్పుడు పడుతే అప్పుడు లేచిపోవడానికి ఆస్కారమున్నటువంటివన్ని ఉంటే లాభం లేదు గనుక రీజనల్ కమిటీలలో ఏయే విషయాలున్నవో వాటి విషయమై [illegible] జాగ్రత్తగా చూచి ముఖ్యమైన ఆర్థిక విషయాలలోను బడ్జెట్లలోను లెజిస్లేటివ్

Sri A. Kaleswara Rao] [2nd April 1956

proceedings లోను అవి interfere కాకుండునట్లు ఏర్పాటు చేయవలసిందని మాత్రము నేను కోరుతూ విరమిస్తున్నాను.

SRI N. VENKAIAH :—అధ్యక్షా ఆంధ్రులందరు ఒకరాష్ట్రంలోకి వచ్చే అవకాశముకలిగి తమభావి సౌభాగ్యమునకు తగిన పథకాలను నిర్మించుకొనే అవకాశము కలిగినందులకు ప్రభుత్వానికి అభినందనాలు. భారతప్రభుత్వము 3 క్లాసురాష్ట్రాలను రద్దుచేసి రాజప్రముఖులను తొలగించి, మళ్లీ రాష్ట్ర పునర్నిర్మాణానికి సాహసముతో పూనుకొని రాష్ట్రాలను ఈ విధంగా నిర్మాణము చేయటాన్నిగూర్చి ఒక అద్భుతమైన ఘనకార్యాన్ని నెరవేర్చినందులకుకూడా అభినందనాలు. మన రాష్ట్రప్రభుత్వముకూడా ఈ విశాలాంధ్రకొరకు తగినకృషి చేసినందులకు వారికి అభినందనాలు. అయితే సరిహద్దులవిషయములో మాత్రము కేంద్రప్రభుత్వముగాని రాష్ట్రప్రభుత్వముగాని తగినంతపట్టుదలతో వ్యవహరించిందా, తమ ధర్మాలు నిర్వర్తించాయా అనేవాట్లో సందేహమున్నది. ఇతరభాషీయులుకూడాను ఒక భాషారాష్ట్రములో వున్నప్పుడు అందరు ఒకరొకరు అర్థముచేసుకుంటూ సర్దాగా కాలక్షేపముచేయటానికి అది ఒకరకమైన అభివృద్ధికారణమౌతుందేమో అని ప్రధానమంత్రిగారు అన్నారు. అలాగైతే ఆ భావము ఇతరరాష్ట్రాలలో కొందరు నాయకుల్లోకూడా కలదు అన్నారు. అలాగైతే తప్పక వారు ద్విభాషా ప్రాంతాలైన ఒరియారాష్ట్రములో వున్న బరంపురం, పర్లాకిమిడి, ఛత్రపురం, గుణపురం, ఇంకా కోరాపుట్టిజిల్లాలలోని దక్షిణభాగాలను ఆంధ్రరాష్ట్రములోకి చేర్పిస్తే అప్పుడు ఒరియాలో 5 లక్షలమంది ఆంధ్రులు వుంటారు. ఒరియావారుకూడా అప్పుడు 5 లక్షలమంది ఆంధ్రదేశములో వుంటారు. ఇప్పుడు ఏ 12 లక్షలమందో ఒరియాప్రాంతంలో ఆంధ్రులుండటం లక్ష 63 వేలుమందిమాత్రమే ఒరియావారు ఆంధ్రదేశములో వుండడం జరుగుతుంది. అలాగే దక్షిణదేశములో ఆంధ్రులు దాదాపు 30 లక్షలమందికిపైగా వున్నారు. ఏఒక్కజిల్లాలో చూచుకొన్నా 2లక్షలకు తక్కువలేరు. కొన్నిజిల్లాలలో ఆర్కాటు, కోయంబత్తూరు, సేలం, నార్తార్కాడు చెంగల్పట్టు Districtsలో 4 నేసి లక్షలు ఆంధ్రులు వున్నారు. ఒక్క చిత్తూరుజిల్లాలో మాత్రము 3 లక్షల 28 వేల అరవలున్నారు. నెల్లూరుజిల్లాలో 33 వేలమంది వున్నారు. మిగత చోట్ల 30 వేలకు లోపలనే వున్నారు. కాబట్టి ఈకోజాన ద్విభాషాప్రాంతాలు అందులో అరవలు మెజారిటీగాలేని ప్రాంతాలుగా వున్న తిరువళ్ళూరులో ఉత్తరభాగము, పొన్నేరిలో ఉత్తరభాగము, గుడియాత్తము, కృష్ణగిరిలో ఉత్తరభాగము, హోసూరుప్రాంతాలను చేర్పిస్తే అరవలుకూడా ఇక్కడ ఏడెనిమిదిలక్షలు కావడం ఆంధ్రులు దక్షిణాన 30 లక్షలుండటం కొంత తగ్గుతుంది. అలాగే మైసూరురాష్ట్రములో దాదాపు 10, 12 లక్షలమంది ఆంధ్రులు ఉన్నారు.

ఈరోజున గుల్బర్గా, రాయచూరు, బీదారుజిల్లాలను విభజించి ఆంధ్రులు కొంత సమానంగావున్న ప్రాంతాలు, కొన్ని మెజారిటీగావున్న ప్రాంతాలు అంటే రాయచూరు, గుల్బర్గా, యాద్గిరి, బీదారుయిలాంటి భాగాలను మైసూరురాష్ట్రముతో చేర్చబడటముతోటే దాదాపు 20 లక్షలమంది ఆంధ్రులు మైసూరురాష్ట్రములో నివసిస్తున్నారు. ఆంధ్రరాష్ట్రములో కర్నాటకులు ఇదివరకు 4 లక్షల 5 వేలుమాత్రము వున్నారు. మరొక లక్షమంది కలువబోతున్నారు. కాబట్టి మనకు రావలసిన కోలారు, బళ్లారిభాగాలు, రాయచూరుతాలూకా, బీదారు, గుల్బర్గా ఇవన్నీకూడా ఆంధ్రులు, కర్నాటకులు సమానంగావున్న ప్రదేశాలు. ఆంధ్రులు మెజారిటీగావున్న ప్రదేశాలను చేర్చేలాగైతే అప్పుడు ఇక్కడ కర్నాటకులు 10 లక్షలమంది అక్కడ ఆంధ్రులు పదిలక్షలమంది ఉండడం జరుగుతుంది. కాబట్టి ఇతరభాషీయులు కూడా కొందరు మనరాష్ట్రములో ఉందాము అనుకుంటే ఆలాగే ఇతర ప్రాంతాల్లో ఆంధ్రులసంఖ్య కొంత తగ్గాలని వారనుకొనేటట్లయితే ద్విభాషాప్రాంతాలను ఆంధ్రలో చేర్పించడానికి కృషిచేసినప్పుడే అది సాధ్యమువుతుందేగాని లేకపోతే ఆంధ్రులకు చాలా అన్యాయము జరుగబోతున్నది అని నేను మనవిచేస్తున్నాను. అందులో అరవప్రాంతములో ఆంధ్రులు చాలా ఎక్కువమంది ఉన్నారు. ఆలాగే మైసూరురాష్ట్రములోకూడా చాలా అధికమంది కాబోతున్నారు ఒరిస్సాలో కూడా ఉన్నారు. ఇదికాక మనం కొన్నియిబ్బందులనుకూడ పడబోతున్నాము. ఆరణియార్ వల్ల మునగబోయ్యేది మన ప్రాంతము, లాభం పొందేది మద్రాసు రాష్ట్రం. రాజుల బండప్రాజెక్టు నిర్మాణమే అయి మన ప్రాంతాలకు ఉపయోగించాలి అంటే రాయచూరు భాగములో ఆంధ్రులు మెజారిటీగా ఉన్న భాగాన్ని మనం తప్పకకలుపుకోవాలి. ఆలాగే భవిష్యత్తులో ఒక ప్రచండమైన జలాశయము నిర్మాణమై ఆంధ్రదేశములో అనేకజిల్లాలు సస్యశ్యామలము కావాలంటే, ఆంధ్రదేశ అభివృద్ధికి తోడ్పడాలంటే, తప్పనిసరిగా దిగుళూరులాంటి భాగాలను నాందేడుజిల్లానుంచి మనం కలుపుకొని తీరాలి. కాబట్టి ఈ భాషాసరిహద్దుల విషయంలో ఉపేక్ష అన్నివిధాలా ఆంధ్రులకు హానికరమని, మన అభివృద్ధికి నిరోధకమని నేను మనవిచేస్తున్నాను. న్యాయంగా మనం కోరదగినభాగాలను అయినా పట్టుదలతో ఎందుకు మనం కోరకూడదు? ఆ భాగాలను మనం ఎందుకు సాధించుకోకూడదు?

ఫజల్ ఆలీ కమీషను సూచించినప్రకారం బళ్లారిలోని భాగాలను మన రాష్ట్రంలో చేర్చకుండా, మన అనుమతిలేకుండా మైసూరులో కలిపినట్లు ఎంత సాహసంతో ప్రకటించారు అని అడుగుతున్నాను. ఆంధ్రప్రభుత్వము ఆ విషయంలో మెత్తదనము చూపకపోతే బళ్లారి భాగాలు మనవికాకుండా పోయేవి

కావు. మన ఆంధ్రులు మెజారిటీగా ఉన్నభాగము కోలారను ఫజలు అలీ కమిషన్ మనకు రావలయునని సూచించలేదు. కాబట్టి దాని విషయంలో అంత ఇబ్బంది లేదు. కాని వారు రావలయునని చెప్పినభాగాలు పోయాయంటే వాటివిషయంలో మనం పట్టుదల చూపలేదని స్పష్టమగుచున్నది.

హైకోర్టు డివిజను బెంచిని ఒకదానిని గుంటూరులో పెట్టేందుకు తెలంగాణా వారికి ఏమీ అభ్యంతరములేదు ఆ విషయంలో మనవారికి అభ్యంతరము ఎందుకో నాకు బోధపడడము లేదు. అటు విశాఖపట్టణం, శ్రీకాకుళం, ఇటు నెల్లూరుజిల్లాల ప్రజలు హైకోర్టుకు పోవలయునంటే బెజవాడకు 200 మైళ్లువచ్చి, మరల 200 మైళ్లు హైదరాబాదుకు పోవలయును. చాలా కష్టమైన ప్రయాణము. అంగువల్ల వారందరికి కలిపి గుంటూరులో హైకోర్టు డివిజనుబెంచి పెడితే బాగుంటుంది అని నా అభిప్రాయము.

ఈ రెండుప్రాంతాలలో హైకోర్టుభాగములు యుండుటవల్ల, ఇంకా ఎక్కువ మంది యువకన్యాయవాదులు పైకిరావడానికి అవకాశము ఉంటుంది. మద్రాసు నుంచి మన హైకోర్టు విడిపోయి గుంటూరు వచ్చినతరువాత, యువకన్యాయవాదులు ఎంతో మంది తమ ప్రతిభ కనబరచి ముందుకురావడానికి అవకాశము కలిగింది. అందువల్ల రెండుభాగములుపెట్టి యువకన్యాయవాదులను పైకి తీసుకురావలసిన అవకాశం కల్పించవలయునని కోరుతున్నాను,

రాష్ట్ర సెక్రటేరియట్ కార్యస్థానములకు ఎంత వసతి కావలయునో అంత వసతి దాదాపు ఒక్క హైకోర్టుకే కావలయును. హైకోర్టులో దాదాపు 600మంది ప్లీడర్లు, వారిగుమాస్తాలు, వారిని అనుసరించే ఇతర సిబ్బందీ అంతాకలపి 2 వేల మంది వుంటారు. వారందరికి వెంటనే హైదరాబాదులో ఇండ్లవసతి చూపించడము చాలాకష్టము. అందువల్ల ముందు మద్రాసులోను, కర్నూలులోను ఉన్న ఆఫీసులన్నింటినీ ముందుగా హైదరాబాదుకు మార్చి ఇంకా వసతివుంటే అప్పుడు హైకోర్టునుమార్చుకోవచ్చును. అంతవరకు హైకోర్టు గుంటూరులోనే ఉంటే బాగుంటుంది. తప్పక మార్చితీరవలయునని ప్రధానమంత్రి, తదితరుల ఏకాభిప్రాయము అయితే అక్కడకు పోయేవారందరిని పోనిచ్చి, పోలేనివారికి గుంటూరులో డివిజను బెంచి ఏర్పాటుచేయవలసిందని కోరుతున్నాను.

SRI A. KALESWARA RAO :—మా జిల్లావారికి గుంటూరు పోవడానికి ఇష్టములేదు. హైదరాబాదుకే పోతారు.

SRI N. VENKAYYA :—ఇంతకు ఆంధ్ర ప్రాంతంవారిని సంతృప్తి పరచకపోతే తెలంగాణావారికికూడా సంతోషకరం కాదని మనవిచేస్తున్నాను. ఇంకా ఎక్కువ అవకాశంలేదు కాబట్టి ఇంతటితో విరమిస్తున్నాను.

SRIMATHI C. AMMANNA RAJA :—అధ్యక్షా, మనకు విశాలాంధ్ర వస్తుందో, రాదో అనే భయంతో ఆందోళనతో ఉన్న మనకు ఈ రోజు బిల్లు రూపంగానే ఇది మనముందు చర్చకువచ్చినందుకు మనం అందరం సంతోషము వెలిబుచ్చాలి. మనం ఆంధ్రరాష్ట్రముకొరకు ఎంతో ప్రయత్నంచేసి తెచ్చుకొన్నాము. దానిప్రాతిపదికగానే ఈనాడు మిగిలిన భాషారాష్ట్రములన్నియు ఏర్పాటు అగుచున్నవని గట్టిగా చెప్పవచ్చును. హిందూదేశమునకు స్వాతంత్ర్యమువచ్చిన తరువాత మిగిలిన బర్మా, సిలోన్, పాకిస్తాన్ ఏ విధంగా ప్రత్యేక దేశములుగా ఏర్పడినాయో, ఆంధ్రరాష్ట్రము వచ్చినతరువాత అదేవిధంగా మిగిలిన భాషారాష్ట్రములు ఏర్పడినందువల్ల, వారందరూకూడా మనకు కృతజ్ఞతగా ఉంటారని నేను అనుకొంటున్నాను. ఇదివరకు ఆంధ్రరాష్ట్రము కావలయునని మనము కోరినప్పుడు "Tribal idea" అని రాజగోపాలాచారిగారు అన్నారు. అప్పుడు ముందుకు వచ్చిన మన నాయకులందరూకూడా వెనుకకు తగ్గినారు. తరువాత కాశీశ్వరరావుగారు మొదలైనవారి ప్రయత్నిములవల్ల మనం దానిని సాధించుకొనగలిగాము. మనం న్యాయంగాను, చక్కగాను, administration నడుపుకొనగలుగుతున్నాము. మనవల్లనే మిగిలిన రాష్ట్రములు వచ్చినాయని మనం సగర్వంగా చెప్పుకొనగలిగాము. అయినప్పటికి మిగిలిన రాష్ట్రములన్నిటికి నిర్ణయములు ప్రకటించిన తరువాత, పంజాబు, ఆంధ్రరాష్ట్ర నిర్ణయములు ప్రకటించారు. ఈ ఆలస్యము చేయడము వల్ల మనకుమంచే కలిగింది. ముందు మనకు చాలా వ్యతిరేకంగా ఉన్నవారందరూ కూడా క్రమక్రమంగా అనుకూలంగా తయారైనారు. అనుకున్న ప్రకారంగా ఆంధ్రరాష్ట్రం ఏర్పడుచున్నది. దానికి ఆంధ్ర తెలంగాణా అనేపేరు పెట్టుటలో మనలను సముదాయించడము కోసము, తృప్తిపరచడము కోసము పెట్టినట్లు కన్పించుచున్నది. ఆ పేరు సమంజసంగాలేదు. తెలంగాణావారుకూడా ఆపేరు సరిగా లేనట్లు సూచిస్తున్నారు. అందువల్ల అందరంకలసి, హృదయపూర్వకంగా అభిప్రాయభేదములు లేకుండా "ఆంధ్ర" అనో, "ఆంధ్రప్రదేశ్" అనో పేరు పెట్టుకుంటే బాగుంటుంది. కొందరు దీనిపేరు alphabetical order లో ఉంటే బాగుంటుంది అంటున్నారు. నాపేరుకూడా alphabetical order లో ఉన్నది. దానివల్ల నాకు ఏమీ ఉపయోగము కనిపించలేదు. అందువల్ల ఆపేరుతప్పక మార్చవలసిన అవసరంఉన్నది. రేపు హైదరాబాదు నాయకులుకూడా ఇక్కడకు వస్తారంటున్నారు. వారందరితోకలసి సంప్రదించి, ఏకాభిప్రాయంతో ఈ పేరు మారుస్తారని ఆశిస్తున్నాను.

ఇప్పుడు zonal councils పెడుతామంటున్నారు. వాటివల్ల ఎక్కువ ఉపయోగమున్నట్లుగా నాకు కనబడుటలేదు. Zonal States [illegible]

Srimathi C. Ammanna Raja] [2nd April 1956

టున్నారు. Zonal Councils రాకుండా ఈ Zonal states యేర్పాటు చేస్తున్నారు. దీనివల్ల వచ్చే నష్టంలేదు కొబట్టి చాలా సంతోషం. Zonal States ఏర్పాటు చేసినట్లయితే మనం చిక్కులలో పడతామేమోననే భయం నాకు కలిగింది. భాషా ప్రాతిపదిక ననుసరించి రాష్ట్రాలు యేర్పాటు చేయాలని పెద్ద ప్రయత్నంచేసిన తరువాత Zonal States పెట్టాలనే brain wave వచ్చింది. జవహర్లాల్ నెహ్రూగారికికూడ దానివల్ల ఎటువంటి ప్రమాదము సంభవిస్తుందోనని భయపడినారు. దీనివలన మనకు వచ్చే నష్టంలేదు. కనుక దీనిని మనం ఒప్పుకొన్నా పరవాలేదు. దీనివలన boundary disputes మొదలైన వాటికి ఎక్కువ ప్రయోజనంలేదు. ఇప్పుడు కాంగ్రెసువారి విషయముల నన్నింటినీ ఆలోచించుటకు దేశమంతటికీ ఒక Parliamentary Board ఉన్నది అదే అన్ని విషయాలను పరిష్కరిస్తుంది. అదేవిధంగా దేశం మొత్తంమీద ఒక Council ఉంటే సరిపోతుందనుకొంటాను. ఎలాంటి సమస్యలు వచ్చినప్పటికీ concerned States యొక్క Ministers వెళ్లి ఆ Board వారితో ఉన్న సమస్యలను చెప్పుకుంటారు. President లేక Chairman కూడ rotation ప్రకారమే ఉంటారట. Secretary కూడ rotation ప్రకారమే ఉండడం నేనెక్కడా చూడలేదు. వారు ఏవిధంగా పని చేస్తారో నాకు అర్థం కావడంలేదు. Joint Secretary ఒకరు ఉంటారు. ఆయన permanent గా ఉంటారనుకొంటాను. ఇది సరిగా ఆలోచించి పెట్టినట్లుగా నాకు కనబడుటలేదు. Regional Committees అనేవి మనకు, పంజాబుకు ఏర్పాటుచేశారు. దీనివల్లకూడ పెద్ద ప్రయోజనమున్నట్లు కనబడదు. ఇటువంటి ముఖ్య విషయముల నన్నింటినీ Central Committee వారు సరిగా ఆలోచించి చేసినట్లయితే బాగుంటుందేమో అనుకొంటున్నాను. వారు వెనుకబడిన వారము అనుకొంటున్నారు. కాబట్టి వారి అభివృద్ధికోసం ఇంకా కొంతకాలం ఉంచినప్పటికీకూడ నష్టంలేదు. మనము వారిని సంతోష పెట్టదలచుకున్నాము. కాబట్టి చిన్న విషయాలలోను, పేర్ల విషయంలోనూ భేధాభిప్రాయములు పెట్టుకోనవసరం లేదు. మనందరముకూడ మన రాష్ట్రానికంతటికీ ఒకే హైకోర్టు ఉండాలని, అది హైదరాబాద్‌లోనే ఉండాలని అనుకొంటున్నాము. ఈవిధంగా చేసినట్లయితే బాగుంటుంది, వేరే బెంచి వుంటే కొంతమంది వ్యక్తులులాభము పొందుతారు, ఇటువంటి సమస్యలమీద ఆధారపడి నిర్ణయించుటకంటే విశాల దృక్పథంతో చేసినట్లయితే బాగుంటుంది. ఒకే హైకోర్టు ఉండాలని, అది హైదరాబాద్‌లోనే ఉండాలని నేను అనుకొంటున్నాను. హైకోర్టు Judges విషయంలో గోపాలరెడ్డిగారు క్రొత్త పద్ధతిగా మాట్లాడినారు. అది సరిగా ఆలోచించి చెప్పినట్లుగా నాకు తోచడంలేదు. ప్రజలలో ఆ అభిప్రాయం ఉన్నదో

లేదో కాని వారు ఇతర కారణములవలన అట్లా చెప్పినారని ప్రజలు అనుకొంటారు. Speaker's conference లో కూడ Speaker, Deputy Speaker పార్టీకి సంబంధించిన మనిషి కాకూడదనే ఉద్దేశ్యంతో నేను ఏకీభవించను "న్యాయంగా ఉంటారు, నమ్మకంగా వారి బాధ్యత నిర్వహించుకుంటారు అనే దృష్టితో Speaker ను ఏర్పాటు చేస్తారు. వారు ఎప్పుడయినా ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా చేస్తే వారిమీద చర్యతీసుకొనవచ్చును. కాని ప్రత్యేకంగా వారు ఏమీ చేయడంలేదని ఎవరైనా అనుకుంటారనే ఉద్దేశ్యంతో వారు ఏ పనీ చేయకూడదని నేను అనుకొంటాను. వారు మనస్ఫూర్తిగా, వారి మనస్సాక్షి ప్రకారం నడచుకోవాలి గాని ఎవరో ఏదో అనుకుంటారని ఏపనీకూడ చేయడం న్యాయంకాదు. ఈవిధంగా Speaker, Deputy Speaker, Ministers వారి మనస్సాక్షి ప్రకారం నడచుకొనవలెను. హైకోర్టు Judges అయినాసరే ఈవిధంగానే నడచుకోవాలి.

సుందరయ్యగారు చెప్పినట్లుగా ఈ transfer విషయములోకూడా clash వస్తున్నాయి కాబట్టి అదికూడ సరియైన పద్ధతికాదు. మనవారందరితోను ప్రతి విషయంలోను కలిసి చేయవలసిన బాధ్యతవున్నది. కనుక వారితోపాటు 1962లోనే ఎలెక్షనులు జరిపించాలని కోరుతున్నాను.

THE HON. DR. B. GOPALA REDDI :—1957 వ సం॥లో నే elections జరిపితే బాగా ఉంటుందేమో !

Srimathi C. AMMANNA RAJA :- మరీ అంత తొందరలో elections జరిపించడం న్యాయంకాదు. మిగిలిన రాష్ట్రములతో కలిపి 1962 లోనే ఎన్నికలు జరిపించితే బాగుంటుందనుకుంటాను. ఇప్పుడే ఆంధ్ర రాష్ట్రం వచ్చింది. ఇప్పుడే elections జరిపితే అందరికీకూడ చాలా strain కలుగుతుంది. Legislative Council అనే విషయమునుకూడా బాగా ఆలోచించవలసి వుంటుంది. బయటనున్న పెద్దవారియొక్క అనుభవజ్ఞులయొక్క సలహాలు మనకు అవసరం. వాటిని పాటించినట్లయితే నష్టం వుండదు. మిగిలిన పెద్ద రాష్ట్రములలో ఈపద్ధతి ఉన్నది.

SRI PILLALAMARRI VENKATESWARLU :—మనది పెద్ద రాష్ట్రమా ? చిన్న రాష్ట్రమా ?

Srimathi C. AMMANNA RAJA :—మనది పెద్ద రాష్ట్రమే. ఇంకా పెద్ద రాష్ట్రం కాబోతున్నది. అందుచేత మిగిలిన రాష్ట్రముల వారికి elections జరిపించినపుడే మన రాష్ట్రానికికూడా జరిపించడం మంచిదనుకుంటున్నాను. రెండు, మూడు రాష్ట్రములు కలపడమనేది మన principle కు వ్యతిరేకం. బెంగాల్, బీహార్ లవారు సరిగా ఆలోచించుతున్నారో లేదో కాని ఇది మనకు సంబంధించిన విషయంకాదు.

SRI PILLALAMARRI VENKATESWARLU :—ఆ సలహా వారు అడిగినారా ?

Srimathi C. AMMANNA RAJA :—వారు అడిగినారని నేను అనడం లేదు అది మనకు జరుగలేదు కనుక చాలా సంతోషం.

SRI P. SUNDARAYYA :—ఇది భాషా ప్రయుక్త రాష్ట్రముల క్రిందకు వస్తున్నది. అందుచేత వారు అడిగినట్లుగానే మనం భావించవలసి ఉంటుంది.

Srimathi C. AMMANNA RAJA :—అది మన సిద్ధాంతానికే వ్యతిరేకం. కాబట్టి మన అభిప్రాయమును తప్పకుండా తెలియపరచుకొనవచ్చును. ఇంకా బొంబాయి మున్నగు వాటిని గురించి చాలా విషయాలున్నాయి. బళ్ళారి తప్పకుండా మనకు రావలసి ఉన్నది. బళ్లారిని ఈ పరిస్థితిలోనికి తీసుకొని వచ్చి మైసూరులో కలిపి అనవసరంగా ఆందోళన కల్పించడం న్యాయంకాదు. మిగిలిన ఇతర విషయములను గురించి గాని కొల్లేరును గురించిగాని మన ప్రదేశంలో వున్న భాగములను గురించికూడా నేను అంతగా బాధ పడలేదు. వారు మనతో కలవాలని తహతహలాడుట లేదు. బళ్లారివారు మాత్రం "మమ్ములను అనవసరంగా తీసుకొనివచ్చి కన్నడ ప్రాంతంలో కలిపివేస్తున్నారు. మేము తెలుగువారము, తెలుగు రాష్ట్రంలోనే ఉంటాము"ని అప్పటినుంచి ఇప్పటి వరకూ కూడా ఒకే పట్టుదలగా ఉన్నారు. ఈ విధంగా మన మాట చెల్లకనో, మరెందువల్ల జరిగిందో తెలియదు. తుంగభద్ర administrative convenience కొరకుగూడ నేను అనుట లేదు. మాచ్‌ఖండ్ ఒరిస్సాలో ఉన్నది. కాబట్టి అది కూడ మనకు అక్కరలేదు. ఇదంతా కూడ సంప్రదింపులవలన పరిష్కరించుకో వలసియున్నది. బళ్లారిపట్నం మనకు రావలసియున్నది. అక్కడివారంతా కూడ ఆంధ్రలో చేరుటకు ఎక్కువ ప్రయత్నంచేస్తున్నారు. కొల్లేరు విషయంలో మనం కొంతవరకు నష్టపోయినాము. మేము ఆంధ్రరాష్ట్రంలో చేరము, మాకు చేరుటకు ఇష్టంలేదు అనేవారిని బలవంతగా తీసుకొనివచ్చి మన రాష్ట్రంలో చేర్చు కొనుటవలన మనకు ఏమి సుఖము ? వెంటనే ఒక Boundary Commission ను నియమించి బళ్ళారి, పర్లాకిమిడి మొదలయిన, ముఖ్యమైన సమస్యలను పరిష్కరించాలని ఈ సందర్భంలో నేను మనవిచేయుచున్నాను.

ఏమైనప్పటికిన్ని "మేము ఆ రాష్ట్రంలోచేరము, ఇక్కడనే వుంటాము" అనేవాళ్లను తీసుకువచ్చి ఇంకొక రాష్ట్రంలో చేర్చి, బాధపెట్టడంకంటె వారు ఏ రాష్ట్రంలో ఉండాలనుకుంటున్నారో ఆరాష్ట్రంలోనే ఉంచినట్లయితే బాగుం టుంది. లేకపోతే వారిని అనేక బాధలు పెట్టినవారము అవుతాము. మద్రా

సులో తెలుగుప్రజలు చాలామంది ఉండిపోయినారు. అక్కడఉన్న తెలుగు ప్రజలస్థితి బాగావున్నదా ? లేదా ? అనే విషయమునుగురించి ఆలోచించవలసి యున్నది. ఈ విషయమును Zonal Councils లోకి తీసుకుంటే మంచిదే. ఆ Zonal Councils లో కూడ ఏవిధంగా పరిష్కారం జరుగుతున్నదో తెలియదు. దక్షిణప్రదేశ్ మొత్తంమీద అక్కడి ప్రతినిధులు ఉంటారు కనుక న్యాయమైన పంథాలో వారి చదువువిషయంలోను, ఉద్యోగముల విషయంలోను సౌకర్యములు కలుగ జేస్తారు. కొంతమందిని అక్కడదిపలి పెట్టిరావలసిన అగత్యం కలిగినది కనుక వారివిషయమై ప్రత్యేక బాధ్యత వహించవలసిన అవసరం ఎంతైనా వున్నది. ఈ Zonal councils ఏర్పాటుచేసినందుకు మరకు ఏయేరాష్ట్రములతో సంబంధం వున్నదో ఆయా Zonal Councils ప్రతిదానిలోనూకూడ మన ప్రతినిధులను పిలువవలసి వుంటుందనుకుంటాను. ఇప్పుడు ఈ councils లోనేకాకుండా ఒరిస్సాలో కూడా కొన్నిసమస్యలను పరిష్కారంచేయడానికిగాను దానిలో కూడ మన represen_tation ఉన్నట్లయితే కొంతవరకు లాభిస్తుంది. ఇంతటితో నేను ముగిస్తున్నాను.

Mr. SPEAKER :—The House will now adjourn and meet again at 5 p.m. this day.

The House then adjourned.

AFTER 5 P.M.

IV MESSAGE FROM THE GOVERNOR

Re : Andhra Purchase Tax Bill, 1956.

MR. SPEAKER —I have to announce to the House that the following message dated 29th March 1956 has been received from the Governor of Andhra :

" In pursuance of Article 207(1) of the Constitution of India, I, Chandulal Madhavlal Trivedi, Governor of Andhra hereby give my recommendation to the introduction in the Legislative Assembly of the Andhra General Purchase Tax Bill, 1956 and in pursuance of clause (3) of the said Article I also recommend to the Assembly the consideration of the said Bill."

SRI P. SUNDARAYYA:—అధ్యక్షా, మన క్రొత్త rules ప్రకారం ఈ విధంగా ప్రతిపర్యాయము message చదవాల్సిన అవసరంలేదు. ఆబిల్లులోనే The necessary sanction is obtained from the Governor అని క్రింద print చేస్తే సరిపోతుంది. పార్లమెంటులోకూడా అదేపద్ధతిలో జరుగుతున్నది. ప్రతి

money బిల్లులోను ప్రతి financial బిల్లులోను The previous sanction of the President is obtained అని అక్కడ print చేస్తారు. That is enough.

MR. SPEAKER :—I shall look into it If our rule says so, I shall adopt that method.

SRI P SUNDARAYYA :—Even if the rule does not say so specifically the Parliamentary practice can be adopted here.

MR. SPEAKER .—We have the rules now.

SRI P. SUNDARAYYA .—No, the rules might not have been specifically saying that ; but the practice is that.

MR SPEAKER .—Can we go against our own rules ?

SRI P. SUNDARAYYA :—In our rules I do not think there is anything against it.

MR. SPEAKER :—The power vesting in the Speaker to make rules or amend rules or modify rules, I think, is gone, once we have made rules.

SRI P. SUNDARAYYA :—Apart from this question of rules being made......

MR, SPEAKER :—How can we vary those rules ?

MR. P. SUNDARAYYA :—This is a practice that is required under the Constitution ; and under the same Constitution the Parliament of India is adopting the procedure. There is no specific rule as far as I can remember, and if there is one, it should be automatically introduced in our rules. But as far as I remember there is no specific rule which states that the President's message should be read for every Bill like this. But the general practice in Parliament is, for any money Bill or any financial Bill, on the Bill itself, when it is published by the Parliament office itself, or in the Gazette itself, it is published that the necessary recommendation has been obtained. That is enough, without reading the whole Message.

2nd April 1956]

MR. SPEAKER :—Do you mean to say, that when once the Governor permits publication (hereafter the publication shall be with the permission of the Speaker).

SRI P. SUNDARAYYA :—Yes.

MR. SPEAKER :—Under the rules the publication of the Bill shall be made with the consent of the Speaker.

SRI P. SUNDARAYYA :—When the Minister brings the Bill for publication to the Speaker, then he has automatically to bring the Governor's recommendation also, and only after that the Speaker can allow it to be published.

MR. SPEAKER :—So your point is, instead of reading the whole Message it is enough if a mention is made that the Governor's sanction has been granted to it.

SRI P. SUNDARAYYA :—Yes, in the Bill ; I mean, when the Bill is published you can write it on the Bill itself.

MR SPEAKER :—All right, I shall look into it.

V GOVERNMENT BILL.

THE ANDHRA GENERAL PURCHASE TAX BILL, 1956.

THE HON. SRI D. SANJIVAYYA :—Mr. Speaker, Sir, I beg to introduce the Andhra General Purchase Tax Bill, 1956 and move that the Bill be taken into consideration at once.

ఆంధ్రరాష్ట్రం అవతరించినప్పటికికూడా ఆంధ్రదేశంలో యీ అమ్మకం పన్ను విధానం ఏవిధంగా వున్నది అనేటటువంటి విషయాన్నిగూర్చి పలుచోట్ల, ముఖ్యంగా శాసనసభలో విమర్శలు వస్తున్నాయి. ఈ అమ్మకం పన్నువసూలు విధానానికి ఏర్పాటుచేయబడినటువంటి పరిపాలనాయంత్రాంగాన్ని పటిష్టంచేయడానికి ఎటువంటి చర్యలు తీసుకొన్నట్లయితే ప్రభుత్వానికి సక్రమంగా న్యాయమైనటువంటిపద్ధతులలో రావలసినటువంటి ఆదాయం రావడానికి అవకాశం వుంటుందనేటటువంటి విషయానికికూడా చాల సూచనలు చేయబడ్డాయి. అంతేకాకుండా వర్తకంలో ఉన్నటువంటివారు వ్యాపారస్థులైనవారికి multipoint tax అనేదిచాల కష్టతరంగా, దుర్భరంగావున్నది. చిన్నచిన్న వ్యాపారస్థులు అందరికికూడా దానికి సంబంధించిటువంటి లెక్కలన్నీ ఏర్పాటుచేసుకోడానికి చాల అవస్థగావున్నది. ఒకేచోట

Sri D. Sanjivayya] [2nd April 1956

ఈ పన్ను విధించినట్లయితే బాగుంటుందని వ్యాపారస్థులుకూడా ప్రభుత్వానికి తెలియచేస్తూ వచ్చారు. ముఖ్యంగా శాసనసభలో ఉన్నటువంటివారు వర్తకంలో ప్రావీణ్యం గడించినటువంటి శ్రీ జాలయ్యగారు ఇక్కడేవున్నారు. వారుకూడా శాసనసభలో single point tax పెట్టాలని పదేపదే చెబుతూవచ్చారు. ఆ కారణంచేత ఏవస్తువులమీద అయితే single point tax వేయడానికి అవకాశం ఉంటుందో అటువంటి వస్తువులమీదనైనా ఈ single point tax వేస్తే బాగుంటుందేమోననే ఆలోచన హెచ్చుగా ఉన్నది. ఏమైనప్పటికి ఈ అమ్మకం పన్ను విధానాన్ని సమగ్రంగా పరిశీలించి ఒక నివేదికను సమర్పించే నిమిత్తం ప్రత్యేకంగా ఒక సంఘాన్ని నియమించారు. ఆ సంఘంవారు ఈ విషయంలో పరిశీలన జరుపుతున్నారు. Single point tax విషయమై త్వరలో ఒక నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వం ఆ సంఘంవారిని కోరినారు. ఈ విషయం సభ్యులంతా పరీక్షచేసి సిఫార్సులు యేమిటో ప్రభుత్వానికి తెలియజేయండి. మీ సిఫార్సులుకూడా తెలియజేసిన తరువాత ప్రభుత్వం ఇందుకు సంబంధించినటువంటి చట్టాన్నికూడా రూపొందింపచేయాలని అనుకొంటున్నది, అని సంఘంవారిని అడుగగా వారు వెంటనే యీ సమస్యను పరిశీలించడానికి సంబంధించిన సిఫార్సులు చేసినారు. వారు చేసినటువంటి సిఫార్సులలో ఒక చిన్న మార్పుతప్ప మిగతా వాటన్నిటిని యీ బిల్లులో రూపొందింపజేసినాము. వారు చేసినటువంటి సిఫార్సులలో raw jute మీద 1 రూపాయికి 9 పైసలు పన్నువేయాలని చెప్పినా 3 పైసలకే తగ్గించవలసిన పరిస్థితి యేర్పడింది తగ్గించవలసిన పరిస్థితి ఎందుకు ఏర్పడిందోకూడా ఇప్పుడు తెలియజేయవలసిన అవసరం వున్నది. ఈ బిల్లును శాసనసభలో ప్రతిపాదించుటకు ముందుగానే భారతదేశ అధ్యక్షుల ఆమోదానికి పంపవలసి వుంటుంది. అందువల్ల ప్రెసిడెంటుగారికి అది ముందే తెలియజేశాము. All India Taxation Enquiry Committee వారి రిపోర్టులో jute మీద మూడుపైసలుమాత్రమే పన్నువేయవలెనని వారు సిఫార్సుచేశారు. ఆ తరువాత భారతప్రభుత్వమువారుకూడ యీ విషయములో పన్నువేయాలని అనుకొన్నారో లేక ఇతరత్రా యీ విషయములో కొంత ప్రత్యేకత చూపాలని అనుకొన్నారో ఇది మూడుపైసలకు తగ్గించాలని సిఫార్సుచేశారు. అందువల్ల దీన్ని తగ్గించడమే తప్ప మరోవిధంగా కాదు. Taxation Enquiry Committee వాళ్లు దీనికి మూడు పైసలకంటే ఎక్కువ వేయకూడదని అన్నారు. ఎందుకంటే దీనికి international importance ఉన్నది. ఈ jute మీద భారతదేశము ఇతర దేశాలమీద ఆధారపడుతున్నది. మొన్నటివరకుకూడా East Pakistan నుంచి jute తీసుకొంటూ వుండినామనేది అందరికి తెలిసిన విషయమే. Jute Mills ఇండియాలో ఉన్నాయి గాని Jute పండించేటటువంటి ప్రాంతాలు ఇతర

దేశాలలో ఉన్నాయి. ఆ కారణంచేత ఇక్కడ ఉండేటటువంటి jute కు మనము ఎక్కువ ప్రోత్సాహం ఇవ్వాలనే అభిప్రాయంతో వారు దీన్ని మూడుపైసలకు తగ్గించాలని కోరారు. ఆ విధంగా మనము తగ్గించినాము. ఇంక ఇతరత్రా ఏమి మార్పులులేవు. అసలు purchase tax అనేటటువంటిది ఇక్కడ పెట్టినాము. ఇప్పుడు బియ్యము ఉన్నదనుకోండి. ఈ బియ్యాన్ని agriculturists నుంచి కొనినతరువాత జరిగిన first sale కు, General Sales Tax Act క్రింద exemption ఉన్నది. అక్కడ tax కట్టడం లేదు. కొన్నతరువాత దానిని ఇతర రాష్ట్రాలకో, ఇతరదేశాలకో ఎగుమతిచేస్తే అప్పుడుకూడ ఆ tax తప్పిపోతుంది. అందువల్ల ముఖ్యంగా export అయ్యేటటువంటి commodities మీద మనము యీ purchase tax అనేది పెట్టి వసూలుచేసినట్లయితే ప్రభుత్వానికి రావలసిన ఆదాయము తప్పకుండా వస్తుంది. కాబట్టి ఆ వుద్దేశంతో దీనిని purchase tax గా మార్చినాము ఇక ఇందులో ముఖ్యంగా ఆలోచింప దగినటువంటి provisions విశేషంగా ఏమిలేవు. ఎందుకంటే, Sales Tax Act లో రెండు provisions ను 'purchase' అనేటటువంటి పదాన్ని మార్చి అన్నీ అట్లే రూపొందింపజేశాము ఆ కారణంచేత ఈ బిల్లుమీద విశేషంగా చర్చలేకుండానే దీన్ని సభవారు ఆమోదిస్తారని నేను ఆశిస్తున్నాను. దీనివలన, ఇప్పుడు మనకు sales tax మీద వచ్చేటటువంటి ఆదాయముగాక, అదనంగా దాదాపు కోటిరూపాయలు రాగలదని ప్రభుత్వము ఆశిస్తున్నది. ప్రస్తుత ఆర్థిక పరిస్థితులలో మనకు ఇటువంటి చర్యను తీసుకోవడం చాలా అవసరమైనటువంటిది. ఈ కోటిరూపాయలతో ఇంకా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగించుకోడానికి అవకాశముంటుందని మనవిచేస్తూ దీనిమీద చర్చ సాగించవలసిందిగా సభ్యులనందరిని కోరుచున్నాను.

SRI P. SUNDARAYYA :—అధ్యక్షా, ఈ Sales Tax Enquiry Committee చేసిన తాత్కాలిక సూచనను అనుసరించి ఈ బిల్లు తెచ్చినామని ప్రభుత్వమువారు అన్నారు. Enquiry Committee లో జరిగిన చర్చలన్నీ ఇక్కడ చెప్పవలసిన అవసరంలేదు. కాని, ఈ తాత్కాలిక సూచనలు చేసేటప్పుడు, కొన్ని సూత్రాలను మినహాయించి కొన్ని సూచనలుచేశాము. ఆ సూచనలను ప్రభుత్వము తమ ఇష్టను వచ్చినట్లుమార్చి, తమకు అనుకూలంగాఉన్నవి తీసుకొని ఇష్టములేనివి వదలిపెట్టేపద్ధతి అవలంబిస్తే ఆ కమిటీపేరు తీసుకోకుండా ఉండడము న్యాయమని చెప్పవలసియుంటుంది. ఆ కమిటీలో చర్చలు జరుగుతూఉన్నప్పుడు, రాష్ట్రము యొక్క అభివృద్ధికొరకై కొంత అదనపుడబ్బు రాబట్టవలసియుంటుంది అనేది దృష్టిలో ఉంచుకోబడింది. రెండవది, ఈ రోజు కొంతమంది వర్తకులు ప్రజల దగ్గరనుంచి వసూలుచేసిన డబ్బును, అంటే తమ లాభాలకు సంబంధించిన డబ్బు

Sri P. Sundarayya] [2nd April 1956

కాదు, ప్రజలనుంచి ప్రభుత్వమునకు రావలసినడబ్బును ప్రజలనుంచి వసూలుచేసి, దానిని ప్రభుత్వానికి చెల్లించకుండా తామే తీసుకొంటున్నారు. ఆ రీతిగా ప్రజలకు, ప్రభుత్వానికి నష్టము కలుగచేసేటటువంటి విధానాన్ని అరికట్టవలసియుంటుంది. ఏఏ పన్నులు తగ్గించాలో, ఏఏ పన్నులు హెచ్చించాలో ఆ సంగతి అటుంచి, ఈ రోజు వసూలుచేసిన పన్నులుకూడ ప్రభుత్వానికి చెల్లించకుండా పోవడమనేది చాలా అన్యాయము. ఇది ఒక నేరముక్రింద తీసుకొని, దీనిని తగ్గించే దానికోసం ప్రయత్నించవలసియుంటుంది. అది ఏ విధంగా, ఏ పద్ధతిలో చేయడమనేది Sales Tax Enquiry Committee వారు ప్రధాన సూత్రంగా పెట్టుకొన్నారు. అనేక స్థలాల్లో, వర్తకులు సంఘాలుగా ఏర్పడి, ఈ రకంగా వసూలుచేసిన డబ్బును ప్రభుత్వానికి చెల్లించకుండా కొంతమంది ప్రయత్నంచేసేదాన్ని అరికట్టడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. వీటన్నింటినీ ఆలోచించి, ప్రభుత్వానికి చెల్లించవలసిన డబ్బు ప్రభుత్వానికి చెల్లించేటట్లు చేయడానికి, ఏమేమి చర్యలు తీసుకోవలెను, అనేదాన్ని దృష్టిలోపెట్టుకొని చర్చిస్తూవచ్చాము. దీన్ని గురించి చర్చిస్తూ తాత్కాలికంగా కొన్ని సూచనలుచేస్తూ ఉన్నాము. ఇప్పుడేదో 3, 4 పదార్థాలు గురించి కొన్ని సూచనలు చేయవచ్చు, రేపు మరల Final report ఇచ్చేటప్పుడు, మరి కొన్ని సూచనలు చేయవచ్చు. కొన్ని వస్తువులను మినహాయించడానికిగాని, కొన్నిటిమీద పన్ను హెచ్చించడానికిగాని లేకపోతే, వసూలు అయినడబ్బును ప్రభుత్వానికి ఖచ్చితంగా చెల్లించేదానికి ఏమిచర్యలు తీసుకోవలసియుంటుందని ఇందుకు ఉద్యోగస్థులకు ఏ విధమైన అధికారాలున్నాయని ఒకవేళ ఆ ఉద్యోగస్థులు ఆ అధికారాలను దుర్వినియోగముచేస్తూఉంటే, ఆ విధంగా దుర్వినియోగం చేయకుండా ఉండేదానికి కావలసిన చర్యలు, వర్తక సంఘాలకు మరి కొన్ని సౌకర్యములు కలుగజేసేదానికికూడ ఆలోచించవలసియున్నది. ఆ విధంగా కొన్ని సూచనలుచేస్తూ రేపు ఒక report పంపిస్తే, ఆ తరువాత విశాలాంధ్ర వస్తున్నదనో, మరే కారణంచేతనో అదంతా మూలవేసేపద్ధతి అనుసరిస్తే ఈ కమిటీ సూచనలు చేయవలసిన అవసరమేమున్నది, అనే అభిప్రాయముకూడ ఒకటివచ్చింది, కాని అలాంటి ప్రమాదం ఏమిఉండదు. మనము సూచనలు చేసినట్లయితే దాన్ని ప్రభుత్వము జాగ్రత్తగా ఆలోచించి సాధ్యమైనంతవరకు అమలు జరపడానికి పూనుకొంటుంది. మాకు ఇతర విషయాలలో ఏ భేదాభిప్రాయాలున్నాకూడ, బియ్యము మొదలగు ప్రజల నిత్యావసరాలమీద అదనంగా కొత్తపన్నుల భారము పడకూడదు అనేదాన్ని మనస్సులో పెట్టుకొని, సాధ్యమై

ంతవరకు ఆ విధంగా ఉండేటట్లుగా ఈ Sales tax విధానం ఉండాలని అనుకొన్నాము. Luxury goods మొదలైన వాటిమీద కాస్త అదనంగాపడినా పరవాలేదు, లేకుంటే అదనంగా ఆదాయంవచ్చే పంటలమీద అదనంగాపడినా పరవాలేదు అనేది దృష్టిలో పెట్టుకొని ఈ పన్నుల విధానాన్ని పరిశీలించాలని పూనుకొన్నాము. అందుచేతనే తాత్కాలికంగా సూచనలు చేసినప్పటికి, ప్రత్యేకించి ఈ రెండింటిని దృష్టిలో పెట్టుకొనే ఇవి చేయడంజరిగింది. ఈ రోజు బియ్యము వడ్లమీద ఒక అణా వెయ్యవచ్చునా లేదా అనే సమస్యవచ్చిందనుకోండి. ఈ రోజు రూపాయికి కానివంతున ఉంటున్నది. అది Multi point గా ఉన్నది గాబట్టి సామాన్యంగా మూడు points ఉండవచ్చుకాని ఏ పరిస్థితులలోను రెండు points కు తక్కువ లేకుండానే పన్ను పడుతూఉన్నది. కొన్ని సందర్భాలలో నాలుగు points పడితే పడవచ్చు అనే విషయాన్ని దృష్టిలో పెట్టుకొని కనీసంగా పడేదాన్ని ఆధారంచేసుకొని ఇది ఆహారసమస్య కాబట్టి, ఈ రోజు కాని Multi point గా ఉన్నట్లయితే రేపు అర్ధణాకన్నా తక్కువలేకుండా Single point ఉండకూడదని అందరము ఏకగ్రీవంగా ఒక అభిప్రాయానికి రావడం జరిగింది. మిరపకాయలు, చింతపండు ఇటువంటి నిత్యప్రజావసరాల మీద పన్నువేయడమనేది విడివిడిగా ఆలోచించవలసిన అవసరంలేదు. అవి తరవాత ఆలోచించుకోవచ్చు. అన్నిటిమీద కూడ మనము పన్నువేస్తే ఇది కేవలం పన్నులువేసే కమిటిగా ఇక్కడ ఉండడంకాదు మనము ఆరంభించిన పని వేరు, చేసేపని ఇంకొకరకంగా అవుతుంది. అయినా ఆ విషయాన్ని వదలివేస్తాము. అందుచేత, ఈ రోజు కొబ్బరి, వడ్లు, ధాన్యం, ఈ మూడింటి విషయంలో, ఉన్నటువంటి multi-point ను single point tax క్రింద మార్చి, అంటే ఇది వరకు కాని multi-point tax గా ఉంటే అది రెండు points గా లెక్కచేసి ఇప్పుడు అర్ధణా single point tax గా వేసుకోవడం జరిగింది. ఇందులో ఏమైనా అదనంగా ఆదాయమువస్తే, ఈరోజు వసూలు అయ్యేటటువంటిది ప్రభుత్వానికి చెల్లించకుండా తీసుకొంటూ ఉంటే దానిని బయటికి లాగేదానికోసం single point tax గా చేసి మరికొంత తనిఖీ చేసేందుకు అవకాశాలు కల్పించి మరికొంత అదనపు ఆదాయము వచ్చేటట్లు చూడాలనుకొన్నాము. తరువాత ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేసేవాళ్లు ఈరోజు పన్ను కట్టకుండా, sales tax ను తప్పుకొని పోతూ ఉన్నారు కాబట్టి, purchase tax క్రింద వసూలు అయ్యే అదనపు మొత్తము ఈ రెండు మొత్తాల క్రిందనే వస్తుంది. అందువల్ల అదనపు భారము మాత్రము ప్రజలకు పడదు, అనే ధోరణిలో మేము దీనిని అంగీకరించడం జరిగింది. తరువాత రైతుకు మామూలుగా వ్యాపారపంటలమీద ఎక్కువ ఆదాయము వచ్చేదానికి అవకాశమున్నది. కనుక పసుపు, jute ఈ రెండు commercial

crops మీద పన్ను వేసినట్లయితే, వీటిని ప్రజలు సాధారణంగా ఇతర ఆహార ధాన్యాలను వాడినంతగా వాడరు కాబట్టి, ఇవి నిత్య ప్రజావసరాలు కాదు. కాబట్టి వారిమీద అంతగా పడదు గనుకను, దీనివల్ల మన అభివృద్ధి ప్రణాళికలకోసం ప్రభుత్వానికి కొంత అదనపు ఆదాయము చేకూరుతుంది గనుకను, పసుపుమీద రూపాయికి ఒక అణా చొప్పున purchase tax వేయవలసిందనిన్నీ, jute మీద కాని వేయవలసిందనిన్నీ సూచించాను. ఈ raw jute మీద మూడు పైసలు (0-0-3) tax వేసే విషయము చర్చించేటప్పుడు చాలా దీర్ఘంగానే చర్చించడము జరిగింది. అసలు మన రాష్ట్రములో jute పంట చాలా తక్కువగా పండుతున్నదని, ఇదిగాక నెల్లిమర్ల, చిట్టివలసలోని మిల్లులుగాని లేకపోతే ఏలూరు, గుంటూరులోని మిల్లులుగాని రాష్ట్రములో పండే jute నే ఉపయోగించడము లేదని నిజానికి మన రాష్ట్రములో పండే పంట చాలదని, అందువల్ల పాకిస్తాన్ నుంచో, లేక యితర రాష్ట్రములనుంచో, అక్కడ పండే యింకొక రకమైన jute మన రాష్ట్రమునకు వస్తే, అది యిది మిశ్రమంచేసి ఉపయోగిస్తున్నారని అన్నారు. ఈ రాష్ట్రములో పండిన jute కొంతవరకు యితర రాష్ట్రములకు ఎగుమతి చేస్తున్నారు. ఆ విధముగా ఎగుమతి అయ్యే jute మీద 0-0-3 చొప్పునగాని 0-1-0 చొప్పున గాని tax వేస్తే యితర రాష్ట్రాలలో ఉన్న jute ను కొనేవారు తక్కువ ధర యిచ్చి కొనడమో, లేకపోతే కొనుగోలు అమ్ముడుపోకుండా ఉంటుందనో ఒక ఆలోచన వచ్చింది. కాని అట్టి ప్రమాదము యేమీ లేదని యీ రోజున మంత్రిగారు చెప్పారు. ఇదిగాక మనదేశములో jute పంట కొంతగా ఉన్నందున దీనిని ఏ పాకిస్తాన్ నుంచో, లేక యింకొక చోటునుంచో కొనుక్కుంటున్నామనికూడ అన్నారు. ఇది మనస్సులో పెట్టుకుని, యీ jute ధరనుంచి రైతుకు యిచ్చే దానిలో కొంత మినహాయించటానికి ప్రయత్నము చేస్తే, jute కు ఒక కనీసరేటు ఉండాలని ఒక ప్రక్కన ఆందోళనచేసి దానికి తగిన చర్య తీసుకోవచ్చు. కాని మొత్తము మీద jute ను ఉపయోగించే పరిశ్రమాధికారులందరు కూడ ఎక్కువ లాభాలు ఆర్జించడమువల్ల పెద్దపెద్ద కంపెనీల చేతులలోనూ, పెద్దపెద్ద సాహుకార్ల చేతులలోనూ, యీ jute అంతా ఉన్నది. కాబట్టి, యీ పన్ను భరించడమనేది అటువంటివారికి ఏమంత కష్టముగా ఉండదు. దీనివల్ల మన విదేశ వ్యాపారమంతా దెబ్బతిని పోతుందనే భయము ఏ మాత్రము ఉండనక్కరలేదు. ఇవి అన్నీ కొత్త సంగతులు కాదు కాబట్టి, అవి అన్నీ తీసుకునివచ్చి కమిటీలో చర్చించడము జరిగింది కాబట్టి యీ jute మీద 0-0-9 అయినా tax వేయకపోతే, యింకా ఏ commercial crop మీద tax వేయాలని ప్రభుత్వము ఉద్దేశిస్తున్నదో చెప్పవలసి యున్నది. ఆ విధముగా చేయకపోతే మనకు ఏ విధముగాను tax వేయటానికి హక్కు ఉండదు. అది ఒక నీతి, న్యాయము అని, అని

పించుకోదు అనే సందర్భము దృష్టిలో పెట్టుకునే మేము జనపనార, పసుపు యివి రెండు వాణిజ్య పంటలు కొబట్టి, యీ రెండింటి మీద అదనపు పన్ను వేయాలని సూచించాము. కాని యీ విధముగా 0-0-3 కంటె అదనపుపన్ను వేయటానికి కేంద్రప్రభుత్వము అంగీకరించడములేదు, ఈ పన్నుసంగతి తిరువాత ఆలోచిద్దాము అని ప్రభుత్వము చెబుతున్నది. ఎందువల్ల వేయకూడదు అని అడిగితే, మనరాష్ట్రములో జనపనార చాలా ముఖ్యమైనపంట, అది విదేశాలకుపోయి మారకము తెస్తున్నది, అందుచేత దానిమీద అదనపుపన్ను వేయకూడదని, ఒకవేళ వేసినప్పటికిని, 0-0-3 కంటె ఎక్కువగా పన్ను వేయకూడదని, అది ఒక వేద వాక్యముగా Taxation Enquiry Committee వారుకూడా అన్నారని చెప్పారు. అందువల్లనే ఎక్కువపన్ను వేయటానికి కేంద్రప్రభుత్వము అంగీకరించడములేదని, యిది ఒక కారణముగా ప్రభుత్వము చెబుతున్నది. దీనినిబట్టి Taxation Enquire Committee వారు చెప్పినది ఒక వేదవాక్యముగా భావిస్తున్నారన్న మాట. అయితే వారు చెప్పింది ఎప్పుడు వేదవాక్యము అయింది? అట్లా అయితే ఆ కమిటీవారు చేసిన ప్రతి సూచనగూడా అమలుజరుపుతారా? ప్రభుత్వానికి అనుకూలముగా ఉన్నదంతా తీసుకోవడము, అననుకూలముగా ఉన్నదంతా త్రోసి వేయడము జరిగితే, దీనికి కారణము ఏమిటి? Taxation Enquiry Committee వారు చెప్పారని అడ్డుపెట్టడము సరియైన పద్ధతేనా అని అడుగుతున్నాను. ఈ నాటి శాసనసభలోని అన్నిపార్టీలవారిని, అందులో ప్రతిపక్షములో ఉన్నవారిని గూడ యీ Sales Tax Enquiry Committee లో పెట్టినప్పుడు, ఆ కమిటీ మనరాష్ట్రముయొక్క ఆదాయాన్ని అభివృద్ధిచేసుకోటానికి సూచనలు చేస్తూ, ఈ పన్నును సక్రమంగా ప్రభుత్వానికిచెల్లించే మార్గాలను సూచిస్తూ, అందరూ ఏకగ్రీవముగా ఆమోదించితే, అది అంగీకరించామని ఒకప్రక్కన చెబుతూ, మరొక ప్రక్కన ప్రభుత్వము తమకు యిష్టమువచ్చినవాటికి తమంతట తాము మార్పులు చేస్తూ, బిల్లును తెస్తే, యీ మార్పులకుగూడ సమాధానము చెప్పవలసింది మేమేనా? రేపుప్రొద్దున ప్రజలు అడిగితే, యీ పన్ను వేయటానికి కమ్యూనిస్టుపార్టీ వారుకూడ ఒప్పుకున్నారని చెప్పటానికా? ధనవంతులమీద, ఎక్కువగా ఆదాయము వచ్చే వారిమీద యీ పన్ను పడకుండా వుండటానికి యీ మార్పులు చేస్తున్నారు. ప్రభుత్వము Jute మీద 0-0-9 వేయటానికి అంగీకరించకపోతే, చక్కెరమీద మాత్రము 0-1-3 పన్ను వేయడము ఏవిధముగా సమర్థనీయము? లేదా పసుపు మీద 0-1-0 వేయుటము ఏవిధముగా సమర్థనీయమో చెప్పండి. ఈ పన్నును గురించిన బిల్లును యిక్కడ ప్యాసుచేసి, అది వసూలుచేయటానికి ప్రజలవద్దకు ఏ ముఖము పెట్టుకుని ప్రభుత్వము పోగలదు? ప్రజలు అడిగితే ఏమని సమాధానము చెప్పగలదు? పసుపు నిత్యావసరాలకు ఉపయోగించేది కాబట్టి

Sri P. Sundarayya] [2nd April 1956

దానిమీద యిదివరకు ఉన్న పన్నే ఉన్నదిగాని, దానిని ఎక్కువ చేయలేదు, కాని రావలసిన పన్నుమాత్రము ఖచ్చితముగా వసూలు చేయటానికి పద్ధతినిమాత్రమే మేము ఆలోచించాము. వేరే యేమీ చేయలేదు అని చెప్పవచ్చును, కాని రాష్ట్రములో ఎక్కువ ఆదాయము వచ్చేవి, ఎక్కువ లాభాలు గడించిపెట్టేవి, వాటిమీద మాత్రము ఎక్కువగా వేశాము అని చెప్పటానికి వీలుగా, యిదివరకు ఉన్నదాన్ని యీరోజున ప్రభుత్వము తగ్గించివేస్తే, యీ సమస్యను ఏవిధముగా పరిష్కరించగలరు అని ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. Jute మీద. ఎంత ఆదాయము వస్తుంది, ఎంత మినహాయించబోతారు, అనేదికాదు యిక్కడ ప్రశ్న. ఆ సిద్ధాంతమును ప్రభుత్వము ఎప్పుడైతే వదలివేస్తున్నారో, ప్రభుత్వము ఏముఖముతో యిది న్యాయము అని చెప్పి, ప్రజలవద్దకువెళ్ళి యీ పన్నును సమర్థించండి అని అడగగలరు? కాబట్టి యీ విషయాలు అన్నీ దృష్టిలోపెట్టుకొని, యిప్పటికైనా ప్రభుత్వముచేసిన సూచన మార్చుకుంటే మంచిది. లేకపోతే యీ బిల్లును వాపసుతీసుకుని వెళ్లండి అని మేము గట్టిగా చెప్పవలసివస్తున్నది. ప్రభుత్వము మార్చకపోతే,యిక ఆ Sales Tax Committeeలో మేము ఉంటే ప్రయోజనముగా ఉంటుందా, న్యాయముగా వుంటుందా అనేసంగతి మేము ఆలోచించుకోవలసిన పరిస్థితి యేర్పడుతున్నది. అందులో మేము ఉండి ప్రయోజనములేదు, న్యాయముకాదు అని మేము చెప్పవలసివస్తున్నది. లేదా, ప్రభుత్వానికి మెజారిటీ వున్నది. దీన్ని మేము మా మెజారిటీతో ప్యాసు చేసుకుంటామని అంటే, దానికి మేము చేయగలిగింది యేమీలేదు. కాని మేము యేమీచేయలేకపోయాము. మెజారిటీ ప్యాసుచేసింది అని యిక్కడ సభలో ఉపన్యాసాలు చేసినట్లు రేపుప్రొద్దున ప్రజలకుగూడా చెప్పవచ్చు. అయితే యీ బిల్లునుగురించి కమిటీలో మేము ఉన్నాము కాబట్టి దీన్ని యిప్పుడు ప్యాసుచేస్తే, దానికి బాధ్యత అంతా కమిటీదే అయి ఉంటుంది కమిటీలో ఉన్న అన్ని పార్టీలవారిమీద కూడ ఆ బాధ్యత వుంటుంది. కాని యీబిల్లు విషయములో ప్రభుత్వముచేసేది అంతా చూస్తే, యీపన్ను ధనవంతుల మీద పడకుండాచేస్తేమాత్రము అది యేవిధముగాను సమర్థనీయముకాదు అని నేను చాలా గట్టిగా చెబుతున్నాను. Jute మీద అదనపుపన్ను వేయటానికి కేంద్ర ప్రభుత్వము అంగీకరించకపోతే యీబిల్లును తీసుకునిరాకుండా అసలు మానివేయండి. కేంద్రప్రభుత్వము jute ముఖ్యమైనది అంటే tobacco మాత్రము ముఖ్యమైనదికాదా? jute విదేశాలకు పోతుందంటే tobacco మాత్రము పోవడములేదా? jute అంత ముఖ్యము, tobacco మాత్రము కాదా? jute ముఖ్యమైనదని బెంగాల్‌కు ఒకకోటి యాభై లక్షలు, అస్సాంకు ఒక యాభైలక్షలు కేంద్రప్రభుత్వం ప్రత్యేకడబ్బుఇస్తున్నది. అదేమాదిరిగా పొగాకుకుకూడా కేంద్రప్రభుత్వంఇస్తున్నదా అంటే అదేమి యివ్వడములేదే! jute మీద కొత్త sales tax వేసుకుంటాము

అంటే వేసుకోటానికి వీలులేదు 0-0-3 మాత్రమే వెయ్యాలి అంతకంటె ఎక్కువ వేయటానికి వీలులేదు అది కేంద్రప్రభుత్వం ఒప్పుకోవడము లేదు. అందువల్ల వద్దని చెబుతున్నారు ఏ sales tax వేసిననూ అది రైతుమీద పడవచ్చునంటారుగాని మిల్లు యజమానులమీద పడకూడదు అంటారు. రైతుమీద పడవచ్చునన్నప్పుడు మిల్లు యజమానులమీదమాత్రము ఎందుకు పడకూడదు? రాష్ట్రంలో పండే jute మీద 0-0-3 మాత్రమే పన్ను వేయాలి. అంతకంటె ఎక్కువ వేయటానికి వీలులేదు అని కేంద్రప్రభుత్వం చెబితే ఇక రాష్ట్రములో పన్నులు అన్నీ వేసేది వసూలుచేసే బాధ్యత అంతా కేంద్ర ప్రభుత్వముమీదనే పెట్టండి. రాష్ట్రాలకు అయ్యేఖర్చు అంతావారినే భరించమనండి. అప్పుడు మన జనాభాప్రకారము మనకు అందులో భాగముయివ్వమనండి. దానిని మన రాష్ట్రములో ఖర్చుచేసుకుందాము. ఇటువంటిబండమాత్రమును తెచ్చుకుంటే మంచిది అనుకుంటాను. అంతేకాని మనరాష్ట్రములోపండే పంటలకు ఆదాయముమీద మనము పన్ను వేయటానికి మనకుహక్కులేదు. Excise పన్ను వేయటానికి హక్కులేదు. దానిమీదవద్దు, దీనిమీద వద్దు అనేమాదిరిగా కేంద్రప్రభుత్వం అంటూంటే అది యీప్రభుత్వం అంగీకరిస్తే ఇక మనరాష్ట్రములో దేనిమీదగూడపన్నులువేసేపని లేదన్నమాట. ప్రభుత్వానికి ఇష్టము వచ్చినవాటిమీద పన్నులువేయడము యిష్టములేనివి త్రోసివేయడము యీమాదిరిగా జరిగితే మేము చేయగలిగింది యేమీలేదు. ఇక మేము ప్రజలవద్దకుపోయి యీరోజున ప్రభుత్వము జరిపే విధానము అంతా ఆందోళనతో చెప్పవలసి వస్తుంది. ప్రభుత్వము Sales Tax Enquiry Committee అనవసరము అనుకుంటున్నది గనుక యికమీదట యీ పన్నువిషయములో కేంద్రప్రభుత్వాన్ని సంప్రదించి పన్ను వేసుకోవచ్చునని నేను గట్టిగా చెప్పవలసి వస్తున్నది. చక్కెరమీద యీ రోజున 0-0-3 multi point sales tax వేస్తున్నారు. 0-1-3 tax వేయటానికి కమిటీలో చర్చ జరిగినప్పుడు చాలా తర్జనభర్జనలు జరిగినవి. చర్చల సందర్భములో ఒక అణా ఉంటేచాలు ప్రస్తుతమునకు, తరువాత కావాలంటే ఎక్కువచేసుకోవచ్చు అని చర్చ వచ్చింది. ఏమైనప్పటికినీ చక్కెర మనము దినము కాఫీలోగాని, టీలోగాని ప్రతిదినము వాడుకుంటూ ఉండే వస్తువుకాబట్టి డబ్బు ఉన్నవారు చక్కెర ఎక్కువగా వాడకుంటారు. డబ్బులేని పేదవాళ్లు బెల్లం ఉపయోగించుకుంటారు. Sugar factory యజమానులు మధ్యవర్తకముచేసేవారు లాభాలు సంపాదించుకుంటున్నారు. అయినప్పటికినీ చక్కెరమీద యిది single point క్రింద 0-1-3 పన్ను వేసినప్పటికినీ ఫరవాలేదు అనే ధోరణికూడ కమిటీచర్చలో వచ్చింది. తరువాత యిక్కడ శాసనసభలో మరల కొంతదూరము ఆలోచించి 0-1-3 బదులు 0-1-0 కు తగ్గకుండాచేస్తే భాగావుంటుంది- అని

Sri P. Sundarayya] [2nd April 1956

న్యాయముగాకూడ వుంటుందని ఆలోచించి మంత్రివర్గానికి తెలియజేసి యీ విషయము పునరాలోచనచేద్దామని అనుకున్నాము. నా ఉద్దేశములో చక్కెరమీద 0-1-3 కంటే 0-1-0 ఉంటేనే బాగావుంటుంది అనుకుంటున్నాను. చక్కెరమీద 0-1-0 కానివ్వండి పసుపుమీద 0-1-0 కానివ్వండి లేకపోతే Single point taxation మీద, 0-0-6 అనిగాని వీటిలన్నింటిని గురించి చెప్పినప్పుడు, యీ సూచనలన్నీ కమిటీలో మేము అంగీకరించినమాట నిజమే. కారణము ఏమిటంటే, ఇవి నిత్యము వాడుకునే వస్తువులు కాబట్టి వీటిమీద అధికపు పన్నుపడదు, ఎక్కువగా ఆదాయమువచ్చే commercial crops మీద యింకా యితరములమీద కొంతవరకు పన్ను పడినప్పటికినీ, ఎక్కువ ఆదాయము వచ్చేవారు యీ పన్ను భరించకతప్పదుఅనే సూత్రమును దృష్టిలో పెట్టుకొని మేము అందరము కమిటీలో ఏకాభిప్రాయానికి వచ్చాము అంతేకాని ఉద్యోగస్థులు ఒకప్రక్కన, కాంగ్రెసు ప్రతినిధులు మరొకప్రక్కన, కమ్యూనిస్టు ప్రతినిధులు, యింకా అన్ని పార్టీలవారు కూర్చొని యీ సమస్యను బాగా ఆలోచించి పన్నులు వేసేటప్పుడు, అవి ఖచ్చితముగా వసూలుచేసే సందర్భములో మేము ఏకాభిప్రాయానికి వచ్చామని అంటే, ఆ సూత్రాన్నిబట్టే వచ్చాము, కాని ప్రభుత్వము ఆ సూత్రమును భగ్నము చేయటానికి Jute మీద మేము 0-0-9 వేయాలని అనుకుంటే, దానిని మరల 0-0-3 చేస్తే, దానికి మేము సమ్మతించముఅని మరొక పర్యాయము ప్రభుత్వానికి ఖచ్చితముగా చెప్పవలసి ఉంటున్నది. కాబట్టి యిప్పటికైనా ప్రభుత్వము కేంద్రప్రభుత్వానికి వ్రాసి, Jute మీద 0-0-9 చేయుటానికి తయారైతే Proceed అనండి లేకపోతే యీ బిల్లును మానివేయండి కేంద్రప్రభుత్వానికి వ్రాయలేము, వ్రాసినను కేంద్రప్రభుత్వము ఒప్పుకోదు, మేము వారిని ఒప్పించలేము అని ఒకవేళ ప్రభుత్వము అభిప్రాయపడి, యీ బిల్లుతో proceed అయ్యేటట్లయితే, బిల్లులో కమిటీగురించి మాత్రము పేర్కొనవద్దని అంటున్నాను. ఎందుకంటే, ఇందులో కమిటీకి జోక్యము లేదు. కమిటీవారి సూచనలు తోసివేయబడ్డవి. ప్రభుత్వము వేరేసూచనలుచేసి తనకుఉన్న మెజారిటీతో యీ బిల్లును పాసుచేశారు అని అయినా ప్రజలకు తెలియనియ్యండి. ఏ సూత్రాన్నిబట్టి అయితే కమిటీవారు సూచనలు చేశారో, ఆ సూత్రాన్ని భగ్నముచేసి, మేము కమిటీలోచేసిన సూచనలను త్రోసివేసి, వేరేసూచనలు ప్రభుత్వము చేసినప్పుడు. వాటిని మేము అంగీకరించే పరిస్థితిలోలేము. ప్రభుత్వానికి యిష్టమువచ్చినట్లు ప్రభుత్వము చేసుకోవచ్చును, దానికి కమిటీవారిని బాధ్యులుగా చేయడము న్యాయంకాదు. ప్రభుత్వానికి అది నీతి అనిపించుకోదు అని మేము మరొకసారి స్పష్టముగా చెప్పవలసివచ్చింది. కమిటీవారు చేసిన సూచనలను త్రోసిపుచ్చి, ప్రభుత్వము ఏ మార్గము అవలంబించినను సరే, అది పాసుకావడముఅనేది మెజారిటీ అభిప్రాయముమీద ఆధారపడిఉంటుంది.

Registration గూర్చి Committee లో వచ్చిన చర్చలలో, Registration చేసుకోవలసిందే అన్నారు. Single point అన్నప్పుడు, ప్రతి Dealer కూడా 10 వేల రూపాయిలలోపలనే వర్తకం చేస్తున్నానని తప్పించుకోడానికి వీలులేకుండా, ప్రతి Dealer కూడా register చేసుకోవలసియుంటుంది. వసూలు చేసినపన్నులు కట్టకుండా చేసేఅవకతవకలు, registersలో registrationవిషయం లేకపోవడం ఇన్నిచిక్కులు కనబడుతున్నాయి. మాకు ఇంతవఱకూ వచ్చిన సాక్ష్యాన్నిబట్టి వర్తకులు కానివ్వండి. ఇతరులు కానివ్వండి ఈ Registration ఎక్కువ చేయవలసియుంటుందన్నారు. ఆ సూచన అందులో చేస్తున్నారు. Committee లో మాత్రం ఈ registration అనేది దాదాపు ఉచితంగా ఎవరడిగినా దాన్ని కాదనకుండా ఉచితంగా ఇవ్వాలని సూచించారు. తప్పుడు address ఇచ్చి మోసం చేయకుండా bonafide గా ఉండడంకోసం Register చేసుకోవాలంటే నాకేమీ అభ్యంతరంలేదు. కాని By such fee as may be prescribed అని క్లాజు 7 (2) ఉన్నది. ఆ కాగితాలు అచ్చువేయడానికి, post ఖర్చులకుఅయ్యే charges కోసమైతే ఏ అర్ధరూపాయో పెడితే నాకేమీ అభ్యంతరంలేదుగాని, By such fee అనిచెప్పి ఇది మరల ఆదాయంవచ్చే మార్గంగా, ఎవరంటే వారు register చేసుకోడానికి అడ్డుగా తయారైతే అది Committee ఉద్దేశ్యంకాదు. ఈ Rules frame చేసేటప్పుడు ఈ Fee ఎంత ఉండాలనే సంగతిగురించి కాని, దానిలోఉన్న చిక్కులనుగురించి ప్రభుత్వం చాలా ఉదారంగా ఉండవలసియుంటుంది.

The Hon. Sri D. SANJIVAYYA :—Clause 7 (8).

"Nothing contained in the foregoing provisions of this section shall apply to such petty dealers or any class thereof, as may be specified in the rules made by the State Government in this behalf." అని ఉన్నది.

SRI P. SUNDARAYYA:—అది ఉండనుకోండి. చిన్న చిన్న Dealers Registrtion లేకుండానే చేసుకోవచ్చునని అంటున్నారు. నేను ప్రభుత్వానికిచ్చే సలహా ఏమిటంటే మీరుచేయదలచుకున్నదేదో మనస్సులో పెట్టుకుని కూర్చోకుండా అది నిర్దిష్టంగా బిల్లులోనే పెడితే బాగుంటుంది.

THE HON. DR. B. GOPALA REDDI:—మార్పు చెయ్యాలంటే మళ్ళీ బిల్లంతో amend చేస్తూకూర్చోవాలి.

Mr. SPEAKER :—The rules will come here by way of a resolution.

[2nd April 1956

The Hon. Dr. B. GOPALA REDDI :—They will have to be approved by the House.

SRI P. SUNDARAYYA:—They need not be approved by the House.

The Hon. SRI D. SANJIVAYYA : Clause 4 (5) Proviso : లో

"Provided that no such rules shall come into force unless they are approved by a resolution of the Legislative Assembly." అని ఉన్నది.

SRI P. SUNDARAYYA :—అది Petty Dealers ని గురించేకాదు ఇతర Dealers ని గురించికూడా, దాళారీలను కూడ register చేయబోతున్నాం. Commission agents ని కూడా Register చేయవలసి వస్తోంది. Commission agent లు, దళారులు పన్ను తప్పించుకోడానికి అనేక పద్ధతులున్నాయి కాబట్టి, వాళ్లనుకూడా register చెయ్యాలని Committee అభిప్రాయపడింద నేమాట నిజం. Committee, registration కావాలని ఒక ప్రక్క కోరుతూ, ఎవరుకోరినా వాటిని grant చెయ్యాలని చెప్పింది. అల్లా లేకపోయినట్లయితే కొంతమంది కొత్తగా వ్యాపారంచేయదలచుకున్న వాళ్లకి కొన్ని నష్టాలు కల్గుతాయి. అటువంటి ప్రమాదాలు కల్గకుండా ఉదారంగా ఉండవలసియుంటుంది. Rules Frame చేసేటప్పుడు చాలా జాగ్రతగా ఉండవలసి యుంటుంది. ఉద్యోగస్థులకు కూడా తగిన హెచ్చరిక చేయవలసి యుంటుందన్న సంగతి మీదృష్టికి తీసుకువస్తున్నాను. మా మిత్రులు కొందరు బిల్లునుగురించి కొన్ని సందేహాలు వెలిబుచ్చారు. అభిమన్యుడు పద్మవ్యూహాన్నికూడా భేదించగలిగాడు కాని, ఈ Sales Tax, దీని Rules ఒక అధ్యయనంచేస్తేతప్ప దానిలోతుపాతులు తెలియవని తోస్తోంది. ఒక చోట ఉన్నదానికి ఇంకోచోట మినహాయింపు, దానికింకోచోట మినహాయింపు, దానికింకొకచోట కలపడం ఈ రకంగా ఈ Sales Tax అంతా Lawyers paradise లాగ కనబడుతోంది, లేక ఉద్యోగస్థుల paradise లాగ ఉందికాని మామూలుగా చదువుకునేవాడికి అది తేలికగా అర్థంకాదు. కొనుగోలు అమ్మకం పన్నును కొనుగోలు పన్నుచేశారు. Multi point నుంచి single point చేశామంటున్నారు. అదనపు పన్నుపడదంటున్నారు. కాని ఇక్కడ paddy and rice అన్నారు. వడ్లు కొన్నప్పుడు ఒక అర్ధణా పడుతుంది. అది బియ్యంగాచేసిన తరువాత మళ్ళీ ఇంకొక అర్ధణాపడుతుంది. మొత్తం అణాఐనది దీన్నిగురించి ఏమి చెబుతారు. కాని sales tax లో ఒక provision ఉంది. వేరుశనగను గురించి చర్చించినప్పుడు ఒకే point మీద పన్నువేస్తున్నారు. వడ్లకూపరలో

యున్నప్పుడు మొదటే అర్ధణా వసూలుచేసిన తరువాత అది బియ్యంగా తయారై అమ్ముడుపోయి తినేవఱకూ మళ్లీ దానిమీద పన్ను వేయకూడదు. ఎక్కడో ఒక stage లో ఇన్నిమాటలకి ఇంత tax పడిందని చెప్పి ఋజువుచేసే బాధ్యత వర్తకునిమీద ఉంటుంది అని దాని అర్థం. నేను ఈ sales tax act sections చదివి, ఏమైనా సవరణ చెయ్యవలసిన అవసరముందా లేదా అని ఇంకా పరిశీలించలేదు. మా మిత్రులను అటువంటి సవరణపెట్టమన్నాం

The Hon. Sri D. SANJIVAYYA :—క్లాజు 11 లో

"The provisions of the Madras General Sales Tax Act, 1939 (Madras Act IX of 1939), which are not inconsistent with the foregoing provisions of this Act shall apply *mutatis mutandis* in respect of any matter not specifically provided by this Act." అని ఉన్నది.

SRI P. SUNDARAYYA :—మా మిత్రులు నన్నడిగినప్పుడు ఇలాగే సమాధానం చెప్పాను. అల్లాగే చెప్పేందుకు నాకేమీ అభ్యంతరంలేదు. మేము గోదావరిలో ఈదడం మొదలుపెట్టిన తరువాత మీరు ఒడ్డు మీద నిలుచుని చప్పట్లు కొట్టి, పద్ధతికి మాత్రం రావద్దని చెబుతున్నాను. ఈ రోజున ఈ sales tax bill మీద మాత్రం మీరు ఆ పని చేశారు.

SRI PILLALAMARRI VENKATESWARLU :— ఈ purchase tax ఉన్నచోట sales tax apply కాదు అనేకదా.

THE HON. SRI D. SANJIVAYYA :—paddy నుంచి rice కు convert అవడంలేక ground nut కాని oil గా convert చేయడం అక్కడ ఏ provisions ఉన్నాయో ఇక్కడా అవే ఉన్నాయి. For instance tobacco కాని beedies గా convert చేస్తే, to that extent rebate వస్తుంది. తరువాత appeals, మిగతా provisions అన్నీ చాలా ఉన్నాయి. They will apply to this act.

SRI PILLALAMARRI VENKATESWARLU :—ధాన్యంగా tax వేసిన తరువాత, ధాన్యంనుంచి బియ్యంగా చేసినప్పుడు మళ్ళీ purchase tax పడదు. అది మీరు అంగీకరిస్తే, specify చెయ్యడం మంచిదని నా అభిప్రాయం.

SRI P. SUNDARAYYA :—1939 sales tax ఏ provision క్రింద పడదని మళ్ళీ sales tax commissioner కో, లేక sales tax Minister కో లేక High Court లో నిర్ణయించవలసిన పరిస్థితి లేకుండా బిల్లులో నే పెట్టాలి. మీరు, నేను సంతృప్తి పడితే కాదు. మీరు బిల్లులో పెట్టినదాన్ని చూచి ప్రజలు సంతృప్తి పడాలి. ఇంకొక additional clause, caution కోసం మీరు పెడితే నష్టమేమీ లేదు. ఈ రకంగా ఐతే purchase tax వడ్లమీద పడినప్పుడు, మళ్ళీ బియ్యంగా చేసినప్పుడు పడదు అని ఒక specific provision ఎందుకు పెట్ట కూడదు? ఏదో Mutatis Mutandis అని పదాలుపయోగించి ప్రాణం తీస్తున్నారు.

Mr. SPEAKER :—That is a legal term meaning "So far as it is applicable." They have not got any better term.

SRI P. SUNDARAYYA :—తెలుగులో ఈ చట్టాలన్నీ ఇస్తే అప్పుడు చదువుకొని జాగ్రత్తగా విమర్శించేందుకు వీలుంటుంది. వడ్లమీద ఒక సారి tax వేసిన తరువాత, బియ్యంగా మారిన తరువాత దానిమీద మళ్ళీ పన్ను పడదనే specific provision ఇక్కడ పెట్టడం అవసరం, అనవసరమైన ఆందోళనకు మళ్ళీ తావు ఇవ్వకుండా మీ ఉద్దేశ్యాన్ని స్పష్టంగా ఇక్కడ పెట్టడం సరియైన పద్ధతి కాబట్టి ఆ రీతిగా చేయమని కోరుతున్నాను. అదే రీతిగా 'notwithstanding anything contained in the Madras General sales tax Act 1939 అంటే దానికి Sales Tax Act అంతా చదవలేదని చెప్పి త్రోసి వెయ్యవచ్చును. దానినుంచి ఇంకో అర్థం ఎలా తీయవచ్చును. Madras General Sales Tax Act క్రింద ఇదివరకే వేస్తున్నారు. Notwithstanding that అనకుండా additional purchase tax కూడా వేస్తున్నారని ఒక అర్థం తీయడంకూడా జరుగుతోంది.

అది మీ ఉద్దేశం అవునా కాదా అనే సంగతి నాకు అక్కరలేదు. Sales tax act చదివాను కాబట్టి దాని ఉద్దేశం ఇది అని నాకు తెలియవచ్చు. Discuss చేశాము కాబట్టి అది దీని ఉద్దేశం కాదని చెప్పకుంటూ పోవడం ఎందుకు ?

The Hon. Sri D. SANJIVAYYA :—Clause 12 (2) in section 4, after the word and figures.

> 'the Opium Act, 1878', the words and figures 'and to the sale of purchase of goods to which the Andhra General Purchase Tax Act, 1956, applies' shall be added. అంటే exemption ఉందన్నమాట,

SRI P. SUNDARAYYA :—Exemption లేదనికాదు. నిజమే అనుకోండి. ఈ బిల్లును తెచ్చేటప్పుడు కొంచెం ప్రజలను మనస్సులో పెట్టుకుని ఎంతవరకు వేయదలుచుకున్నారో అంతవరకు వేసి అనవసరమైన గాభరాపడకుండా, లేని బూచిని క్రొత్త బూచిగా చూపించే పద్ధతిలో taxation bills తీసుకువస్తే మీరు ఏ ఉద్దేశ్యంతో తెచ్చారో అది నెరవేరకుండా అనవసరమయిన చర్చకు దారి తీస్తుంది. చిన్నప్పుడు ఒక కథ చదువుకున్నాను తెనాలి రామలింగడో, పరమానంద శిష్యులో లేని మహాభారతంలో ఆది పర్వం తీసుకొని రమ్మంటే ఆది పర్వాలం మహాభారం అన్నారట ఏమిటి ఇట్లా అంటానంటే 'ల' ఉందికదా, ఎక్కడయితే నేమి అని చెప్పారట. ఆ క్లాజు ఉంది. ఈ క్లాజు ఉంది. 1878 opium act ఉంది. అని ఒకచోట మొదలు పడితే ప్రభుత్వం ఇంతవరకు చేసిన acts అన్నీ చదవాలని పెడితే మామూలు ప్రజలకు అనుమానాలకు కారణమవుతుందని చెబుతున్నాను. Legal గా correct అయినప్పటికి, explanatory note లో పెడితే అనుమానాలకు దారితీయకుండా ఉంటుంది. ముగించేముందు నేను చెప్పేది ఏమిటంటే, మొత్తంగా Sales Tax Enquiry Committee report వచ్చినపుడు మొత్తం దీనిని seriousగా చర్చించవలసి ఉంటుంది అని. చక్కెరమీద ఉన్న tax 0-1-3 నుంచి 0-1-0 కు తగ్గించాలని కోరుచున్నాను. Jute విషయంలో 0-0 9 నుంచి 0-0-8 కి తగ్గించడానికి కాదు. ఇదేరీతిగా చేయదలచుకుంటే ఈ బిల్లును వాపసుతీసుకొని మీ ఇష్టంవచ్చినట్లు చేయవచ్చు. ఏ సూత్రంబట్టి చక్కెర మీద పసుపుమీద 0-1-0 వేయడానికి అంగీకరింపచేయవచ్చునని అన్నామో ఆ పునాదినే మీరు తీసివేస్తున్నారు. అలా తీసివేసినతరువాత పసుపు, చక్కెరమీద పన్ను వేయడానికి న్యాయం, నీతి ఉండదు. దీనినిగురించి మళ్లీ ఆలోచించండి. ఈ రోజునే బిల్లు పూర్తికావలసిన అవసరంలేదు. మీరు ఆలోచించి నిర్ణయానికి రాకుండా proceed అయితే యీ బిల్లును ఏకగ్రీవంగా అంగీకరించడానికి వీలుకాదు. మా పార్టీతరఫున Sales Tax Enquiry Committee లో నేను అంగీకరించినప్పటికి, నిత్య ఆవసరాలమీద కాకుండా luxury articles మీద పన్ను వేయవచ్చుననే సూత్రాన్ని తీసుకున్నా మీరు వేసేపన్ను దానికి భిన్నంగా ఉంది కాబట్టి పరిశ్రమాధికారులమీద పన్ను వేయడానికి మీరు, కేంద్రప్రభుత్వం ఇష్టపడనపుడు ఈ బిల్లుకు మేము పూర్తిగా వ్యతిరేకించవలసివస్తుందని దానిని మంత్రివర్గం serious గా ఆలోచించాలని కోరుతున్నాను.

THE HON. DR. B. GOPALA REDDI :—అధ్యక్షా, సుందరయ్యగారు చెప్పినవిషయాలు చాలా జాగ్రత్తగా విన్నాను. వారిదగ్గరనుంచి వ్యతిరేకత వస్తుందని నేను అనుకోలేదు. వారు చెప్పినపాయింట్లు రెండు, పంచదారవిషయమై

Dr. B. Gopala Reddi] [2nd April 1956

ఒక సలహా చెప్పారు— రు. 0-1-3 కి బదులు రు. 0-1-0 ఉంటే చాలునని సలహామాత్రంగా చెప్పారు. Jute విషయమై తీవ్రమయిన వ్యతిరేకత ప్రకటించారు. మేము చెప్పినట్లు చేయకపోతే బిల్లును వాపసుతీసుకోవాలనికూడా చెబుతున్నారు. ఈ విషయంలో constitutional position కొంచెం అర్థం చేసుకోవాలి ఈ ప్రభుత్వానికి సంబంధించినంతవరకు jute మీద రు. 0-0-9 మాత్రమేకాకుండా రు. 0-1-3 వచ్చినా మాకు సంతోషమే. Cabinet కు సంబంధించినంతవరకు దాని సాధకబాధకాలు ఏమైనా ఉంటే శ్రీకాకుళం విశాఖపట్నం జిల్లాలవాళ్లు చెప్పుకోవచ్చు. కాని మాకు ఏమీ అభ్యంతరంలేదు. రు.0-0-9చొప్పున వేయడానికి మేమువ్యతిరేకులముకాము. Constitutional position ఏమిటంటే— essential goods act క్రింద అనుకుంటాను—ఇటువంటివాటిమీద sales tax వేసినపుడు బిల్లును అసెంబ్లీలో ప్రతిపాదించడానికి ముందే ప్రసిడెంటుగారి అనుమతి కావాలి Act అయినతరువాత తిరిగి ప్రసిడెంటుగారి ఆమోదం కావాలి. ముందుగానే మీరిపోర్టు వస్తుండగానే ప్రసిడెంటుగారి ఆమోదంకోసం వ్రాశాము— ఈమాదిరి enquiry committee వేశాము; వారు పరిశీలనచేసి ఈమాదిరిగా సిఫారసుచేశారు; దానిప్రకారం బిల్లు పెడుతున్నాము అని వారుఅంతా ఆలోచించినపిమ్మట చెప్పింది ఏమిటంటే, jute మీద రు. 0-0-9 వేయడానికి అంగీకరించడానికి వీలులేదు: ఈ విషయమై Taxation Enquiry Committee వారు విపులంగా చర్చించారు. వారి సిఫారుసు ప్రకారంగా మీరు తగ్గించుకోవాలని ఎలాంటి సందేహం లేకుండా ఖచ్చితంగా చెప్పినారు. ఈ స్థితిలో బిల్లు తీసుకురాకుండా కేంద్రప్రభుత్వం తో యుద్ధంచేస్తూ కూర్చోడమా, వారు చెప్పినది ఒప్పుకుని ఈబిల్లు pass చేసుకుని తరువాత మిగిలిన విషయాలు ఆలోచించడమా? ముందు ఈ బిల్లు చేసుకుందామని అనుకున్నాము. అదిగాక jute విషయంలో Taxation Enquiry Committee వారుకాని కేంద్రప్రభుత్వంవారుకాని అన్యాయం చేస్తారని నేను అనుకోడంలేదు. మాకు రు. 0-0-9 వస్తే సంతోషమే. అయినా ఇందులో కూడా ఒకవిషయం ఉంది. ఈనాడు ఆంధ్రదేశంలో jute క్రొత్తగావస్తోంది. ఇంతకుముందు బెంగాలు, బీహారు, ఒరిస్సా అస్సాములో ఉండేది. ఇటీవల శ్రీకాకుళం విశాఖజిల్లాలలో jute వేస్తున్నారు. దాదాపు 5 వేల ఎకరాలుఉంది అనుకుంటాను. ఎక్కువభాగస్వాములు బెంగాలులోను బీహారులోను ఒరిస్సాలోను ఉన్నారు. ఇంతవరకు ఆంధ్రదేశంలో jute కు 0-0-8 కూడా tax పడేది లేదు. రైతులుగా ఉన్నవారు traders కు అమ్మినప్పుడు sales tax లేదు. రైతుల పదార్థంకాబట్టి దానిని కలకత్తాకు పంపినప్పుడు వారిదగ్గరకూడా పన్ను లేదు. ఈనాడు ఉండే పద్ధతిలో jute మీద దమ్మిడీ రావడంలేదు. ఇప్పుడు మొదటి పర్యాయంగా పన్ను వేస్తున్నాము. అందులో 90% ఇతర రాష్ట్రాలలో ఉంది.

ఇటువంటి పరిస్థితులలో మనం ఉన్నపుడు ఇతర రాష్ట్రాలవారు ఏమిచేస్తున్నారనేది చూసుకోకుండా మనంమాత్రం మనయిష్టంవచ్చిన పన్ను jute మీదవేస్తే ప్రయోజనంలేదు. Jute growing provinces అన్నీ కలుసుకుని ఇంత tax వేస్తాము అనుకున్నా అనుకోవచ్చు. లేకపోతే బెంగాలులో ఏమి జరుగుతున్నదో తెలుసుకుని ఆ ప్రకారంగా అయినా చేసుకోవాలి. మన ఇష్టంవచ్చినట్లు మనం రు.0-0-9 వేసి బెంగాలులో రు 0—0—3 వేస్తే, ఒరిస్సాలో అసలు లేకుండాచేస్తే మన jute కు మార్కెట్టే ఉండదు. రైతులు నష్టపడుతారు. ఈ రెండు కారణాల వల్ల jute విషయం కేంద్రప్రభుత్వం తీసుకుంటే బాగుంటుంది అని సూచనచేశారు. Coal, Cotton మొదలయిన ముడిపదార్థాలను Government of India వారు తీసుకుని రు. 0—0—3 పన్నువేస్తే చాలునని సిఫార్సు చేశారు. Taxation Enquiry Committee వారి రిపోర్టులో

"The following goods should be specified in the Central legislation coal, iron and steel, cotton, hides and skins, oilseeds and jute.

The State shall levy only a single point tax at the last stage of sale or purchase of those goods and the rate shall not exceed one quarter of an anna in the rupee, that is, the same rate at which the Central tax will be imposed on these goods in the course of inter-State trade" అని ఉన్నది.

ఖచ్చితంగా రు. 0—0—3 కన్న ఎక్కువ వేయడానికి వీలులేదని చెప్పారు. 127 వ పేజీలో raw jute మీద బెంగాలులో ఏమి జరుగుతున్నదో చర్చించారు. దానిప్రకారం బెంగాలులో 0—0—3 కన్న ఎక్కువ వేయడానికి లేదు. బెంగాలులోవచ్చే 85% jute మీద రు. 0—0—3 కి వారు తగ్గిస్తుంటే మనం రు 0—0—9 వేస్తే మన growers కు ప్రమాదం ఉంటుంది వారు బీదవారా, మహారాజులా అనే point కాదు. శ్రీకాకుళం విశాఖపట్నం జిల్లాలో చాలా పేదరైతులు jute grow చేస్తున్నారు కాని మరొకటిలేదు. ఈరెండు విషయాలు మా మనస్సులో ఉన్నాయి. Taxation Enquiry Committee తీర్మానం ప్రకారం చేయాలనిబెంగాలు, బీహారు, ఒరిస్సాలలో రు. 0—0—3 కన్న ఎక్కువలేకుండాఉంది కనుక మనంకూడా ఎక్కువ వేయడం న్యాయంకాదని అనుకున్నాము మొదటి పర్యాయము jute మీద మనకు tax రాబోతోంది. కలకత్తా export అయే jute మీద ఇతర Provinces చేసినమాదిరి చేయాలని తప్ప మరొకటికాదు. ఈ బిల్లు pass అయినతరువాత కావాలంటే బెంగాలు, బీహారులలో ఏమిజరుగుతున్నదో తెలుసుకోవచ్చు.

ఇప్పుడు ఈ Assembly Session లో ఇది తీసుకొనివచ్చి ఏదో కొంత సంపాదించుకొనే ఉద్దేశమే కాని, ఏ మాత్రం. నష్టపడతాము అనికాదు మీరు చెప్పిన దానిని పూర్తిగా అంగీకరించి ఆ పేరా అంతా మేము Government of India కు పంపినాము. వారిమాదిరిగా చెప్పినారు "ఎటువంటి పరిస్థితులలోనైనా పొగాకుమీద కానీ, అర్గణా, ముక్కాలీ పన్నువేస్తే నేనుకూడా సంతోషించేవాడినే." వారు చెప్పిన ప్రకారం jute మీద రు. 0-0-3 కన్న ఎక్కువ వెయ్యడానికి వీలు కాలేదు కాబట్టి సుందరయ్యగారు దీనిని గురించి వ్యతిరేకత చూపించవలసిన అవసరంలేదు. ఇతర రాష్ట్రాలలో ఏమి జరుగుతున్నదో తెలుసుకొని మనం చర్చలు చేసుకొనవచ్చునని నేను ఉద్దేశపడుతున్నాను.

పంచదార విషయంలో Sales tax రూ 0-1-3 కి ఒప్పుకున్నప్పటికి కూడా రూ. 0-1-0 చెయ్యకూడదా అని అన్నారు. చేయవచ్చును. దీనిలో తప్పేమిలేదు. మద్రాసు ప్రభుత్వంవారు ఈ వారంలో single point sales tax రూ. 0-1-0 వేస్తున్నారు. Multiple point tax రూ. 0-0-8 ఉంచి, చేతులు మారినా రు. 0-0-3 ఇచ్చుకుంటూ రావాలి. ఇదిగాక first sale from the factory అయినపుడు అదనంగా రు. 0-1-0 మాత్రం వేస్తూ ఉన్నారు. ఇదంతా కలిపి రు. 0-1-6 గానీ, రు. 0-1-9 గాని అవుతున్నది. వాటితో compare చేస్తే మనం రు. 0-1-3 ఇస్తున్నాం. దీనితో తృప్తిపడి Subsequent points కు exempt చేస్తామంటే చెయ్యవచ్చును. మద్రాసులో మాదిరి చెయ్యవలెనంటే మాకు ఆక్షేపణ లేదు. అక్కడ మాదిరిగా రు. 0-1-0 చేసి కడమ పాయింట్లలో రు. 0-0-3 ఉండనియ్యండీ అంటే సరే! అక్కరలేదంటే మేము చెప్పినది అట్లా ఉంచండి. మద్రాసు ప్రభుత్వం కన్న ఉదారంగా ఉన్నామని అనిపిస్తున్నది. కాబట్టి ఆ విషయంలో అట్టే వ్యతిరేకించవలసిన అవసరంలేదు. దీనివల్ల పంచదార ధర ఎక్కువైనది. ఫాక్టరీకి నష్టం, Consumers కు నష్టం వస్తున్నదంటే మార్చుకొనవచ్చును. శాశ్వతంగా ఇట్లా ఉంటుందని కాదు. తరువాత మార్చుకొనవచ్చును. రు. 0-0-6, 0-1-0, 0-1-6 కూడా చేసుకొనవచ్చును. తగ్గించుకొనవచ్చును. ఇవన్నీ ఎప్పటికప్పుడు పరిస్థితులనుబట్టి, వ్యవసాయదారుల కష్టనష్టములను గమనించి మార్కెట్టును బట్టి మనం పరిశీలన చేసుకొనవలెను. కాబట్టి ప్రస్తుతం sugar మీద single point Sale tax రు. 0-1-3 ఉంచడం న్యాయమేమో అని అనుకుంటున్నాను, అలాగే jute మీద రు. 0-0-3 వసూలుచేస్తాము. ఇతర రాష్ట్రాలతోనూ, కేంద్ర ప్రభుత్వంతోనూ ఉత్తర ప్రత్యుత్తరములు జరిపి పెంచుకొనవచ్చును ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తత చూపించలేదు. Central Government వారి సిఫార్సు పూర్తిగా ఆమోదించి అమలు చేస్తున్నది. కేంద్ర ప్రభుత్వానికి వ్రాసినాము. దీనిలో రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత ఏమీ లేదని విన్నవిస్తున్నాను.

2nd April 1956]

SRI P. SUNDARAYYA :—రు. 0-0-3 చొప్పున multiple tax, వెయ్యడానికి ఒప్పుకుంటుందా ?

THE HON. DR B. GOPALA REDDI :—Taxation Enquiry Committee సిఫార్సులో Single point Tax ¼ an anna ఉండాలి అన్నారు. బెంగాలులో అలా వేస్తున్నారు. మీరుకూడా అట్లాచెయ్యవలెనని అన్నారు. మనం బెంగాలులో గానీ ఇతర రాష్ట్రాలలో గానీ ఏమి జరుగుతున్నదో తెలుసుకొనవలెను. Taxation Enquiry Committee రిపోర్టు మీదనే ఆధారపడి ఉన్నాము.

* SRI VAVILALA GOPALAKRISHNAYYA :—అధ్యక్షా! Single Point tax వేసే ఉద్దేశంతో ఈ బిల్లు తీసుకొని వచ్చామన్నారు. కమిటీ ఏర్పడినప్పుడు ఆ కమిటీ మొత్తంగా ఇచ్చిన నివేదిక శాసన సభ్యులకుగాని ఇతర పబ్లిక్కుకుగాని తెలియపరచకుండానే ఆ కమిటివారు కొన్ని suggestions ఇచ్చారన్న కారణంతో బిల్లు తీసుకొనరావడం న్యాయముకాదు. ఈ బిల్లు చాలా అవ్యవధిగా తీసుకొనివచ్చారు ఇది చాలా details తో మాముందు పెట్టారు; కాంప్లికేటెడ్‌గా ఉన్నది. కాబట్టి చర్చ చెయ్యవలసి ఉన్నది. సమగ్రంగా ఆలోచించడం అవసరం. మీరు Purchases Tax తీసుకొని వచ్చారు. ఇది వరకు ఒకసారి Sales Tax సవరణ బిల్లు వచ్చినపుడు ముఖ్యమంత్రిగారు మంత్రిగారి దృష్టికి తీసుకొనివచ్చారు. గ్రామాలలో మేము కొనే వస్తువులమీద మా దగ్గర Tax వసూలుచేస్తారు. రూపాయకి 0-0-3 తీసుకొని రసీదు కూడా ఇస్తున్నారు. ఇది Purchase Tax గాని Sales Tax కాదు. ఈ విధంగా పన్నులు తీసుకొనడం సరియైన పద్ధతికాదు. అంటే వారు Vendor-vendee ఇవ్వవచ్చును అన్నారు. కొనుక్కున్నా, అమ్మినా అన్వయిస్తుందని అన్నారు. సేల్సు టాక్సు, పర్చేజ్ టాక్సు కూడా వసూలుచేయవచ్చునని అన్నారు.

THE HON. DR. B. GOPALA REDDI:—ఈవిషయమై 1939 లో రాజగోపాలాచారి గారు Sales Tax Act పెట్టినప్పుడు చాలా విపులమైన చర్చ జరిగింది. అప్పట్లో కాశీశ్వరరావు గారుకూడా ఉన్నారు. Sale అంటే Vendor-Vendee ఈ రెండింటికి అన్వయిస్తుందని అన్నారు.

SRI VAVILALA GOPALAKRISHNAYYA :—Sales tax అంటే saleకు purchase కు అన్వయిస్తున్నప్పుడు ఈ purchase tax bill ఇప్పుడు ఎందుకు తీసుకు రావలసివచ్చిందో నా కర్థంకావటంలేదు. Export వస్తువులమీద వేస్తున్నాం కాబట్టి purchase మీద పడుతుంది, లేకపోతే లేదు అని మంత్రిగారన్నారు. దీనిలో వడ్లకు వేశారు. అమ్మినప్పుడు పన్ను వెయ్యరా ?

Sri Vavilala Gopalakrishnayya] [2nd April 1956

ఇతర రాష్ట్రాలకుపోతే వెయ్యరా ? గ్రామాలకుపోయి dealer ఇతర రాష్ట్రాలకు పోవచ్చును Definition లో వివరములు తీసుకొనిరాలేదు; ఈ బిల్లులో లేవు. External trade కు Internal trade కు ఈ రెండింటికి సరిపోతుందని చెప్పారు. ఇదివరకటి Act దీనికి అన్వయించదు; కనుకనే Supreme Court దీనికి అడ్డుపడింది. ఇక్కడ ధాన్యానికి వసూలు చేస్తే ఆయన అమ్ముకొన వచ్చును. Single point tax ఎక్కడ అమలు జరుగుతుందో నాకు తెలియదు. ఎక్కడ చిక్కబడుతుందో ఆ మొత్తానికి అన్వయిస్తుంది అనే ప్రధాన సూత్రంమీద తీసుకురాబడిందని అన్నారు. Sales tax వసూలు చెయ్యడానికి అవకాశం ఉంటే ఈనాడు purchase tax బిల్లు ఎందుకు వచ్చింది ? ఇతర రాష్ట్రాలకు, పోయేది రాకట్టడం అంటే మీరు ఏర్పాటు చేసుకోవచ్చును. ఈ బిల్లుకు అవసరంలేదు. ఈ రోజున ధరలు విపరీతంగా పెరుగుతున్నవి. ప్రజలు కొనుక్కునే స్థితిలో లేరు. ఇతర Taxes తో కలసి ఇంకా ఎక్కువ అవుతుంది ? Single point tax అంటూ Multi point tax వసూలు చేస్తున్నారు వీటిని తీసుకురావడం ప్రమాదంగా ఉంటుంది. పెద్ద పెద్ద వ్యాపారస్థులవద్ద వసూలు చేస్తామనిఅన్నారు. వెనుకటికి కలకత్తాలో నన్నొక శాలువ కొనడానికి వెళ్లితే రసీదులేకుండా అయితే రూ 26 లు, రసీదు కావాలంటే రూ 33 లు అని అన్నారు నేను సొంతంగా కొనదలంచలేను. రూ 26/-కే ఇస్తే ఇవ్వవచ్చునని అన్నాను ఈ విధంగా account లోకి తీసుకురాకుండా Super tax తప్పించుకోడానికి చేస్తున్నారు. వీటిని అరికట్టవలసిన అవసరంవుంది. ఈ విషయంలో ఒక కమిటీవేసి దాని సిఫార్సులను అమలు చేస్తామని అంటున్నారు. ఆ రిపోర్టు ఏమిటో నాకు తెలియదుకాని ఆ సంఘసభ్యులైన శ్రీ సుందరయ్యగారు కొన్ని వివరము లిచ్చారు.

కనుక మీరు అనుకొన్న understanding కూడా కాదు. ప్రజలకు సంబంధించిన వ్యవహారమూ కాదు. ఆ తరువాత ఏమైనా Sales Tax ఉన్నటువంటి వానికి అన్వయించి అన్నివైపులనుంచి వసూలు చేయడానికి అవకాశం ఉన్నప్పుడు Purchase Tax తీసుకొని రావటానికి అవకాశంలేదు. Single point Tax అంటే మళ్ళీ ఇతర ధాన్యాలమీద Taxes వేయుటానికి వీలుందని చెప్పుతున్నారు. ఈ పరిస్థితులలో మీరు నిజంగా ఆదాయం కావాలని వేస్తున్నామంటారా ఈ బిల్లే అక్కరలేకుండా మీరు ఇదివరకు వేస్తున్నటువంటి Sales Tax ప్రకారమే వేయండి. తర్వాత ఇంకొకటి చెప్పారు. దీంట్లో మళ్ళీ ఏదో మార్పువచ్చిందాన్ని మేము అమలు జరపటమే జరిగినట్లయితే మీరు శాసనసభకు వచ్చినప్పుడు ఆ వాటాన్ని ఆదాయాన్ని సభ్యులందరకు తెలుపవచ్చునని చెప్పుతున్నారు. మనము

Tax ను Rules లోను, rules amendment లోను తీసుకొస్తున్నటువంటి పరిస్థితి Sales Tax విషయంలో ఉంది. అది చాలా ప్రమాదకరమైందని ఇది వరకు నేను చెప్పాను. Act ను Amendment తీసుకొనివస్తే Taxation కు అర్థం ఉంది. కాని Act కు సవరణ తీసుకొనిరానక్కరలేదు. ఒక Notification కు Ratification కావాలనే అభిప్రాయంతోటి శాసనసభకు తీసుకొనివచ్చి అమలు జరిపిన తర్వాత ఎప్పుడు సమావేశమవుతుందో అప్పటికి 15 రోజులలోగా దీన్ని తీసుకురావటం జరిగితే ఈ లోగా చాల పరిస్థితి జరిగిపోతుంది. కనుక దానిమీద Legislative control మాత్రం ఉందని చెప్పడానికికూడా ఏమీలేదు. Ratification మాత్రంఉంది కాని control మాత్రంలేదని నేను మనవిచేస్తున్నాను. అందువల్లనే ఈ పరిస్థితిలోనే ఈ పూటే ఈ బిల్లు ప్యాసుకావాలనే ప్రయత్నం చేసినట్లు కనబడుతుంది. Notice మాకు ఈ వేళ ఇచ్చారు. Bill 28 వ తారీఖున publish అయినవి. పంపటం జరిగింది, 29 వ తారీఖున. ఆ విధంగా నేమన్నా time చాలలేదు. పైగా ఇది పోనీ, Rules కోసమే సామాన్యంగా మనం కూర్చొనటమెందుకు, ఒకవేళ అవసరమైతే చేస్తామంటే ఇది చాలా complicated గా ఉంది. అనుకున్నటువంటి notes అంతాకూడా, మాకు కూడా అనుమానంగాను, complicated గాను ఉంది. ఇప్పుడు అసెంబ్లీలో కూర్చున్నతరువాత notes మాకు అందించారు. కనీసం వీటినన్నిటినీ digest చేసుకోవాలికదా! Digest చేసుకొని complications ను అర్థంచేసుకోవాలి కదా! వీటినన్నిటినిగురించి అన్వయించేటట్లు మీరు ఈ పూట discussion తెస్తామంటారా? Amendments ను కూడా పంపకపోవటానికి కారణం అదే.

Mr. SPEAKER :—There are a good number of amendments before me.

SRI VAVILALA GOPALAKRISHNAYYA :—లేవని చెప్పలేదు. కొందరు పంపించారని చెప్పాను. కాని మాకు అసలీపూటరావనీ, ఈవేళ general discussion జరిగిన తర్వాత ఇంకొకరోజుకు ఇది వస్తుందనే వదంతి ఒకటి వినబడ్డది. లేదా ఇది పోతే Select Committee కి కూడా పంపిస్తారేమో అన్నటువంటి వదంతులున్నాయి.

Mr. SPEAKER :—There are no motions for referring the Bill to the Select Committee or for circulation before me. So either throw it out or accept it.

[2nd April 1956

SRI VAVILALA GOPALAKRISHNAYYA :—అందువల్లనే, ఆ పరిస్థితి వస్తుందనే మేము పంపించడానికి బదులు గవర్నమెంటే పంపించవచ్చు. మా కాలాంటి సంఘటనలుకూడా జరిగిఉన్నవి. గవర్నమెంటేమో select committee కి పంపించాలన్న సమయంలో మేము సాధారణంగా "Dilatory motion" గా select committee కి పంపించమంటే, దీనిని Opposition వారు select committee కి పంపమని అడిగారు గనుక ఆ విధంగాపంపిస్తే ఈ credit వాళ్లకుపోతుంది. ఎందుకొచ్చింది అని rushthrough చేసినటువంటి పరిస్థితులున్నాయి. అందువల్ల వాళ్ళే తీసుకొని వస్తారేమో ననుకొంటూ మన మెందుకు ఆ Dilatory motion న్ను తీసుకురావడం అని, పంపలేదు. అందువల్ల నేను మనవిచేసేది, అన్ని పరిస్థితులనుబట్టి ఆలోచించుకొంటే ఈ బిల్లు ఈవేళ consideration stage లోకి తీసుకోవాలి లేకపోతే oppose చేస్తున్నామని మనవి చేస్తున్నాను.

SRI T. JALAYYA :—అధ్యక్షా, ఈ కొనుగోలు పన్ను బిల్లును గవర్నమెంటువారు తీసుకొచ్చినందుకు చిన్న వర్తకులు, మధ్యరకపు వర్తకుల తరఫున నేను వారిని అభినంధిస్తున్నాను. ముఖ్యంగా మొత్తం population లో వీా votingలో కూడా 40 మంది పెద్దవారుంటే, 25, 30 మంది మధ్యరకపు వర్తకులున్నారు. మన రాష్ట్రంలో అటువంటి వాళ్లకు ఈ sales tax పెద్ద గడబంధకమై, వారి వర్తకము నశించి, వారి వృత్తికూడా కూలిపోయి వాళ్లు ఎంతో వేదనపడుతున్నారు. ముఖ్యంగా sales tax కట్టలేక కాదు. ఆఫీసర్లు పెట్టే కష్టాలకు వారు గురై చాల కష్టపడుతున్నారు. Single point sales tax చేసినట్లయితే ఏ పెద్దవాడి మీదో పడి, ఈ మిగతా వర్తకులు సుఖంగా ఉండగలరనే అభిప్రాయంతోనే గవర్నమెంటుకు సంవత్సరంనుంచి ఎన్నో లెక్కలు వగైరాలు ఇస్తూఉంటే ఈమధ్య కమిటీని ఏర్పాటు చేశారు. ఈమధ్య కమిటీవారుకూడా సమగ్రంగా విచారించి tentative గా, తాత్కాలికంగా ఈ single point sales tax చేయటానికి సిఫారస్సు చేసినందులకు వారినికూడా నేను అభినందిస్తున్నాను. ముఖ్యంగా గవర్నమెంటు చేసేదేమిటంటే, మన రాష్ట్రంలో మొత్తం పంట యావత్తుకూడా 310,68,00,000 రూపాయల సరకు పండుతుంది. అన్ని వస్తువులు కలిపి, అందులో ఒక ధాన్యం విషయంలోనే 106,00,31,087 రూపాయల పంటే పండుతుంది. దీనిమీద ఇది వరకు multi-point tax ప్రకారం ఉన్న లెక్కలు చూచినట్లయితే ఒక్క కొని ఒక్కకోట [illegible] చేసినప్పటికీకూడా కోటి రూపాయాలు వసూలు అవుతుంటేవి. అయితే ఒక [illegible] మన State [illegible]త్తంమీద 57 లక్షల రూపాయలు

మాత్రమే ఇదివరకు వసూలయ్యేవి. ఒక single point మీదే కోటి రూపాయలు వసూలు కావడానికి వీలుంటే multi point tax పెట్టినప్పటికికూడా 57 లక్షల రూపాయలు మాత్రమే వసూలవుతూ ఉంది. ఈ వసూలు కాకపోవటంవల్ల వర్తకులు ఎగగొట్టుతున్నారని ప్రతివారూ ఒక ఊతపదంగా మాట్లాడుతుంటే సబబు అయిన మాటకాదేమో అని నాకు తోస్తుంది. ఇటు గవర్నమెంటుగానీ, అటు కాంగ్రెసు సభ్యులుగానీ, ప్రతివాళ్ళూకూడా వర్తకులు ఎగగొట్టుతున్నారు అని ఒకవాదు తప్ప ఇంకేమీ కనబడటంలేదు. ముఖ్యంగా మన ఉద్యోగస్థుడు ఎంత న్యాయంగా పరిశీలిస్తున్నాడు, ఏమి చేస్తున్నాడు అని విచారించే నాధుడు లేడు. Act లో మనం కొన్ని సందులు పెట్టుకొన్నందువల్ల officer లకి వర్తకులమీద మర్యాదలేకుండా, వర్తకుడిమీద లోపము కనబరుస్తూ వారు భృతిని సంపాదించుకొంటున్నారు. Sales tax department లో attender ఉద్యోగం లభిస్తే వాడు సంవత్సరానికి 10 వేలు రూపాయలు సమకూర్చుకొంటున్నాడు. జమాను ఉద్యోగం దొరికితే 10 వేల రూపాయలు సంపాదించుకొంటున్నాడు. కనుక ఇటువంటి లోపాలన్నీ పెట్టుకొని వర్తకులను నిందించవద్దని నా ప్రార్థన. ముఖ్యంగా నేను చెప్పేదేమిటంటే single point మూలాన ఏమవుతుందంటే, ఇప్పుడు పెద్ద మొత్తం 106 కోట్ల రూపాయలసరకు ధాన్యం 450-బిల్లుల మీద work అయిపోతుంది. ఈ multi point పెట్టి ఈ 25 వందలమంది ఉద్యోగస్థులను కాపాడే దానికంటే ఈ 450 మంది వర్తకుల మీద జాగ్రత్తగా చూచేటట్లయితే మూడు కోట్ల రూపాయలు ఒక్క ధాన్యంమీదనే వసూలు అవుతుంది. అయితే ఆ జాగ్రత్త మటుకు గవర్నమెంటువారు నిజాయితీపరులైన officers ను వేసి జాగ్రత్తతో కఠినంగా వసూలు చేసినట్లయితే బిల్లులేకుండా సంచిని ఎత్తుకొనిపోయే వర్తకుడిని spot మీద అరెస్టుచేసి ఆ సరకును Government లో కలుపుకోవాల్సిందే. అటువంటి తప్పుచేసిన officer ను కూడా on the spot లో జెయిల్లో పెట్టడానికి ఉత్తరువులు చేస్తేనే తప్ప ఉభయత్రా అటువర్తకుడికి, ఇటు officerకు భయం ఉంటేనే కానీ, tax సరిగా వసూలు కాదు. మీరు ఎన్ని point లు అయినా పెట్టండి, ఎన్ని Act లు అయినా పెట్టండి. మీరు చేసిన Act లు యావత్తూకూడా, మావర్తకులు మేము మా ఇంట్లో కూర్చొని defence ఆలోచిస్తారని అంటారు.

ఈ లోపము అంతాకూడా ఆఫీసర్లవల్లనే వస్తున్నది. నిజాయితీగల ఆఫీసర్లను వేసుకొని, పన్నులు జాగ్రత్తగా వసూలుచేసుకుంటుంటే బాగుంటుంది అని నేను మనవిచేస్తున్నాను. ఈ సింగిల్ పాయింటు సేల్సుటాక్సు చాలా ఉత్తమమైనదని, జాగ్రత్తగా వసూలుచేసేపద్ధతి అమలుజరుపమని కోరుతున్నాను. జిల్లాలవారీగా కమిటీలువేసి, గేట్లు పెట్టిస్తేతప్ప మాకు డబ్బు పన్నుంగా వసూలు కాదు. ఆ ఆఫీసర్లను

Sri T. Jalayya] [2nd April 1956

కూడా శిక్షించే సాంప్రదాయము ఉంటె బాగా వసూలు అవుతుందని చెబుతున్నాను. జిల్లాకు ఒక మోటారువాను కొంత staff ను ఇస్తే జాగ్రత్తగా చూచి దానిని వసూలుచేస్తారు 20 వేల రూపాయిలు మోటరువాన్‌కు అవుతుంధి. 20 వేల రూపాయిలు staff కు సంవత్సరమునకు అవుతుంది. 8 కోట్లరూపాయిలు మనకు ఆదాయము వచ్చేప్పుడు 40 వేల రూపాయిలు ఖర్చుపెట్టినట్లయితే అది లెక్కలోది కాదు. ఒక C.T.O, ఒక D.C.T.O పెట్టి ఒకజమాను వుంచేచాలు వారు పెట్రోలు చేస్తూవుంటారు. తనిఖీచేస్తుంటారు. ఈ విధంగాచేస్తే ప్రభుత్వ బొక్కసం నిండడానికి అవకాశమువున్నది. 27 కోట్ల, 50 లక్షలరూపాయిలు సరకు బయటరాష్ట్రములనుండి మనరాష్ట్రమునకు వస్తున్నది. మనరాష్ట్రమునుండి 28 కోట్ల 30 లక్షల రూపాయిలసరకు ఇతరరాష్ట్రములకు పోతున్నది. ఈ 28 కోట్ల 30 లక్షల రూపాయిలసరకుమీద మనము ఎప్పుడుఅయితే purchase tax పెట్టామో, దానిమీద పన్ను మనకు ఆటోమెటిక్‌గా వస్తుంది. 27 కోట్ల 50 లక్షల రూపాయల import కు కూడా మనం tax వేస్తే 72 లక్షలరూపాయిలు దానిమీద వసూలు అవుతుంది వేగన్లలోనుంచి సరకు దిగేప్పుడే, ఆ కొనుగోలు దారువద్దవున్న రసీదునుబట్టి వెంటనే పన్ను వసూలుచేయాలి. వర్తకుడు దొంగతనం చేస్తున్నాడనే నిందలేకుండా ఈ సదుపాయములన్నీ ప్రభుత్వమువారికి సూచిస్తున్నారు.

సుందరయ్యగారు jute మీద 0-0-9 వేస్తున్నారు, అది చాలా కష్టం అన్నారు. తయారైన గన్నీలమీద 0-0-6 వేసినట్లయితే సుందరయ్యగారు చెప్పినట్లు సరిపోతుందని నా ఉద్దేశ్యము. గన్నీలమీద తగినట్లు పన్నువేసి వసూలుచేయమని కోరుతున్నాను.

ధాన్యం, బియ్యంమీద పన్ను వేసినట్లయితే రైతులకు బాగా దెబ్బతగులుతుంది. ఇప్పటికీ వారు చాలా పన్నులు భరిస్తున్నారు. ధాన్యంమీద పన్నువేస్తే బియ్యం మీద పన్నులేకుండా చేయాలని నేను కోరుతున్నాను.

ఈ అయిదింటిమీద వేసినపన్ను అన్యాయంగా సక్రమంగా వసూలు అయితే, మనకు 4 కోట్ల 34 లక్షల రూపాయిలు ఆదాయమువస్తుంది.

పన్నులు వసూలుచేయడములో ఉద్యోగస్థులదే జవాబుదారిఅని, వారిని గట్టిగా మందలించనిదె ఈ 4 కోట్లలో ఒక్క కోటిరూపాయిలుకూడా చేతికిరావని నేను ఈ శాసనసభలో గట్టిగా చెబుతున్నాను. అందువల్ల ప్రభుత్వంవారు శ్రద్ధవహించి, వారికి దోవలేకుండా రూల్సుచేసి, వాటిని అమలుజరిపి, వర్తకుడియొక్క మర్యాద కాపాడి, వర్తకుడియొక్క మంచిని, ఉద్యోగస్థులయొక్క నీతిని పెంపొందేట్లు చేయుమని కోరుతున్నాను.

తతిమ్మావాటిమీదకూడా మల్టీపాయింటుపన్ను తీసివేసి సింగిలుపాయింటు పన్ను వేసినట్లయితే అదే చాలా మొత్తం వస్తుందని నా అభిప్రాయము. అందువల్ల ప్రభుత్వంవారు, మిగిలినవస్తువులమీద కూడా సింగిలుపాయింటు పన్నువేసి మధ్యరకం వర్తకులకు కష్టంలేకుండా చేయాలని కోరుతూ ఇంతటితో విరమిస్తున్నాను.

Sri A. KALESWARA RAO:—అధ్యక్షమహాశయా, ఈ సేల్సుటాక్సు చట్టం 1937 సంవత్సరములో కాంగ్రెసుప్రభుత్వము యుండగా ప్రారంభించబడింది. ఇది కామధేనువుగా ఎంచబడ్డది. నాగరిక ప్రపంచములో సేల్సుటాక్సు చాలా ప్రధానస్థానం ఆక్రమించినది. ఇప్పుడు దానిని ప్రతిచోటా, కాసీ అని, దమ్మిడీ అని వసూలుచేస్తున్నారు. దీనికొరకు ఎంతోమంది లెక్కలువుంచాలి, అనేక stages లో వసూలుచేస్తారు. దీనివల్ల ప్రభుత్వంవారు తమకు వచ్చేడబ్బును వసూలు చేయుట చేతగాక బాధపడుతున్నారు ఇందులో రెండువిధముల చిక్కువున్నది. వర్తకుడు దుర్మార్గుడని, అవినీతి అని తప్పించుకోవడానికి ప్రయత్నంచేస్తున్నాడు అని ఒక వినాదంచేస్తున్నారు. అది చాలా తప్పు వినాదం. ఉద్యోగస్థులు తప్పులు చేస్తున్నారు. వర్తకులూ తప్పులుచేస్తున్నారు. చాలారోజులనుంచి వర్తకులు, "మాకు సింగిలుపాయింటు సేల్సుటాక్సు వేయవలసినది" అని ఆందోళనచేస్తున్నారు. నేను బెజవాడలో వర్తకులకు ప్రతినిధిని కొబట్టి నాకు ఆ విషయం బాగా తెలుసు. ఆప్రకారం పెట్టినట్లయితే ఉద్యోగస్థులకు వసూలుచేసుకోవడంకూడా తేలిక అవుతుంది. సింగిల్‌పాయింటు సేల్సుటాక్సు విధానాన్ని ఆంధ్రప్రభుత్వంవారు గోపాలరెడ్డిగారి మంత్రివర్గంవారు అంగీకరించి ప్రారంభించినందుకు నేను వారిని అభినందిస్తున్నాను దీనివల్ల మనకు చాలా లాభం ఉన్నది. దానిని పదిచోట్ల వసూలుచేయనక్కరలేదు. ఒక్కచోట వసూలుచేసుకుంటే చాలు. అందువల్ల ఈ బిల్లును అందరూ ఏకగ్రీవంగా బలపరచవలసిందిగా కోరుతున్నాను.

మనము ఒక కమిటీనివేశాము. వారు చేసిన సిఫార్సులే ఇవి. ఇవి అక్రమమైన వేమీ కావు. దీనిని చర్చించుటకు, 4, 5 రోజులు కావలయునని గోపాలకృష్ణయ్యగారు అన్నారు. ఇందు చర్చించవలసిన విషయము ఏమీ ఎక్కువగాలేదు కాబట్టి దీనిని ఈ పూటనే pass చేయవలసినదిగా నేను కోరుతూ ఇంతటితో విరమిస్తున్నాను.

Sri A. VENKATARAMA RAJU:—అధ్యక్షా, ఈ బిల్లులో ఆహార ధాన్యములకు సంబంధించినటువంటి బియ్యం, ధాన్యములమీద ఒకసారి 2 కొనుల చొప్పున వసూలు చేయాలనే మార్పును తీసుకువచ్చామని చెప్పినారు. ఈ సందర్భంలో నేను ఒక వివరణ అడిగినప్పుడు మంత్రిగారు చేసినటువంటి వివరణ సరిగాలేదని మంత్రిగారి దృష్టికి తీసుకొనివస్తున్నాను అందువల్ల అది ధాన్యం రూపంలో ఉన్నప్పుడు ఒకసారి, బియ్యంగా మారిన తరువాత మరొకసారి పన్ను

Sri A. Venkatarama Raju] [2nd April 1956

పడే పరిస్థితులు కలుగుచున్నాయి. అది rebate రూపంలోనో, ఇంకొక విధంగానో సర్దుబాటు చేయడం జరిగింది. అది ప్రభుత్వంవారు స్పష్టపరచక పోయినట్లయితే ధాన్యంమీద, బియ్యంమీదకూడ ఒకే సంకుమీద రెండుసార్లు పన్ను పడేటటువంటి పరిస్థితులు ఏర్పడతాయి.

ధాన్యం రూపంలో ఉండగానో, లేక బియ్యంగా మారిన తరువాతనో ఒకసారి మాత్రం ఈ పన్ను పడేటట్లు చేయడం మంచిదే. ప్రభుత్వంవారు దీనిని గురించి నిర్దుష్టంగా తెలియపరచని చోట్ల ప్రజలంతా కూడ ఒక అభిప్రాయమును కలిగిఉన్నారు. ధాన్యం రూపంలో ఉన్నప్పుడు గాక బియ్యంగా మారిన తరువాత ఈ tax వేసేటటువంటి నిర్దుష్టమైన పద్ధతిని ప్రభుత్వం వారు అవలంభించాలి. చిన్న వర్తకులమీద ఇది మినహాయించబడుతున్నదని మంత్రిగారు చేసినటువంటి సూచనలవల్ల తెలుస్తున్నది. అట్లు చేసినట్లయితే ధాన్యం రూపంలో ఉంచుకొనే రైతాంగమునకు వారంతట వారే స్వయంగా బియ్యంగా మార్చుకొనేటటువంటి సామాన్య కూలీలు దీనినుండి తప్పించుకొనే అవకాశాలున్నాయి. ధాన్యం రూపంలో ఉన్నప్పుడు Single point పడకుండా బియ్యం రూపం దాల్చినప్పుడు మిల్లులదగ్గరే ఒకసారి tax పడేటట్లు చేస్తే బాగుంటుందని నా అభిప్రాయం.

ఇక చక్కెర విషయంలో 5 కౌనులు అనే దానిని సమర్థిస్తూ మంత్రిగారు చెప్పిన సమాధానం నాకు సంతోషమును కల్గించలేదు. మద్రాసులో 5 కౌనులు వేస్తున్నారు. అది బాగానే ఉంది అని మాత్రమే చెప్పినారు. కాని అలా ఎందుకు వేయకూడదో, 5 కౌనులు ఎందుకు వేయాలో చెప్పలేదు. ఇటువంటి అసమర్థనీయమయిన సలహాలనే కమిటీలలో కూడ చెప్పినారనుకొంటున్నాను. వారు చెప్పినటువంటి సలహాలనుబట్టి 5 కౌనులనే ఎందుకు నిర్ణయించినారో నాకు తెలియడంలేదు. ఈ నాడు జాలయ్యగారు దీనిని గురించి ఒక ప్రధానమైన విషయమును చెప్పారు. మనమందరంకూడ దానిని బలపరచాలని నా ఉద్దేశ్యం. గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నప్పటికీ ఈ పన్ను కట్టుటకు సిద్ధంగా ఉన్నప్పుడు, ఇదివరకు అమలులో ఉన్నటువంటి Act లోని లోటికల నన్నింటినీ లెఖ్కలోకి తీసుకొని వారిని అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారు. కొంతమంది ఉద్యోగులు "నీవు Public accounts లో కట్టుటకంటే ఏదో ఒక రకమైన adjustments మన మిరువురము చేసుకొనుటకు ఇష్టపడు. లేనిచో నిన్ను మెలికలలో నొక్కిపెట్టి మరొక 3 సార్లు నీ చేతకట్టించగలను" అని బెదిరించే పరిస్థితులు ఏర్పడతాయి. గత Act లో ఇటువంటి ఇబ్బందులను కలిగించే పరిస్థితులున్నాయి. అందువలన చిన్నవర్తకులు మున్నగువారంతా ఆ ఉద్యోగస్థులతో adjustments కుదుర్చుకొనుటకే ప్రయత్నిస్తున్నారు కాని Straight గా

చెల్లించేస్థితిలో ఎవ్వరూ లేరు. ఈ విషయమును ప్రభుత్వంవారు గుర్తించవలసిన అవసరమున్నదని మనవి చేస్తున్నాను. Rural area లలో చిన్న చిన్న వర్తకులకు నిజమైన accounts తయారుచేసే గుమాస్తాలు పనికివచ్చుటలేదు. 10, 15 సంవత్సరములు అనుభవంఉంది. ఈ Officers తో Percentage adjustments చేయుటకు పనికివచ్చేవాడినే గుమాస్తాగా వేసుకుంటున్నారు, కొన్ని Straight గా ఏ చిన్న వర్తకుడుకూడా accounts maintain చేసే పరిస్థితులులేవు. ఈ పన్ను ప్రభుత్వమునకు చేరకుండా ఆ ఆఫీసరు, వర్తకుడు పంచుకొనే పరిస్థితులున్నవి. ఈ sales tax departments కూడా చాలా అన్యాయంగా ప్రవర్తిస్తున్నాయి. వారికి జీతం ఇవ్వకపోయినాసరే ఆ Department లో ఉద్యోగం చేయుటకు లక్షలాదిజనులు సిద్ధంగా ఉన్నారు. Prohibition వలన, ఈ sales tax department వలన మనకు తక్కువ ఆదాయంవచ్చే పరిస్థితులున్నాయి. మనం పన్నులు వసూలుచేయుటలో ఒక నిర్దుష్టమైన పద్ధతిని అవలంభించాలి. ఇటువంటి ఆదాయలోపం కలుగుటకు కారకులైన ఉద్యోగులమీద జాలయ్యగారు చెప్పినట్లుగా criminal action తీసుకోవాలి. అంతేకాని సామాన్యమైన జురుమానాలవలన ఈ పద్ధతులు చక్కబడవని నేను అభిప్రాయపడుతున్నాను. Jute ను గురించి జాలయ్యగారు చెప్పినదానితో నేను ఏకీభవిస్తున్నాను. దీనిని గురించి కేంద్రప్రభుత్వం ఆమోదించలేదు. కాబట్టి మనరాష్ట్రప్రభుత్వం దానిని ఎక్కువచేయుటకు అవకాశంలేదని మంత్రిగారు చెప్పినారు. దానిని ఇంకొకసారి పరిశీలించవలసిన అవసరమున్నదని నేను అనుకొంటున్నాను. దానిమీద కోపంతెచ్చుకొని ఆ కానీకూడ వేయకుండా చేస్తే, ముక్కాని వేస్తాము లేకపోతే అసలు మానేస్తాము అనేపద్ధతి అవలంభించ నక్కరలేదు. ఒక article ఒక రూపంలో ఉన్నప్పుడు ఒక అర్ధణావేసి ఆ article ఇంకొక రూపంలోకి వచ్చినప్పుడు తిరిగి ఇంకొక అర్ధణా వేయడమనే పద్ధతి అయినాసరే, మరేపద్ధతయినాసరే అవలంభించి రాబట్టుకోడం సక్రమమైనపద్ధతి. ఆ పద్ధతినవలంభించినట్లయితే బాగుంటుందేమో ఆలోచించవలసినదిగా కోరుతూ ఇంతటితో విరమిస్తున్నాను.

SRI V. VISWESWARA RAO :—అధ్యక్షా! చాలాకాలంనుంచి ప్రతిశాసన సభాసమావేశంలోనుకూడ ఈ General Sales Taxను గురించి ఏదో లోటుఉన్నదని చిన్న amendments తీసుకురావడమో, లేకపోతే operation సరిగాలేదనో, ఈ sales tax సరిగా వసూలు కావడంలేదనో amendments తీసుకురావడం, అవన్నీ, అమలుజరపడం జరుగుతూనేఉన్నది. ఆ సందర్భంలో వాటినిగురించి ఆలోచించడంకూడ జరుగుతున్నది. 1939 వ సం॥లో ఈ చట్టమును చేసినారు. తరువాత అనేకపరిస్థితులలో కొన్నిమార్పులు వచ్చినాయి. ఈ Tax evasion దినదినాభివృద్ధి అయిపోతున్నదని చెప్పడం జరుగుతున్నది. ఒక

Sri V. Visweswara Rao] [2nd April 1956

సమగ్రమయిన శాసనం కావాలని మేము కోరినందున "ఒక కమిటీని నియమించాము విచారిస్తున్నాము, ఫలితములు రాబోతున్నాయి" అని చెప్పినారు.

కొన్ని వస్తువులపైన ఈనాడు తాత్కాలికంగా single point taxation జరుగుతున్నది. దీనిని evasion తగ్గిస్తామనే రూపంలో చెప్పడం జరిగింది. అయితే ఈ చట్టం ఆచరణలో ఎంతవరకు సక్రియమైన ఫలితముల నివ్వగలదో చెప్ప లేను. Jute విషయంలో కమిటి ఇచ్చినటువంటి శిఫార్సులను కేంద్ర ప్రభుత్వము నకు తెలియబరచినామని ముఖ్యమంత్రిగారు చెప్పినారు. కాని కేంద్ర ప్రభుత్వం వారు అంగీకరించలేదు. Taxation Enquiry Committee వారుకూడా ఒక కానీకన్నా ఎక్కువ చేయుటకు వీలులేదు, అన్నారు అటు ఒరిస్సా రాష్ట్రంలోను, ఇటు బెంగాలు రాష్ట్రంలోను ఎట్లా జరుగుతున్నదో చూడవలసియున్నది, అక్కడ జరిగే పరిస్థితులను పరిశీలించిన తరువాత పన్నులు వేయవలసిన అవసరం ఉంటుంది. పంచదార విషయంలో మద్రాసులో ఒక multi point sales tax అనేది ఉంటె single point ఒక అణా వుంచారు. ఆ విధంగా పంచదార విషయంలో ఉన్నది పన్నుల విధింపు విషయమై ఆలోచించేటప్పుడు పన్నులు ఉంచాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ప్రారంభించినపుడు దానికి కావలిసిన information సంపాదించు టకు అసంబ్లీ సభ్యులముందు పెట్టడం జరుగుతున్నవి. ఇతర రాష్ట్రములలో ఎట్లా జరుగుతున్నదిఅని కొన్ని points raise చేసినప్పుడు ఆలోచిద్దామనిచెప్పి దానిని తాత్కాలికంగా వాయిదావేయుటకు ప్రయత్నిస్తున్నారు కాని ఆ information మన House ముందుపెట్టి అక్కడి విషయం ఇది అనిచెప్పి స్పష్టంగా విపులీకరించే ధోరణిలో కొంతమంది సభ్యులు లేరు.

ఈనాడు Jute ప్రత్యేకించి ప్రధానమైనటువంటి ముడిసరుకుగా ఉన్నది. మన దేశానికి దానివల్ల డబ్బు రావడం జరుగుతోంది దానివల్ల ప్రత్యేకంగా బెంగాలు రాష్ట్రానికి 1 కోటి 50 లక్షల రూపాయలువరకు లభిస్తోంది. అదే విధంగా మన రాష్ట్రంలో పొగాకు ఉన్నది. పొగాకుమీద excise duty రూపంలో గాని ఇంకా తదితర రూపాలలో గాని కేంద్ర ప్రభుత్వానికి చాలా డబ్బు వస్తున్నది. కాని దానిపైన మనకు మాత్రం ఏ సందర్భంలోకూడా ఎక్కువ రావడం అనేవి జరగడంలేదు. Excise duty పెంచడం అన్నదికూడ జరగడం లేదు. ఏమైనప్పటికినీ ఈనాడు భారతదేశంలో ఉన్నటువంటి Jute పరిశ్రమను రక్షించాలనే ఆలోచన ఉన్నప్పుడు తదితర పరిశ్రమలను కూడా రక్షణ కలుగచేయవలెననే ఆలోచనకూడా ఉన్నదేమోననిపిస్తున్నది. అందువల్ల Taxation Enquiry Committee వారు మూడుపైసలకంటె ఎక్కువపన్ను వేయకూడదనే అభిప్రాయం వెల్లడించారు. ఈ ప్రభుత్వంకూడా అదేవిధంగా

చెయ్యవలసిన అవసరంఉన్నది. ఏమైనప్పటికీకూడా దాని విషయంలో తగ్గించి వేయాలనే ఆలోచన సరైనదికాదని, దానిని పునరాలోచించాలని ముఖ్యమంత్రి గారిని, మంత్రి వర్గాన్నికూడా కోరుతున్నాను. అయితే చట్టంలో చూచినదాని కంటె ఇక్కడ కూర్చుని చదివినప్పుడు మంత్రిగారు 3 సార్లు వివరించినప్పటికి కూడా మళ్ళీ ధర్మసందేహాలు రావడం జరుగుతోంది. మొత్తం బిల్లునుచూచినపుడు 1934 లో sales Tax లాగానే ఈ Tax వుంటుంది అనుకున్నాను. ఆ Tax కాకుండా తిరిగి ఇప్పుడు Purchase Tax అనే పేరుతో single point Tax వస్తోంది ఆ Tax వసూలు చేస్తారు. ఈ single Point Tax వసూలు చేస్తారు. అంటే ఈవిధంగా taxes పెంచుకుంటూ పోతారు గాబోలుననే సందేహం నాకు కలిగింది. నాకు మాత్రమే కాదు. Common గా ఉండేటటువంటి వాళ్ళకందరికికూడా ఈ సందేహం కలుగుతుందని చెప్పుతున్నాను. ఆంధ్ర పత్రిక, ఆంధ్ర ప్రభ విశా లాంధ్ర మొదలైన తెలుగు పత్రికలనేకం ఉన్నాయి. అవన్నికూడా Government పన్నులు పెంచుతున్నాయని, వ్రాసినాయి కాని single tax వేస్తున్నారు. Evasion నుంచి తప్పించుకొంటున్నారు. వ్యాపారస్థులు దానినినుంచి రక్షించ డానికి తీసుకువచ్చారని ఏ పత్రికలలోకూడా వ్రాయలేదు. అదేవిధంగా వార పత్రికలుకూడా వ్రాసినాయి, అంటే ఈ చట్టం పూర్తిగా complicated గా ఉన్న దన్నీ, పాతచట్టాలన్నీ దగ్గర పెట్టుకొన్నప్పటికికూడా ఏఏ clauseలు వర్తిస్తాయి, ఏఏ clause వర్తించవు అని ఆలోచించేటప్పుడు చాలా తికమక పడాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. కనుక అటువంటి పరిస్థితులు రాకుండా అవసరమైతే పాత చట్టంలో ఉన్నటువంటి clause లను దీంట్లో చేర్చి పూర్తి వచ్చేటట్లుగా ఒక చట్టాన్ని వ్రాయడం మంచిది. అంతేగాని ఆ చట్టంలో ఉన్నటువంటి clause లు కొన్ని చోట్ల వర్తిస్తాయి మరికొన్ని చోట్ల వర్తించవు. అట్లాగే Opium Act ఉన్నది ఆ Act ను వర్తింపచేయడానికిగాను ఇంకొక clause ను మేము పెట్టామని ఈ విధంగా గజిబిజిగా ఒక చట్టాన్ని తీసుకురావడమే జరిగితే ఈ గజిబిజిలోనే మళ్లీ కొన్ని సందులుకూడా ఏర్పడడం జరుగుతోంది. దానిద్వారా evasion అనే రూపంలో గాని లేక ఇతర విధాలుగాగాని ఆ చట్టం కోర్టుకు వెళ్ళడం, కోర్టులో నిరూపించడం జరిగితే దానివల్ల మళ్లీ పాతకథే ప్రారంభమవుతుందనే సందేహం నాకు కలుగుతోంది. Lawyers దగ్గరకు పోవడం, కోర్టులకు వెళ్ళితే అక్కడది తిరిగి దీనిని నిర్ణయించాలని చెప్పడం, ఇందులో ఏచట్టాలు వర్తిస్తాయి, sales tax లో ఏఏ provisions ఉన్నాయి, ఏఏ provisions రద్దయిపోయినాయనే తికమకలు ఏవి లేకుండా అవసరమైతే 4,5 రోజులు పొడిగించి సమగ్రమైన రూపంలో ఈ బిల్లును సవరించాలని మంత్రివర్గాన్ని కోరుతూ ఇంతటితో విరమిస్తున్నాను.

[2nd April 1956

SRI G. NARASIMHA MURTY :—అధ్యక్షా, ఈ రోజున కొన్ని ఉత్పత్తుల మీద కొనుగోలు పన్ను విధించేసందర్భంలో మంత్రిగారు ప్రొద్దున మాట్లాడుతూ మన జాతీయ చరిత్రలో ఇవ్వాళ చాల మహత్తరమైన రోజని సెలవిచ్చారు రెండో పంచవర్ష ప్రణాళికకు ఇవ్వాళ working day ప్రారంభం అవుతుంది. కనుక చాల ఉత్కృష్టమైన రోజని శెలవిచ్చారు. ఇదివరకు ఎప్పుడూ పన్ను విధింపబడనటువంటి కొబ్బరికాయపైనకూడా పన్ను విధించడానికి విఘ్నేశ్వర పూజ చేస్తున్నటువంటి మహోత్కృష్టమైన శుభసమయంలో ఆర్థిక మంత్రిగారు పన్నుల విధింపు ప్రారంభించారు. అందువలన ఈ ప్రణాళిక జయప్రదంగా నెరవేరుతుందని నమ్ముతున్నాను. పన్నులు విధించకుండానే దేశాన్ని అభివృద్ధి చేయాలనే వాడను గాను. ఆ విధించడంలోకూడా ఎవరు పన్ను కట్టుకోవడానికి అర్హులో ఎవరికి సమర్థత ఉంటుందో, ఎటువంటి వారికి పన్ను విధించడం న్యాయమో ఆలోచించి పన్ను విధించవలసి ఉన్నది. ఆ పన్ను చెల్లించడంవల్ల నష్టపడి జీవితరంగంలో కష్టాలను అనుభవించవలసిన స్థితి కలిగేవారికి ఏపన్ను అయినా effect కాకుండా చూడడం ప్రభుత్వంయొక్క విస్పష్ట ధర్మమని నేను పదే పదే మనవి చేస్తున్నాను. కొబ్బరికాయల చరిత్రను ప్రభుత్వ దృష్టికి, సోదర సభ్యుల దృష్టికి తీసుకురాదలచుకొన్నాను. ఆంధ్ర జిల్లాలే కాకుండా తెలంగాణా జిల్లాలు కలుపుకొని మొత్తం 20 జిల్లాలలోను తూర్పు గోదావరి జిల్లాలలో అమలాపురం, రాజోలు, కొత్తపేట, అనే మూడు తాలూకాలలోను, శ్రీకాకుళం జిల్లాలో ఉన్నటువంటి ఉద్దానవనం అనేచోట మనరాష్ట్రంలో కొబ్బరికాయల ఉత్పత్తి ఉన్నది. ఇంత విశాలమైన దేశంలో ఒక చిన్న భూభాగంలో మాత్రమే కొబ్బరికాయల ఉత్పత్తి జరుగుతోంది. అటువంటి కొబ్బరిమీద పన్ను వేయకపోతే ప్రభుత్వానికి ఏమి ఇబ్బంది వచ్చిందని అడుగుతున్నాను. ఉద్దానవనంలోని పరిస్థితులేమిటో నాకు తెలియవు గాని, central delta లో ఉన్నటువంటి పరిస్థితులు కొన్ని మంత్రిగారి దృష్టికి తేదలచుకొన్నాను. రాయలసీమ మొదలైన ప్రాంతాలలో జనాభా చదరపు మైలుకు 11 గురు అయితే central delta లో చదరపు మైలుకు 16 గురు జనాభా నివసిస్తున్నారు. ఇక్కడ ఒక్కొక్క రైతుకు 50 ఎకరాలు, 100 ఎకరాలు వేలకు తరబడి ఎకరాలు ఉన్నట్లయితే అక్కడ ఒక్కొక్క రైతుకు ఎకరము, ½ ఎకరము. అందులో ముఖ్యంగా కొబ్బరితోట ½ ఎకరము ఉంటుంది. రాజోలు తాలూకాలో చెట్లు లెక్క, 10 చెట్లు కొన్నట్లు, 10 చెట్లు అమ్మినట్లు, 50 చెట్లు కొన్నట్లు, 50 చెట్లు అమ్మినట్లు లెక్క. ఈవిధంగా లెక్కగా ఉన్న చిన్నచిన్న భాగాలలో ఉన్నటువంటి వారందరికి జీవనోపాధిగా మాత్రం ఈ 3 తాలుకాల కొబ్బరి తోటలు వినియోగపడుతున్నాయి. ఎక్కడో 10 మంది రైతులనుమినహాయించినట్లయితే మిగతా వారందరూకూడా కొబ్బరిచెట్లను జీవనోపాధిగా ఉపయోగించుకొని బ్రతుకుతున్నారు.

మా జిల్లాలో ఉన్నటువంటి హరిజనులలో ప్రతి హరిజనుల ఇంటిదగ్గరకూడా అతనికి స్వంత ఇల్లు ఉన్నట్లయితే 4 చెట్లు, 2 చెట్లు, 3 చెట్లు ఉంటాయి. ఈ చెట్లనుంచి 12 నెలలలో 500 కొబ్బరికాయలు, 1000 కొబ్బరికాయలు వస్తాయి. ఇవి అమ్ముకుంటుంటే కొనుగోలు పన్ను విధించుతామని అంటున్నారు కొనుగోలుదారులు వర్తకులు వచ్చి కొబ్బరి కాయమీద ఇంత పన్ను ఉన్నది, అందుచేత కొబ్బరికాయ ధర 100 రూపాయలు ఉంటే 10 రూ॥లు పన్ను పడింది, కనుక 10 రూపాయలు మినహాయించి 90 రూపాయలే ఇస్తాను అంటాడు. అయితే ఈ ఆసామి 1000 కొబ్బరికాయలు ఒకేసారి అమ్ముకోడు. 100 కాయలు దింపు పడుతుంది. దింపు అంటె నెలకొకసారి చెట్ల నుంచి తీస్తారు. 100 కాయలు పడతాయి. 100 కాయలు పడితే 10 రూ॥లకు అమ్ముకుందామనే టప్పటికి అందులో ఇతనికి 1 రూపాయి పోతుంది. ఆ విధంగా ఆ 9 రూపాగలతోటి నెల జీవితం గడవాలి. ఈ విధంగా పేద కుటుంబాలను నష్ట పెట్టేటటువంటి ఈ స్వల్పమైనటువంటి కొబ్బరి కాయమీద ఆ పన్ను వేయకపోతే ప్రభుత్వానికి ఏమి నష్టంవచ్చిందని అడుగుతున్నాను. నిజంగా ఇది కొనుగోలు ప్రశ్నే అయినట్లయితే రైతుకు ఏ విధంగాను ఇది effect కాదనే నిశ్చలమైన అభిప్రాయం ప్రభుత్వానికి ఉన్నట్లయితే ఇంతకంటె లక్షలు, కోట్లు ఆదాయంవచ్చే ప్రత్తి, వేరుసెనగ మొదలైనటువంటి వాటిమీద పన్నులు ఎందుకు వెయ్యరు అని ఆర్థిక మంత్రిగారిని ప్రశ్నిస్తున్నాను.

THE HON. DR. B. GOPALA REDDI :—ప్రత్తి, వేరుసెనగమీద ఇదివరకే purchase tax ఉన్నది. దేనినీ వదలలేదు.

SRI G. NARASIMHA MURTY :—పన్ను విధించక తప్పదని మంత్రిగారికి అభిప్రాయం ఉన్నట్లయితే ఈ కొనుగోలు వర్తకుల చేతులలో లేకుండా పేద రైతుల దగ్గర కొబ్బరికాయలను ఏ నెలకానెల కొనుక్కొని వాళ్ళకే ఆ 10 రూ॥లు ఇవ్వడానికి అవకాశం కల్పించేలాగ 10 లక్షల రూపాయల పెట్టుబడితో ఒక్క కొనుగోలు సంస్థను ప్రభుత్వం ఏర్పాటుచేసి ధర నిర్ణయించినట్లయితే ఈ వర్తకులవల్ల చిన్న రైతులకు ఇబ్బంది కలుగదు. వారికి సక్రమమైన ధర వస్తుంది. అందుచేత అటువంటి ఏర్పాటు చేయవలసిందని నేను మనవి చేస్తున్నాను.

ఎంత సేపు జూచినా, అక్కడేదో భాగ్యవంతమైన ప్రదేశమనేటటువంటి అభిప్రాయము ఏర్పాటు చేసుకొన్నారు. ఆ ప్రాంతాలలో ఉండేటటువంటి ఇబ్బందులను గురించి ఎన్నిసార్లు చెప్పినప్పటికీ, మన ప్రభుత్వము ఇంతవరకు ఒక సూచన కూడా అమలులోకి తీసుకురావడానికి ప్రయత్నం చేయకుండా ఉన్నది. ఈ విషయమై ప్రభుత్వము శ్రద్ధ వహించి కొబ్బరికాయలపై పన్ను తప్పించవలెనని,

ఒకవేళ అది విధించేటట్లయితే, దాన్ని ప్రభుత్వమే కొని, చిన్న రైతులకు కలిగే టటువంటి ఇబ్బందులను తొలగించి వారికి సౌకర్యము కలుగజేయవలెనని కోరుతూ, ఈ అవకాశమిచ్చినందుకు అధ్యక్షులవారికి నా కృతజ్ఞతను తెలియజేస్తున్నాను.

SRI L. LAKSHMANA DAS:—అధ్యక్షా, ఈనాడు ప్రభుత్వము తీసుకొని వచ్చిన ఈ ప్రతిపాదనను నేను బలపరుస్తున్నాను. ముఖ్యంగా మన సుందరయ్యగారు jute విషయంలో చెప్పుతూ "మేము మూడు కొనులు విధించమని చెప్పితే, ఢిల్లీ ప్రభుత్వము ఒక కొని విధిస్తున్నామని చెప్పారు, కాబట్టి మేము దీన్ని అంగీకరించము" అని చెప్పడం చాలా ఆశ్చర్యం కలిగించింది. Jute గురించి ఒక విషయము తెలుసుకోవాలని సుందరయ్యగారిని, తదితర మిత్రులనుకూడ కోరుతున్నాను. ఇప్పుడు దేశములోవున్న పరిస్థితులనుబట్టి మనము ఈ పన్ను వేయవలసిన పరిస్థితి ఉన్నది కాబట్టి ఈ పన్నులను అంగీకరిస్తున్నాము సామాన్యంగా ఇవన్నీ వ్యవసాయదారులమీద పడేపన్నులు అని మనవిచేస్తున్నాను. ఆ విషయము తెలుసుకోవలెనని కోరుతున్నాను. Jute శ్రీకాకుళం, విశాఖపట్టణం జిల్లాలలో అధికంగా ఉన్నది. ఈ పంట కేవలం పై రాష్ట్రములో ఉన్న కొనుగోలుదారుయొక్క దయాదాక్షిణ్యాలపైన ఆధారపడియున్నది. అక్కడ రైతాంగం వాళ్లమీద ఆధారపడివున్నదనే విషయం తెలుసుకోవాలని నేను కోరుతున్నాను. శ్రీకాకుళం, విశాఖపట్టణంజిల్లాలలో పండే jute అంత మంచిది కాదు. అందుచేత నే వాళ్లు పాకిస్థాన్‌నుంచో లేకుంటే Bengal నుంచో, లేక ఒరిస్సాలో అధికంగా ఉంటే అక్కడనో ఇది కొనుక్కుంటూ ఉండబట్టి రెండు మూడు సంవత్సరాలలో మా జిల్లాలో కొద్దికోట్లు నష్టము కలిగినది. ఇంకను ఈ jute కొనుక్కోడానికి ఎవరు కూడ ప్రయత్నం చేయలేదు. అది అభివృద్ధి కావడానికి ఆ ప్రాంతములలో వాతావరణం బాగా ఉన్నది. కాబట్టి అభివృద్ధిపొందవలసిన పరిస్థితులలో పన్ను విధించడం అంత మంచిది కాకపోయినా, అది ఇతర రాష్ట్రాలకు ఆ పన్ను పోతున్నది. గనుకను, ఇప్పుడు యీ దేశంలో, ముఖ్యంగా మన రాష్ట్రములో, మనకు ధనము చాలా అవసరం కనుకను, ఈ విషయంలో ఎవరికీకూడ భేదాభిప్రాయాలు లేకుండా మనమందరము అంగీకరిస్తున్నాము. అందుచేత ఇది ఒక కొని వేశారు అనుకోకుండా ఈ పద్ధతిని మనము అంగీకరిస్తూ; 1, 2 సంవత్సరాలు దీని ఫలితాలు ఏవిధంగా ఉంటాయో తెలుసుకొని తరువాత, అవసరమైతే, చర్చించి ఏదైనా మార్పు చేసుకో వచ్చును, లేక ఆ juteను consume చేయడానికి factory కట్టుకోడానికి ప్రయత్నం చేయవచ్చును. అందుచేత మూడు కొనులు విధించలేదు కాబట్టి దీన్ని అంగీకరించడం లేదు అనడం పొరబాటు. ముఖ్యంగా యీ సలహా యిచ్చినందుకు పట్టాభిరామరావు కమిటీకి నేను వందనములు అర్పిస్తున్నాను. చాలా మంచి సలహాలు ఇచ్చారు.

ప్రభుత్వానికి కావలసిన ధనము వసూలుచేయడంలో, ఇవి చాలా బాగున్నాయి. వర్తకుల registration పద్ధతి పెట్టడం చాలా మంచిది అయితే ఈ సందర్భంలో నేనుమాత్రం ఒక సూచన చేయదలచుకొన్నాను ఈ sales tax విషయంలోగాని purchase tax విషయంలోగాని, వర్తకులయొక్క, ఉద్యోగస్థులయొక్క, సహకార సానుభూతి మూలాన మనకు హెచ్చురాబడి రావలసిన అవసరమున్నది. దేశాభివృద్ధికిగాను, ఈ పన్నును ఎంతో కష్టముతో ప్రజానీకము భరిస్తున్నది గనుక, యీ పన్నులను మనము సక్రమముగా వసూలుచేసి ప్రభుత్వానికి ఇచ్చి, దేశాన్ని అభివృద్ధిచేసుకొందామనే తలంపుతో ఈ రెండు వర్గాలు పూనుకొంటే ఇప్పుడున్న sales tax అంతకు రెండింతలు రావడానికి వీలుంటుంది. అందుచేత ఉద్యోగస్థులుగాని, వ్యాపారస్థులుగాని ముఖ్యంగా దేశాభివృద్ధినే దృష్టిలో పెట్టుకోవాలి. వ్యాపారస్థులుకూడ తెలివిగలవారు కాబట్టి, మనము ఎన్ని పన్నులు వేసినా తప్పించుకోడానికి ప్రయత్నంచేస్తారు. ఈ విషయంలో మాత్రం, ప్రభుత్వం వర్తకులపట్ల కొంత కాఠిన్యం వహించాలని సంజీవయ్యగారిని కోరుతున్నాను. దీంట్లో తప్పుడు విధానాన్ని అరికట్టకపోతే మనం ఎన్నిపన్నులు వేసినా, కేవలం ప్రజలను బాధపెట్టడంతప్ప మరేమి ప్రయోజనం ఉండదు. ఎక్కడకువెళ్ళినా ప్రతిచోటా ఏ విధంగా దొంగవ్యాపారం జరుపుమన్నది. చెప్పుచున్నారు. ఈ ఉద్యోగస్థులుకూడ ఎందుకు ఇటువంటి వ్యవహారం సాగిస్తున్నారో నాకు తెలియదు. అందుచేత వ్యాపారస్థులు ప్రభుత్వానికి ఇవ్వవలసిన ధనాన్ని ఇవ్వకపోయినప్పుడు వారి ఆస్తిని తీసుకోడానికికూడ సిద్ధంగా ఉండాలి. అదే విధంగా ఆ ఉద్యోగస్థుల విషయంలోకూడ, దొంగవ్యాపారముచేస్తూ ఉండినప్పుడు ప్రభుత్వానికి రావలసిన ధనము తాను కాజేసి ప్రభుత్వానికి రాకుండాచేసినప్పుడు, అటువంటి ఉద్యోగిని వెంటనే ఉద్యోగంనుంచి తొలగించి అతనిని వెంటనే శిక్షించడానికికూడ ప్రభుత్వము తగినచర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ఎందుకంటే, కేవలం ప్రజలలో డబ్బుఉన్నదనికాదు పన్నులు వేయడం, అనేక క్లిష్టపరిస్థితులలో దేశాన్ని ముందుకు తీసుకుపోతున్నాము. కాబట్టి, ఇందుకు పన్నులు వేయవలసిన అవసరమున్నదని, వీటిని అంగీకరిస్తున్నాము అటువంటప్పుడు, ఈ విషయములో దొంగవ్యవహారాలు జరిగినప్పుడు ప్రభుత్వము ఎవరిమీద ఏలాంటి దాక్షిణ్యం చూపవలసిన అవసరంలేదు అని మనవిచేస్తున్నాను. కనుక ఈ పన్నుల విషయంలో ఎవరుకూడ ఎట్టి ఆక్షేపణలు తెలపకుండా ఆమోదించవలెనని కోరుతున్నాను. ఈ సందర్భంలో గోపాలరెడ్డిగారికి ఒక విషయం మనవి చేస్తున్నాను. దేశాభివృద్ధి విషయంలో మనకు డబ్బులేదని అనుకోవలసిన అవసరం లేదు. కావలసిన డబ్బు సంపాదించడానికి మార్గాలు ఉన్నాయి. ఈ పన్నుల వసూలుచేసే విధానములో మాత్రం మంచి కట్టుదిట్టములు పెట్టి సక్రమంగా [illegible]

Sri L. Lakshmana das] [2nd April 1956

పద్ధతి అవలంబించినట్లయితే, మనకు కావలసినంతడబ్బు వస్తుందని మనవిచేస్తూ విరమిస్తున్నాను.

SRI PILLALAMARRI VENKATESWARULU :—అధ్యక్షా, ప్రభుత్వము ముఖ్యంగా ఏదోవిధంగా డబ్బు సంపాదించవలెననే ఉద్దేశంతో ఈ చట్టాన్ని తీసుకువచ్చారు. డబ్బు సంపాదించవలసిన అవసరమున్నదనేమాట నిజము. రాష్ట్రానికి ఎక్కువ అభివృద్ధి కార్యక్రమాలు జరిపించడానికి డబ్బు అవసరము. కాని, పన్నులు విధించిన తరువాత, ఆ చట్టాలను ఉద్యోగస్థులు సరిగా వర్తింపజేస్తున్నారా అనేది పరిశీలించకుండా పన్నుల తరువాత పన్నులు వేయడం అనేది నిష్ప్రయోజనమనే విషయము ప్రభుత్వము ముఖ్యంగా గుర్తించవలసియున్నది. Sales Tax ను సంవత్సరం, సంవత్సరం పెంచుతునే ఉన్నాము. ఆదాయం మాత్రము పెరగడంలేదని మనందరికి తెలుసు. ఇందాక జాలయ్యగారు చాలా చక్కగా చెప్పారు కాశీశ్వరరావు పంతులుగారు ఏదోవిధంగా వ్యాపారస్థులను సమర్థించడానికి ప్రయత్నంచేసినా, జాలయ్యగారు, అటువంటి దేమిలేకుండా, ఖచ్చితంగా వ్యాపారస్థులు ఏ విధంగా పన్నులు ఎగవేస్తున్నారో, తెలియజేస్తూ దాన్ని అరికట్టేదానికి సూచనలు చేశారు. మీ పార్టీలోనే అలాంటి సూచనలు ఉన్నప్పుడు, మీరు వాటిని ఆధారము చేసుకొని, రావలసినపన్ను వసూలు చేయలేక పోతున్నారు. ఈ Department లో ఆఫీసర్లలోవున్న corruption చెప్పడానికి అలవికాదు. Entertainment tax గాని, Sales tax గాని Income tax గాని, వసూలుచేసేటప్పుడు, ఎంతెంత corruption జరుగుతూ ఉంటుందో ప్రతివాళ్లుకూడ కండ్లతో చూస్తున్నాము. దీన్ని ఆపలేకుండా ఉన్నాము. సాధారణంగా ఎవరెవరు ఎంతెంత Income tax ఎగగొట్టుతున్నది, ఇందుకు ఉద్యోగస్థులకు ఎంతెంత లంచాలు ఇస్తున్నది, మనము వింటూనే ఉంటాము. ఇంకా ఈ విషయంలో కొంతమంది ఉద్యోగస్థులుకూడ వారి కష్టాలగురించి చెప్పుతూఉంటారు. ఫలానా factory దగ్గరకుపోయి "నీవు పిచ్చిపిచ్చిగా కేసులు పెడితే, నిన్ను తీసుకొని పోయి boiler లోకి వేస్తామని" చెప్పతున్నట్లు ఉద్యోగస్థులు అంటూఉండగా వింటున్నాము. ఆ విధంగా ఖచ్చితంగా పనిచేసేటటువంటి ఉద్యోగస్థులకు promotions ఇచ్చి, ప్రోత్సాహమిచ్చి ఉత్సాహపరచినట్లయితే, తప్పనిసరిగా అలాంటి దొంగవ్యవహారాలన్ని అరికట్టడానికి అవకాశముంటుంది. కాని మద్రాసులో ఉన్నప్పటినుంచి, ఈ sales tax మొదలుపెట్టినప్పటినుంచి చూస్తూనేఉన్నాము. దాన్ని అమలుపరచడంలోఉన్న లోపాలను అరికట్టడానికి ఏలాటి ప్రయత్నాలైనా జరుగుతున్నాయాఅంటే జరగలేదని మనం అనుభవంపైన తెలుసుకొంటున్నాము. ఈనాడు ప్రధానంగా Sales tax ను మార్చి purchase tax అనేది వేస్తు

న్నారు. మళ్ళీ sales tax కు వేస్తామేమో తెలియదు. ఇలాంటి మార్పులవల్ల అంత ప్రయోజనంలేదు. కాని దీనియొక్క ఫలితము ఇప్పుడు మనం చేస్తున్నట్టు వంటి చట్టము ఎంతఖచ్చితంగా అమలు జరుపగలుగుతాము అనేదానిమీద ఆధార పడియున్నది. జాలయ్యగారు చెప్పినట్లు 450 మంది Millers 150 కోట్ల రూపాయల business చేస్తున్నప్పుడు వాళ్ల దగ్గరనుంచి ఖచ్చితంగా మూడుకోట్ల రూపాయలు sales tax వసూలుచేయడానికి వీలున్నపుడు దాన్ని మనం వసూలుచేయలేక పోతున్నాము.

THE HON. SRI D. SANJIVAYYA :—They are his own figures.

SRI PILLALAMARRI VENKATESWARLU :—గవర్నమెంటు figures అయితే సరిగా ఉండవని నాకు తెలుసు. వారి figures గనుకనే ఖచ్చితంగా ఉండడానికి అవకాశముంటుంది.

Sri T. JALAYYA :—గవర్నమెంటు statistics ప్రకారమే చెప్తున్నాను. అవి నాస్వంత figures కాదండి.

SRI PILLALAMARRI VENKATESWARLU:—ఈ మూడుకోట్ల రూపాయలు వసూలుచెయ్యలేకుండా మనము నానా యిబ్బందులకు గురి అవుతున్నాము. అందువల్ల ఇకముందు క్రొత్త చట్టాలు ఏ రకమైనవి తీసుకునివచ్చినను ఈ మూడుకోట్ల రూపాయలు మనకు రావలసినటువంటి ఆదాయము రాకుండా పోయిందనే విషయం శాసనసభ చర్చలలోకి ఎప్పుడూ తీసుకొనిరాలేదు. దానిని ఖచ్చితముగా వసూలుచేయడానికి ప్రయత్నముగూడ చెయ్యలేదు ఇదిగాక 27 కోట్లవరకు imports న్నూ, 28 కోట్లవరకు exports న్నూ మన ఆంధ్రదేశములో జరుగుతూవున్నవి. వాటిమీద రావలసిన పన్నులు రావటములేదు. ఈ విధముగ అనేకవిధములు loopholes ఉంటూనేవున్నవి. ఈ loopholes ను అరికట్టడానికి మార్గాలను ఆలోచించకుండ ప్రభుత్వము మిన్నకున్నది. ఎన్ని విధములలో taxes మార్చినప్పటికిన్నీ sales tax గాని purchase tax గాని ఎగనామముపెట్టటానికి ఎన్నో అవకాశాలు వున్నవనేవిషయమునుమాత్రము ప్రభుత్వము మరచిపోకూడదు. Taxes విషయము వచ్చినప్పుడల్లా నాకు మరొక అనుమానము కలుగుతున్నది. కొన్ని కొన్ని factories లో ధాన్యమును బియ్యముగ మార్చి పంపుతారు. అట్లా పంపినప్పుడు అక్కడ sales tax గాని purchase tax గాని ఏదీగూడ మనకురాదు. ఇది ఏ Madras కో, Malabar కో ఇంకా ఎక్కడికో పంపుతారు. మనకు రావలసిన tax [illegible]

Sri Pillalamarri Venkateswarlu] [2nd April 1956

పోతున్నది. దానిమీద అదేవిధముగ యేవ్వరయ్యాారు Sugar factory నుంచో పంచదార తయారుచేసి Madras కో ఇంకా ఎక్కడికో అమ్మటానికి పంపితే దాని మీద మనకు పన్ను రాదు. దానికేమైనా మార్గంవున్నదా అని ఆలోచించామా అంటే అదికూడ కనుపించదు. లేకపోతే production centre లో నే taxes వేసేటటువంటి మార్గము ఏదైనా ఒకటి చూడకపోతే ప్రభుత్వానికి రావలసిన ఆదాయము రాకుండా escape అయిపోతుంది. Factories వారివద్దనుంచి వసూలుచేయదలచుకుంటే వాళ్లు escape కావటానికి ఇలాంటి forms గాని methods గాని అనేకము వాళ్లకు strike అవుతూవుంటాయి. అందువల్ల వాళ్లు escape కావడము తగ్గించటానికి ప్రభుత్వము ఒక method ఏదైనా కనిపెట్టక పోతే మనకు రావలసిన ఆదాయము పూర్తిగా రాదనే అనుమానము నాకు కల్గు తున్నది. తరువాత purchase tax వేసినప్పుడు మనకు తెలుస్తూనేవుంటుంది. విశాలాంధ్ర వచ్చినతరువాత యీ tax ఏ రూపములోవుంటుందో అప్పుడు రాష్ట్ర మంతటికి యీ చట్టము వర్తించటానికి వీలు అవుతుందో లేదో చూడవలసివుంటుంది. ఈనాడు Hyderabad pockets మనరాష్ట్రములో ఎన్నోవున్నవి. మనరాష్ట్రపు pockets గూడ Hyderabad లోవున్నవి. ఇక్కడ పండిన ఆహారపదార్థాలు అక్కడికి తీసుకొనిపోయి అమ్ముకునేటట్లయితే మనము చేయగలిగింది ఏమీలేదు. Sugar కు గాని ఆహారపదార్థాలకుగాని movements ను అరికట్టే స్థితి ఏమి లేదు. ఆ అధికారమును మనముకోరడములేదు. ఈరోజున మనకు అది లేనుగూడలేదు. అలాంటప్పుడు ఇంకొకచోట అమ్ముకుంటేమాత్రము మనకు వచ్చేదేమిటి? ప్రభు త్వము ఊరకనే పన్నులు హెచ్చుచేస్తున్నది. ఏదో ఆదాయము వస్తుందని పన్ను లను హెచ్చుచేస్తూవుంటే మనలను మనమే మోసముచేసుకున్నట్లు అవుతున్నది. అంతకుతప్ప మరేమికాదు. అందువల్ల ఇప్పుడున్న చట్టమే ఖచ్చితముగా అమలు జరిపే పద్ధతిలోనై తేతప్ప ఏమాత్రము ఉపయోగముగ వుండదనే విషయము స్పష్టముగ బోధపడుతున్నది. మరొకవిషయముచెప్పి నేను ముగిస్తాను.

ఈ taxes వేసే విషయములో యిందాక సంజీవయ్యగారు ఒకవిషయము చెప్పారు. ధాన్యమును బియ్యముచేసినతరువాత ఆ బియ్యమును అమ్మేటట్లయితే ధాన్యానికిన్ని బియ్యానికిన్ని ఈ రెండింటికిగూడ sales tax పడుతుందా అని అంటే, రెండింటిమీద పడదు, అని వారు చెప్పినదానినిబట్టి మేము అర్థము చేసుకుంటున్నాము. అయితే కొంతమంది రెంటిమీద పడుతుందని అర్థము చేసుకుంటున్నారు. ఇందులో ఏది కరెక్టో మంత్రిగారు చెప్పవలసివుంటుంది.

THE HON. SRI D. SANJIVAYYA :—The hon. Member's idea is correct.

2nd April 1956]

SRI PILLALAMARRI VENKATESWARLU:—నా అభిప్రాయమే కరెక్టు అని నేను చెప్పడంకాదు. కాని నా అభిప్రాయముతో వారు ఒప్పుకోవచ్చు. కాని చట్టములో దీన్నిగురించి defective గా వుంటే, అది సవరణచెయ్యవలసిన అవసరంవున్నది ఇందులో మరొకవిషయం మనవిచేయదలిచినాను ప్రభుత్వము puchase tax వేస్తున్నారు. ఇది ఏ stage లో వేస్తున్నారు? మొదటి stage లోనా? లేక చివర stage లోనా? ఇది ఎవరు కట్టవలసి ఉన్నది? ఈ విషయము clear గా Bill లో provide చెయ్యలేదు. అందువల్ల ఈ tax వసూలు చెయ్యడానికి act ను అమలుజరపాలంటే rules అవసరము. ఆ rules ను అమలుజరపకముందు శాసనసభముందు పెడతారా? ఇంతవరకు జరుగుతున్నదేమిటంటే rules ను ముందు అమలుజరిపి అటుతరువాత శాసనసభముందు పెట్టడము జరుగుతున్నది. అట్లాకాకుండా rules ను శాసనసభ ఆమోదించినతరువాతనే, అవి అమలుజరిపితే మంచిదని నేను అభిప్రాయపడుతున్నాను.

Mr. SPEAKER :—Under prescribed rules the tax will be levied.

Sri PILLALAMARRI VENKATESWARLU .—It is true that tax will be levied under prescribed rules. But the rules will be placed before the Assembly after the tax is levied. I am afraid that is going to happen, I know.

MR. SPEAKER:—It is *ultra vires*.

SRI PILLALAMARRI VENKATESWARLU.—అలాగు కాదండి. Rules ను ముందు frame చేస్తారనుకోండి. అప్పుడు Assembly Session లేదు. మరల Assembly సమావేశం జరిగేలోగా ప్రభుత్వము rules frame చేసి అమలుజరుపకుండా వుంచుతారంటారా? ఉంచరు. Rules ముందు అమలుజరిపి ఆ తరువాత శాసనసభ సమావేశమైనప్పుడు వాటిని ఆమోదించమని సభ ఎదుట పెట్టటమవుతుంది. అంతేనంటారా? దీనికి మంత్రిగారు ఏమి చెబుతారు?

THE HON. SRI D. SANJIVAYYA:—It is not prosible. Legally it is not posible. Provisiual గా tax వేయవచ్చునండి. Ultimate గా turnover మీద assesment ను మనము ముందుగా ఏర్పాటు చేసుకునేదానికి మాత్రము rules ను frame చేస్తాము. Provisional assesment కు rules అక్కరలేదు. తరువాత సంవత్సరము ఆఖరున rules ప్రకారము దానిని అంతాకూడ ఏర్పాటుచేస్తాము.

[2nd April 1956

SRI PILLALAMARRI VENKATESWARLU :— అధ్యక్షా! ఇందులో ఒక సమాధానము మంత్రిగారివద్దనుంచి కావలసియున్నది. ఈ purchase tax ఎప్పుడు వేయబోతారు? At what stage? ఈ Taxation Enquiry Committee వారి report చదివితే "At the last stage of the purchase" అని వున్నది. దీనినిబట్టి చివర stage లో వేస్తారన్నమాట. అందువల్ల ఇప్పుడు ఏ stage లో వెయ్యబోతారో మంత్రిగారు చెప్పవలె నంటున్నాను. ఆ సంగతి ఏమిటో ఇప్పుడు తేల్చిచెపితే, అది ఈ Bill లో యిప్పుడే వ్రాస్తే సరిపోతుందిగదా! ఈ బిల్లు శాసనం అయివచ్చినప్పుడు దీనిని ఖచ్చితముగా వసూలుచేయడానికి వీలు అవుతుందిగదా? దానిద్వారా ప్రభుత్వానికి వచ్చేడబ్బు ఖచ్చితముగ రాబట్టటానికి వీలుఅవుతుంది. ఇకమీదట ఎన్నోసార్లు దీన్ని మార్చ నవసరముండదు. ఈ విషయము సుందరయ్యగారుగూడ చెప్పారు.

పంచదారమీద మద్రాసులో అన్నిచోట్లకంటె, ఎక్కువగానే వేస్తున్నారని, U. P. వారుగూడ వేస్తున్నారని గోపాలరెడ్డిగారు చెప్పారు. ఎక్కడ ఎంత ఎక్కువ వేసినప్పటికినీ, మన ఆంధ్రదేశములోని పరిస్థితులు మనమే అర్థము చేసుకోవలసియున్నది మన ప్రజలయొక్క శక్తి సామర్థ్యాలు మనమే తెలుసుకోవాలి. ఈనాడుచక్కెరమీద 0-1-8 పన్ను వేయడమనేది చాలా దారుణముగా ఉన్నది. పూర్వముకూడ చక్కెర మీద Tax ఉన్నదన్నసంగతి మనకు తెలుసు దానిని తీసుకుని వచ్చినప్పుడు single point చేస్తున్నారు. చక్కెరను పేద ప్రజలుగూడ యీనాడు ఉపయోగిస్తున్నారు. అందువల్ల యీ Tax పేద ప్రజలుకూడా భరించవలసిన పరిస్థితి ఏర్పడుతున్నది. ఇదివరకు ఉన్న పన్నుకంటె యిప్పుడు యింకా హెచ్చింపు అవుతున్నది. పేద ప్రజలు భరించలేరుగనుక యీ పన్నును కొంతవరకైనా తగ్గిస్తే మంచిదని నా అభిప్రాయము. ఈ పన్ను కనీసము 0-0-9 లకైనా తగ్గించాలని అంటున్నాను. ప్రభుత్వము అంతవరకైనా తగ్గించటానికి ఒప్పుకోమని కోరుతున్నాను. మంత్రిగారు యీ విషయము consider చేస్తారని ఆశిస్తున్నాను. భాగ్యవంతులు అయితే భరించగలరుకాని, పేద ప్రజానీకము బొత్తుగా భరించలేరు. అందుకని దీనిని 0-0-9 కు తగ్గించమని కోరుతున్నాను. దీనినిగురించి మేము సవరణలుకూడ యిచ్చాము. ప్రభుత్వము 0-0-9 వరకు తగ్గించటానికి వీలుకాకపోతే కనీసము 0-1-0 కైనా ఒప్పుకోమని కోరుతున్నాను. ఈ పన్ను 0-1-0 కు అయినా తగ్గించమని సంజీవయ్యగారికి, గోపాలరెడ్డి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను. మరొక విషయముకూడ వారి దృష్టికి తెస్తున్నాను. పసుపుకూడా నిత్యావసరమునకు ఉపయోగించేవస్తువు. అట్టువంటి దానిమీద కూడ పన్ను వేస్తున్నాము. కాని జూటుమీద పన్ను వేయటానికి కేంద్ర ప్రభుత్వము ఒప్పుకోవడములేదని, పన్ను ఎక్కువ చేయటానికి ప్రభుత్వము

ఒప్పుకోవడములేదు. దీనివల్ల ఏమి ఏర్పడుతున్నదంటే, ప్రజలకు కావలసిన నిత్యావసర వస్తువులు అయిన పసుపు, చక్కెర, ఆహారపదార్థాలు వీటిమీదనే పన్ను వేయడము కన్పిస్తున్నది. కాని జూటుమీద వేయడములేదు. జూటుమీద బొత్తుగా హెచ్చింపుచేయకుండా ఉండేటప్పుడు, కనీసము మనరాష్ట్రములో ప్రజలకు నిత్యము అవసరమైన వస్తువులు అయిన పసుపు, చక్కెర, ఆహారధాన్యాలు, వీటిమీద పన్ను కొంతవరకైనా తగ్గించమని విజ్ఞప్తి చేస్తున్నాను. రాష్ట్రములోఉన్న ప్రజానీకము, అందులో ముఖ్యముగా పేదవాళ్లు పన్ను హెచ్చిస్తే, భరించలేరు. గనుక, పంచదారమీదనైన తప్పకుండాకొంతవరకైనా తగ్గించమని కోరుతూ విరమిస్తున్నాను.

THE HON. SRI D. SANJIVAYYA :—అధ్యక్షా, ఈ చర్చలో పది మంది సభ్యులు పాల్గొని మాట్లాడారు. సభ్యులు చాలా మంచి సలహాలు యిచ్చారు. ఈ బిల్లుపై మాట్లాడిన సభ్యులలో సుందరయ్యగారు Taxation Enquiry Committeeలో మెంబర్లుగా వున్నారు. వారు రెండు ముఖ్యమైన విషయాలను గురించి మాట్లాడారు వారు చెప్పిన విషయాలు విన్నాను. వారు చెప్పినదానిలో మొదటిది 'Sales Tax Enquiry కమిటీవారు Jute మీద రూపాయ ఒకటింటికి 0-0-9 పన్ను వేయమని సూచిస్తే, దానిని ప్రభుత్వము 0-0-3 కి తగ్గించారని, అది భావ్యము కాదని, తగ్గించడము న్యాయముగా లేదు అని ' అయితే యీ విషయములో వారు చెప్పిన దానిని నేను 'అంగీకరించ లేక పోతున్నాను. కాని ఒక్క విషయము మాత్రము నేను మనవి చేయవలసి ఉన్నది. Jute మీద 0-0-3 కంటె ఎక్కువ పన్ను వేయటానికి కేంద్ర ప్రభుత్వముయొక్క అనుమతి పొందవలసి యున్నది. Jute కేంద్ర ప్రభుత్వము వారి ఆధీనములో ఉన్నది. దానికి అనుమతి సంపాదించాలంటె, ప్రెసిడెంటుయొక్క assent పొందవలసి యుంటుంది. అందువల్ల కేంద్ర ప్రభుత్వమువారిని ముందుగా సంప్రదించితేగాని, Jute మీద మనము రు. 0-0-3 కంటే హెచ్చు పన్ను విధించలేము. Taxation Enquiry Committee వారి సిఫార్సుల ప్రకారము యీ Jute విషయములో 0-0-3 tax వేయటానికి కేంద్ర ప్రభుత్వము ఆమోదించింది. మరల Jute విషయములో కేంద్ర ప్రభుత్వము ఈ ప్రభుత్వానికి రు. 0-0-9 పన్ను విధించే అధికారము యిస్తే అది సరియైన పద్ధతి కాదు అని కేంద్ర ప్రభుత్వమువారు చెప్పిన కారణముచేతనే, దీనిని తగ్గించాము అందువల్ల తగ్గించవలసి వచ్చింది. తగ్గించాము. ఈ ఒక్క విషయములో మాత్రము కమిటీ వారికి వ్యతిరేకముగా చేయవలసి వచ్చింది. మేము తగ్గించటానికి యితర కారణములు ఏవి లేవు. కేంద్ర ప్రభుత్వమువారి అనుమతి లేనిదే రు. 0-0-3 కంటే హెచ్చించలేము. అందువల్ల రు. 0-0-9 నుంచి మరల 0-0-3 కి తగ్గించాము.

[illegible]

SRI P. SUNDARAYYA :—Essential Supplies Act క్రిందకు వచ్చే వస్తువులలో కొబ్బరికాయ, తరువాత cereals లో వడ్లు, పసుపు కాకుండా తక్కినవి అన్నికూడ essential articles క్రిందకు వస్తాయి. వీటిమీద పన్ను వేయటానికి కేంద్ర ప్రభుత్వము అంగీకరిస్తున్నది కాని, jute కూడ యింకో essential article కాబట్టి దానిమీద వేయటానికి మేము అంగీకరించడము లేదని అంటున్నారు. దానిమీద కేంద్ర ప్రభుత్వము పన్ను వేయకూడదు అని చెప్పింది కాబట్టి దానిమీద మేము పన్ను వేయటానికి, వేరే గత్యంతరము లేక, అంగీకరించము, అది మా తప్పుకాదు అని ప్రభుత్వము చెప్పవచ్చు. అయితే రేపు ప్రజలకు ఏమి సమాధానము చెబుతారు ?

THE HON. DR. B. GOPALA REDDI :—Jute ఎక్కువ భాగము పాకిస్థాన్‌లో produce అవుతున్నది. అందువల్ల మనము Pakistan మార్కెట్టుతో compete చేయవలసియున్నది. అది International commodity కాబట్టి, అది ఇండియా నుంచి, పాకిస్తాను నుంచికూడ విదేశాలకు export అవుతున్నది. Therefore there are so many factories to be considered before we can levy either Sales tax or Purchase tax on jute.

SRI P. SUNDARAYYA :—ఈవిధముగా చెప్పితే, అది ప్రజలకు సంతృప్తికరముగా ఉంటుందని నేను అనుకోను. ఎందుకంటే, యీ రోజున raw jute గా విదేశాలలో కావలసి వచ్చినప్పటికిని, దీనిని కొనుక్కునే దేశాలే కాకుండా, యింకా యితర విదేశాలు కొనుక్కునేవి చాలా ఉన్నవి. ఆ దేశాలుకూడ యిక్కడ పండే jute ను కొనటానికి ఎంతో ఆతురతతో ఉంటున్నవి. ఆ దేశాలకు సప్లయి చేయలేని స్థితిలో మనము ఉన్నామన్న సంగతి ప్రభుత్వానికి తెలుసును. కాబట్టి అలాంటి పరిస్థితులు ఒకవేళవస్తే, మనము excise duty తగ్గించుకోవచ్చు, లేకపోతే యింకొకటి తగ్గించుకోవచ్చు కాని, యిక్కడ మనదేశములో ప్రజలు నిత్యము వాడుకునే వస్తువుల మీద పన్ను అధికముగా నైనాసరే వేసుకోండి, కాని jute మీద మాత్రము వేయవద్దు అని చెబితే, రేపు మేము ప్రజల వద్దకు పోయినప్పుడు ఏ రకముగా సమాధానము చెప్పగలము. దీనిని గురించి కేంద్ర ప్రభుత్వాన్ని అడిగారా అని ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. అడిగితే, కేంద్ర ప్రభుత్వము ఏమి చెప్పింది? కేంద్ర ప్రభుత్వము సమాధానము చెప్పకపోతే రేపు మీరు మాత్రము యీ పన్ను తీసుకొనిపోయి ప్రజల ఎదుట ఏరకముగా సమర్థించుకోగలరు ?

THE HON. SRI D. SANJIVAYYA :—కేంద్ర ప్రభుత్వం Taxation Enquiry Committee వారు చేసినటువంటి సిఫార్సును ఆమోదించారు. ఆమోదించిన తరువాత ఒక్క ఆంధ్ర రాష్ట్రం మాత్రం "అయ్యా! మేము 9 దమ్మిడీలు వేస్తామంటే ఒక్క రాష్ట్రంకోసం యావద్భారత దేశం కోసం ఏర్పాటు చేయదలచిన విధానాన్ని భారత ప్రభుత్వం మార్చుకుంటుందంటే, అది నిజంగా సాధ్యమయ్యేటటువంటి పని కాదని అనుకుంటాను. వివిధ రాష్ట్రాలు చేరి ఇటువంటి సలహాలు భారత ప్రభుత్వానికిచ్చి ఇది మాకు లాభదాయకంగా ఉంటేటటువంటిది; ఇది International commodity కాబట్టి, exportable commodity కాబట్టి, ఈ jute ను ఉత్పత్తిచేసే ఇతర రాష్ట్రాలతోనూ, వైదేశాలతోనూ మనంపోటీ చెయ్యాలనేటటువంటి పద్ధతి మీరు అవలంబిస్తున్నారా అని అడగడానికి బాగుంటుందికాని, మన ఒక్క రాష్ట్రం ఎక్కువ పన్ను వేసినట్లయితే బాగుండదనేటటువంటి ఉద్దేశ్యంతోనే మూడు పైసలకు మేము ఒప్పుకున్నాము. Paddy విషయంలోనూ rice విషయంలోనూ ఒక సందేహం కల్గింది. ఆ సందేహం ఏమంటే, రైతు దగ్గర ఒక వర్తకుడు paddy కొంటాడు. 'ఆ వర్తకుడు first purchaser of paddy' అందువల్ల అతను ఈ చట్టం క్రింద tax కడతాడు. తరువాత అతనే ఆ paddy ని rice గా మార్చి ఇంకొక వర్తకుడికి అమ్మినట్లయితే ఆ రెండవ వర్తకుడు first purchaser of rice అవుతాడు. అందువల్ల అతను tax కట్టవలసినట్లుగా ఈ చట్టంలో మనకు గోచరమవుతూ యున్నది. ఇందువల్ల ఒకే వస్తువు మీద రెండు సార్లు tax పడుతుందే! ఇది single point tax అంటున్నామే అనే సందేహాన్ని ఇక్కడ చర్చలో పాల్గొన్న గౌరవ సభ్యులు సూచించారు. అటువంటి సందర్భాలు చాలా కొద్దిగా ఉంటాయని నేను భావిస్తున్నాను.

THE HON. Dr. B. GOPALA REDDI :—ఈ విషయంలో గవర్నమెంటు కొంత rebate ఇస్తున్నారు. Ground nut కొని, దాన్ని వాళ్ళే expellers లో oil గా convert చేసి, oil అమ్మినప్పుడు rebate ఇస్తున్నారు. ఆ మాదిరిగా rebate ఇవ్వడానికి మనం ప్రయత్నం చేసుకోవచ్చును. Tax కట్టినటువంటి paddy నే rice గా మార్చి అమ్ముతున్నాడా, లేదా అనే విషయం గమనించడం ఒకొక్కసారి కష్టమవుతుంది కాబట్టి ఎంత turn over చూపించినాడో, అంటే నేనింత paddy కొన్నాను, కాబట్టి ఇంత paddy కి ఇంత బియ్యం అవుతుంది, కాబట్టి rebate ఇస్తున్నామని ఏదైనా rebate క్రింద తీసుకువస్తే మంచిదిగాని, లేకపోతే tax evasion చాలా ఎక్కువవుతుందేమోనని కూడా భయంగా యున్నది. మా ఉద్దేశ్యం మాత్రం రెండు చోట్ల tax వసూలు చెయ్యాలని కాదు.

SRI P. SUNDARAYYA :—ఆ ఉద్దేశ్యం కమిటీదికాదు, ప్రభుత్వానిది. కానప్పుడు అది స్పష్టంగా బిల్లులో చేర్చమనే మేము కోరుతున్నాం. ఎందుకన్నట్లయితే, evasion ని గురించి ప్రశ్నవచ్చినప్పుడు ఈ commodity మీద ఏదో రూపంలో ఒక పర్యాయం purchase tax కట్టింది అని చెప్పి ఋజువు చేసుకునే బాధ్యత ప్రభుత్వానిది కాదు. ఆ clause లో, Dealer మీద బాధ్యత పెట్టాం. ఒక అతను వడ్లుకొని, బియ్యంగా అతను మార్చినా ఇంకొకరు మార్చినా అతని మీద పన్ను పడేటప్పుడు, 'దీనిమీద మొదటి వర్తకుడు కట్టాడు, కనుక దాన్ని నేను తీసుకొని బియ్యంగా చేస్తే నామీద కట్టడానికి వీలులేదు' అని ఋజువు చేసుకునే బాధ్యత వర్తకుని మీద ఉన్నప్పుడు evasion కి ఎక్కడ ఆస్కారం ఉంటుందో నాకేమీ కనబడడంలేదు. అందువల్ల బిల్లులోనే ఈ point ను specific గా mention చేస్తే కాని బిల్లుయొక్క ఉద్దేశ్యం, కమిటీయొక్క ఉద్దేశ్యం ఎన్నడూకూడా నెరవేరవు.

SRI T. JALAYYA :—మనరాష్ట్రంలో మామూలుగా ధాన్యం మిల్లులవారే కొంటారు. కాని కొనేవారుగాని అమ్మేవారుగాని ఇటువంటి గ్రహింపులుండవు. మిల్లులవారే ధాన్యంకొని బియ్యంగామార్చి అమ్ముతూవుంటారు. కనుక ధాన్యం కొన్నప్పుడు మిల్లువాళ్లు రూపాయికి అర్ధణా చెల్లించి తిరిగి బియ్యం అమ్మినప్పుడు వసూలుచేస్తే రెండు పన్నులుగా పరిణమించే అనుమానం ఉన్నదికనుక Mill వారు ధాన్యంకొంటే tax చెల్లించినట్లయితే బియ్యంమీద rebate ఇచ్చేటట్లుగా స్పష్టంగా బిల్లులోనే ఉంటుంది. కనుక తిరిగి అటు officer ఇటు వర్తకుడు లాలూచి కాకుండా ఉండేపద్ధతి ఆ బిల్లులోనే ఉండాలి.

THE HON. SRI D. SANJIVAYYA :—ఇప్పుడు సందేహం ఉన్నదని చెబుతున్నారు. దాని విషయమై ఇక్కడేదైనా clause పెట్టి ఏ వడ్లమీదైతే purchase tax కట్టినాడో దాన్ని బియ్యంగా మార్చినప్పుడు దానిమీద tax లేదని చెబితే అది ఎవరునిర్ణయించేది? ఎట్లానిర్ణయించేది? దానివిషయమై అనేకమైనకష్టాలుంటాయనికూడా మనం తెలుసుకోవాలి. ఇప్పుడుండేటటువంటి శాసనంలో clause 5 లో గవర్నమెంటు అధికారం ఉన్నది. Exempt చేయడానికిగాని reduce చేయడానికిగాని తరువాత clause 11 లో అధికారం ఉన్నది. General Sales Tax Act లో ఉండేటటువంటి provisions దీనికి ఎంతవరకూ appropriate గా ఉన్నవో, అవి mutadis mutandis దీనికి apply అవుతాయని ఉన్నది. అందుచేత దీనివల్ల వచ్చే ఇబ్బంది ఏమి ఎక్కువగా ఉండదు. Rule making power ఒకటి ఉన్నది. ఆ rules అన్నీ యీ శాసనసభలో approve కావాలి. Approve చేసేటప్పుడు ఇటువంటి ఇబ్బంది లేకుండా rules సరిగా ఉన్నవా లేవా అని యోచించడానికి అవకాశం ఉంటుంది కాబట్టి యిది యిప్పుడు అవసరం లేదని భావిస్తున్నాను.

SRI T. JALAYYA :—Rule 10 లో గాని 11 లో గాని exemption యివ్వడానికి తగ్గించడానికి double tax పడితే దిద్దడానికి యిందులో అవకాశం ఎక్కడా కనిపించడంలేదు. ఆ అవకాశం బిల్లులో చూపిస్తే వర్తకులకు ఎక్కువ క్షేమంగా ఉంటుందని నా ఉద్దేశ్యం.

SRI P. SUNDARAYYA :—ఏ వర్తకుణ్ణి ఐనా గవర్నమెంటు దయ దలచి మినహాయింపు చేయవచ్చును. Exemptions mean what ? Double tax ఉన్నప్పుడు ఒక tax తీసివేసేఅధికారం ఉన్నది. అలా ఉన్నప్పుడు specific గా యీబిల్లు దిగువ ఉదహరించడానికి rule making power లో ఉన్నది. clause 5 క్రింద notification అధికారం ఉంది. గవర్నమెంటుకు సర్వాధికారాలున్నాయి. అదికాదు సమస్య. Legislature హక్కు యిస్తోంది. ఈరోజు యీ చట్టం pass చేస్తున్నప్పుడు మీరు మా ఉద్దేశ్యంను అంగీకరించేటప్పుడు ఇక్కడ specific గా ఒక clause పెట్టడానికి మీకు అభ్యంతరంఏమిటి?

THE HON. SRI D. SANJIVAYYA :—ఆ clause వల్ల వచ్చే ఇబ్బందులుకూడా సుందరయ్యగారు అర్థంచేసుకోవాలి దానిలో ఎన్నో దొంగతనాలు జరగడానికి అవకాశం ఉంది. వర్తకులుగాని officer లుగాని మోసం చెయ్యడానికి అవకాశం ఉంది. వర్తకులకు ఈనాడు మనం exemption ఇవ్వడానికి అవకాశం ఉంది. వావిలాల గోపాలకృష్ణయ్యగారు యీ sales tax సరిగా నడపడంలేదు, బిల్లు ఇస్తే ఒకధర, ఇవ్వకపోతే ఒకధర అని యీ విషయాలన్నీ విపులంగా చెప్పారు. Sales Tax Collect చేసినప్పుడు bill ఇవ్వవలసిన అవసరంలేదని మన శాసనసభలో చట్టాన్ని సవరించాం. వారు ఎంతైనా వసూలు చేసుకోవచ్చును. Sales tax తో కలిపి ధరలు వసూలుచేయవచ్చు. Sales Tax లేకుండా ధరలు పుచ్చుకోవచ్చు. Bill యివ్వవచ్చును, ఇవ్వకపోవచ్చును. అతను ఎంతమొత్తానికి అమ్మినాడో ఆ turnover చూచి దానిమీద tax వేస్తున్నాం. ఆకారణంచేత sales tax తీసుకున్నాడా లేదా అనేదానితో నిమిత్తం లేకుండా ప్రభుత్వం వారిదగ్గరనుంచి ఈ అమ్మకం పన్నువసూలు చేస్తుంది.

SRI P. SUNDARAYYA :—Evade చెయ్యడానికి అవకాశం ఉందన్నారు. దాన్ని తగ్గించడానికి కమిటీ ఆలోచిస్తున్నది. ప్రభుత్వం ఆలోచిస్తోంది. మన మందరం ఆలోచిస్తోనే ఉన్నాం. అదికాదు సమస్య. మీరు ఎంత కట్టుదిట్టంగా చేసినప్పటికీకూడా కొంత evasion తప్పదనే విషయం అందరూ అంగీకరిస్తున్నారు. ఒక వర్తకుడు నేను ఇదివరకే కట్టాను, రెండో పర్యాయం పన్ను వెయ్యడానికి వీలులేదని చెబితే, కట్టినట్లు ఋజువు చేసుకునే బాధ్యత ఆతని మీద పెట్టినప్పుడు, ఋజువుచేసుకోలేకపోతే అప్పుడు పన్ను వెయ్యండి.

అధికారం ఇస్తూనే ఉన్నాం. అది స్పష్టంగా ఈ Clause లో పెట్టకుండా, ఎట్లో తప్పించుకు పోతాడు, అందుచేతనే ఇది పెట్టడం. Rules making power లో చేసుకుంటామని చెప్పడం న్యాయంగా లేదు.

THE HON. DR. B. GOPALA REDDI :—ఒక వర్తకుడు 100 పుట్లుకొని, అమ్మినాడనుకోండి. అప్పుడు ఎక్కడో దొంగపని చేశాడని అర్థమౌతుంది గదా ? 100 పుట్ల ధాన్యం 100 పుట్ల బియ్యంకాదనే విషయం మనకు స్పష్టంగా తెలుసును. పుట్టెడు ధాన్యం ఎంత బియ్యం అవుతోంది. ఒక రకం ధాన్యం వలె ఇంకో రకం ధాన్యంకాదు. మొలకొలుకులు ఐతే ఇంత బియ్యం అవుతుందనీ, ఇంకొక రకం ధాన్యంలో ఇంకో రకంగా బియ్యం వస్తాయి అని ఇవన్నీ Calculate చేసి details తయారు చెయ్యాలి. Department కి Groundnut విషయంలో కొంత అనుభవం ఉంది. Groundnut కొని oil గా Convert చేసి oil అమ్మినప్పుడు వాళ్లు rebate ఇస్తున్నారు. ఇంత Groundnut కి ఇంత percent oil వస్తుంది అని ఒకసారి 43%, 46% అని కొన్ని లెక్కలున్నవి. గవర్నమెంటువారొక్క intention మీకు బాగా అర్థమయిందిగా. public గా చెబుతున్నాం. Intention మాత్రం రెండు చోట్లా tax వెయ్యాలని కాదు మేము అది ఎట్లాచేస్తే బాగుంటుందో పరిశీలిస్తాం. ఈ Ground nut విషయంలో మాకు కొంత అనుభవం ఉన్నది కాబట్టి, ఈ paddy విషయంలో కూడా ఏదైనా చేయడానికి ప్రయత్నం చేస్తాం.

SRI P. SUNDARAYYA :—డిపార్టుమెంటుకు సంబంధం Groundnut తో మాత్రమే కాదు. బియ్యంతో కూడాఉన్నది 1943 నుంచి 1949 వరకు Controls ఉన్నాయి. ఏ రకమైన paddy ఏ mill లో వేస్తే ఎంత వస్తుందో— 67%, 70%, 75% వస్తుందా ? అనే విషయాలపై బ్రహ్మాండమైన రికార్డులున్నాయి. Paddy గురించి అనుభవంకూడా మీకు ఉంది. మీ ఉద్దేశాన్ని శంకించడం కాదు. నిత్య అవసరాలమీద పన్నును మీరు ఏ principle ను అనుసరించి ఎక్కువ చేస్తున్నారు ? Bill లోనే ఎటువంటి అనుమానాలకు తావులేకుండా చూడడం best principle of taxation, of any law enacting, rule making authority క్రింద చేస్తామంటే అనుమానాలకు తావు ఇచ్చేట్లా ఎందుకు చేస్తున్నారు? మా ఉద్దేశం చెప్పాము కదా అంటే మిమ్మల్ని నమ్ముతూన్నప్పుడు, మమ్మల్నికూడా నమ్మండి. ఉద్యోగస్థులకు ఇవ్వండి. దీనిని ఎందుకు చేయకూడదు ? మంత్రిగారిని వెంటనే చేయాలని కోరడంలేదు. Department ను అడగండి.

2nd April 1956]

THE HON. DR. B. GOPALA REDDI :—కావలసిన సవరణ July లో తీసుకురావడం మంచిది కాబట్టి ఇపుడు కానీయండి. అపుడు amendment పెట్టుకోవచ్చును.

SRI M. VENKATA RAJU :—Same point గంట బట్టి ఆలోచిస్తున్నారు.

SRI P. SUNDARAYYA :—Salestax Enquiry Committee aprove అవుతోంది. ఇది వారి Interim Report. ఈ బిల్లును ఈ రకంగానే చూడితే Enquiry Committee అనేది అవసరమా, కాదా అనేది వస్తుంది. మా భవిష్యత్తు ఆలోచించుకోవలసి ఉంటుంది.

THE HON. DR. B. GOPALA REDDI :—Deficit సరిదిద్దుకోవాలనే ఉన్నది. సరిదిద్దుకుని చేస్తే బాగుంటుందని చెప్పుకోవచ్చును. సలహా చెప్పడానికి అందులో మంచి అవకాశంకూడా ఉంటుంది.

THE HON. SRI D. SANJIVAYYA :— అధ్యక్షా, జాలయ్యగారు ఈ బిల్లును ప్రతిపాదించినందుకు ప్రభుత్వాన్ని అభినందించారు. ఆఫీసర్లు చేసే అన్యాయాలు గురించి చెప్పారు. Flying Squad ఉంటే మంచిదని, surprise visits చేస్తే Factories లోను Shops లోను ఉండే accounts పట్టుకోడానికి, న్యాయరీత్యా ప్రభుత్వానికి రావలసిన ఆదాయాన్ని సంపాదించడానికి వీలు ఉంటుందని చెప్పారు. ఇంతకుముందు ప్రభుత్వం ఒక Bill తయారుచేసినది. Commercial Tax Officer ఏ premises లోనైనా enter అయి search చేసి records ను sieze చేయడానికి, lorries ఆపుచేసి సరకులను search చేయడానికి అధికారాలు ఇస్తూఉండేబిల్లును ఇదివరలోనే ప్రవేశపెట్టాలని అనుకున్నాము. దీనినికూడా Sales tax Enuiry Committee వారు పరిశీలిస్తే బాగుంటుందిఅని తిరిగి ఆపుదలచేశాము. అయ్యదేవర కాళేశ్వరరావుగారు ఈ విషయంలో ఉత్సాహం చూపారు. ఉద్యోగస్థుల కర్తవ్యాలను, వర్తకుల కర్తవ్యాలను ఎవరివివారు గుర్తిస్తే బాగుంటుంది అని చెప్పారు. ఉద్యోగస్థులు అన్యాయం చేస్తున్నారని వర్తకులు చెప్పడం, వర్తకులు మోసముచేసి ప్రభుత్వం కంట్లో దుమ్ము కొడుతున్నారుఅని ఉద్యోగులనడం బాగాలేదు. ఇరువురు సత్ప్రవర్తన కలిగి ఉంటే రావలసిన ఆదాయం ప్రభుత్వానికి తప్పకుండా వస్తుంది. ప్రభుత్వం ఆ ధనాన్ని వినియోగించి దేశ అభ్యున్నతికి పాటుపడవచ్చునని వారు సలహా ఇచ్చారు. కొంతమంది సభ్యులు accounts విషయంచెబుతూ ఇదే చిన్నరైతులకు బాధకరంగా ఉంటుందేమో అన్నారు. ఈ బిల్లులోనే ఒక చిన్న క్లాజు ఉంది. చిన్నవర్తకులకు బాధలేకుండా చేస్తామని అందులోఉంది. లక్ష్మణ

Sri D. Sanjivayya] [2nd April 1956

దాసుగారు Officers మీద కఠినమయిన చర్యలు తీసుకోవాలి; చాలామంది Sales tax Department లో జీతంలేకపోయినా ఉద్యోగం చేస్తాం అంటున్నారు; Peon, Attenders పనిచేసేవారుకూడా 10 వేల రూపాయిలు విలువకలిగిన మేడలు కట్టుకుంటున్నారని చెప్పారు అటువంటి వారిని dismiss చేయడమే కాకుండా prosecute కూడా చేసిన సందర్భాలున్నాయి. రోజూ ఇటువంటివి చూస్తూఉంటాను. అక్రమ మయిన నడవడికలుగల Officers మీద కఠినమయిన చర్యలు తీసుకోవాలనే భావిస్తున్నాము. చట్టంలోని లోపాలను సరిదిద్దుకుని ఆఫీసర్లలో అవి నీతిని నిర్మూలిస్తే ప్రభుత్వానికి హెచ్చు ఆదాయం వస్తుందని, దానిని దేశాభివృద్ధికి ఖర్చు చేయవచ్చుననే ఉద్దేశంతో బిల్లు ఏర్పాటుచేయబడింది. అందరూ దీనిని సమర్థించాలని కోరుతున్నారు.

THE HON. Dr. B. GOPALA REDDI :— ఈ stage లో General discussion మీద Vote తీసుకోనండి. Clause by clause శేపటికి వాయిదావేయండి. డిపార్టుమెంటు వారితో సంప్రదించి amendment తీసుకురావడమో జవాబు చెప్పుకోడమో జరుగుతుంది.

Mr. SPEAKER :—The question is :—

'The Andhra General Purchase Tax Bill, 1956 be taken into consideration.'

The motion was carried.

Mr. SPEAKER :—Further consideration of the Bill will be taken up to-morrow afternoon. The House will now adjourn and meet to-morrow at 8-30 a.m.

The House then adjourned.

ANSWER TO ASSEMBLY QUESTION No. 691 (STARRED) BY SRI M. RAJESWARA RAO, M.L.A. at page 7 Supra

STATEMENT I.

Statement showing the number of seats given to each of the Districts for the various Engineering Colleges in the Andhra State during the years 1952-53; 1953-54; and 1954-55.

YEAR OF ADMISSION.

Name of the District.	1952-53.	1953-54.	1954-55.
(1)	(2)	(3)	(4)
1. Srikakulam	1	5	3
2. Visakhapatnam	7	8	14
3. East Godavari	17	27	42
4. Krishna	18	20	21
5. Nellore	3	8	9
6. West Godavari	17	22	23
7. Guntur	13	13	17
8. Chittoor	5	5	13
9. Anantapur	7	12	20
10. Cuddapah	10	14	9
11. Kurnool	6	6	14
12. Bellary	9	8	...
13. Madras	4	3	1*
14. North Arcot	5	7	...
15. Tanjore	5	6	1*
16. Trichinopoly	10	7	1*
17. Madura	4	7	...
18. Ramnad	1	...	...
19. Tirunelveli	6	2	1*
20. Coimbatore	4	...	1*
21. Salem	2	...	...
22. Malabar	3	1	...
23. South Kanara	1	1	1*
24. South Arcot	...×	1	...
Other States :—			
Kashmir	2	2	1×
Coorg	—	—	1×
Orissa	2	2	2×
	162	186	195

* 6 seats were reserved for students from Madras State in return for 6 seats reserved in the Engineering College, Guindy (Highways and Telecommunications) for students from Andhra.

× Seats reserved for other States under a standing arrangement.

ANNEXURE II.

Statement showing the number of (i) Harijans; (ii) Christian consortes; and (iii) other Backward Classes among them :—

Districts.	Admission in 1952–53.			Admission in 1953–54.			Admission in 1954–55.		
	Harijans.	Christians.	Backward classes.	Harijans.	Christians.	Backward classes.	Harijans.	Christians.	Backward classes.
1. Srikakulam	...	...	...	...	...	2	...	...	1
2. Visakhapatnam	...	...	2	...	...	2	...	1	5
3. East Godavary	2	...	6	3	1	7	3	3	14
4. Krishna	...	...	7	2	1	4	1	...	3
5. Nellore	...	...	2	...	..	2	2	...	1
6. West Godavary	4	1	2	4	...	6	8	...	3
7. Guntur	1	1	3	1	...	5	1	3	3
8. Chittoor	...	...	2	...	...	1	...	...	1
9. Anantapur	1	...	3	...	...	4	1	...	6
10. Cuddapah	...	...	1	...	2	6	...	1	4
11. Kurnool	1	...	2	...	...	1	1	1	5

12.	Bellary	3	...	3	...	...	3	...	...	...
13.	Madras	...	...	...	...	...	1	...	...	...
14.	North Arcot	...	...	3	2	...	4	...	...	...
15.	Tanjore	...	...	2	...	...	4	...	...	...
16.	Trichinopoly	1	...	7	1	...	2	...	...	...
17.	Madhura	2	...	3	...	...	5	...	...	...
18.	Ramnad	1	...	1	...	...	...	...	...	...
19.	Tirunelveli	2	2	1	...	...	...	...	...	...
20.	Coimbatore	...	...	1	...	..	...	...	...	...
21.	Salem	...	...	...	...	...	...	...	...	...
22.	Malabar	...	...	1	...	...	...	...	...	...
23.	South Kanara	...	...	...	...	...	...	...	...	...
24.	South Arcot	...	...	1	...	..	1	...	...	...
	Total	18	4	53	13	4	60	17	9	46